ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
14-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 134, పేజీలు : 10+6 వెల : 6.50

ద్వారకా నగరంవైపు దూసుకొస్తున్న తుఫాన్ 13లో

టాటా స్టీల్‌ప్లాంట్‌లో గ్యాస్ లీక్, 19 మందికి అస్వస్థత



## ప్రకృతి వైపరీత్యాలను ఉమ్మడిగా ఎదుర్కొందాం

### రాష్ట్రాలతో హోంమంత్రి అమిత్‌షా సమీక్ష

### ఉపద్రవ నివారణ నెట్‌వర్క్‌ను దేశమంతా పటిష్టం చేయాలి

**న్యూఢిల్లీ,జూన్ 13:** దేశంలోని వివిధ తీరప్రాంత రాష్ట్రాల్లో తరచూ సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాల్లో నష్టనివారణను మరింత ఉధృతంచేసేదిశగా రాష్ట్రాలు సంయుక్త కార్యాచరణ సిద్ధంచేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సూచించారు. అలాగే ఉపద్రవ నివారణ నెట్‌వర్క్‌ను కూడా దేశవ్యాప్తంగా మరింతపటిష్టంచేయాల్సి ఉందన్నారు. సుమారు లక్షకుపైగా కొత్త రికార్డులు వచ్చాయని వాటన్నింటినీ ఆధునీకరించామన్నారు. అన్ని రాష్ట్రాలు కేంద్రాలకు సైతం ఎస్ఎంఎస్ వ్యవస్థను పంపించేందుకు 354 కోట్లతో ప్రాజెక్టు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అత్యవసర స్పందన మద్దతు వ్యవస్థలు ఇపుడు సత్వర సేవలందించేవిధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అంతేకాకుండా దేశంలో 271 చిత్తడినేలలను గుర్తించామని, ఈశాన్యప్రాంతంలో ఉన్న ఈ నేలలను ఇస్రో గుర్తించి వాటిని వరద నివారణ చర్యలుచేపట్టేందుకు ఎంపికచేసినట్లుతెలిపారు. ఇప్పటివరకూ వాతావరణ ≫2

## సర్కారీ ఆస్పత్రుల్లో అవినీతిపై కొరడా



- అప్పుడే పుట్టిన బిడ్డకు క్యూఆర్ కోడ్‌తో ఆరోగ్యశ్రీ కార్డు
- వచ్చే యేడాది పులివెందుల, పాడేరు, ఆదోని మెడికల్ కాలేజీలు ఆరంభం
- విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీల ప్రారంభం ఈ యేడాదిలోనే: సిఎం జగన్

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవినీతికి చోటు ఉండకూడదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఏ ప్రభుత్వ వైద్యశాలపై అభియోగాలు వచ్చినా, అధికార యంత్రాంగం తీవ్రంగా స్పందించాలని ఆదేశించారు. రోగులకు సేవలు అందించే విషయంలో ఏ స్థాయి ఉద్యోగైనా సహించమని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖపై తన మజిలీ కార్యాలయంలో మంగళవారం సిఎం జగన్ ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులకు సంబంధించి ఎటువంటి ఆరోపణలు రాకూడదన్నారు. ఆస్పత్రుల్లో సేవల పట్ల నిర్లక్ష్యం గుర్తిస్తే ఫిర్యాదు చేయడానికి ప్రతి చోట సంబంధిత టెలిఫోన్ నెంబరు ఉండాలన్నారు.

అలాగే సమర్థవంతమైన ఎస్ఓపిలు పెట్టాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. పీహెచ్‌సీలు, విలేజీ క్లినిక్కుల పనితీరు ఇందులో కీలకంగా ఉండాలన్నారు. ప్రివెంట్ కేర్‌లో మనం ఆశించిన లక్ష్యాలను అప్పుడే సాధించగలమన్నారు.వైద్య ఆరోగ్యశాఖలో రిక్రూట్‌మెంట్ వ్యవస్థను సమర్ధవంతంగా పని చేయాలన్నారు.ఒక ఐఎఎస్ అధికారి నేతృత్వంలో ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలన్నారు. ఎక్కడా కుడా సిబ్బంది కొరత ఉన్నదనే మాట రాకూడదన్నారు.నాలుగు వారాలకు మించి ఎక్కడా ఏ ఖాళీ కూడా ఉండకూడదన్నారు. సిఎం జగన్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుకు శిక్షణ ఇచ్చామని అధికారులు ఆయనకు వివరించారు. ఫస్ట్‌ఎయిడ్, స్నేక్ బైట్, ఐవీ ఇన్ఫ్యూజన్, ఇంజక్షన్. వూండ్ కేర్, డ్రస్సింగ్,బేసిక్ కార్డియాక్ లైఫ్ సపోర్టువంటి అంశాల్లో వారికి శిక్షణ ఇచ్చామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. అక్టోబరు 22న ఫ్యామిలీ డాక్టర్ ద్వారా సేవలందుకున్న వారిలో 1.39.97.189 మందికి సేవలు అందాయన్నారు.35,79,569 మంది హైపర్ టెన్షన్‌తో 24,31,934 మందికి డయాబెటిస్‌తో బాధపడుతున్నట్లు గుర్తించారు.వీరికి మంచి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పేషెంట్‌కు చికిత్స అందించడంమతో పాటు, వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని సిఎం జగన్ అన్నారు. విలేజీ క్లినిక్ స్థాయిలో కంటి పరీక్షలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. సికిల్ సెల్ ఎనీమియాకు నివారిచే కార్యక్రమం సక్రమంగా జరగాలన్నారు.ఈ ఏడాది 6.68 లక్షల మందికి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.ఈ నెలలోనే అల్లూరి సీతారామ ≫2



## నెల్లూరు జిల్లాలోకి లోకేష్ పాదయాత్ర

**ఆత్మకూరు(నెల్లూరు), జూన్13 ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం సాయంత్రం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా సరిహద్దు వద్ద మర్రిపాడు మండలంలో మంగళవారం సాయంత్రం పాదయాత్రకు నేతలు స్వాగతం పలికారు. 33 రోజులపాటు నెల్లూరుజిల్లాలో కొనసాగే ఈపాదయాత్రను జిల్లా టిడిపి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. జిల్లా నాయకత్వం నాయకుల్లో ఉన్న చిన్న చిన్న మనస్పర్ధలను పక్కకు పెట్టి మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో వైఎస్సార్సీకి చెందిన శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లను సమన్వయం చేసుకొని ≫2

## బెరైటీస్ భారీగా విక్రయం!



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టు ఏరియల్ వ్యూ

- 31 లక్షల మె.టన్నుల అమ్మకానికి ఎపిఎండిసి సిద్ధం
- టెండర్ ఉత్తర్వులు జారీ
- రూ. 1500 కోట్ల ఆదాయంపై రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ దృష్టి

**రాజంపేట అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అన్నమయ్య జిల్లా మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టులో నిల్వ ఉన్న 31 లక్షల టన్నుల ఖనిజాన్ని విక్రయించేందుకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ(ఎపిఎండిసి) నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ఎపిఎండిసి ఎండి వెంకటరెడ్డి టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. బయ్యర్లకు ఖనిజం విక్రయించేందుకు పలు షరతులు విధించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కనీసం 1500 కోట్ల రూపాయల ఆదాయాన్ని బెరైటీస్ విక్రయం ద్వారా సమకూర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. తాజా టెండరు నోటిఫికేషన్(ఎపిఎండిసి/ఎం అండ్ ఎస్-109/బిఎఆర్-జిటి/23)ను పరిశీలిస్తే ఎంతో విలువైన ఎ గ్రేడ్ ఖనిజం 8 లక్షల టన్నులు, బి గ్రేడ్ ఖనిజం 3 లక్షల టన్నులు, సి అండ్ డి గ్రేడ్ 20 లక్షల మెట్రిక్ టన్నుల ఖనిజాన్ని ఈ-టెండర్ కం ఈ-ఆక్షన్ పద్ధతిలో ఖనిజాన్ని విక్రయించేందుకు నిర్ణయించింది. ఎ గ్రేడ్ ఖనిజం ధర ఒక మెట్రిక్ టన్ను 7026 రూపాయలు, బి గ్రేడ్ ఖనిజం 5426 రూపాయలు, సి అండ్ డి గ్రేడ్ ఖనిజం 1670 రూపాయలు కనీస ధరగా నిర్ణయించారు. గత యేడాది ఏ గ్రేడ్ మెట్రిక్ టన్ను 6691, బిగ్రేడ్ 5225, సి అండ్ డి గ్రేడ్ 1670 రూపాయల చొప్పున విక్రయించారు.

గత యేడాదితో పోల్చితే మెట్రిక్ టన్ను ధర 3 శాతం పెంచి ఈ యేడాది ధర నిర్ణయించారు. గత యేడాది 1300 కోట్ల ఆదాయం లభించింది. ఈ యేడాది 1500 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకునేదిశగా ఎపిఎండిసి కసరత్తు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ప్రధానంగా సి అండ్ డి గ్రేడ్ ఖనిజాన్ని అమెరికా మార్కెట్ చమురు ఉత్పత్తి సంస్థలకు విక్రయం ద్వారా భారీగా ఆదాయాన్ని దక్కించుకొంది. ప్రపంచ మార్కెట్‌లో ప్రధానంగా అమెరికాలో ఎపిఎండిసి 3 మిలియన్ టన్నుల బెరైటీస్ ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ధేశించుకుని ఆదాయాన్ని సమకూర్చుకుంది. గతంలో ఎపిఎండిసికి సి అండ్ డి గ్రేడ్ ఖనిజం వల్ల పెద్ద ఆదాయం సమకూరేది కాదు. గత యేడాది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో ఎపిఎండిసి ఎండి వి.జి.వెంకటరెడ్డి ≫2



మంగళవారం హోస్పేట్‌లోని తుంగభద్ర డ్యాంను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన బృందం

## విద్యుత్ ఉత్పత్తి, నీటి వినియోగంలో ఎపి టాప్

### హోస్పేట్‌లోని తుంగభద్ర డ్యాంను పరిశీలించిన ఆర్థిక మంత్రి బుగ్గన

### జూలై 15 కల్లా 'హగరి అక్విడిక్ట్' శాశ్వత పునరుద్ధరణ పనులు పూర్తి

**కర్నూలు, జూన్ 13, ప్రభాతవార్త :** తుంగభద్ర జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ నీటిని వాదడుకోవడంలో జగన్ ప్రభుత్వం టాప్... అదే క్రమంలో విద్యుత్ ఉత్పత్తిలో కాని సాగునీరందించడంలో కాని సిఎం జగన్ నిర్ణయాలు ఒక మైలురాయిగా నిలిచిపోయాయని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంధ్రనాథ రెడ్డి కొనియాడారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించి నీటి వాటా ఉన్న తుంగభద్ర డ్యాంను మంత్రి బుగ్గన బృందం పరిశీలించింది. మంత్రితో పాటు తుంగభద్ర బోర్డు ఇంజనీర్లు ఉన్నారు. వారు డ్యాం స్థితిగతులతో పాటు నీటి నిల్వ సామర్థ్యం నీటి విడుదల తదితర అంశాలకు సంబంధించి మంత్రి ఆధ్వర్యంలో కర్ణాటక అధికారులతో సమీక్షించారు. మంగళవారం ఉదయం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ హోస్పేట్‌లోని 'తుంగభద్ర' డ్యామ్ ని పరిశీలించారు.

అక్కడి నుంచి రాష్ట్రం తీసుకుంటున్న నీటికి సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 1980-81యేడాదిలో 216.646 టీఎంసీలు ≫2



### వివేకానంద రెడ్డి హత్య కేసు

## జగన్‌కు ముందే తెలుసు

### అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై సుప్రీం కోర్టులో వాదనలు వినిపించిన డాక్టర్ సునీతా రెడ్డి

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు గురించి ఎపి సిఎం జగన్‌కు ముందుగానే తెలుసునని వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టుకు వెల్లడించారు. ఈ కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సునీతా రెడ్డి సుప్రీం కోర్టులో మంగళవారం నాడు స్వయంగా వాదనలు వినిపించిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. సీనియర్ లాయర్ల వాదనలు వినబో మని వెకేషన్ బెంచ్ చెప్పడంతో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా సహాయంతో ఆమె తన వాదనలు వినిపించారు. దీనిపై విచారించిన ధర్మాసనం విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో లభించిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సునీతా రెడ్డి దీనిపై కోర్టులో మంగళవారం నాడు స్వయంగా వాదనలు వినిపించి న్యాయమూర్తులను ఆశ్చర్యానికి గురిచేశారు. అవినాష్ రెడ్డికి లభించిన ముందస్తు బె యిల్‌ను రద్దు చేయాలని మే నెల 31వ తేదీనే సునీతా రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై మంగళవారం ఉదయం వాదనలు జరిగాయి. దీనిపై విచారణ మొదలుకాగానే సునీతా రెడ్డి స్వయంగా వాదనలు వినిపించారు.

దీనిపై వెకేషన్ బెంచ్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లాలతోకూడిన ధర్మాసనం ఎదుట సునీతా రెడ్డి తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఆమె వెంట సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా సహాయంగా వున్నారు. సునీతా రెడ్డికి సహకరించేందుకు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రాకు సుప్రీం కోర్టు అనుమతించింది. ఈ సందర్భంగా సునీతా రెడ్డి తన వాదనలు వినిపిస్తూ తన తండ్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐసేకరించిన పలుసాక్ష్యాలను తెలంగాణ హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని, ఇదే విషయమై గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్దంగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.

అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో, అంతకు ముందు దీనిపై విచారణ జరిగిన సందర్భంగా అనేక అంశాలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని ఆమె వాదించారు. అవినాష్ రెడ్డి ఏనాడు సిబిఐ విచారణకు స హాకరించలేదని, ఈ విషయాన్ని సిబిఐ అధికారులు అనేకమార్లు వెల్లడించారని ఆమె వాదించారు. తన తల్లి అనారోగ్యాన్ని సాకుగా చూపి సిబిఐ విచారణకు సహకరించలేదని, ఈ విషయంలో ఎపి సర్కారు అవినాష్ రెడ్డికి పూర్తిగా సహ కరించిందని ఆమె సుప్రీం కోర్టుకు తెలిపారు. ఎపి అధికార యంత్రాంగంతో పాటు అధికారులంతా అవినాష్ రెడ్డి వెంట వుండడంవల్ల సిబిఐ ఏమీ చేయలేక ≫2

## కేంద్రమంత్రి డాక్టర్ భగవత్ కిషన్‌రావు సిఎం జగన్‌తో భేటీ 2లో



వారాహి వాహనానికి పూజలు చేస్తున్న పవన్‌కళ్యాణ్

## నేటి నుండి పవన్ 'వారాహి' యాత్ర

### తొలుత అన్నవరం సత్యదేవుని దర్శనం, అనంతరం యాత్ర ప్రారంభం

### సాయంత్రం కత్తిపూడిలో బహిరంగసభ

**కాకినాడ, జూన్ 13, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో:** ప్రజల్లో అత్యంత ఇమేజ్ కల్గిన వ్యక్తి జనసేన అధినేత కొణిదెల పవన్‌కల్యాణ్.. ప్రజల్లో ఆయనకున్న క్రేజ్ అంతా ఇంతా కాదు.. ఆయనకు స్టార్ డమ్‌లో ఎంత క్రేజ్ ఉన్నప్పటికి ఎంతో సింపుల్ వ్యక్తిగా కనిపిస్తారు. సామాజిక స్పృహాపై ఆశక్తిని పెంచుకుంటారు. ప్రజాసమస్యలపై ఆయన ఆ విధంగానే పోరాడతారు. సినిమాల్లో పవర్ స్టార్‌గా పంచ్‌లు ఏలా పేలుస్తారో.. రాజకీయ అధినేతగా తన ప్రసంగాల ద్వారా తూటాలు పేలుస్తారు పవన్‌కల్యాణ్. కల్యాణ్‌కు అంత క్రేజ్ ఉంది కాబట్టే ఆయన నిర్వహిస్తున్న సభలకు జనం తండోప తండాలుగా తరలి వస్తుంటారు. కొన్ని నెలల క్రితం ప్రజా యాత్ర చేపడతానని చెప్పి దాని కోసం ఒక ప్రత్యేకమైన వాహనాన్ని సైతం ఏర్పాటు చేసుకుని సదరు వాహనానికి ≫2

### ఇంటర్ అడ్వాన్స్‌డ్

## సప్లిమెంటరీ ఫలితాలు

**విజయవాడ,మే13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్సుడు సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి.గత నెల24 నుంచి ఈనెల 1వ తేది వరకు ఈ పరీక్షలు నిర్వహించారు. రికార్డు స్ధాయిలో 12 రోజుల వ్యవధిలో ఈ ఫలితాలను విడుదలచేసారు. ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవీ శేషగిరిబాబు ఈ ఫలితాలను లాంఛనంగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బెటర్‌మెంట్ పరీక్షకు 1,69,347 మంది హాజరుకాగా ఇంప్రూవ్‌మెంట్ సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్వాన్సుడ్ సప్లిమెంటరీకి 1,50,313 మంది హాజరయ్యారు,వారిలో 56,767 మంది అంటే 37.77 శాతంమంది,ద్వితీయ సంవత్సరంలో ఇంటర్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ హాజరైన విద్యార్థులు 1,01,340 మంది హాజరయ్యారు. వారిలో 42,931 మంది ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ఇంటర్ మొదటి సంవత్సరంలో 33,131 మంది పరీక్షలు రాసారు. వారిలో 26,019 మంది ఉత్తీర్ణత సాధించగా, ఇంటర్ సెకండియర్‌లో మొత్తం 30,413 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు.వారిలో 25,758మంది ఉత్తీర్ణత సాధించారు.ఈ పరీక్షలకు సంబంధించి రీ-వెరిఫికేషన్ ఈ నెల 23 తుది గడువుగా ప్రకటించారు.ఇంటర్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ,ఇంప్రూవ్‌మెంట్ కలిపి 4 లక్షల మందికిపైగా విద్యార్థులు పరీక్షలు రాసారు. అడ్వాన్సుడ్ సప్లిమెంటరీలో ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు 23-24 విద్యా సంవత్సరంలోనే పై తరగతుల్లో చదివే అవకాశం ఉంటుంది.



అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ మంగళవారం ఒక ట్రక్కులో ప్రయాణించిన దృశ్యం

# బెరైటీస్ భారీగా విక్రయం!

≫ అంతర్జాతీయంగా బెరైటీస్‌కు ఉన్న డిమాండ్‌ను పరిశీలించి మార్కెటింగ్ చేసే విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అమెరికా చమురు ఉత్పత్తి సంస్థలతో ఎపిఎండిసి ఒప్పందాలు చేసుకోవడలంలో సఫలీకృతమయ్యారు. ఫలితంగా బెరైటీస్ వ్యాపారంలో ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే పోటీగా ఉన్న చైనా, మొరాకో, మిక్సికో లాంటి దేశాలను కాదని అమెరికాలో ఎపిఎండిసి 44 శాతం వాటాను సాధించి ఎపి ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. ప్రధానంగా ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న బెరైటీస్‌లో మంగంపేట గనుల నుంచి వెలికి తీస్తున్న బెరైటీస్ అత్యంత నాణ్యతగా ఉందన్న విషయం స్పష్టం కావడంతో అంతర్జాతీయ విపణిలో ఎపిఎండిసి ఆధిపత్యానికి కారణంగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో గత యేడాది ఎపిఎండిసి సాధించిన విజయాలను బేరీజు వేసుకున్న తర్వాత ఎపిఎండిసి ఎండి ఈ ఆర్థిక సంవత్సరం ఖనిజం విక్రయంలో భారీగా నిల్వలు సిద్ధం చేశారు. టెండరులో అధిక రేటును కోడ్ చేసిన వారికి ఖనిజం సరఫరాలో అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. టెండర్లలో పోటీపడే సంస్థలు బిడ్ సెక్యూరిటీగా ఎ గ్రేడ్ ఖనిజానికి 2 కోట్లు, బి గ్రేడ్ ఖనిజానికి 70 లక్షలు, సి అండ్ డి డబ్ల్యు గ్రేడ్ ఖనిజానికి 50 లక్షలు చూపాల్సి ఉంటుంది. అంతరా ్జతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఆరు నెలల తర్వాత రేట్లను సమీక్షిస్తారు. ఈ మేరకు టెండరు డాక్యుమెంట్‌లో ఈ షరతును పొందుపరిచారు. అగ్రిమెంట్ నాటి నుంచి 6 నెలల తర్వాత ఖనిజం రేటును సమీక్షించి నిర్ణయం తీసుకుంటారు. ఈనెల 27 లోపు టెక్నికల్ బిడ్‌లో పాల్గొనేందుకు చివరి తేదిగా నిర్ణయించారు. ఏది ఏమైనా ఎన్నికల సంవత్సరం కానున్న నేపథ్యంలో భారీగా బెరైటీస్ ఖనిజం టెండర్లలో సంస్థలు పోటీపడే అవకాశాలు ఉన్నట్లు ఎపిఎండిసి వర్గాలు భావిస్తున్నాయి. ఈనెల 18న చివరి గడువు కాగా 19న ప్రీబిడ్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. 30న అర్హులైన బిడ్‌లను ఎపిఎండిసి అధికారికంగా ప్రకటిస్తోంది. అనంతరం జులై 3న ఈ-టెండర్ కం ఈ-ఆక్షన్‌ను ఎపిఎండిసి నిర్వహించి గుత్తేదారులను ఖరారు చేస్తోంది.



కేంద్రమంత్రి డాక్టర్ భగవత్ కిషన్‌రావుకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందిస్తున్న సిఎం జగన్

# ఉమ్మడిగా ఎదుర్కొందాం

≫ శాఖ మూడురోజులు ముందస్తుగానే వర్షం, వరదలు సమాచారాన్ని అందించేదని, ఇపుడు ఐదురోజులకు ముందుగానే వాతావరణ హెచ్చరికలు అందుతున్నాయన్నారు. తాజాగా వారంరోజులు ముందుగానే వాతావరణ హెచ్చరికలు అందచే యాలని వచ్చే ఏడాదినుంచి అమలుచేయాలని ఆదేశించామని అమిత్‌షా చెప్పారు. వరదలను పర్యావరణం అడవులు, వాతావరణ మార్పులు మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుందని, దేశంలోని 13 ప్రధాన నదుల ఒడ్డున మొక్కలు నాటే కార్యక్రమంచేపడుతుందన్నారు.

అలాగే జాతీయ ఉపద్రవ నివారణ సంస్థ దేశంలోని ఏడు విద్యుత్ ప్లాంట్లను సందర్శించిందని, అణువిద్యుత్‌ప్లాంట్లు వస్తున్న చోట మరింత కఠినంగా నిబంధనలు అమలుచేయాలని, ఎలాంటి అత్యవసరపరిస్థితులు ఎదురయినా పరిసరాల ప్రజలను అక్కడినుంచి తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

అణువిద్యుత్‌ప్లాంట్లు ప్రారంభించేముందుగానే అత్యవసర కార్యాచరణ మొత్తాన్ని సిద్ధంచేసుకో వాలని ఆయన సూచించారు. విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన ఈసమావేశంలో అమిత్‌షా మాట్లాడుతూ ఉపద్రవాల రిస్క్‌ను సాధ్యమైనంతగా తగ్గించుకునే కార్చాచరణలతో ముందుకువెళ్లాలన్నారు. దేశంలో మూడు ప్రధాన పథకాలను 8ఎనిమిది వేలకోట్లతో అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఐదువేల కోట్లతో అగ్నిమాపక శాఖలను మొత్తం దేశవ్యాప్తంగా ఆధునీకరించనున్నట్లు తెలిపారు. 2500 కోట్లతో ఒకప్రాజెక్టు ముంబయి, చెన్నై కోల్‌కత్తా, బెంగ ళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, పూణె నగ రాల్లో పట్టణ ప్రాంత వరద సమస్యలను కట్టడి చేసేందుకు పథకం అమలుచేస్తున్నట్లు తెలిపారు.

అలాగే మరో 825 కోట్లతో జాతీయస్థాయిలో కొండచరియలు విరిగిపడిన తర్వాత తీసుకునే నివారణ ప్రాజెక్టులకు వ్యయంచేస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో ఈ విధానం అమలవుతుందన్నారు. తొమ్మిది సంవత్సరాల్లో 35,858 కోట్లరూపాయలు ఉపద్రవ నివారణకు దేశవ్యాప్తంగా వ్యయంచేసినట్లు తెలిపారు.

ఎస్‌డిఆర్ఎఫ్‌లకు ఈసారి ఈమొత్తం మూడురెట్లు పెంచి 1,04,704 కోట్లు కేటాయించామన్నారు. అలాగే ఎన్‌డిఆర్ఎఫ్ నిధుల కేటాయింపులను మూడురెట్లు కేటాయించామని 25 వేలనుంచి 77 వేలకోట్లకు పెంచినట్లు అమిత్‌షా వివరించారు. సమావేశంలో కొన్ని రాష్ట్రాలముఖ్యమంత్రులు, రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల తరపున ప్రతినిధులు హాజరయి తమతమ అభిప్రాయాలను వెల్లడించారు.

# అవినీతిపై కొరడా

≫ రాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో సరీక్షలు ప్రారంభిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఓరల్ హెల్త్‌లో భాగంగా సిఎం జగన్ ఆదేశాల మేరకు ప్రతి నెలా కూడా దంత వైద్యులు పీహెచ్‌సీలకు సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమయంలో దంత సమస్యల చికిత్సకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టిబి నివారణపైనా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్ల అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు చేయిస్తున్నామని అధికారులు తెలిపారు. అందరికి పరీక్షలు చేయడం ద్వారా బాధితులను గుర్తించి, వారికి మంచి చికిత్స అందించే చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేయాలని సిఎం జగన్ ఆదేశించారు. ప్రతి కుటుంబంలో పుట్టే బిడ్డ దగ్గర నుంచి ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వాలన్నారు. క్యూఆర్‌కోడ్ ఉన్న ఈ కార్డు ద్వారా వారి ఆరోగ్య వివరాలను ఇందులో నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభం కానున్న కొత్త మెడికల్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలపై సిఎం జగన్ సమీక్షలో మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు చరిత్రలో నిలిచిపోయే నిర్మాణాలన్నారు. ఆ మేరకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు. మచిలీపట్టణం, నంద్యాల కొత్త మెడికల్ కాలేజీల్లో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభమవుతాయన్నారు. పాడేరు, పులివెందుల, ఆదోని కొత్త మెడికల్ కాలేజీల్లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు మిగిలిన కాలేజీల్లో కుడా పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ప్రారంభమయ్యే మెడికల్ కాలేజీలో అన్ని సదుపాయాలుండాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.

# నీటి వినియోగంలో ఎపి టాప్

≫ మొదటి అత్యధిక నీటి వినియోగంగా నమోదయిందని .. ఆ తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలనలో వరుసగా గత రెండేళ్ల 2021-22 లో 208.617 టీఎంసీలు, 2022-23 వత్సరంలో 190.432 టీఎంసీల వినియోగం జరిగిందని మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. 2021-22 ఏడాదికి గానూ 205.203 మిలియన్ యూనిట్ల అత్యధిక విద్యుత్ ఉత్పత్తి, ఆ తర్వాత ఏడాది 2022-23లోనూ 193.26 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి జరగడం కూడా సిఎం వైఎస్ జగన్ హయాంలోనే అని మంత్రి ప్రస్తావించారు. తుంగభద్ర చరిత్రలో అత్యధిక ఇన్ ఫ్లో కూడా గత రెండేళ్ల కాలంలోనే కావడం గమనార్హమన్నారు. జూలై 15 కల్లా 'హగరి అక్వెడిక్ట్' శాశ్వత పునరుద్ధరణ పనులు పూర్తి చేయనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. 'తుంగభద్ర' చరిత్రలోనే అత్యధిక విద్యుత్ ఉత్పత్తి, నీటి వినియోగం నమోదైన సంవత్సరాలు సిఎం జగన్ పరిపాలనలో కావడం విశేషమని మరోమారు వివరించారు. తుంగభద్ర డ్యామ్ వద్ద పిపిపి మోడల్ లో 'మల్టీ మీడియా లేజర్ షో, రోప్ వే' ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఆర్ బీఎల్ఎల్ సీకి( కుడిగట్టు లో లెవల్ కాలువ), ఆర్ బీహెచ్ఎల్ సీ(కుడి గట్టు హై లెవల్ కాలువ) సంబంధించిన ఆధునికీకరణ పనులు టెండర్ల దశలో ఉన్నట్లు మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ప్రస్తుతం జలాశయంలో ప్రస్తుత నీటి నిల్వ 5.024 టీఎంసీలని తెలిపారు. 'తుంగభద్ర' డ్యామ్ పరిశీలన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, తుంగభద్ర బోర్డు ఎస్.ఈ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రమంత్రితో సిఎం భేటీ

**విజయవాడ, జూన్13, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కేంద్ర ఆర్థిక శాఖా సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కిషన్‌రావు కరాట్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. సిఎం జగన్ నివాసంలో కేంద్రమంత్రి భగవత్ సమావేశమయ్యారు. ఇరువురి నడుమ పలు అంశాలపై చర్చ జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నడుమ సత్సంబంధాలనుగురించి ఇరువురు మాట్లా డుకున్నారు. ఆర్థికఅంశాల విషయంలో రాష్ట్రానికి సహకరించాలని సిఎం జగన్ కేంద్రమంత్రిని అభ్య ర్థించారు. ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా నిర్వహిస్తున్న సిఎం జగన్‌ను కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి భగవత్ ప్రశంసించారు. ఏపీలో సంక్షేమ పథకాలు. వివిధ రంగాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయని ప్రశంసించారు. విద్యా, వైద్యం, వ్యవసాయం. ఆక్వారంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అందరికి ఆదర్శనీయంగా ఉన్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల కాన్సెప్ట్ బాగుందన్నారు. 30లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తున్నా మని సిఎం జగన్‌కేంద్రమంత్రికి తెలిపారు. విద్యా రంగంలో తాము అనుసరిస్తున్న విధానాలు వివరిం చారు. తమ రాష్ట్రంలోప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి కేంద్ర మంచి సహకారం అందిస్తుంద న్నారు. రాష్ట్రానికి విభజన హామీ అనుసరించి రావాల్సిన నిధులు విడుదల, పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి సహకరించాలని సీఎం జగన్ కోరారు. అనంతరం కేంద్రమంత్రి భగవత్ కిషన్ రావును సీఎం జగన్మోహనరెడ్డి సన్మానించారు. ఆయనకు శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను బహూక రించారు.

# జగన్‌కు ముందే తెలుసు

≫ పోతోందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో అవినాష్ రెడ్డి సాక్షులను బెదిరిస్తున్నారని ఆమె తెలిపారు. తనతండ్రి హత్యకు గురైతే గుండెపోటుగా ప్రచారం చేశారని, దీనివెనుక అవినాష్ రెడ్డి హస్తం వుందని ఆమె ఆరోపించారు. సిబిఐ అధికారులపై తన మనుషుల చేత అవినాష్ రెడ్డి ఆయా ప్రాంతాల పోలీసు స్టేషన్‌లలో తప్పుడు ఫిర్యాదులు చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. తన తండ్రి హత్య గురించి బయట ప్రపంచానికి తెలియక ముందే సిఎం జగన్‌కు తెలిసిందని, ఇదేలా సాధ్యమని ఆమె ప్రశ్నించారు. ఈ వాదనలు విన్న సుప్రీం కోర్టు దీనిపై తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. ఇదే సమయంలో ఈ కేసులో అదనపు పత్రాలను కోర్టుకు సమర్పించేందుకు సుప్రీం కోర్టు సునీతా రెడ్డి అవకాశం ఇచ్చింది.

# లోకేష్ పాదయాత్ర

≫ఈ యాత్రకు ముందుకు పోతుండడం జిల్లాలో సరికొత్త రాజకీయాల సమీకరణలకు తెరలేపింది. రాష్ట్ర నాయకత్వం నెల్లూరు జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణలను అనుకూలంగా మార్చుకోవాలని యువగళం పాదయాత్ర జిల్లాలోని తెలుగుదేశంపార్టీకి దిశ, నిర్దేశం కావాలని నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు పోతుంది. జిల్లా టిడిపి లోనే అగ్రనేతలతోపాటు ఆయా నియోజకవర్గాలకు చెందిన మాజీ శాసనసభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు అందరిని ఈ పాదయాత్రలో భాగస్వామ్యం చేస్తున్నారు. తొలిరోజు జిల్లా సరిహద్దు ప్రాంతానికి జిల్లా నాయకత్వం వేలాది మంది కార్యకర్తలతో తరలివచ్చి నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికింది. 33రోజుల పాటు జరిగే నారాలోకేష్ పాదయాత్ర ఆయా నియోజకవర్గాల్లో సాగుతున్నప్పుడు ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఆయా ప్రాంతాల రాజ కీయ పరిశీలకులు ఎదురుచూస్తున్నారు.

### వారం - వర్జ్యం

**14-6-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
ఏకాదశి ఉ.10-07; అశ్వని మ.03-14
వర్జ్యం ఉ.11-20 ల 12-53
తిరిగి వర్జ్యం రా.12-44 ల 02-19
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# పవన్ 'వారాహి' యాత్ర

≫వారాహి అని నామకరణం సైతం కల్యాణ్ చేశారు. తర్వాత తెలంగాణా రాష్ట్రంలో కొండగట్టు ఆంజనేయ స్వామి, విజయవాడ కనకదుర్గ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు సైతం నిర్వహించారు. కానీ యాత్ర ప్రారంభించలేదు. ఎట్టకేలకు తూర్పు సెంటిమెంట్‌కు ప్రాధాన్యత ఇస్తూ కాకినాడ జిల్లా నుండి యాత్ర ప్రారంభిస్తామని ప్రకటించారు. దాదాపు పది రోజుల పాటు తొమ్మిది నియోజక వర్గాలలో ఈ యాత్ర సాగనుంది. ఆయా నియోజక వర్గాలలో వారాహి వాహనం నుండి బహిరంగ సభలు కూడా నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే జనసేన నాయకులు ప్రకటించారు. ఎన్నికలకు కొద్ది నెలలు మాత్రమే సమయం ఉండటంతో ఈ యాత్ర సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. యువతను, ఒక సామాజిక వర్గాన్ని అత్యంత ప్రభావితం చేయగల పవన్ కల్యాణ్ ఈ యాత్రలో ఎలా ప్రసంగిస్తారనే విషయంలో రాజకీయ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ఇప్పటికే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చనని పదేపదే చెబుతున్న పవన్ కల్యాణ్ ఈ యాత్రతో ఎలా స్పందిస్తారో అని రాజకీయ నాయకులు ఆశక్తిగా ఎదురు చూస్తున్నారు.

**యాత్ర సాగుతుందిలా..**

14వ తేదీ సోమవారం ఉదయం అన్నవరం సత్యనారాయణ మూర్తి దర్శనం, అనంతరం ముఖ్య నాయకులతో భేటి అనంతరం సాయంత్రం 5గంటలకు కత్తిపూడిలో బహిరంగ సభ జరుగుతుంది. 15వ తేదీ శుక్రవారం పిఠాపురంలో ఉదయం 9గంటలకు విజ్ఞానులు, మేధావులతో, వైద్యులతో సమావేశం, మధ్యాహ్నం 12గంటలకు మీడియా సమావేశం, రాత్రికి బస జరుగుతుంది. 16వ తేదీన పిఠాపురంలో ఉన్న ప్రజా సమస్యలపైన చర్చ , సాయంత్రం పిఠాపురం ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ, 17, 18 తేదీల్లో కాకినాడ రూరల్, సిటీ, సర్పవరం జంక్షన్‌లో బహిరంగ సభ అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముమ్మిడివరం, అమలాపురం, గన్నవరం, రాజోలులో యాత్ర సభలు జరుగుతాయి.

**యాత్ర, సభలకు పటిష్టమైన ఏర్పాట్లు..**

పవన్ కల్యాణ్ యాత్రకు, సభలకు ప్రత్యేకమైన ఏర్పాట్లు పోలీసు వారి సహకారంతో చేస్తున్నట్లు జనసేన శ్రేణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జనసేన కార్యకర్తలతో ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేశామని, క్రమశిక్షణతో బహిరంగ సమావేశాల్లో పాల్గొనేలా తమ కార్యకర్తలకు సూచించామని, సెంట్రల్ నుండి కొన్ని కమిటీలు, మీడియా కమిటీ, వాలంటరీ కమిటీ, జిల్లాలో ఉన్న అన్ని శక్తులు ఉపయోగించి వారాహి యాత్ర విజయవంతం చేయడానికి కార్యాచరణ సిద్ధం చేశామని జనసేన నాయకులు తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, జనసేన పిఏసి సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, ఆయా నియోజక వర్గాల ఇంచార్జ్‌లు యాత్రకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

**యాత్ర ముఖ్య ఉద్దేశ్యం..**

పవన్ కల్యాణ్ చేపట్టే వారాహి యాత్రలో ఆయా నియోజక వర్గాలలో స్థానికంగా ఉండే సమస్యలు, చేతి వృత్తులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెల్సుకుని, మత్స్యకారులు సమస్యలు గ్రహించి జనవాణి కార్యక్రమం ద్వారా అర్జీలు తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఆ సమస్యల పరిష్కారానికి వారాహిలో వాటికి సంబంధించి మాట్లాడతారు.

**అనుమతులు ఇచ్చాం..**

పోలీసు శాఖ నుండి యాత్రకు సంబంధించి అన్ని అనుమతులు కోరుతూ ఇప్పటికే జిల్లా ఎస్పిని జనసేన నాయకత్వం కోరారు. పోలీసు శాఖ నుండి అనుమతులు మంజూరు చేశారని వారు తెలుపుతున్నారు. యాత్ర సంపూర్ణంగా, విజయవంతం చేసేలా కార్యాచరణ చేసేలా అందరూ సమష్టిగా జనసేన నాయకులు, జనసైనికులు కృషి చేయాలని యాత్ర కమిటీ పిలుపు నిచ్చారు.

### వార్తాఫలం

**మేషం:** రుణాలు చేయాల్సి వస్తుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** ఉద్యోగులకు పదోన్నతి లభి స్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మిథునం:** పనులు పూర్తి చేస్తారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

**సింహం:** వ్యాపారులకు బాగుం టుంది. శుభ వార్తలు వింటారు.

**కన్య:** ప్రతికూలతలు ఎదురైనా ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** వృత్తి వ్యాపారాలు చేసేవారికి బాగుంటుంది. ఉద్యోగులకు సామాన్యం.

**వృశ్చికం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుం టాయి. ధన లాభ సూచనలున్నాయి.

**ధనస్సు:** క్రయ-విక్రయాలు లాభసాటిగా ఉంటాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మకరం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కుంభం:** స్వల్ప ధన నష్ట సూచనలు న్నాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. రుణాలు తీరుస్తారు. చర్చలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:13/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 687967
2nd Prize Rs.7000/- 95296
3rd Prize Rs.3500/-
05470 15048 18659 49889 58178
58781 68549 82490 84521 88212
4th Prize Rs.200/-
1305 2261 2516 3030 6277 7453 7579
8587 9138 9600
5th Prize Rs.100/-
0000 2121 3207 3486 5408 6093 7575
7620 8554 9871
6th Prize Rs.50/-
0051 1339 2950 4156 6418 7993 8784
0111 1484 3024 4198 6432 7999 8785
0150 1596 3083 4410 6575 8029 8795
0160 1605 3098 4606 6862 8152 9073
0211 1626 3265 4614 6958 8164 9145
0616 1630 3335 4712 6962 8298 9253
0679 2010 3352 4753 7035 8299 9293
0711 2268 3370 5164 7150 8340 9562
0737 2367 3376 5407 7248 8352 9763
0850 2717 3456 5502 7279 8386 9984
1035 2785 3692 5530 7346 8520
1149 2863 3904 5721 7614 8535
1192 2887 3917 5875 7761 8543
1206 2915 3979 6153 7787 8606
1223 2922 4081 6204 7800 8707

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 877321
2nd Prize Rs.7000/- 46895
3rd Prize Rs.3500/-
25179 39912 49054 60228 60776
68137 72126 75384 76121 95992
4th Prize Rs.200/-
0221 0320 2200 3416 3599 4782 5078
6534 6813 9359
5th Prize Rs.100/-
1164 2471 3111 4410 4811 5132 5318
6870 7154 8556
6th Prize Rs.50/-
0110 1489 3263 4666 6346 7802 8950
0367 1698 3366 4778 6363 7935 9010
0384 1841 3386 4783 6488 7964 9011
0556 1989 3407 5040 6500 8042 9095
0855 2007 3418 5138 6613 8190 9217
0856 2022 3426 5144 6756 8205 9527
0993 2065 3560 5252 6919 8308 9690
1023 2207 3630 5334 7112 8396 9702
1073 2221 3986 5390 7352 8418 9752
1099 2551 4024 5404 7463 8518 9763
1108 2565 4073 5450 7465 8531
1124 2594 4081 5505 7525 8647
1365 2685 4151 5538 7768 8712
1398 2739 4339 5646 7782 8818
1418 3249 4623 5970 7796 8936

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:13/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 248934
2nd Prize Rs.7000/- 59865
3rd Prize Rs.3500/-
18542 25427 44691 54169 59812
64456 64535 82560 86702 93191
4th Prize Rs.200/-
0477 0774 1094 1162 2115 3081 4008
4390 5718 9036
5th Prize Rs.100/-
0677 0925 1118 1848 2045 2091 4346
5346 5535 8014
6th Prize Rs.50/-
0012 1196 1954 3389 5390 7562 8947
0066 1226 2083 3797 5472 7629 8960
0143 1286 2094 4231 5650 8033 9160
0308 1297 2122 4268 5888 8044 9371
0410 1359 2240 4288 5917 8153 9409
0465 1364 2242 4470 6117 8185 9437
0572 1443 2247 4554 6145 8246 9480
0631 1447 2250 4599 6168 8291 9664
0743 1529 2453 4618 6327 8329 9801
0792 1531 2664 5027 6973 8516 9895
0853 1663 2865 5045 7043 8595
0908 1681 2939 5200 7106 8610
0909 1691 3106 5247 7121 8699
0935 1699 3174 5270 7404 8720
0973 1833 3364 5336 7456 8757

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 724586
2nd Prize Rs.7000/- 83327
3rd Prize Rs.3500/-
21052 30171 37100 42243 57983
74708 84868 89739 89844 90672
4th Prize Rs.200/-
1003 1727 3559 3870 4486 6747 8067
8273 9175 9321
5th Prize Rs.100/-
0741 1073 1179 1180 1867 4238 5540
6077 7050 7473
6th Prize Rs.50/-
0276 1906 3525 4836 5784 7501 9241
0429 1913 3596 4907 5892 7779 9297
0484 1929 3597 4929 5904 7781 9356
0486 1970 3744 4953 6260 7891 9377
0801 1988 3758 5168 6363 7892 9549
0916 2120 3815 5169 6453 8052 9599
1070 2194 3959 5201 6636 8105 9755
1131 2727 4018 5203 6669 8147 9799
1189 2757 4075 5308 6785 8278 9808
1300 2767 4139 5337 7236 8285 9940
1529 2937 4163 5384 7242 8517
1566 3052 4470 5389 7342 8594
1623 3076 4665 5651 7425 8883
1746 3163 4700 5688 7485 9086
1771 3343 4714 5757 7488 9187

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:13/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 371749
2nd Prize Rs.7000/- 32668
3rd Prize Rs.3500/-
19455 28488 41583 46088 51798
60620 68973 70603 75487 98713
4th Prize Rs.200/-
0963 1514 1608 4743 5468 6928 7250
7852 8316 9409
5th Prize Rs.100/-
1020 1714 2148 2641 4186 4602 4979
5246 8245 9272
6th Prize Rs.50/-
0018 1244 3482 4698 6150 7397 9228
0061 1265 3525 4714 6186 7561 9255
0240 1887 3674 4762 6235 7586 9283
0245 2069 3696 4874 6248 7990 9325
0312 2170 3758 4926 6583 8091 9384
0411 2201 3786 5106 6589 8431 9407
0458 2607 4079 5225 6590 8466 9577
0509 2611 4084 5459 6690 8608 9676
0521 2654 4118 5546 6707 8640 9705
0565 2746 4276 5554 6746 8819 9742
0609 2754 4335 5639 6816 8871
0822 2840 4408 5765 6994 8879
0878 2882 4434 5814 7132 8905
0967 3236 4514 5925 7217 8982
1092 3455 4696 6002 7220 9145

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 558173
2nd Prize Rs.7000/- 83108
3rd Prize Rs.3500/-
01556 39584 39781 44184 47166
62405 63418 70878 87832 90893
4th Prize Rs.200/-
1484 2104 3342 4796 4866 5412 6495
6586 7105 9741
5th Prize Rs.100/-
1485 5011 5032 5163 5521 6629 7268
7843 8420 9756
6th Prize Rs.50/-
0180 1645 3836 5429 6454 7382 8587
0414 1671 4107 5518 6494 7479 9091
0501 1888 4323 5569 6562 7507 9201
0513 1981 4342 5675 6590 7593 9211
0592 2189 4498 5790 6595 7616 9316
0621 2524 4529 5878 6737 7928 9341
0773 2563 4673 5997 6823 7968 9439
0846 2808 5061 6125 6889 8042 9828
0913 2861 5231 6130 7047 8052 9844
1313 2945 5241 6149 7052 8126 9869
1376 3058 5283 6162 7133 8184
1410 3133 5289 6299 7270 8276
1433 3545 5335 6339 7310 8294
1459 3678 5404 6400 7329 8373
1550 3684 5407 6428 7359 8569

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:13/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 137363
2nd Prize Rs.7000/- 33682
3rd Prize Rs.3500/-
04489 11807 31010 32091 34119
39114 41557 48675 49584 72025
4th Prize Rs.200/-
0401 4402 4548 4767 5779 6443 6921
7458 8158 9933
5th Prize Rs.100/-
0258 1105 1979 2032 2812 3443 3787
5677 8412 9192
6th Prize Rs.50/-
0003 1548 2282 3723 5105 6851 8783
0072 1561 2362 3845 5146 7116 8857
0191 1574 2527 3948 5348 7118 8859
0544 1603 2590 3974 5455 7264 9174
0550 1664 2720 4053 5493 7282 9298
0571 1818 2848 4217 5567 7299 9709
0617 1865 2871 4298 5624 7412 9856
0630 1872 2944 4347 5861 7605 9878
0834 1938 3062 4350 6068 7609 9935
0847 1967 3179 4425 6162 7865 9946
1244 2004 3257 4736 6199 8045
1332 2164 3369 4948 6250 8233
1343 2174 3535 4971 6320 8665
1346 2179 3679 5006 6475 8678
1372 2225 3693 5056 6516 8712

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 588431
2nd Prize Rs.7000/- 03948
3rd Prize Rs.3500/-
03521 11230 18751 39099 46285
66886 77937 79119 80316 86680
4th Prize Rs.200/-
0266 1164 1403 1681 2937 4769 5043
5152 5740 7088
5th Prize Rs.100/-
1570 3509 3512 4766 5903 7527 8521
8667 9170 9638
6th Prize Rs.50/-
0242 1271 2446 4581 5835 7318 8905
0289 1283 2626 4683 5911 7539 8916
0301 1333 3153 4909 5934 7590 8973
0329 1345 3355 5004 5952 7595 9061
0444 1364 3683 5041 6059 7600 9185
0498 1533 3794 5067 6113 7720 9206
0500 1646 3868 5122 6265 7784 9395
0543 1656 4027 5173 6311 7909 9443
0622 1725 4085 5209 6629 7993 9769
0635 1847 4110 5260 6661 8422 9816
0709 1921 4175 5461 6966 8468
0749 2258 4370 5617 7054 8583
0768 2301 4397 5634 7104 8606
0988 2306 4433 5759 7170 8645
1068 2437 4477 5834 7211 8795

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:13/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 175837
2nd Prize Rs.7000/- 58729
3rd Prize Rs.3500/-
06469 06536 10666 15358 17034
27164 36715 70660 81360 89592
4th Prize Rs.200/-
0244 0525 0610 1040 3889 4908 5996
6364 8238 9735
5th Prize Rs.100/-
0222 3030 4307 6637 7060 7372 7412
7485 8407 8408
6th Prize Rs.50/-
0100 1611 3192 4488 5541 7070 8552
0423 1762 3218 4664 5644 7195 8620
0503 1908 3318 4701 5715 7255 8742
0513 1938 3329 4719 5774 7261 8896
0527 1966 3377 4725 5803 7322 8988
0594 2018 3929 4741 5950 7386 9139
0876 2051 3954 4753 6034 7457 9192
0993 2116 4028 4962 6130 7595 9509
1324 2204 4038 4973 6221 7608 9529
1329 2307 4140 4998 6252 8068 9664
1395 2379 4196 5112 6285 8075
1425 2540 4268 5204 6607 8186
1428 2860 4360 5274 6690 8459
1498 3156 4371 5425 6716 8515
1589 3185 4376 5510 6768 8532

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 432941
2nd Prize Rs.7000/- 46565
3rd Prize Rs.3500/-
01607 06257 16761 29498 50450
61138 63721 74104 83990 88568
4th Prize Rs.200/-
0532 3131 3813 4096 5381 6119 7229
7825 8043 8463
5th Prize Rs.100/-
0119 1279 1577 2768 2797 2958 3510
5058 7219 8596
6th Prize Rs.50/-
0118 1754 3790 5294 6572 7975 9435
0458 1854 3814 5372 6707 7993 9738
0577 2316 3833 5449 6766 8359 9816
0638 2360 3945 5607 6847 8497 9833
0666 2413 4292 5804 6983 8648 9860
0693 2550 4428 5871 7073 8754 9876
1001 2843 4566 5956 7197 8923 9885
1059 2940 4629 6033 7284 8935 9916
1096 2954 4632 6097 7375 9017 9939
1100 3094 4635 6183 7626 9041 9976
1147 3506 4744 6229 7676 9075
1253 3535 4756 6266 7768 9089
1453 3555 4921 6308 7770 9162
1515 3645 5002 6441 7784 9279
1646 3707 5023 6474 7895 9369

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:13/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 351236
2nd Prize Rs.7000/- 51803
3rd Prize Rs.3500/-
16152 27575 38694 49377 51426
62513 73533 84213 84621 95411
4th Prize Rs.200/-
1471 2197 4493 5756 6559 6678 6803
7260 7271 8868
5th Prize Rs.100/-
2257 4579 4805 5479 5799 5863 7123
7920 7965 8766
6th Prize Rs.50/-
0088 0899 2098 3693 4943 6978 8978
0093 1008 2103 3850 4952 7455 9069
0208 1039 2119 3934 5050 7482 9285
0211 1153 2218 4037 5113 7530 9325
0287 1316 2252 4131 5194 7690 9511
0306 1344 2295 4156 5423 7774 9579
0342 1417 2349 4166 5489 7782 9584
0416 1508 2521 4307 5754 7977 9860
0426 1664 2906 4346 5802 8311 9917
0521 1769 2928 4431 6261 8436 9957
0600 1867 3139 4489 6328 8452
0607 1909 3235 4532 6491 8500
0756 1910 3273 4549 6847 8712
0775 1928 3398 4591 6883 8717
0827 2018 3655 4897 6932 8752

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 126896
2nd Prize Rs.7000/- 24903
3rd Prize Rs.3500/-
15416 26470 37583 48606 59114
59997 61905 72822 83424 94475
4th Prize Rs.200/-
3728 5916 7832 7879 8024 8953 9026
9542 9639 9873
5th Prize Rs.100/-
0045 1429 1640 3308 3816 7888 8880
9322 9606 9702
6th Prize Rs.50/-
0072 1617 3529 5344 6466 7606 9446
0232 1636 3531 5724 6567 7648 9523
0263 1955 3697 5792 6735 7778 9586
0492 1971 3721 5795 6736 7938 9603
0674 2048 3739 5825 6830 8093 9661
0718 2103 3835 5829 6893 8103 9738
0725 2290 3873 5971 7012 8218 9765
0779 2450 4009 6004 7034 8309 9769
0803 2554 4057 6116 7049 8370 9813
0928 2644 4110 6118 7088 8687 9868
1024 2941 4460 6149 7151 8708
1172 3080 4620 6236 7175 8724
1274 3088 4761 6264 7357 8738
1347 3276 4832 6288 7449 8979
1409 3288 5229 6329 7569 9067

# ఆలయంలో తోపులాట నియంత్రణ!

## ధ్వజస్తంభం దాటి వెండివాకిలి నుండి ఒకే వరుసలో భక్తులకు అనుమతి

### సాఫీగా వెంకన్నను దర్శించుకునేలా ఏర్పాట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల ఆలయం లోపలకు చేరుకునే వేలాదిమంది భక్తులు ప్రశాంతంగా, సాఫీగా శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు క్యూలైన్లను అమలుచేస్తున్నారు. ఆలయంలో ధ్వజస్తంభం దాటుకున్న తరువాత వెండివాకిలి మీదుగా బంగారువాకిలి నుండి జయవిజయుల వరకు అమలుచేస్తూన్న మహాలఘు దర్శనంలో ఆనందనిలయంలో కొలువైన దివ్య మంగళవిగ్రహ రూపాన్ని దర్శించుకునేలా చక్కగా క్యూలైన్లను నిర్వహిస్తున్నారు. ఇదివరకు ఆలయం లోపలకు ప్రవేశించే క్యూలైన్లలో మహద్వారం ప్రవేశగేట్ వద్ద నుంచి బంగారువాకిలిలో చివరకు ఆలయంలోపల మహాలఘు దర్శనంలోనూ భక్తుల మధ్య తోపులాట ఒక ఎత్తయితే విధుల్లో ఉండే సిబ్బంది క్షణకాలం పాటు కూడా స్వామివారిని భక్తులు వీక్షించే అవకాశం లేకుండా లాగేసేవారు. అయితే గత మూడురోజులుగా వెంకన్న ఆలయం లోపల స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అమలుచేస్తున్న క్యూలైన్ల నిర్వహణ విధానంతో సామాన్యభక్తులు కూడా సంతృప్తికరంగా ఏడుకొండలవాడిని దర్శించుకుని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తిరుమల ఆలయంలో భక్తుల మధ్య తోపులాటతో చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆలయంలోపల తోపులాట లేకుండా చూడాలని పదేపదే పలువురు భక్తులు ప్రతినెలా జరిగే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి ఫిర్యాదు చేశారు.

దీనిపై తీవ్రంగా పరిగణించిన ఇఒ ధర్మారెడ్డి స్వయంగా ఆలయంలోపల సామాన్యభక్తుల దర్శనాల సమయంలో క్యూలైన్లను పరిశీలించారు. ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనాలు పూర్తయిన తరువాత మిగిలిన 300 రూపాయలు ఆన్‌లైన్, ఆర్జితసేవలు, కల్యాణోత్సవసేవ గృహస్థభక్తులు, టైమ్‌స్లాట్ సర్వదర్శనం, దివ్యదర్శనంతోబాటు సాధారణ సర్వదర్శనం భక్తులు అందరికీ జయవిజయుల వరకే (మహాలఘుదర్శనం)లోనే ఇష్టదైవాన్ని దర్శించుకునే భాగ్యం కల్పిస్తున్నారు. భక్తుల మధ్య తోపులాట నియంత్రించలేక పోతుండటం గమనించారు. దీన్ని పూర్తిస్థాయిలో నియంత్రించడానికి ధ్వజస్తంభం దాటుకున్న తరువాత వెండివాకిలి నుంచి బంగారువాకిలి వరకు క్యూలైన్లను ఒకవరుసలోనే భక్తులను పంపుతున్నారు. దీంతో బంగారువాకిలిలో భక్తులు తోపులాటలేకుండా....విధుల్లో ఉండే శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులు కూడా భక్తులను చేయిపట్టి లాగకుండా "కదలండి,కదలండి"అంటూ కోరుతున్నారు. దీనివల్ల సామాన్యభక్తులు మహాలఘులో అయినా ప్రశాంతంగా వెంకన్నను వీక్షించే భాగ్యం కలుగుతోంది. గత వారంరోజులుగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ గోవిందుడిని దర్శించుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే పరిస్థితి అర్థమవుతుంది. జూన్ 4వతేదీ ఆదివారం 87,434మంది భక్తులు దర్శనం చేసుకోగా, 5న 79,974మంది, 6న 78, 030మంది, 7వతేదీ 75,229మంది, 8న 70, 160, 9వతేదీ 74,502మంది, 10వతేద 88, 626 మందికి దర్శనంచేయించగా 11వతేదీ ఏకంగా 92,238మంది భక్తులను దర్శనం చేయించుకునేలా ఆలయ వర్గాలు చూశారు. గంటకు 4,500 మంది వరకు భక్తులను అనుమతించి దర్శనం చేయిస్తున్నా దేశవిదేశాల నుంచి తరలివస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, చక్కటి దర్శనం చేయించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ఇఒ ధర్మారెడ్డి ఆలయ అధికారులకు సూచించారు. ప్రస్తుతం వేసవిసెలవులు కావడంతో,ఓ వైపు ముగింపుకు చేరుకున్నా ఏడుకొండలపై భక్తజనం రద్దీ తగ్గలేదు. మంగళవారం కూడా సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రం వరకు 43వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఆలయంలోపల భక్తుల మధ్య తోపులాట లేకుండా ఇఒ ధర్మారెడ్డి పర్యవేక్షణ చేస్తూ సూచనలు ఇస్తుండటం విశేషం.



## కరెన్సీనోట్ల అలంకరణలో తాతయ్యగుంట గంగమ్మ

**తిరుపతి,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంటగంగమ్మ మంగళవారం ఉదయం కరెన్సీ నోట్ల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గంగమ్మతల్లికి వేడుకగా జాతర ముగిసిన తరువాత ఐదువారాలు పాటు తిరుపతి జిల్లానుంచేగాక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,తమిళనాడు,కర్నాటక ప్రాంత భక్తులు తిరుపతికి చేరుకుని గంగమ్మకు తమ మొక్కులు చెల్లించుకుంటారు. జాతర ముగిసిన తరువాత నాల్గవ మంగళవారం కావడం,వేసవిసెలవులతో భక్తులు ఉదయంనుంచే గంగమ్మఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని అభిషేకం దర్శనం అనంతరం ఆలయ అర్చకులు, ఇఒ ఎం.మునికృష్ణయ్య విశేషంగా అలంకరించారు. ప్రత్యేకంగా కరెన్సీ నోట్లతో అలంకరించి ఉదయం 6.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు అమ్మవారి దర్శనం చేయించారు. పెద్దసంఖ్యలో భక్తులు గంగమ్మను దర్శించుకుని పొంగళ్లుపెట్టి తమతమ మొక్కులు తీర్చుకున్నారు.

## సిఎం జగన్‌ను కలుసుకున్న పశ్చిమగోదావరి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ



సిఎం జగన్‌తో పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

**విజయవాడ,మే13,ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ నూతన చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయిన గంటా పద్మశ్రీ సిఎం జగన్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.తనకు అత్యంత గౌరవనీయ బాధ్యతను అప్పగించినందుకు పద్మశ్రీ సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మహిళల సాధికారత పట్ల, వారిని పాలనలో భాగస్వామ్యం చేసేందుకు సిఎం జగన్ క్రియాశీలకంగా అమలు చేస్తున్న కార్యచరణ పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేసారు.తనను ఎంతో ప్రేమతో, నమ్మకంతో జెడ్పీ చైర్మన్ నియమిస్తారని ఉహించలేదన్నారు.ఆమె సిఎం జగన్‌కు పుష్పగుచ్చాన్ని సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో సమున్నత స్థాయిలో ఉంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం జగన్ పద్మశ్రీతో అన్నారు. కార్యనిర్వాహణలో మహిళలు చురుగ్గా వ్యవహరిస్తారన్నారు.

పద్మశ్రీకుడా తన జిల్లా పరిధిలో అభివృద్ధి లక్ష్యాలను సాధించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలు అందరికి అందే విధంగా కృషి చేయాలన్నారు. దెందులూరు శాసనసభ్యుడు కోఠారు అబ్బయ్య చౌదరి, గంటా పద్మశ్రీ కుటుంబసభ్యులు సిఎం జగన్‌ను కలుసుకున్న వారిలో ఉన్నారు.



## దేశం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించా

### శ్రీవారి సేవలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

**తిరుమల, జూన్ 13ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలుతో సంతోషంగా జీవించాలని ప్రార్థించినట్లు కేంద్ర వాణిజ్యపరిశ్రమలు, ఆహార ప్రజా పంపిణీశాఖల మంత్రి పీయూష్‌గోయల్ తెలిపారు. దేశంలో పేదప్రజల, వలసకార్మికుల కోసం కేంద్రం ఉచిత రేషన్‌బియ్యం అందిస్తోందన్నారు.

కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకున్న కేంద్రమంత్రి గోయల్ కుటుంబంతో కలిసి మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ధ్వజస్తంభం మొక్కి వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎఎన్‌యు విసి

### వర్సిటీ ప్రగతి నివేదికలు అందజేత



గవర్నర్ జస్టిస్ నజీర్ అహ్మద్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న విసి ప్రొఫెసర్ రాజశేఖర్, అధికారులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్13, ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ వర్సిటీ ప్రగతిని తెలిపే నివేధికను గవర్నర్‌కు వివరించారు. వర్సిటీలో ఉన్నత విలువలతో కూడిన విద్యా బోధన, నాణ్యమైన పరిశోధనలు, విద్యార్థులను వినూత్న ఆలోచనలవైపు నడిపేలా శిక్షణ ఇస్తున్నట్లు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులను ఉద్యోగాల కల్పనవైపు నడిపేలా పాఠ్య ప్రణాళిక రూపకల్పన చేసినట్లు వివరించారు. వర్సిటీలోని అన్ని విభాగాల్లో ఆధునిక వసతులు, స్మార్ట్ క్లాస్‌రూమ్స్,గ్రంథాలయాలు ఉన్నాయని, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్నెట్ సౌకర్యాం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

గడిచిన 3ఏళ్లలో 150కి పైగా ర్యాంకులు సాధించిన వర్సిటీగా ఏఎన్‌యు గుర్తింపు పొందిందన్నారు. ఉన్నత విద్యాసంస్థలకు ముఖ్యమైన 2023 ద ఇంపాక్ట్ ర్యాంకింగ్‌లో యూనివర్సిటీ రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిచిందని ఆయనకు వివరించారు. విద్యార్థుల ఉన్నతికి, నూతన పరిశోధనవైపు పరిశోధకులను నడిపిస్తున్నట్లు వీసి పేర్కొన్నారు. అలాగే దూరవిద్యా కేంద్రం దేశంలోనే ఉత్తమ దూరవిద్య సేవలు అందించే వాటిల్లో 3వ స్థానంలో నిలిచిందని గవర్నర్‌కు వివరించారు. అనంతరం వర్సిటీ రూపొందించిన ప్రగతి నివేదికను గవర్నర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ వర్సిటీ అభివృద్ధిని వివరించిన అధికారులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోడీ విధానాలకు నిరసనగా జూలై 18న ఢిల్లీలో జాతీయ సదస్సు

### సిఐటియు జాతీయ అధ్యక్షురాలు డా॥హేమలత



**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 13 ప్రభాతవార్త:** మోడీ ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విద్యుత్ రంగాలను ప్రైవేటీకరణ పేరుతో అమ్మకానికి పెట్టడాన్ని నిరసిస్తూ జూలై 18వ తేదీ ఢిల్లీలోని హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు సిఐటియు జాతీయ అధ్యక్షురాలు డా॥హేమలత ప్రకటించారు.తిరుపతిలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని ప్రసంగించారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తాజాగా రైల్వే రంగాన్ని అమ్మకానికి పెట్టిందని,విద్యుత్ రంగంలో సమాజానికి దుష్పరిణామాలు కలిగించే విధంగా అమ్మకానికి నెట్టడాన్ని నిరసిస్తూ, దేశవ్యాప్తంగా ఉద్యమాలకు సిఐటియు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జూలై 18 తరువాత దేధవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను చేపట్టి ఆగస్టు 9 నుండి 14 వరకు దేశంలోని అన్ని జిల్లాల్లో కనీసం రెండు రోజుల నుండి వారం రోజుల వరకు ధర్నాల నిర్వహణకు పులుపునిస్తున్నామన్నారు.

దేశంలో మతం పేరుతో ఉద్రిక్తలను రెచ్చగొట్టి తద్వారా లబ్ధి పొందాలనుకుంటున్న బిజెపి ప్రయత్నాలు విఫలమవుతున్నాయని,దీనికి నిదర్శనమే నిన్నటి కర్ణాటక ఫలితాలన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోకుంటే ప్రభుత్వరంగం దేశంలో అదృశ్యమవ్వడం ఖాయమన్నారు.అలా జరగకూడదనుకుంటే అన్ని స్థాయిల్లోని కార్మికులు,కష్టజీవులు ఒక్కటయ్యి కేంద్ర ప్రభుత్వ విధానాలపై పెద్దఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు ద్రోహంచేసిందని మండి పడ్డారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్‌చేస్తామని హామీఇచ్చి, నేడు కుంటిసాకులు చెబుతున్నారని దుయ్యబట్టారు.

## వేంకటేశ్వరస్వామి దర్శనం సంతోషకరం

### జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్

**తిరుమల,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఆనందంగా ఉంటుందని, దేవదేవుని ఆశీస్సులు అందుకున్నట్లు జాతీయ మీడియా సలహాదారుడు దేవులపల్లి అమర్ తెలిపారు. అందరికీ మంచి జరగాలని వేడుకున్నానన్నారు. కుటుంబసభ్యులతో కలసి మంగళవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన అమర్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయం లోపల తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మంత్రి ఉషాశ్రీ చరణ్ నాయకత్వంలో మేము పని చేయం

### మంత్రి పట్ల వ్యతిరేక గళం వినిపించిన వైఎస్సార్సీ లోకల్ నాయకులు

### లోకల్ అభ్యర్థికే టికెట్ ఇవ్వాలంటూ డిమాండ్

**కళ్యాణదుర్గం, జూన్ 13 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ పై వ్యతిరేక గళం వినిపించారు. వైసీపీలో లోకల్ నాయకులు. దీంతో కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీలో లోకల్ వర్సెస్ నాన్ లోకల్‌గా మారింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై వైసీపీ సీనియర్ నేత బోయతిప్పేస్వామి, నారాయణపురం వెంకటేష్, కురుబ సంఘం నాయకులు దొనస్వామి, కోనాపురం గంగాధర్, గోళ్ల సూరి రేవన్నలు తిరుగుబాటు చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ ద్వితీయ శ్రేణి నాయకులపై అక్రమ కేసులు బనాయించి పార్టీకి దూరం చేసిందంటూ మంత్రిపై మండిపడ్డారు. నీ అంత పాలనకు అడ్డు వస్తారనే భయంతో ద్వితీయ శ్రేణు నాయకులను పార్టీకి దూరం చేస్తున్నారని విమర్శించారు.

కర్ణాటకలోని రౌడీ ఇజాన్ని కళ్యాణదుర్గంలో చూపిస్తూ.. ప్రజలను గుప్పెట్లోకి పెట్టుకోవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వైఎస్సార్సీ ప్రభుత్వంరావడానికి ఆనాటి టిడిపి నాయకులతో కేసులు పెట్టించు కోని జీవితాలను జైలుపాలు చేసుకున్నమాపై మంత్రి ప్రతాపం చూపించార న్నారు. టిడిపి నుంచి వచ్చిన మంత్రికి వైఎస్సార్సీ నాయకుల కష్టాలు ఎలా తెలుస్తా యన్నారు. వైఎస్ జగన్‌ను సీఎంగా చూడాలనే పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు పనిచేశామని, తీరా ప్రభుత్వం వచ్చాక అక్రమ కేసులతో పార్టీ క్యాడర్‌ను నిర్వీర్యం చేసిందంటూ ఆరోపించారు.

## 29నుండి చతుర్వేద హావనం

### 35మంది రుత్వికులు వారం రోజులు కార్యక్రమం



**తిరుమల,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** లోక శ్రేయస్సు కాంక్షిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం మైదానంలో ఈనెల 29వతేదీ నుండి శ్రీనివాస చతుర్వేద హావనం"నిర్వహిస్తోంది. ధార్మికసంస్థ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. వారంరోజులు పాటు జరిగే ఈ చదుర్వేద హావనం సదస్సుకు దాదాపు 35మంది రుత్వికులు పాల్గొంటున్నారు. ఈ ఏర్పాట్లపై టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, రాజమండ్రికి చెందిన వేద భాష్య ప్రముఖులు చిత్రావూరు రామశర్మ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, చీఫ్ ఆడిట్ అధికారి శేషశైలేంద్ర, ఉన్నత వేదాధ్యయనసంస్థ ప్రత్యేక అధికారి విభీషణశర్మ, హెచ్‌డిపిపి ప్రోగ్రామ్స్ అధికారి రాజగోపాలరావుతో సమీక్షించారు. ఈ వారంరోజుల కార్యక్రమానికి హాజరవుతున్న 35 మంది రుత్వికులకు వసతి, భోజన సదుపాయాలు ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయాలని సూచించారు. హోమం నిర్వహణకు అవసరమైన ద్రవ్యాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. వేదిక నిర్మాణం పనులు వేగంగా జరగాలన్నారు. సాయంత్రంవేళ భక్తుల కోసం వేదప్రవచనాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటుచేసేలా కార్యాచరణ రూపొందించాలన్నారు.

## తెలుగు జాతికి వెలుగు దివిటి పట్టిన యుగపురుషుడు ఎన్టీఆర్

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వెంకయ్యనాయడు

**వెంకటాచలం(నెల్లూరు), జూన్ 13 ప్రభాతవార్త:** ఎన్టీఆర్ స్ఫూర్తి కాలానికి సినిమాలకు రాజకీయాలకు అతీతమైనదని తెలుగు జాతికి వెలుగు దివిటీలు పట్టిన ధీరుడిగానే కలకాలం ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రములో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తిని ముందుతరాలకు అందజేయటమే నిజమైన నివాళి అన్నారు.ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు పేరు రూపం మార్పుతో నేటికి సుపరిపాలనలో భాగస్వామ్యం అవుతున్నాయి.చక్కని రూపమే కాదు అంతకు మించిన వాచకం తెలుగుబాష తమిద్దరని దగ్గర చేసిందన్నారు.మాృత బాషను కాపాడుకోవడం తెలుగు మాట్లడటం తెలుగు జాతికి వెలుగులు నింపారన్నారు. మహిళల సాధికారిత కోసం ఎన్టీఆర్ చేసిన కృషి ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుంటారన్నారు. రెండు రూపాయలు కిలో బియ్యంపేదలకు పక్కా గృహాలు, ఉపాధి హామీ, పింఛన్, సగం ధరకే జనతా వస్త్రాలు, చిన్న, సన్న కారుకు తక్కువ ధరకే విద్యుత్ మండల కేంద్రములో వైద్యం విద్య, మధ్యాహ్న భోజనం పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. సుప్రసిద్ధ దర్శకుడు కోదండరామిరెడ్డి, చెర్మన్ కామినేని శ్రీనివాసరావు మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిభా పురస్కారాలు**

స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ మార్కులు సాదించి విద్యార్థులకు నగదు మెమొంటో అందజేసి సత్కరిస్తారు.జిల్లాలో 54 మంది విద్యార్థులకు పదో తరగతిలో ప్రదమస్థానంలో నిలవడంతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విద్యార్థులకు నగదు అందజేశారు.కురిచర్లపాడుకు చెందిన తెజశ్వనికి రత్న కళశాల విద్యాలయం సంస్థ వారు ఉచితన విద్యను అందించేందుకు ముందుకు వచ్చారు.ఎన్టీఆర్ పాటలతో అలరింపజేశారు.

## చంద్రబాబు ట్రాప్‌లో బిజెపి, జనసేన

### రాష్ట్రప్రజలు జగన్‌ను కోరుకుంటున్నారు

### వారాహి గోదావరిలో కలవడం ఖాయం: మంత్రి మేరుగ

**తిరుమల,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు మేనిఫెస్టో చిత్తుకాగితంతో సమానమని, చంద్రబాబు ట్రాప్‌లో బిజెపి,జనసేన పడినా రాష్ట్రప్రజలు మాత్రం జగన్‌నే కోరుకుంటున్నారని రాష్ట్రసాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. జనసేన పవన్ వారాహి అయినా ..ఏ రాహి అయినా గోదావరిలో కలవడం ఖాయమన్నారు. మేనిఫెస్టో అంటే అర్థం తెలియని వాడు చంద్రబాబు అని విమర్శించారు. చంద్రబాబు కుయుక్తులకు బిజెపి పడిపోయిందని, టిడిపి నుంచి బిజెపిలోకి దొంగచాటుగా వెళ్లిన వారే బిజెపిని మోసం చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు.

టిడిపి, బిజెపి,జనసేన కలసినా జగన్ సిఎం అవుతారని జోస్యం చెప్పారు. మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న మంత్రి నాగార్జున ఆలయం లోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

14-6Pg4 :Layout 1 6/14/23 12:04 AM Page 1



వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.

-రోష్ ఫోకాల్డ్

# మిస్టరీగా మిస్సింగ్ కేసులు!

దేశంలో నేరాలతోపాటు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. దేశవ్యాప్తంగా వేలాది మంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాల తరబడి కూడా వారి ఆచూకీ లభ్యంకావడం లేదు. ఈ కేసుల దర్యాప్తుల్లో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇటీవల న్యాయస్థానాల దృష్టికి కూడా ఈ విషయం వచ్చింది. మిస్సింగ్ కేసులపై ఎందుకు సమగ్రమైన చర్యలు తీసుకోలేకపోతున్నారని పోలీసులను తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. గత ఐదేళ్లల్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎనిమిదివేల మందికిపైగా అదృశ్యమైపోయారని ఆ మేరకు కేసులు కూడా నమోదయ్యాయని వారిలో ఎస్సీ,ఎస్టీ, బిసివర్గాలకు చెందినవారే అధికంగా ఉన్నారని దాఖలైన పిటిషన్‌ను గతంలో తెలంగాణ హైకోర్టు విచారించింది. ఒక్క తెలంగాణలోనే కాదు పొరుగునున్న ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా రానురాను మిస్సింగ్ కేసులు పెరిగిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకొని దేశంలోని అనేక కోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినసందర్భాలున్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గతంలో హైదరాబాద్ ఒక యువతి అదృశ్యమైపోతే పోలీసుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో ఆ యువతి తండ్రి హైకోర్టులో 'హెబిఎస్ కార్పస్' పిటిషన్ దాఖలు చేయడంతో డిజిపి స్వయంగా కోర్టుకు వచ్చి జవాబు చెప్పుకోవాల్సిన పరిస్థితిఏర్పడింది. అయితే ఎంతోకాలంగా అదృశ్యమైన ఆ యువతి కోర్టు హాలులో ప్రత్యక్షమైంది. న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఫలితం ఉంటుందనే విశ్వాసం సాధారణ ప్రజల్లో పెరిగిపోతున్నది. అనారోగ్యంతోనో, ప్రమాదాల్లోనో, ఇతర కారణాలతో మరణిస్తే కుటుంబ సభ్యులకు బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతారు. ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతిచెందిన వ్యక్తుల జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథిలాంటి కార్యక్రమాలు, పిండప్రదానాలు చేసుకుంటారు. కొందరు పెద్దలు, ప్రముఖులు, నాయకులు అయితే ఈ వర్ధంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలు పెట్టి వారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. కానీ ఎవరైనా ఆకస్మికంగా అదృశ్యమైతే ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో,బతికి ఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు. తిరిగివస్తారో రారో తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. ఇక మరికొందరు అయితేగుడులు,గోపురాల చుట్టూ తిరుగుతుంటారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతుంటారు. వారు చెప్పేదంతా అమలు చేస్తుంటారు. ఇందుకు ఎన్ని వ్యయప్రయాసలు పడుతున్నారో చెప్పలేం. పోలీసుల దృష్టికి రాకుండా ఎన్నో కేసులున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గ్రామాల్లో యువతీ యువకుల అదృశ్యం గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ అదృశ్యం అటుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకు గురిచేస్తారనే భయంతో ఫిర్యాదు చేయడానికి కూడా కొందరు ముందుకు రావడం లేదు. ఇలా ఎన్నో కేసులు నమోదు కావడం లేదు. నమోదైన కేసులు కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడంలేదు. వారికిఉన్న పనులు, ఒత్తిడి, ప్రాధాన్యతల దృష్ట్యా వీటిపై దృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపే సమయం కానీ, అవకాశం కానీ లేకుండాపోతుంది. ఎవరైనా విఐపిలో లేక వారి కుటుంబ సభ్యులో మిస్స్ అయినప్పుడు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కనపడినా ఫలితం లేకుండాపోతున్నది. చాలా కాలం క్రితం సీనియర్ కాంగ్రెస్ నేత జి.వెంకటస్వామి మనుమడు అదృశ్యమైన కేసును రాష్ట్ర పోలీసులు ప్రతిష్టాకరంగా తీసుకొని దర్యాప్తు కొనసాగించారు. ఫలితం లేకపోవడంతో ఆ తర్వాత ఆ కేసును సిబిఐకి అప్పగించారు. ఇంతవరకు ఆచూకీ లేదు. సాక్ష్యాత్తు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో సెక్షన్ ఆఫీసర్‌గా ఉన్నఅధికారి 1990లో అదృశ్యమైతే ఇంతవరకు ఆచూకీ లేదు. ఎంసెట్ టాప్ ర్యాంకర్లు, వైద్య, ఇంజినీరింగ్ అభ్యసిస్తున్న ప్రతిభా వంతులైన విద్యార్థులు నలుగురు అదృశ్యమై రెండు, మూడు దశాబ్దాలు దాటిపోతున్నా ఇప్పటికీ వారుఏమ య్యారో తెలియదు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీవిరమణ చేసిన సైదులు అదృశ్యమైపో యారు.ఆయన సోదరీ, కుటుంబ సభ్యులు కాలికి బలపంకట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులచుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకీ లేదు.ఇలాంటి కేసులు ఎన్నో మిస్టరీగా మిగిలిపోతున్నాయి.ఆ కుటుంబాలు అను భవిస్తున్న బాధ వర్ణనాతీతం. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. దీనికి ప్రత్యేకంగా ఒక సెల్‌ను ఏర్పాటు చేయడంతోపాటు చట్టానికి మరింత పదును పెట్టాలి.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం. ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



షెల్లీ

## ప్రజావాక్కు



### భారత్ మేల్కొనాలి

తాజాగా భారత వైద్య పరిశోధనా మండలి ఆధ్వర్యంలో జరిగిన ఒకపరిశోధనాపత్రం ప్రముఖఅంతర్జాతీయ పత్రిక లాన్‌సెట్‌లో ప్రచురితమైంది.దానిప్రకారం భారత్‌లో ఇప్పుడున్న మధుమేహ వ్యాధిగ్రస్తులు 10 కోట్లమంది. మరికొద్ది కాలంలో ఆ వ్యాధిబారిన పడబోయే రిస్క్ ఉన్నవారు (సాధారణం కన్నా ఎక్కువ బ్లడ్‌షుగర్ కలిగి ఉన్నవారు ప్రీ డయాబెటిక్స్)13 కోట్ల మంది.ఈ వ్యాధి మాత్రమే కాకుండా స్థూలకాయం, అధిక రక్తపోటు, రక్తంలో ఎక్కువ కొలెస్ట్రాల్ ఉన్నవారు ఈ దశాబ్దంలో ఎక్కువ సంఖ్యలో నమోదయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం రానున్న ఏడేళ్లలో భారత్ అదనంగా ఆరు లక్షల కోట్ల రూపాయల్ని ఈ వ్యాధుల వల్ల నష్టపోతుంది. ఈ నివేదికల్లో అంకెలపై భేదాభిప్రాయాలు ఎవరికైనా ఉండొచ్చు. కానీ అందరూ అంగీకరించేది ఒకటే. అదేమిటంటే భారత్ ప్రపంచ మధుమేహ కేంద్రంగా మారిందని, జీవనశైలి వ్యాధులు అంటురోగాల కన్నా ఎక్కువగా విజృంభిస్తున్నాయని, ఇది భయపడాల్సిన విషయం. ఇక ధైర్యం పొందాల్సిన విషయం ఏమిటంటే సరైన ప్రణాళికతో ఈస్థితినుండి బయట పడొచ్చు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సెలవులు పొడిగించాలి

**తెలంగాణలో** సోమవారం నుండి బడులు ప్రారంభం అయ్యాయి. తీవ్రఎండలకు విద్యార్థులు తక్కువగా బడులకు వస్తున్నారు. వేడి వడగాలుల ప్రభావంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉన్నారు. సుమారు 48 డిగ్రీల వరకుఉష్ణోగ్రత నమోదు అవుతూఉంది. తీవ్ర ఉక్కపోత మధ్య ఇబ్బందులు పడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. పక్క రాష్ట్రంలో ఎండల తీవ్రతకు ఒంటిపూట బడులు పెట్టారు. వాతావరణం చల్లబడే వరకు మన రాష్ట్రంలో కూడా ఒంటిపూట బడులు లేదా వారం రోజుల పాటు సెలవులు ప్రకటించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలరెడ్డిజిల్లా

### బదలీలు చేయాలి

**రాష్ట్రప్రభుత్వం** పరిధిలోపనిచేస్తున్న ఉద్యోగులు చాలా మంది తమ ప్రాంతాలకు వెళ్లి,ఇతర జిల్లాల్లో పనిచేస్తున్నారు. కన్నవారిని, కుటుంబ సభ్యులను వదలి చాలా దూరం వెళ్లి పని చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు. చాలా మనోవేదనను చెందుతున్నారు. తాము ఒక చోట, తమ కుటుంబ సభ్యులు మరో చోట ఉన్నారని తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. ఇలా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టాలి. ఇలా ఇబ్బందులకు గురవుతున్న వారిని కనీసం ఉమ్మడి జిల్లాలకు అయినా బదలీ చేస్తే బాగుంటుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### అశ్లీలతను అరికట్టాలి

**ప్రస్తుతం** ఓటిటిల హవా కొనసాగుతోంది. ఓటిటిలు వచ్చాక ప్రజలు సినిమాలని సినిమా థియేటర్‌కి వెళ్లి చూడడం తగ్గించివేసి కుటుంబ సమేతంగా ఇంట్లోనే చూడడం ప్రారంభించారు. ఓటిటిలకి సెన్సార్ కట్‌లు లేకపోవడం వల్ల తమ వ్యూవర్‌షిప్ కోసం సినిమాలని, వెబ్‌సిరీస్‌లను అశ్లీలతతో కూడిన అలాగే అసాంఘిక కార్యకలాపాలతోకూడిన కంటెంట్‌తో డైరెక్ట్‌గా రిలీజ్ చేస్తున్నారు.ఇలాంటివాటిని కుటుంబ సమేతంగా చూసేటప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక ప్రపంచం మొత్తం అరచేతిలోకి వచ్చేసింది. ఇప్పుడు పిల్లలు, పెద్దలు అని తేడాలేకుండా ప్రతి ఒక్కరి చేతిలోకి స్మార్ట్‌ఫోన్ వచ్చేసింది. ఇటువంటి బోల్డ్ కంటెంట్‌తో కూడిన సినిమాలు, వెబ్‌సిరీస్‌లని ఓటిటిలలో చూడడం వల్ల పిల్లలు పెడదారి పట్టే అవకాశం ఉంది. కాబట్టి ఓటిటిలని సెన్సార్ షిప్ పరిధిలోకి తెచ్చి అశ్లీలతను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-బోయ వీరస్వామి, సోగనూర్, కర్నూలు

### పార్టీలకు మిగిలేది ఆశాభంగమేనా!

**కర్ణాటకలో** ఎన్నికలకు ముందు బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంది. బొమ్మై పాలన అధ్వాన్నంగా ఉంది. కర్ణాటక కమిషన్‌ల రాష్ట్రంలో పేరుపడిపోయింది. ఇవికాక ఆ రాష్ట్రంలో ఒకసారి గెలచిన పార్టీ వరసగా రెండోసారి గెలచిన దాఖలాలు లేవు.కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించడానికి ఇలా ఎన్నో కారణాలున్నాయి. కానీ తెలంగాణలో పరి స్థితి అలాలేదు. సంక్షేమ పథకాలకు మరోపేరులా చేసారు కెసిఆర్. కర్ణాటకలో బిజెపికి ఉన్నంత ప్రజావ్యతిరేకత టిఆర్ ఎస్‌కి లేదు.కర్ణాటకలోఉన్న సాంప్రదాయం తెలంగాణలోలేదు. ఇప్పటికెటిఆర్ వరుసగా రెండుసార్లు ఎన్నికల్లో గెలిచింది. గ్రూపు గొడవలు,కొట్లాటలతో సతమతవుతున్న కాంగ్రెస్, తెలం గాణకు ఏమీచేయని,ఏమీవ్వని బిజెపిలు అధికారంలోకి ఎలా వస్తాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### కష్టాల్లో పాడి రైతులు!

**రాష్ట్రవ్యాప్తంగా** పశు సంవర్థక శాఖలో ముప్పైవేల పోస్టులు భర్తీకావల్సి ఉంది.నాలుగు సంవత్సరాలుగా ఖాళీలభర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో పశువులకు వైద్యం అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లకు చేరుకున్నాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే పాడి రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. దాణా, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

-జి.వెంకటేష్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మద్దతు ధర రైతులకు ఊరట కల్పించేనా?

*దళారుల దోపిడీ నుంచి రైతాంగాన్ని విముక్తిచేసేందుకు 1966-67వార్షిక సంవత్సరంలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తున్నట్లు చెప్పింది. వాస్తవ పంట వ్యయానికి అనుగుణంగా ఎప్పుడు ఏ ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించలేదు. అందువలన అవి రైతాంగ ప్రయోజనాలను కాపాడలేకపోయాయి. ఏ పార్టీ ప్రభుత్వం కూడా తాము ప్రకటించే మద్దతుధరలకు చట్టబద్ధత కల్పించడం కానీ, పంటల కొనుగోళ్లకు బాధ్యత వహించడం కానీ చేయలేదు. మార్కెట్లో మద్దతు కన్నా పంటల ధరలు తగ్గినప్పుడు ప్రభుత్వమే భారత ఆహారసంస్థ (ఎఫ్‌సిఐ) ద్వారా పంటలు కొనుగోలు చేయిస్తానని చెప్పినా ఆచరణలో ఉద్దేశపూరితంగా విఫలమయ్యాయి. ఎఫ్‌సిఐ నామమాత్రపు కొనుగోళ్లకే పరిమితమైంది. పంటల అమ్మ కాలకు ప్రైవేట్ వ్యాపారులే రైతులకు శరణ్యమైనారు.*

**బొల్లిముంత సాంబశివరావు**

కేంద్ర ప్రభుత్వం మరోసారి మద్దతు ధరల మాయాజాలానికి తెర లేపింది. 2023-24 సంవత్సరానికి 23 పంటలకు మద్దతు ధరలను ప్రకటించింది. చెప్పిన మాట ప్రకారం సేద్యపు ఖర్చులపై అదనంగా 50 శాతం మద్దతు ధర ప్రకటించింది. ఫలితంగా ఈ మద్దతు ధరలతో రైతాంగం నష్టపోవడం, అప్పులపాలై సంక్షోభంలో కొట్టుమిట్టాడటం, ఆత్మహత్యలపరంపర కొనసాగడం ఎక్కువ అవుతుందేగాని తగ్గదు. వ్యవసాయమంత్రిత్వ శాఖ విభాగం కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ సిఫార్సుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా వ్యవసాయ ఖర్చులను తీసుకుని వాటి సరాసరి లెక్కించి కేంద్రానికి ధరల సిఫార్సులను నివేదిస్తుంది. తక్కువ పంట ఖర్చులను పరిగణనలోకి తీసుకుని ధరలను సిఫార్సులు చేయడంగానే ఉంటుంది. కనీసం ఈ సిఫార్సులను గాని, రాష్ట్రాలు పంపే సిఫార్సులను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ఇష్టానుసారంగా మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నది. మద్దతు ధరలకు గీటురాయిగా కేంద్రం తీసుకుంటున్న పంట ఖర్చులకు వాస్తవ, ఖర్చులకు చాలా వ్యత్యాసం ఉంది. ఎ2 విధానం ప్రకారం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు,కూలి, లీజుకి తీసుకునే భూమి, ఇంధనం నీటిపారుదల ఖర్చులు, పంట ఖర్చులుగా పరిగణించబడుతుంది.ఎ2+ఎఫ్ఎల్‌లో, ఎ2లో చేర్చని కుటుంబ ఖర్చు కూడా కలిగి ఉంటుంది. సి2 పద్ధతి అనేది ఎ2+ఎఫ్ఎల్‌పై అద్దెలు, యాజమాన్యంలోని భూమిపై స్థిర, మూలధనంపై వడ్డీ కూడా కలిపి మద్దతు ధర నిర్ణయించడం.కేంద్ర ప్రభుత్వం ఎ2 ఖర్చులలో భూమి అద్దె మినహాయించి మిగతావి పంట ఖర్చులుగా తీసుకుని మద్దతు ధరలను ప్రకటిస్తున్నది. ఎకరా వరి సేద్యపు ఖర్చుదాదాపు 35వేలు.దీనిసగటు దిగుబడి 22క్వింటాళ్లు. క్వింటా ఉత్పత్తి ఖర్చు 1600.దీనిపై 50 శాతం అదనంగా పెంచి మద్దతు ధర ప్రకటిస్తే 2400గా ఉండాలి. ప్రభుత్వం మాత్రం క్వింటా మేలురకం వరికి ఉత్పత్తి ఖర్చు 1470 రూపాయలుగా నిర్ణయించి దానిపై 50 శాతం పెంచి మేలు రకం ధాన్యానికి 2203 నిర్ణయించింది. సాధారణ రకానికి 2183 మద్దతు ధర ప్రకటించింది. ఎ2+ఎఫ్ఎల్ ప్రకారం ఎ2లో కలపని కౌలు ఖర్చు 15వేలు కలిపితే ఎకరా వరి పంట ఖర్చు 50 వేలు. క్వింటా వరి ఉత్పత్తి ఖర్చు రూ.2272. దానిపై 50 శాతం పెంచితే 3336 మద్దతు ధర ప్రకటించాలి. సి2 ప్రకారం ఎ2+ఎఫ్ఎల్‌లో కలపని అద్దెలు, అప్పులపై వడ్డీలను పంట ఖర్చులో అదనంగాఉంటుంది. ఈ వడ్డీ 8వేల దాకా ఉంటుంది. దీని ప్రకారం ఉత్పత్తి ఖర్చు 58వేలు. దాని ప్రకారం క్వింటా ఉత్పత్తి ఖర్చు 2636 రూపాయలు.దానిపై యాభైశాతం కలిపితే 3954 రూపాయలు మద్దతు ధర ఉండాలి. తెలంగాణలో ఎకరా పత్తి పంట సాగు వ్యయం 40వేలు కాగా, సగటు దిగుబడి ఏడు క్వింటాళ్లు. క్వింటా ఉత్పత్తి ఖర్చు 5,900 రూపాయలు.దీనిపై యాభై శాతం పెంచితే 7958 రూపాయల మద్దతు ధర ఉండాలి. కౌలు చెల్లింపు 12వేలు కలిపితే వడ్డీలు ఐదువేల కలిపితే సేద్యపు ఖర్చు 53,400గా ఉంది. దీని ప్రకారం క్వింటా ఉత్పత్తి ఖర్చు 7628 రూపాయలు. దీనికి 50 శాతం కలిపితే 11,442 రూపాయలు మద్దతు ధరగా ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొడవు పింజ పత్తికి 7020, మీడియం పత్తికి 6620 రూపాయలు. మిగతా పంటలకు కూడా ఈ విధంగానే కేంద్రం మద్దతు ధరలు ప్రకటించడం జరిగింది. ఈ వాస్తవాన్ని గమనిస్తే సేద్యానికి వాస్తవంగా రైతాంగం పెట్టేపెట్టుబడికి, ప్రభుత్వం నిర్ణయించిన పెట్టుబడికి చాలా ఎక్కువ తేడాఉన్న వాస్తవాన్ని గమనిస్తే కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర మోసం వలన రైతాంగం ఎంతగా నష్టపోతుందో అర్థమవుతుంది. దళారుల దోపిడీ నుంచి రైతాంగాన్ని విముక్తి





చేసేందుకు 1966-67 వార్షిక సంవత్సరంలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తున్నట్లు చెప్పింది. వాస్తవ పంట వ్యయానికి అనుగుణంగా ఎప్పుడు ఏ ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించలేదు. అందువలన అవి రైతాంగ ప్రయోజనాలను కాపాడలేకపోయాయి. ఏ పార్టీ ప్రభుత్వం కూడా తాము ప్రకటించే మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం కానీ, పంటల కొనుగోళ్లకు బాధ్యత వహించడం కానీ చేయలేదు. మార్కెట్లో మద్దతు కన్నా పంటల ధరలు తగ్గినప్పుడు ప్రభుత్వమే భారత ఆహారసంస్థ (ఎఫ్‌సిఐ) ద్వారా పంటలు కొనుగోలు చేయిస్తానని చెప్పినా ఆచరణలో ఉద్దేశపూరితంగా విఫలమయ్యాయి. ఎఫ్‌సిఐ నామమాత్రపు కొనుగోళ్లకే పరిమితమైంది. పంటల అమ్మకాలకు ప్రైవేట్ వ్యాపారులే రైతులకు శరణ్యమైనారు. తమ ఇష్టానుసారంగా ధరలు వ్యాపారులు ఇవ్వడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోళ్లకు తిలోదకాలు ఇచ్చింది. ఎఫ్‌సిఐ ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పుకుంది. ప్రజాపంపిణీ వ్యవస్థకు అవసరమైన బియ్యాన్ని మిల్లుల నుండి తీసుకుంటున్నది. పంటల కొనుగోళ్ల నుంచి వైదొలగడానికి రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీసే మూడు వ్యవసాయ చట్టాలను చేసి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిని ఉపసంహరించుకున్నట్లు ప్రకటన చేయక తప్పలేదు. మద్దతు ధరలకు చట్టబద్ధత గురించి పరిశీలించేందుకు కమిటీ వేస్తానని చెప్పి ఇప్పుడు దాని ఊసే ఎత్తడం లేదు. ప్రతి సంవత్సరం పంట ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి.1956లో ఎకరా పంట ఖర్చు 152 రూపాయలు. నేడు 35వేల రూపాయలు. 1956 దిగుబడి తక్కువగా ఉన్న రైతాంగం జీవనం సాఫీగానే సాగింది. ఇప్పుడు దిగుబడులు బాగా పెరిగినా, రైతాంగ జీవితం కల్లోల భరితంగా మారింది. అందుకు కారణం పంట ఖర్చులు పెరగడం, న్యాయమైన ధరలు లభించక సేద్యం గిట్టుబాటు కాక రైతాంగం అప్పుల్లో కూరుకుపోతున్నారు. కేంద్ర నాయకత్వం ఎన్డీయే కూటమి మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని చెప్పి అందుకు విరుద్ధంగా రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరుపుతున్నది. ఫలితంగా వ్యవసాయం నష్టంగా మారి రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇదే కేంద్ర ప్రభుత్వం 2022 నాటికి రైతులకు ఇచ్చిన 'కానుక'. దేశవ్యాప్తంగా ప్రతి రైతుపైన దాదాపు లక్ష రూపాయల అప్పు ఉంది. ఆంధ్రప్రదేశ్ తలసరి రైతాంగం అప్పు 2,45,554గా ఉన్నట్లు పార్లమెంట్‌లో వ్యవసాయ శాఖమంత్రి ప్రకటించారు. తెలంగాణ రైతాంగ తలసరి అప్పులు 1,52, 121 రూపాయలు.ఆ తర్వాత స్థానంపంజాబ్‌ది. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో రైతుల తలసరి అప్పు లక్షపైగా ఉంది. ఈ అప్పులు తీర్చడానికి ఉన్న కొద్దిపాటి సేద్యపు భూమి, ఇతర ఆస్తులు అమ్మినా అప్పులు తీరక, బ్యాంకు అధికారుల, వడ్డీ వ్యాపారులు పెట్టే వేధింపులు, అవమానాలు భరించలేక, అప్పులు తీర్చేమార్గం కానరాక, రైతాంగం బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. గత 18 సంవత్సరాల కాలంలో 3 లక్షల 50వేల మంది రైతులు బలవన్మరణాల పాలయ్యారు. 1995-2014 మధ్య 2,96,438 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2018-20 సంవత్సరాల మధ్య 17వేలమంది రైతులు ఆత్మహత్యలకు గురయ్యారు. రోజూ 30మంది రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు.2.6కోట్ల మంది వ్యవసాయ కూలీలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. ప్రతి సంవత్సరం వందలాది రైతులు ప్రాణాలు కోల్పోయారు. దేశంలో సరళీకరణ ఆర్థికవిధానాల అమలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందం, వ్యవసాయ ఒప్పందాలను ఆమోదించడంతో దేశీయ వ్యవసాయరంగంలోకి, సామ్రాజ్యవాదులు, ముఖ్యంగా అమెరికా, దాని అనుబంధ సంస్థలు ప్రవేశించడానికి భారత పాలకులు దేశ తలుపులు బార్లా తెరిచారు. వాటి విత్తనాలు, ఎరువులు, తెగుళ్ల దేశంలోకి దిగుమతి కావడం, తెగుళ్ల నివారణకు ఆ సంస్థ పురుగుమందుల విక్రయాలు విపరీతంగా పెరగడంతో రైతాంగానికి సేద్యం మోయలేని భారంగాతయారైంది. మన వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టి ఆహారధాన్యాలకు తనపై భారతదేశం ఆధారపడేలా చేసుకునేందుకు ప్రపంచ మార్కెట్లో దాని ఆహార ఉత్పత్తులు చౌకగా లభ్యమయ్యేలా చేస్తున్నది. అందుకు భూ ఎస్టేట్‌దారులకు పెద్దఎత్తున సబ్సిడీలు అందిస్తున్నది. ఒక్కో భూ ఎస్టేట్‌దారులకు యేటా లక్షల దాకా సబ్సిడీ అందిస్తున్నది. చిన్న రైతులకు మాత్రం నామమాత్రపు సబ్సిడీనే లభిస్తున్నది. యూరోపియన్ యూనియన్ ఉమ్మడి బడ్జెట్‌లో 40 శాతం వ్యవసాయ సబ్సిడీలకు కేటాయిస్తున్నది. భారత రాజ్యాంగానికి ప్రభు త్వం ఇస్తున్న సబ్సిడీ 16వేలు మాత్రమే. ●

# యుద్ధనీతి గీత దాటుతున్న పుతిన్


**బుమరెడ్డి**

ఫిబ్రవరి 24, 2022న ప్రారంభమైన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 470 రోజులు దాటుతూ ఏడాదిన్నర కాబోతున్న తరుణంలో రోజురోజుకు తీవ్రరూపం దాల్చి భీకరంగా కొనసాగుతూ యుద్ధనీతిని మంటగలిపి మానవత్వాన్ని మాయం చేస్తూ సాగుతున్న విషయం మనకు తెలుసు. దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతంలోని నైపర్ నదిపై 68ఏళ్ల క్రితం నిర్మితమైన కఖోవ్కా డ్యామ్ జూన్ 06, 2023న పేల్చివేయబడడంతో రానున్న రోజుల్లో ఉక్రెయిన్ ప్రజానీకం అత్యంత ప్రమాదకర మానవీయ, పర్యావరణ సంక్షోభంలోకి నెట్టబడినట్లు నిపుణుల అభిప్రాయాలతో స్పష్టం అవుతున్నది. ప్రస్తుతం రష్యా సైన్యం ఆధీనంలో ఉన్న ఉక్రెయిన్‌లోని 2000 చదరపు కిలోమీటర్ల నీటి సంపద కలిగిన అతిపెద్దదైన డ్యామ్‌గా కఖోవ్కా జలాశయానికి పేరుంది. డ్యామ్ పేలిపోవడంతో లోతట్టు ప్రాంతాలకు చెందిన 20వేలకు పైగా సామాన్య జనం నిరాశ్రయులై ఆవాసాలు, రహదారులు, 55వేల హెక్టార్ల అడవులు, హరిత క్షేత్రాలు, ముఖ్యమైన చిత్తడి నేలలు, మౌలిక వసతుల నిర్మాణాలను క్షణాల్లో కోల్పోవలసి వచ్చింది. కఖోవ్కా డ్యామ్ పేలక ముందు 19 ఘనపు కిమీ నీటి నిలువ ఉండగా నేడు కొద్దిపాటి నీరు మాత్రమే మిగిలి ఉంది. దాదాపు ఏడు లక్షల ఉక్రెయిన్ వాసులకు తాగు నీరందిస్తున్న డ్యామ్ పేలిపోవడంతో సమీప నగరాలైన ఖెర్సన్, మర్హనెట్స్, పోక్రోవ్ లాంటివి తాగునీటి తీవ్ర కొరతను ఎదుర్కోనున్నాయి. కరెంటు, తాగునీరు, ఆహారం దొరక్క ప్రజలు నిత్యం అలమటిస్తున్నారు. 24 ఫిబ్రవరి 2022 నుంచి నేటి వరకు తొమ్మిదివేల వరకు సామాన్యుల మరణాలు, 15వేలకు పైగా గాయపడడం జరిగింది. ఉక్రెయిన్ సైన్యంలో 20వేల మరణాలు, 1,30,000 మంది గాయపడ్డారు. రష్యాసైనికుల్లో 66,300 మరణాలు, 2,31,700 మంది గాయాలపాలయ్యారు. డ్యామ్ పేలడంతో రానున్న రోజుల్లో సాగు, తాగు నీటికి కరవు ఏర్పడనుంది. డ్యామ్ పేలిన తరువాతి క్షణాల్లో ప్రవహించిన తీవ్ర వరదలకు పంటలు పూర్తిగా కొట్టుకుపోవడం, నేలపై ఉన్న సారవంతమైన మట్టిపొరలు కొట్టుకుపోవడంతో భవిష్యత్తులో అనేక ఏళ్లపాటు పంటలు పండడం ప్రశ్నార్థకంగా మారనుందని పర్యావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. క్షణాల్లో భయంకర వరదలు రావడంతో దాదాపు 1,60,000 జీవరాశులు,20వేల పక్షిజాతుల మనుగడ సంక్షోభంలో పడిందని తెలుస్తున్నది.కఖోవ్కా డ్యామ్‌లోని అనేక జాతుల చేపలు,ఇతర జలచరాలు వరదలో కొట్టుకుపోయి సముద్రలవణ జలంలో కలవడంతో అవి చనిపోవచ్చని విచారం వ్యక్తంచేస్తున్నారు. జీవవైవిధ్యం దెబ్బతినడంతో పర్యావరణ విపత్తు అంచున దక్షిణం ఉక్రెయిన్ నిలబడి ఉందని హెచ్చరిస్తున్నారు. డ్యామ్ పేల్చివేత వల్ల యూరోప్‌లోని అతిపెద్ద న్యూక్లియర్ పవర్‌ప్లాంట్ జపోరిజియా కఖోవ్కా జలాశయం (150 కిమీదూరంలో ఉన్నం దున) ప్రమాదంలో పడిందని కూడా ఆవేదన వ్యక్తం అవుతున్నది. గత 8నెలలక్రితమే మూసివేసిన ప్లాంట్‌కు అవసరమైన నీరు దొరకని దుస్థితి వచ్చింది. రష్యా పేల్చి వేసి ఉండవచ్చని నమ్ముతున్నవేళ వరదల్లో డ్యామ్‌జలాలు కలుషితమై రానున్న రోజుల్లో తాగునీటి కొరతతోపాటు తీవ్ర అనారోగ్యాలుకూడా రానున్నాయని తెలుస్తున్నది. రానున్న ఏళ్లలో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కోనున్నారని, నేటికైనా పుతిన్ పుట్టించిన యుద్ధానికి శాశ్వత పరిష్కారం దొరకాలని, మానవీయ విత్తులు నాటాలని కోరుకుందాం. ●

# రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

**రామ కిష్టయ్య సంగనభట్ల**

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టుమిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది. రక్తం ఎ, ఒ,బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్ లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న 'ప్రపంచ రక్తదాతల దినోత్సవం' ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపుకుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు సురక్షితమైన రక్తం అవశ్యకతను తెలియచేసేందుకు రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరిచే విధానాలను మెరుగుపరుచుకునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి, రక్తదానం ఎలా చేయాలి? ఎవరు చేయాలి. ఎవరు రక్తదానానికి అర్హులు. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం.రక్తదానం చేయాలంటే చాలా మంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడుతుంటారు.అయితే దీనిపై ప్రతిఒక్కరికి అవగాహన రావాలి.ఎంత రక్తం బయటికిపోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతుంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్యశాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించారు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కొనుగొన్నాడు. అవి ఎ,బి, ఎబి, ఒ అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్‌గా వర్గీకరణ చేశారు.రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించాలనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డిరంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని 'ప్లాస్మా' అంటారు. దీని దిగువన అతి తక్కువ మందంతో ఉండే తెల్లటిపొర తెల్లరక్త కణాలు, అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్తకణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవుతూంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగ్గినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని 'గ్రహీత' అని ఇచ్చే వ్యక్తిని 'దాత' అని అంటారు. 'ఒ'గ్రూప్ రక్తం కలిగిన వారిని 'విశ్వదాత' అని ఎబి గ్రూపుల రక్తం కలిగినవారిని 'విశ్వగ్రహీత' అనిఅంటారు. రక్తం రంగు చూడడానికి అంతా ఒకేలా ఎర్రగా కన్పించినా కొంత మంది రక్తం కొన్ని గ్రూపుల వారికే ఉపయోగపడుతుంది. ఎవరు ఎవరికి రక్తం దానం చేయవచ్చంటే ఎబి గ్రూప్ వారు ఎబిగ్రూప్‌కి, ఎ గ్రూప్ వారు ఎబి గ్రూప్ వారికి, బి గ్రూప్ వారు బి, ఎబి





గ్రూపుల వారికి, 'ఒ'గ్రూప్ వారు ఎ,బి, ఎబి, ఒ గ్రూప్‌ల వారందరికి దానం చేయొచ్చు. అదే విధంగా ఎవరు ఎవరి నుంచి రక్తం తీసుకోవచ్చంటే ఎబి గ్రూప్ వారుఅన్ని గ్రూపుల వారినుంచి, బి గ్రూప్ వారు బి,ఒ, గ్రూపుల వారి నుంచి, ఎ గ్రూప్ వారు ఎ,ఒ గ్రూపుల వారి నుంచి 'ఒ' గ్రూప్ వారు 'ఒ' గ్రూప్ నుంచి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలి. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసులోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీరేటు, గుండె కొట్టుకునేస్థితి, సాధారణంగా ఉన్న వారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3-4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయవచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్‌సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైన వారికే కాదు, దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చేప్రమాదం తగ్గుతుంది.తరచూ రక్తదానం చేయడంవల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతంపూర్తిగా నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం కేన్సర్ బారినపడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్తపరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్యవంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు.కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలోఉండి శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్‌వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది.యేటా మనదేశంలో నాలుగుకోట్లయూనిట్ల రక్తం అవసరమవుతుంటే అందుబాటులో ఉన్నదికేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే. మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతిరోజూ కనీసం 38వేల మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం 'ఒ' గ్రూప్. దేశంలో యేటా కొత్తగా 10 లక్షల మంది కేన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కిమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తంఉంటే సుమారుగా ఒక యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దానివల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్యవంతుడైన దాత ప్రతి 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం ఏడు రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. ●

# ఆర్డినెన్స్‌పై ఎవరినీ సంప్రదించలేదు



## రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

జగదాంబ, జూన్ 13, ప్రభాతవార్త

ఆర్డినెన్స్‌పై ఎవరినీ సంప్రదించలేదని వైఎస్సార్సీపి షా దాడి తర్వాత, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎపి ప్రత్యేక హోదా హామీని బిజెపికి గుర్తుచేసింది. బిజెపి-టిడిపి పొత్తుపై సంచలనం రేపిన తర్వాత దాడులు జరుగుతున్నా. ఇ కుమార్ అన్షుమాన్ అట్‌ది రేటాఫ్ టైమ్స్ గ్రూప్‌డాట్‌కామ న్యూఢిల్లీ: విశాఖపట్నంలో జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీపి ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్రస్థాయిలో విరుకుపడిన మరుసటిరోజే బిజెపి దాడిపై వైఎస్సార్సీపి స్పందించింది. ఎపిలో బిజెపికి ప్రచారం చేయడం కష్టంగా ఉంది. ఎక్కడికి వెళ్ళినా ప్రతే ్యక హోదా, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకణ, సైత్‌కోస్ట్‌లోని వైజాగ్‌స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ గురించి కేంద్ర హోంమంత్రి అమిత్‌సా ప్రారంభింఇన ఒకరోజు తర్వాతప్రజలు అడుగుతున్నారు. విశాఖపట్నంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో దాడికి దిగిన ఆ పార్టీస్పందిస్తూ... రాష్ట్రంలో బిజెపి పోలరైజేషన్ వ్యూహం పనికిరాదని...ఎన్నికల్లో స్వతంత్రంగానే పోటీచేస్తామని స్పష్టంచేసింది. ఎపిలో ఎక్కడ చూసినా ప్రచారం చేయడం బిజెపికి ఇబ్బందిగా మిగతా 7లో

# రెండు, మూడు వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి



విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

జీవీఎంసీ రెండో వార్డు, మూడో వార్డుల్లో 1 కోటి 5 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు మిగతా 7లో

# న్యాయం జరగని కార్యకర్తలకు తగిన రీతిలో న్యాయం జరిగేలా సీఎం జగన్ చర్యలు





## రాజ్య సభ సభ్యుడు విజయ సాయి రెడ్డి

7లో

# శ్రీకృష్ణ యువజన సేవాసంఘం కమిటీ ఆధ్వర్యంలో శ్రీకనకమాంబ అమ్మవారి పండుగ మహోత్సవంలో కాయల





విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

విశాఖపట్నం 25వ వార్డు సీతంపేటలో శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సుమారు 100 సంవత్సరాల క్రితం నుంచి వెలసియున్న శ్రీకనకమాంబ అమ్మవారి (గ్రామదేవత) పండుగ జూన్ 11 నుంచి 13 వరకు జరుగు పండుగ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి కెవిఆర్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. అనంతరం అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ఎల్లవేళలా అమ్మవారి కృపా కటాక్షం ప్రజలందరిపై ఉండాలని వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# అమిత్ షా సభ విజయవంతం

## - వైసీపీ మంత్రుల మాటల్లో వాస్తవం లేదు

## : బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహారావు



6లో

# కమలానికి బురద అంటించగల సమర్థులు పచ్చకోవర్టులు



## రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

జగదాంబ, జూన్ 13, ప్రభాతవార్త

కమలానికి బురద అంటించగల సమర్ధులు పచ్చకోవర్టులు, విపక్షనేత ఒక ప్లాన్‌ప్రకారమే తమ పార్టీ నుంచి వీరిని బిజెపిలోకి పంపించారని అలాంటి వారు రాసే స్క్రిప్ట్‌కి విలువ ఏముంటుందని రాజ్యసభ సభ్యుడు ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



## జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



7లో







యలమంచిలి పట్టణంలో పాత స్టేట్‌బ్యాంక్ సమీపంలో విశాఖ డెయిరీ వారి ఆధ్వర్యంలో నూతన షాపును ప్రారంభించారు. ఈ షాపు ప్రారంభోత్సవానికి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. విశాఖ డెయిరీ యూనిట్లకు సంబంధించిన ప్రొడక్ట్స్‌ను అందుబాటులో తెచ్చేవిధంగా అన్ని ప్రాంతాల్లోనూ విస్తరిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ బోర్డు మెంబర్లు, ఆడారి వెంకట్, యలమంచిలి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త, యలమంచిలి)

# భారతదేశం ఆరోగ్య దౌత్యాన్ని పశ్చిమ దేశాలు కొనుగోలు చేయాలి

## రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

6లో

# జగన్మోహన్‌రెడ్డి పాలనకు బ్రహ్మరథం పడుతున్న జనం

## - గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్

11లో

# జగనన్న విద్యాకానుకలు.. తల్లుల సొంత అవసరాలకు వినియోగం



- ప్రైవేట్ కాలేజీల్లో చదివే విద్యార్థుల భవిష్యత్ గాల్లోపెడుతున్న తల్లులు
- ముఖ్యంగా ఐటిఐ కాలేజీల్లో నెలకొన్న వైనం
- గతంలో కాలేజీలకు డైరెక్టుగా ఫీజు రియంబర్సుమెంట్ చెల్లింపు
- కాలేజీ ఫీజులు తల్లిదండ్రుల చేతులమీదుగా చెల్లించాలనే జగన్ ఆశయాలకు తల్లిదండ్రులు తూట్లు

7లో

# జిల్లాలో 160 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రతిపాదనలకు ఆమోదం



## జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



7లో

# ట్రాక్టరు మోటార్‌బైక్ ఢీ : ఇద్దరుకి తీవ్రగాయాలు





రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెంలో మంగళవారం సాయంత్రం మోటార్ బైక్‌ను ట్రాక్టరు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరుకి తీవ్రగాయాలు అయ్యాయి. సర్పంచ్ నాగేశ్వరరావుతో బాటు స్థానికులు ప్రమాదంలో ఉన్న ఇద్దరుని జెడ్డంగి పిహెచ్‌సికి తరలించారు. ఎటికాలనీ గ్రామానికి చెందిన మేలేటి దుర్గ తన తండ్రి సీతబాబుతో కలిసి చేబ్రోలులో తన సోదరుడు ఇంటి వద్ద సత్తెమ్మతల్లి పండుగకు వెళ్ళి తిరిగి మోటార్‌బైక్‌పై వస్తుండగా చెరుకుంపాలెం సమీపంలో జెడ్డంగివైపు నుండి ఎదురుగా వెళ్తున్న ట్రాక్టరు ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్రగాయాలు అయ్యాయి. జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ ప్రాథమిక వైద్యసేవలను చేసి ఏలేశ్వరం సిహెచ్‌సికి రిఫర్ చేసారు. దుర్గ తలకు బలమైన గాయాలు అయ్యాయని, కాలుకు కూడా గాయాలు అయినట్లు వైద్యాధికారిణి తెలిపారు. స్టాఫ్‌నర్స్‌లు శిరీష, సత్యవేణి వైద్యసేవలను అందించారు. సీతబాబు కాలుకు కూడా గాయాలు అయ్యాయన్నారు.



# గొబ్బిలమడుగులో తాగునీటి పథకం పనిచేయక ఇబ్బందులు

రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ గొబ్బిలమడుగు గ్రామంలో ఉన్న త్రాగునీటి పథకం పనిచేయక ప్రజలు నీటి ఇబ్బందులకు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈవిషయంపై పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి వంశీని ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా విద్యుత్ మోటార్ పాడవ్వడంతో మరమ్మత్తులకు పంపించామన్నారు. త్రాగునీటి పథకానికి బోరు ఉన్న ప్రదేశానికి దూరం ఎక్కువగా ఉండటం వలన తరుచుగా ఈసమస్య వస్తుందన్నారు.సర్పంచ్ సవిరాల చంద్రుడుని ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా 2018సం.లో ఈత్రాగునీటి పథకాన్ని నిర్మించారని, నేడు శిథిలావస్థతికి చేరిందన్నారు. 10 వేల లీటర్లు నీటి నిల్వ సామర్థ్యం గల ఈ పథకంలో పూర్తిగా నింపితే పడిపోయేలా ఉందన్నారు. నీటి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# గాలి వాన బీభత్సం : విరిగిన విద్యుత్ స్తంభాలు





రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులుతో భారీ వర్షం కురిసింది. ఈవర్షానికి జెడ్డంగి యంపిపి స్కూల్ సమీపంలో ఓయింటి వద్ద కొబ్బరిచెట్టు విరిగి విద్యుత్ లైన్‌పై పడటంతో మూడు విద్యుత్ స్థంబాలు విరిగిపోయాయి. బుధవారం ఉదయం ఆలైన్‌కు విద్యుత్ పునరుద్ధరణ జరుగుతుందని ఇన్‌చార్జి ఏఇ గంటి సురేష్‌కుమార్ తెలిపారు. చెరుకుంపాలెంలో తాటాకుపాకలో కొనసాగుతున్న హోటల్‌పై చెట్టు పడింది. ఈ ప్రమాదంలో పాక పూర్తిగా ధ్వంసం అయ్యిందని చిరు వ్యాపారి ముక్కా రమణ కన్నీటి పర్యంతమయ్యారు. సర్పంచ్ నాగేశ్వరరావు ఈతాటాకు ఇంటిని చూసారు. గాలి భీభత్సం వల్ల చెరుకుంపాలెం రహదారి ప్రక్కనే ఉన్న రిజర్వు పారెస్టులో టేకు వనాలు విరిగిపోయాయి.

# ఉపాధి హామీ కనీస వేతన పనిని కల్పించాలి : ఏపిడి భాగ్యారావు



రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త

ఉపాధిహామీ కనీస వేతనం వచ్చేలా పనిని కల్పించాలని ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు అడ్డతీగల క్లస్టర్ ఏపిడి బాగ్యారావు సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో ఏపిఓ సురేష్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపిఓ మాట్లాడుతూ సొషల్ ఆడిట్‌కు రికార్డులను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎండబారిన వేతనదారులు పడకుండా ఉదయం 10 గంటల సమయానికే కొలతలు తగ్గ పని జరిగేలా చూడాలన్నారు. ఈసమావేశంలో ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ ఎన్.వి.వి.వి.శ్రీనివాసరావు, టిఎలు, బిఎఫ్‌టిలు శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారెడ్డి, పెంటన్నదొర, దుర్గాశ్రీను, లక్ష్మమ్మ, లోవకుమారి, తులసి తేజస్విని, ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణంలో భూములను కోల్పోయే రైతులకు గ్రామసభ

రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులుల్లో భాగంగా చెరుకుంపాలెం.. జెడ్డంగి గ్రామాలు మధ్య భూములను కోల్పోయే 40 మంది రైతులకు 14 తేదీ బుధవారం జెడ్డంగి సచివాలయం వద్ద గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. రైతులు తమ ఒరిజినల్ భూమి రికార్డులను ఈసభకు తీసుకుని రావాలన్నారు. రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభం బన్సల్ ఈసభకు వస్తున్నారని తహశీల్దారు వెల్లడించారు.

# బయ్యవరం సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడీఓ రవికుమార్




కశింకోట, జూన్ 13 ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరం గ్రామంలో మంగళవారం కశింకోట ఎంపిడీఓ వివి రవికుమార్ మరియు మండల విస్తరణ అధికారి బయ్యవరం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డును సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు చేరేటట్లు సచివాలయ సిబ్బంది పనిచేస్తున్నారో లేదో అని ఆరా తీసారు.ప్రభుత్వం చేపట్టిన పథకాలను సకాలంలో ప్రజలకు అందే విధంగా పనిచేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కశింకోట పంచాయతి అధికారి కే.రమేష్ సచివాలయ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుకల పంపిణీ



కశింకోట జూన్ 13 ప్రభాతవార్త

మండలంలోని అన్ని జిల్లాపరిషత్ హైస్కూల్ మండల పరిషత్ పాఠశాలలకు మంగళవారం విద్యార్థులకు జగన్న విద్యా కానుకలు అన్ని పాఠశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు మరియు పాఠశాలలోని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చేతుల మీదుగా విద్యార్థులకు జగన్ అన్న కిట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దారని తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులకు పిల్లల విద్య కోసం భారం లేకుండా ప్రభుత్వమే పుస్తకాలు,అచ్చు పుస్తకాలు, నోటి పుస్తకాలు, బట్టలు, బూట్లు, బెల్టులు అన్ని సమకూర్చి ప్రతి విద్యార్థికి అందజేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు పథకంలో కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దారని అన్నారు. విద్యారంగంలో అన్ని రకాలుగా వసతులు కల్పించి విద్యార్థులను మంచి విద్యావంతులుగా తయారు చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం ఎంపీటీసీ లెగిసెట్టి భవానీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం ఆరోగ్య దౌత్యాన్ని పశ్చిమ దేశాలు కొనుగోలు చేయాలి



జగదాంబ, జూన్ 13, ప్రభాతవార్త

భారతదేశం యొక్క ఆరోగ్యదౌత్యాన్ని పశ్చిమ దేశాలు కొనుగోలుచేయాలి ఒఎస్‌టి కోవిడ్-19 ఆరోగ్య సంసిద్ధత కోసం కలిసి రావడం యొక్క ప్రాముఖ్యతను ప్రపంచం గ్రహించింది. ఆరోగ్య అత్యవసర పరిసిథతులకు సమర్థవంతంగా ప్రతిస్పందించడానికి గ్లోబల్ హెల్త్ ఆర్కిటెక్చర్‌ను బలోపేతం చేయడానికి భారతదేశం దాని జి20 ప్రెసిడెన్సీ కింద ఇప్పటికే కట్టుబడి ఉంది. గ్లోబల్‌హెల్త్‌ద సెక్యూరిటీ ఎజెండాలో జి20కి చాలా ఆఫర్లుఉన్నాయని, ప్రధాని నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ఎబోలా, ఇన్‌ప్లుఎంజా, యాంటీబయాటిక్ రెసిస్టెంట్ పాథోజెన్‌లు, అంటువ్యాధులు ఇవపరీతంగా వ్యాప్తిచెందుతున్న నేపథ్యంలో రాబోయే ఐదేళ్ళలో ఆరోగ్య భద్రతను మెరుగుపరచాలని 100 దేశాలు ఆయన కోరారు.

## ఒక ఆరోగ్యం-భారతదేశం యొక్క జి20 ఎజెండాలో కీలకమైన అంశం:

అటువంటి భాగస్వామ్యాలను ప్రారంభించడానికి ఒక ప్రత్యేక భావన, భారతీయ ఆరోగ్యవ్యవస్థ ఆరోగ్యసేతు వంటి నిఘా సాధనాలను ఆపరంభించడం ద్వారా కొన్ని అద్భుతమైన ముందస్తు, చురుకైన దశలను ప్రారంభించింది. ఇది 360 డిగ్రీల ప్రతిస్పందన, న్యూఢిల్లీ తన ఆరోగ్య కార్యక్రమాల్లో మౌళిక సదుపాయాలు, లాజిస్టిక్స్, సాంకేతిక భాగాలను పెంచడానికి అత్యవసర నిధులను ఉపయోగించినట్టఇకి ప్రపంచం గమనించింది. గ్లోబల్ సౌత్ భాగస్వామ్య దేశాల మధ్యసహకారాన్ని పెంపొందించడంలో మిగులు అందిస్తూ బిలియన్ ప్లస్ జనాభాకోసం న్యూఢిల్లీ తన ప్రయత్నాలను డిజిటల్ హెల్త్‌ఓ సమర్థించడం ముఖ్యం. అందుబాటులో ఉన్న, సరసమైన వైద్య ్యపరమైన ప్రతిఘటనలు, వ్యాక్సిన్‌లు, థెప్యూటిక్స్, డయాగ్నోస్టిక్స (విటిడిలు) అందించడానికి బలమైన సాంకేతిక, పారిశ్రామిక, ఆర్థిక మూలాధారాలను కలిగి ఉన్నామని భారతదేవం స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్యదౌత్యంలో ప్రపంచానికి, భారతదేశానికి ది చాలా బలమైన సంకేతం గ్లోబల్ సౌత్ అభివృద్ధి చెందిన ఎన్‌క్లేవ్ కాదని గుర్తుంచుకోవాలి. ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలు, తక్కువ అభివృద్ధి చెందిన, అభివృద్ధిచెందని దేశాల యొక్క తక్కువ ఆదాయ ఆర్థికవ్యవస్థలను పాస్ చేసు ఒతది. ఈ దేశాలు మహమ్మారి యొక్క అసమాన భారాన్ని భరించాయి. ఇప్పుడు వారందరికి సహాయం కావాలి ఎందుకంటే వారు తక్కువ తలసరి ఆదాయంతో ఉన్నారు. పెద్ద విపత్తులను నిర్వహించడానికి మౌళిక సదుపాయాలు లేవు. ప్రపంచ మారాలని భారతదేశం కోరుకుంటుంది. వైద్యఉత్పత్తులు, ఆహారం, ఎరువుల ప్రపంచ సరఫరాను రాజకీయం చేయాలనుకుంటుంది. ఇది వసదైవ క్యాసెన్సెస్ అని భారతదేశ తత్వశాస్త్రంతో బాగా కలిసిపోయింది. అది ఈ సమావేశాల తర్వాత తుంబకం (ఒక భూమి, ఒకకుటుంబం, ఒక భవిష్యత్). న్యూఢిల్లీ ఆరోగ్య దౌత్యం అనేది ప్రపంచ ఆరోగ్య సమానత్వం, భద్రత, ప్రజారోగా ్యన్ని బలోపేతం చేయడం. ఆరోగ్యం, రాజకీయాలు మిళజతం కావాలని అన్ని దేశాల జాతీయ ప్రాధాన్యతనలో భాగం కావాలని ఇది కోరుకుంటుంది. ఇది అంత తెలివైన పనికాదని భారత్‌కు తెలుసు .ఎయిడ్స్ మహమ్మారి కేసును పరిగణించండి. ఇది 1990 మధ్యలో ప్రపంచాన్ని నాశనం చేసింది. హెచ్ఐవి/ఎయిడ్స్ కోసం వాషింగ్టన్‌యొక్క ప్రపంచ నిధులను పెంచడానికి బిల్‌క్లింటన్ పరిపాలనను బలవంతంచేసింది. ఇదంతాకాదు,క్లింటన్ అడ్మినిస్ట్రేషన్ కూడా తన విదేశాంగ విదానాన్ని మార్చుకుంది. అంటువ్యాధులపై ఎక్కువ దృష్టిపెట్టింది. ఆపై ప్రపంచ బ్యాంకు, ఇతర ఇంటర్నేషనల్ ఏజెన్సీలు కూడా ఆరోగ్య సంబంధిత ప్రాజెక్టులకు రునాలు ఇవ్వడం ప్రారంభించాయి. అనేక అభివృద్ధి చెందిన దేశాలు మహమ్మారికి వ్యతిరేకంగా తమ పోరాటంలో సమిష్టిచర్యను సమీకరించడానికి రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించలేదు. గుర్తుంచుకోండి. వైద్యపరికరాల సరఫరాలో కొరత కారణంగా, యుఎస్, యూరప్ ఎన్95 మాస్‌కల ఎగుమతులను నిలిపివేసాయి, అనేక దేశాల ఎయిన్‌పాలసీలో ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయని గుర్తుంచుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా తమ ఆర్థికప్రయోజనాలను పెంపొందించుకోవడానికి , ఇతర దేశాలతో తమ సంబందాలను కొనసాగించడానికిఇటువంటి విధానాలు ప్రభావవంతమైన శక్తి సాధనాలుగా మారుతున్నాయని నేను చెబుతాను, ఇది కొత్తదికాదు 1851 మరియు 1894మధ్య, మెడికల్ అడ్మిన్ దేశీయ డిమాండ్లను నేను ఎక్కడో చదివాను, అంతర్జాతీయ సదసు ఉసలో కలరా, ప్లేగు, మరియు పసుపు జ్వరాలపై చర్చించడానికి వివిధ యూరోపియన్ దేశాలను చెందిన ఇనస్టేటర్లు, శా స్త్రవేత్తలు సమావేశమయ్యారు. అంతర్జాతీయ ఆరోగ్య సంస్థను సృష్టించాల్సిన అవసరం ఉందని ప్రపంచం భావించిందని,చివరికి 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్) ఏర్పడింది. దేశాలు మళ్లీ వచ్చాయి. యూరప్ కలరా బారిన పడిన సమయంలో 19వ శతాబ్దపుప్రారంభంలో వ్యాప్తిచెందడం ప్రపంచ ఆరోగ్య పాలనను రూపొందించడానికి భారతదేశం ఆరోగ్య డిప్లొమాసిని తీవ్రంగా ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యదౌత్యం దేశం నుండి దేశానికి మారుతూ ఉంటుంది. అయితే ఇది ఒక ప్రభావవంతమైన విండోను తెరుస్తుంది. మరియు అంతర్జాతీయ ఆరోగ్యసంస్థలకు దేశం యొక్క విధానాన్ని అలాగే ప్రాంతీయ, ప్రపంచ ఆరోగ్య సవాళ్ళకు వారి ప్రతి స్పందనను చూపుతుంది. ప్రపంచ ఆరోగ్య ప్రాధాన్యతలు మారాలని భారత్ కోరుకుంటోంది. ప్రజారోగ్యంకోసం దేవాలు అధిక వనరులను కేటాయించడం ఎందుకు ముఖ్యమో మోడీ తరచుగా పునరుద్ఘటించారు. ప్రపంచంలోని మారుతున్న వ్యవస్థలతో, ఆరోగ్య సమస్యలు ఆరోగ్యసంరక్షణ నిపుణుల నియంత్రణకు మించి కదులుతున్నాయని, మరియు విధాన రూపకర్తలు, కార్పొరేట్లు మరియు పౌరసమాజ కార్యకర్తల ప్రమేయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత, ఆరోగ్యం భద్రతా కోణాన్ని పొందింది. ముఖ్యంగా మానవ భద్రతా చట్టంలో ఆరోగ్య ఆందోళనలు దేవ జాతీయ భద్రత, రాజకీయ స్థిరత్వంకోసం ప్రతే ్యక్ష మరియు పరోక్ష ప్రబావాలతోకూడిన అధిక రాజకీయాలుగా పరిగనించబడుతున్నాయి. అంటువ్యాధులు, నాన్‌కమ్యూనికేబుల్ వ్యాధులు, జీవసంబంధమైన బెదిరింపుల యొక్క ట్రాన్‌సబోర్డర్ వ్యాప్తిలో పెరుగుదలను భారతదేశం పదేపదే ప్రపంచానికి గుర్తుచేసింది. చివరికి మిత్రపక్షం సామాజిక, రాజకీయ అశాంతికి మూలంగా మారుతుంది మరియు దౌత్యపరమైన ఉద్రిక్తతలను సృష్టిస్తుంది. ఇది మారాలి ఎందుకంటే ఆరోగ్యదైత్యం దేవాలలో మరియు దేశాలమధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది.ఇది మారాలి ఎందుకంటే ఆరోగ్య దౌత్యం దేశాలలో, దేశాల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. సహకార చర్యకోసం ప్రపంవ్యాప్తంగా వనరులను సమీకరించడం, విదేశాంగ విధానానికి,భద్రతకు మరియు దౌత్యానికి ఆరోగ్యాన్ని కీలకమైనదిగా పేరొ ్కన్న మహమ్మారి నుండి ఉత్పన్నమయ్యే అపూర్వమైన సవాళ్ళతో ప్రపంచం భారం పడింది. అధ్వాన్నంగా , అనేక అభివృద్ధి చెందిన దేశాలు మహమ్మారికి వ్తఇరేకంగా తమ పోరాటంలో సమిష్టిచర్యను సమీకరించడానికి రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించలేదు. గుర్తుంచుకోండి. వైద్య పరికరాల సరఫరాఓ కొరత కారణంగా, యుఎస్ మరియు యూరప్ ఎన్ 95 మాస్కుల ఎగుమతులను నిలిపవేసాయి మరియు వారి విదేశీ ఉత్పత్తిని తీర్చడానికి రీ-రూటింగ్ చేయాలని ఆదేశించాయి. మరి భారత్ ఏంచేసింది? ఇది అనేక దేశాలకు కోఇడ్-19 చికిత్సలోకీలకమైన ఫార్మాస్యూటికల్ ్స మరియు ఇతర వైద్య పరికరాల ప్రధాన ప్రొవైడర్‌గా మారింది.

# ఎంపిడిఓ సీతయ్యను సన్మానించిన వైసిపినేతలు

## మర్యాదపూర్వకంగా కలిసిన పంచాయితీ కార్యదర్శులు



కొయ్యూరు, జూన్13, ప్రభాతవార్త

మండలపరిషత్ కార్యాలయ నూతన ఎంపిడిఓగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ లాలంసీతయ్యను మంగళవారం వైసిపినేతలు, ప్రజాప్రతినిధులు కలిసి సన్మానంచేసారు. మండలసర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు రేగటిముసిలినాయుడు, మండలమహిళా అధ్యక్షురాలు సడ్డాసావిత్రి, ఎస్టీసెల్ మండలాధ్యక్షులు రీమెలగంగాధర్, యు.చీడిపాలెంసర్పంచ్ దడాలరమేష్, కినపర్తిసర్పంచ్ రీమెలశ్రీను, చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, కొయ్యూరు ఎంపిటిసి మల్లిఖార్జునరావు, ఎం,.మాకవరం రాజు, బంగారంపేట వైస్‌ప్రిసిడెంట్ శ్రీను, నేతలు శేఖర్, తిరుపతిరావు, రామరాజు వైసిపినేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంపిడిఓ లాలంసీతయ్యను దుశ్సాతువాకప్పి సన్మానించారు. కాగా అటుపై మండలంలోని పలుపంచాయితీలకు చెందిన పంచాయితీకార్యదర్శులంతా ఎంపిడిఓ లాలంసీతయ్యను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# ఐటిఐల్లో చేరేందుకు దరఖాస్తులు చేసుకున్న 881మంది అభ్యర్ధులకు నర్సీపట్నంలో కౌన్సెలింగ్

## ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ

పాయకరావుపేట, జూన్ 13 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో గల 2 ప్రభుత్వ 29 ప్రయివేట్ ఐటిఐలలో చేరేందుకు ఈనెల 15 నుంచి 18వ తేదీవరకూ ప్రభుత్వ ఐటిఐ నర్సీపట్నంలో కౌన్సెలింగ్ జరగనున్నట్టు పాయకరావుపేట ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిఫాల్ కె.సత్యనారాయణ మంగళవారం తెలియజేశారు. ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రయివేట్ ఐటిఐలో ప్రవేశం కొరకు 881 మంది దరఖాస్తులు చేసుకున్నట్టు తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న వారందరికీ మొబైల్ పోన్‌లకు ఎస్ఎంఎస్‌ల ద్వారా కౌన్సిలింగ్ ప్రక్రియకు సంభందించిన సమాచారం క్లుప్తంగా తెలియచేయడం జరిగిందన్నారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు వారికి చెందిన అర్హతగత ఒరిజినల్ ధృవపత్రాలు తప్పనిసరిగా తీసుకురావలసి ఉందన్నారు. వెరిఫికేషన్ ఫారంతో పాటుగా వారి జిపిఎ అనుసరించి 15 నుంచి 18వ తేదీల వరకూ జరగనున్న కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు. 15వ తేదీ ఉదయం 8 గంటలకు 1 నుంచి 206 ర్యాంకు వరకూ జిపిఎ 10 నుంచి 8.7 వరకూ అలాగే అదేరోజు మధ్యాహ్నం ఒంటి గంటనుంచి 207టూ 388 ర్యాంకు వారికి జిపిఎ 8.6నుండి 7.4వరకూ, మరుసటిరోజు 16వ తేదీ ఉదయం 8గంటలకు 389 ర్యాంకు నుంచి 570 వరకూ వారికి జిపిఎ 7.3 నుంచి 6.3 వరకూ, అదేరోజు మద్యాహ్నం ఒంటిగంటకు 571 నుంచి 768 ర్యాంకు వారికి వారిజిపిఎ 6.2 నుంచి 4.8 వరకూ, 17తేదీన ఉదయం 8గంటలకు 769నుండి 881 ర్యాంకు వారి జిపిఎ 4.7 ఉన్నవారికి, 18వ తేదీన ఉదయం 8 గంటలకు బాలికలు, ఇడ్లయూఎస్ అభ్యర్థులకు సంభందించి 1 నుంచి 881 ర్యాంకు ఉన్న అర్హులందరికీ నిభందనల ప్రకారం కౌన్సెలింగ్‌కు సంభందించిన వివరాలను ప్రిన్సిపాల్ కెసత్యనారాయణ తెలియజేశారు. కౌన్సెలింగ్ ప్రక్రియకు సంభందించి అభ్యర్థులు తమ సందేహాలను నివృత్తిచేసుకునేందుకు 7013737243, 9491813637, 8790741378, 9398450261 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

# ప్రముఖ న్యాయవాది ప్రణవ్‌మూర్తి ఆకస్మిక మృతి

## నివాళులర్పించిన న్యాయవాదులు



జగదాంబ, జూన్ 13, ప్రభాతవార్త

న్యాయవాది వృత్తిలో ఎంతో మంచి పేరు సంపాదించుకున్న ప్రముఖ న్యాయవాది,మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణవ్‌మూర్తి మంగళవారం గుండెపోటుతో ఆకస్మిక మృతిచెందారు. అందరితో స్నేహభావంతో మెలిగిన వ్యక్తి అని, స్వర్గీయ న్యాయవాది పోలిశెట్టి ఉమాబాల విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా విధులు నిర్వహిస్తున్న సమయంలో విశాఖ బార్ అసోసియేషన్ హాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరణకు ఎంతో కృషిచేసిన వ్యక్తి న్యాయవాది ప్రణవ్‌మూర్తి అని ప్రముఖ జిల్లాకోర్టు న్యాయవాది, బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ పేర్కొన్నారు ప్రణవ్‌మూర్తికి ఇద్దరు కుమార్తెలు ఒకరు జూనియర్ సివిల్‌జడ్జిగా ఉన్నారని, మరొక ఖత్తర్‌లో ఉద్యోగరీత్యా ఉన్నారన్నారు.స్వర్గీయ ప్రణవ్‌మూర్తి సేవలు విశాఖబార్ అసోసియేషన్‌కు న్యాయవాదిగా ఆయన అందించిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాడసానుభూతిని వ్యక్తం చేసారు.ఆయన అంతిమ యాత్ర కెజిహెచ్ సమీపంలో గల ఆఫీసియల్‌కాలనీ నుంచి బయల్దేరి చావులమదుం హిందూశ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్, విశాఖ బార్ అసోసియేషన్ కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, న్యాయవాది కదిరిరాము, వాసుపల్లి ఎల్లాజీ, ఎండి హాబీబుల్లా, బివి.రామాంజనేయులు, పలువురు న్యాయవాదులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా సభ విజయవంతం

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

ప్రధాని మోడీ 9ఏళ్ల పాలనపై విశాఖలో నిర్వహించిన సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా స్పష్టంగా రాష్ట్రా రాజకీయాలపై మాట్లాడారని దానిని వ్యతిరేకిస్తూ వైసీపీ మంత్రులు మాట్లాడుతున్న మాటల్లో వాస్తవం లేదని రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నరసింహారావు అన్నారు. మంగళవారం ఉదయం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పక్క రాష్ట్రం తెలంగాణాలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తుంటే ఏపీలో రాత్రులు పగలు తేడా లేకుండా కరెంటు కోతలు విధిస్తున్నారని దీనిపై వెంటనే చర్యలు చేపట్టి రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందేలా ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. జాతీయ నాయకులకు అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటించి అక్కడి సమస్యలపై మాట్లాడే హక్కు ఉంటుందని ఈ క్రమంలోనే ఆదివారం అమిత్ షా సభ నాలుగేళ్ల తర్వాత విశాఖలో నిర్వహించామని సభకు 40వేల మంది ప్రజలు హాజరై విజయవంతం చేశారన్నారు. అదేవిధంగా దానికి ఒక రోజు ముందు బిజెపి జాతీయ నాయకులు శ్రీకాళహస్తిలో జరిగిన సభలో రాష్ట్ర రాజకీయాలపై స్పష్టమైన ప్రకటనలు తెలిపారు. ఈ సభలో మోడీ పాలనలో దేశం ఎలా అభివృద్ధి చెందిందో ప్రస్తవించడం జరిగిందని తెలిపారు. ఇక ఆంధ్రరాష్ట్రం విషయానికి వస్తే గడిచిన 9ఏళ్లలో దేశంలోని ఏ రాష్ట్రానికి లేని విధంగా 15 జాతీయ విద్య సంస్థలను నెలకొల్పమని అన్నారు. అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేసిన అభివృద్ధిని ఇంటింటి ప్రచారం ఈ నెల 20 నుంచి 30 వరకు చేయనున్నామన్నారు. అలాగే జాతీయ రహదారులను 4వేల కిలోమీటర్లు నుంచి 9వేల కిలోమీటర్లకు అభివృద్ధి చేసి 3 లక్షల కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఏం చేసిందో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఏం చేసిందో రాష్ట్ర మంత్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని దీనిపై బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో భూకుంభకోణాలు తీవ్రంగా పెరిగాయని రెండుసార్లు సిట్ ఇచ్చిన నివేదికలను బహిర్గతం చేయకుండా భూకబ్జాదారులను వైసీపీ ప్రభుత్వం కాపాడుతుందని రానున్న ఎన్నికల్లో ఈ విషయంపై సమగ్ర నివేదిక తయారు చేసి బటపెడతామని హెచ్చరించారు సోమవారం జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ బిజెపి ప్రభుత్వం ఏనాడూ వైసీపీకి అండగా లేదని అలా అని జగన్ భ్రమ పడుతున్నారని వ్యాఖ్యానించారు. కేంద్రం ఇచ్చిన నిధులకు సంక్షేమ పథకాలకు స్టిక్కర్లు వేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారు. కిసాన్ సమాన్‌పేరుతో రైతులకు ప్రతి ఏటా ఆరువెల రూపాయలు కేంద్రం ఇస్తుంటే దానిని రైతు భరోసా పేరుతో వైసీపీ ప్రభుత్వం పథకం కింద చలామణి చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. విశాఖలో ఒక ఐటీ కంపెనీ కూడా రావడం లేదని ఐటీ కంపెనీలు తీసుకొస్తామని పేరుతో రాష్ట్ర ప్రజలను రాష్ట్ర మంత్రి మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, జిల్లా కార్యదర్శులు ధానేష్, దిలీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.


# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మరో ముందడుగు




గాజువాక, జూన్13, ప్రభాతవార్త.

గాజువాక లంకా మైదానం వద్ద సుమారు 60సంవత్సరాల గుర్తు తెలియని మృతదేహం మంగళవారం పోలీసులకు లభించింది. ఈ విషయాన్ని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులకు సమాచామివ్వడంతో చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు తమ దగ్గరున్న శాంతి రథంను పంపించి మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించేందుకు సహకరించారు. ఇది చూసిన వారంతా మానవతా స్వచ్ఛంద సేవా సంఘం మరో ముందడుగు వేసిందంటూ హర్షం వ్యక్తం చేశారు.

# ఆధార్ కేంద్రం ప్రారంభం



గాజువాక, జూన్ 13, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఆధార్ పొందిన యప్రతీ ఒక్కరూ 10సంవత్సరాలకు ఒక సారి ఆధార్ అప్డేట్ చేసుకోవాలని ప్రతిపాదనకు అనుగుణంగా మంగళవారం 87వ వార్డు పరిధిలో కణితి గవరవీధి రామాలయం దగ్గర ఉన్న కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్ సీడబ్ల్యూసీలో ఆధార్ కేంద్రాన్ని స్దానిక కార్పొరేటర్ బొండా జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆధార్ క్యాంప్ వారం రోజులు నిర్వహించడం జరుగుతుందని ప్రతీ ఒక్కరూ ఈ అవకాసాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీవీ అప్పారావు, ప్రగడ దానయ్య, గెద్దాడ రాంబాబు, రమణమూర్తి, ద్రోణాద్రి అప్పలనాయుడు, గెద్దాడ అప్పారావు, భాగ్యలక్ష్మీ, ఆధార్ కేంద్రం సిబ్బంది సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 68వ వార్డులో జగనన్న విద్యా కానుక అందజేత



గాజువాక, జూన్13, ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు మింది, అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లలో మంగళవారం జగనన్న విద్యా ్య కానుకలను వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాల్లో భాగంఆ విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించాలనే లక్ష్యంతో పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచడానికి అమ్మఒడి, నాడు నేడు తదితర పథకాలతో పాటూ ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుక కిట్స్ అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాఠవాల సిబ్బంది, నాయకులు సంద్రాన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వేదాంత విద్యనభ్యసించడం ఎంతో కష్టతరం

## కాన్వొకేషన్‌లో సర్టిఫికేట్లు అందజేసిన డా.జాన్‌వెస్లీ




జగదాంబ, జూన్ 13, ప్రభాతవార్త

ఒంగోలు జిల్లాకనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చ్‌లో ఇమ్మానుయేల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిబ్లికల్ స్టడీస్, ఐసిసి బైబిల్ కాలేజ్ అండ్ సెమినరీ ద్వారా వేదాంత విద్యనభ్యసించిన వారందరికి సర్టిఫికేట్ల ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. విశిష్ట అతిథిగా బైబిల్‌మిషన్ అడ్మినిస్ట్రేటివ్‌ఆఫీసర్ రెవరెండ్ బందలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికిఐసిసి బైబిల్‌కాలేజ్ అండ్‌సెమినరీ అధినేత ఆర్ సేవల జోసెఫ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా.జాన్ వెస్లీ మాట్లాడుతూ వేదాంతవిద్య నభ్యసించడం ఎంతోకష్టతరమైన విద్య అని ఆ విద్యద్వారా మనం నేర్చుకున్న బైబిల్‌లోని నిగూడ విషయాలను ఆచరించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. డబ్బు సంపాదించడానికి ఎన్నో మార్గాలున్నా ఎటువంటి ధనాపేక్షలేకుండా వేదాంత విద్య ద్వారా పాస్టర్లుగా రూపాంతరం చెందుతారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవులపట్ల ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, రానున్న ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికి క్రైస్తవులంతా మద్దతుఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా డా.జాన్‌వెస్లీని ఘనంగా సత్కరించారు. అనంతరం వేదాంత విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వై.ప్రభుదాస్, ఏసుదాస్, జనార్ధన్, కెఎం మోజెస్, దయానందం, కరుణాకర్, పీటర్, ప్రసాద్ సుభాషిణి అధిక సంఖ్యలో పాస్టర్లు పాల్గొన్నారు.


# కాపురానికి పంపలేదని కక్ష కట్టాడు

## మామని నరికిచంపేందుకు ప్రయత్నించిన అల్లుడు అరెస్టు



కొయ్యూరు, జూన్13, ప్రభాతవార్త

తనభార్యను తనతో కాపురానికి పంపించలేదని, పిల్లనిచ్చిన మామపై కక్ష పెంచుకున్న ఓ అల్లుడి అదునుచూసి మామపై కత్తితోదాడిచేసి నరికిచంప ప్రయత్నించిన సంఘటనపై కొయ్యూరు ఎస్ఐ రాజారావు అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సోలాబు గ్రామానికి చెందిన పాంగి భాస్కరావు తన కుమార్తె లక్ష్మిని సుమారు 18సం.ల క్రితం గూడెంకొత్తవీధిమండలం, చినగొంది గ్రామానికిచెందిన వంతలచిట్టిబాబుకిచ్చిపెళ్లిచేసాడు. అయితే గత మూడు సంవత్సరాలనుండి కుమార్తె,అల్లుడు కాకరపాడు గ్రామానికివచ్చి నివాసముంటున్నారు. అయితే ఇటీవల అల్లుడు వంతలచిట్టిబాబు తన కుమార్తె లక్ష్మిని సరిగ్గాచూసుకోకుండా, శారీరకంగా, మానసికంగా వేధిస్తుండటంతో మనస్థాపంచెందిన పాంగిభాస్కరావు తనకుమార్తెను తనతో తనింటికి తీసుకెళ్లిపోయాడు. అయితే తనభర్యను తనతో కాపురానికి పంపించాలంటూ, లేదంటే నరికిచంపుతానంటూ నిందితుడు వంతలచిట్టిబాబు పలుమార్లు మామ పాంగిభాస్కరావును హెచ్చరించారు. ఈమేరకు ఈనెల11న పాంగిభాస్కరావు కాకరపాడులోని ఓ మెకానిక్‌షెడ్‌వద్ద ఉండగా అల్లుడి వంతలచిట్టిబాబు వెనకనుండి కత్తితోదాడిచేసి తలపై నరికిచంపే ప్రయత్నంచేయడంతో భాస్కరావుకి తలపైనా, మోచేతిపైనా గాయాలయ్యాయి. అడ్డుకోబోయిన మర్రాశ్రీను అనే వ్యక్తికి చేతిపై గాయమైంది. దీనితో కుమార్తె వంతలలక్ష్మి ఫిర్యాదుతో కేసినమోదుచేసిన కొయ్యూరు పోలీసులు నిందితుడ్ని రిమాండ్‌కు తరలించారు.



## న్యాయం జరగని కార్యకర్తలకు తగిన రీతిలో న్యాయం జరిగేలా సిఎం జగన్ చర్యలు

### రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

జగదాంబ, జూన్ 13, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీగ్రీవెన్స్ సెల్, పలు సాంస్కృతిక విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇన్‌చార్జిలు, జిల్లా అధ్యక్షులతో వేర్వేరుగా సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థద్వారా జగన్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. పార్టీకోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు గతంలో ఎన్నడూ లేనివిధంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి పదవులు కట్టబెట్టారన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం జరగని కార్యకర్తలను కూడా గుర్తించి వారికి తగిన రీతిలో న్యాయం జరిగేలా పార్టీ చర్యలు తీసుకుంటుందని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## రెండు, మూడు వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

5వ పేజీ తరువాయి

ముత్తంశెట్టి శ్రీనివాసరావు జీవీఎంసీ 2వ వార్డు గొల్లలపాలెం వద్ద గల ఇండోర్ స్టేడియం మరమ్మత్తులు మౌలిక సదుపాయాలు నిమిత్తం అక్షరాల 19 లక్షల రూపాయలు మంజూరు చేసి మంగళవారం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా జీవీఎంసీ మూడో వార్డులో జమ్ము చెరువు పార్కు డెవలప్మెంట్ నిమిత్తం 85 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరయ్యారు. పార్కులో విద్యుత్ లైట్లు లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు వాకర్స్ క్లబ్ వారు తెలియజేసిన అభ్యర్థన మేరకు మేయర్ మాట్లాడుతూ మరో 30 లక్షల రూపాయలతో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో భీమిలి నియోజకవర్గానికి మహర్దశ పట్టబోతుందని వచ్చే ఎన్నికల్లో ప్రియతమ నాయకుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావుని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోనల్ కమిషనర్ బి రాము, కోఆప్షన్ కార్పొరేటర్ కొప్పల ప్రభావతి రమేష్, జివిఎంసీ 2వ వార్డు ఇంచార్జి శిల్లా సరళరాణి, 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, బీసీ సెల్ ప్రెసిడెంట్ పీతల వెంకటఅప్పారావు, విశాఖ విద్యార్థి విభాగ అధ్యక్షుడు నమ్మి లక్ష్మణ్ కొండ్రు రామసురపుడు సెక్రటరీ పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, వాలందపేట సీనియర్ నాయకులు చిల్లా సూర్యనారాయణ 2వ వార్డు మహిళా నాయకురాలు జీరు పద్మ, సీనియర్ నాయకులు పీతల రాజారావు చెట్ల నర్సి సచివాలయం కన్వీనర్ సరిపిల్లి మోహన్ తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

నగరంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన 6వ జోన్ పరిధిలోని 65, 74 వార్డుల పరిధిలోని వికాష్ నగర బాంబేకాలనీ దయాల్ నగర్ బీసీ రోడ్డు తదితర ప్రాంతాలలో ఆయా కార్పొరేటర్లు బి.నరసింహపాత్రుడు తిప్పల వంశీరెడ్డిలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా 65వ వార్డులోని రాజీవ్ స్టేడియం రాజరాజేశ్వరి ఓపెన్ ఆడిటోరియం స్విమ్మింగ్ పూల్ మరమ్మత్తులతో పాటు వికాస్‌నగర్ లోని పార్కు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున దాని ఆధునీకరణ పనులు బాంబే కాలనీలోని కాలువల మరమ్మత్తులు వికాష్ నగర్‌లోని గెడ్డ ఆధునీకరణ మొదలైనవి చేపట్టాలని కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ ఇప్పటికే టెండర్ పనులు పూర్తయ్యాయని తెలుపుతూ పనులు వెంటనే మొదలు పెట్టేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వార్డులో యుజిడి గోతులను వెంటనే పూడ్చాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం 74వ వార్డులోని సందర్శిస్తూ పారిశుద్ధ నిర్వహణ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ శానిటరీ ఇన్స్పెక్టర్ను వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శులు వెంటనే పారిశుధ్య పనులు చేపట్టి శుభ్రంగా ఉండేటట్టు చూడాలని అదేశించారు. దయాల్‌నగర్‌లో పైపులైన్లు నిత్యం మరమ్మత్తులకు గురవుతున్నాయని వాటికి శాశ్వత పద్ధతిలో పనులు చేపట్టాలని యుజిడి గోతులు పూడ్చాలని వీధిలైట్లు సరిగా వెలగడం లేదని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పనులు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. తదుపరి బీసీ రోడ్డు ప్రధాన రహదారి మార్జిన్లోను భవన నిర్మాణ వ్యర్థాలు అధికంగా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించి ఆ ప్రాంతాన్ని కంచి వేయించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ సింహాచలం ఎఎంఒహెచ్ పాల్గొన్నారు.

## ఆర్డినెన్స్‌పై ఎవరినీ సంప్రదించలేదు

5వ పేజీ తరువాయి

ఉంది. ప్రత్యేక కేటగిరి హోదా. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, సౌత్‌కోస్ట్ రైల్వే జోన్, ఎపి పునర్వ్యవస్థీకరణ చట్టం హామీల గురించి ప్రజలు అడుగుతున్నారు. పాపం ఎపిలో పోలరైజేషన్‌పని చేయదు. బిజెపికి అని వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. మాటల యుద్ధం ఆదివారం నాడు, వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంపై షా దాడిచేసి రాష్ట్ర డబ్బును దోచుకున్నారని ఆరోపించారు. బిజెపి, టిడిపిల మధ్య పొత్తు అనేది ఊహాజనితమని పేర్కొంటు విజయసాయిఎడ్డి ఇలా అన్నారు. మా విషయంలో మేము చాలా స్పష్టంగా ఉన్నాము. మేము ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేయబోతున్నాము,మరియు విపక్షాలు మరియు ప్రతిపక్షాలకు సమాన దూరం పాటించబోతున్నాము. కేంద్రప్రభుత్వం గత ఐదేళ్లలో పార్లమెంట్‌లో బిజెపి వైఖరికి వైఎస్సార్సీపి మద్దతుగా నిలిచింది. తమ పార్టీ ఎన్ఆర్‌సి-సిఎఎను వ్యతిరేకిస్తుందని విజయసాయిరెడ్డి చెప్పారు.

## జగనన్న విద్యాకానుకలు.. తల్లుల సొంత అవసరాలకు వినియోగం

పాయకరావుపేట, జూన్ 13 ప్రభాతవార్త

విద్యార్థులు చదువు భవిష్యత్ కోసం సిఎం జగన్మోహన్‌రెడ్డి సదుద్దేశంతో ప్రవేశపెట్టిన విద్యాకానుకలు కొంతమంది తల్లులు దుర్వినియోగం చేస్తున్నారు. దీంతో కొంతమంది విద్యార్థుల భవిష్యత్ ఆగమ్యగోచరంగా తయారవుతుంది. తమపిల్లల భవిష్యత్‌కోసం ఆలోచించాల్సిన తల్లి సొంతఅవసరాలకోసం విద్యాకానుకలు వినియోగించుకుంటే ఆ విద్యార్థి భవిష్యత్ ఎలా ఉంటుందో ఆలోచించండి. ముఖ్యంగా ప్రైవేటు ఐటిఐ కాలేజీల్లో ఈ పరిస్థితి నెలకొంది. గతంలో ఫీజు రియింబర్స్‌మెంట్ పేరుతో డైరెక్టుగా కాలేజీ యాజమాన్యాలకే ప్రభుత్వం జమచేసేది. వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ఆ సిస్టంలో కొంతమార్పు తీసుకువచ్చి విద్యాకానుకలు పేరుతో విద్యార్థుల తల్లి స్కూల్ ఫీజు తల్లుల ఖాతాలో జమచేస్తుంది. [illegible]

## ఒకుర్తి రామాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ



రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ ఒకుర్తి గ్రామంలో గతంలో ఉన్న రామాలయాన్ని గ్రామస్తులు అందరూ కలిసి ఆధునీకరణ చేసి నూతనంగా విగ్రహాలను శాస్త్రోక్త పూజలను చేసి మంగళవారం ప్రతిష్ఠించారు. రామనామస్మరణతో ఆలయం మారుమ్రోగింది.

## జిల్లాలో 160 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రతి పాదనలకు ఆమోదం : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో విధులు నిర్వహించుచున్న 160 మంది జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ ప్రతిపాదనలను ఆమోదించడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్, ఛైర్మన్ డిఎంఎసి, అధ్యక్షతన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సంబంధించిన విషయాలను చర్చించడం జరిగిందని, అందులో భాగంగా త్వరలో అక్రిడిటేడ్ జర్నలిస్టులకు వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి చర్యలు చేపట్టవలసినదిగా వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్, జిల్లా కో-ఆర్డినేటర్ డా.రాజేష్ ను ఆదేశించారు. ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయని జర్నలిస్టులు ప్రభుత్వ ఉత్తర్వులు నెం.38, 30-3-2023 ననుసరించి దరఖాస్తు చేసుకొని సదరు దరఖాస్తులను జిల్లా పౌర సంబంధాల కార్యాలయానికి అందజేయాలని అన్నారు. అంతకుముందు జిల్లాలో నూతనంగా ఏర్పాటు కాబడిన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మెన్ వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కె.చంద్రరావు, వి.లోవరాజు, కె.చంద్రశేఖర్, ఎస్.కె.చాంద్ బాష, టి.రమేష్, వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ కె.వి.వి.ఎస్.ఎన్ రాజేష్, కార్మిక శాఖ, ఆర్.టి.సి, రైల్వే, హౌసింగ్ అధికారులు, కన్వీనర్, మెంబరు కె.ఇంద్రవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగడప గడపకు సంక్షేమం.. ఎమ్మెల్యే గణేష్



గొలుగొండ, జూన్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అర్హుల వద్దకే సంక్షేమాన్ని చేరుస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొత్త ఎల్లవరం పంచాయితీలో నిర్వహించడం జరిగింది. అర్హత ఒకటే సంక్షేమం అమలకు కొలమానంగా ప్రతి గడపకు అందిస్తున్నారని అన్నారు. సమస్యలపై ఆయన మాట్లాడుతూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి సంక్షేమం అమలు చేస్తూ వస్తుందని తెలియజేశారు. తాగునీటి సమస్యపై స్థానిక మహిళలు వివరించారు. ఈ సమస్యకు తగిన పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే అన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అమలు తీరును తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడప గడపకు కార్యక్రమం ద్వారా మీ ముందుకు పంపించారని అన్నారు. స్థానిక నాయకులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్ శ్రీను, అధికారులు ఎంపీడీవో ఎస్ దేవిడ్ రాజు, ఈఓపిఆర్ డి.రఘురాం, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గణేష్ రాష్ట్ర ప్రభుత్వం అర్హుల వద్దకే సంక్షేమాన్ని చేరుస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కసిమి పంచాయితీలో నిర్వహించడం జరిగింది. అర్హత ఒకటే సంక్షేమం అమలకు కొలమానంగా ప్రతి గడపకు అందిస్తున్నారని అన్నారు. సమస్యలపై ఆయన మాట్లాడుతూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి సంక్షేమం అమలు చేస్తూ వస్తుందని తెలియజేశారు. తాగునీటి సమస్యపై స్థానిక మహిళలు వివరించారు. ఈ సమస్యకు తగిన పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే అన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అమలు తీరును తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడప గడపకు కార్యక్రమం ద్వారా మీ ముందుకు పంపించారని అన్నారు. స్థానిక నాయకులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్, అధికారులు ఎంపీడీవో ఎస్ దేవిడ్ రాజు, ఈఓపిఆర్ డి.రఘురాం, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా రక్తం ఇవ్వండి

### జీవితాన్ని పంచుకోండి.. ఎన్జీవో ఆర్గనైజర్ మొకర వినయ్



పద్మనాభం, జూన్ 13, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభంలో ప్రపంచ రక్త దాన దినోత్సవ సందర్భంగా మంగళవారం ఎన్జీవో ఆర్గనైజర్ మొకరవినయ్ మాట్లాడుతూ ఈ 2023 సంవత్సర ప్రపంచ రక్తదాతల దినోత్సవ ప్రచార నినాదం రక్తదానం చేయండి జీవితాన్ని పంచుకోండి. ఈ నినాదం జీవితాంతం రక్త మార్పిడికి మద్దతు అవసరమయ్యే రోగులపై దృష్టి పెడుతుంది. అంతేకాకుండా రక్తం అందించడంలో ప్రతి ఒక్క వ్యక్తి పోషించవలసిన పాత్రను నొక్కి చెప్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఎల్లప్పుడూ రక్తం, రక్త ఉత్పత్తుల అందుబాటులో ఉండే సురక్షితమైన, స్థిరమైన సరఫరాను సృష్టించాలి. అందుకు రక్తం క్రమం తప్పకుండా అందించడం ప్రాముఖ్య తని ఇది హైలెట్ చేస్తుంది. ఈ నినాదాన్ని ఆచరణలో పెట్టగలిగితే అవసర మైన రోగులందరికీ సకాలంలో చికిత్స లభిస్తుంది. తద్వారా అనేక ప్రాణాలను కాపాడగలుగుతాం. ఈ నినాదాన్ని ఆచరణలో పెట్టాలంటే రక్తదాన ఆవశ్యకతను అర్థం చేసుకుని, రక్తదానంలో ముందుండాలి. అన్ని దానాల్లో ఉన్న ఉత్తమమైన దానం అన్నదానం అని పెద్దలు ఎప్పటినుంచో చెప్తున్నా మాట. అయితే అంతకుమించిన మరొక దానం.. రక్తదానం. అని ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా తెలిపారు.

## తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి : మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్



గూడెంకొత్తవీధి, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలో గిరిజన గ్రామమైన వాడమామిడి నుండి చిన్న అగ్రహారం వరకు అర్ధాంతరంగా ఆపేసిన తారు రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ ప్రభుత్వాన్ని కోరారు. గత నాలుగు సం.గా రహదారి నిర్మాణానికి నోచుకోకపోవడంతో వర్షాకాలంలో చిన్న అగ్రహారం గ్రామం గుండగా ప్రయాణించే జర్రిగొంది, మర్రిపాకలు, ఎర్రగొండ, గంగవరం, నీలవరం, రాజుల పాడు సుమారు 10 గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఎదురవుతుందని ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి వెంటనే అర్ధాంతరంగా మిగిలిపోయిన రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలతో కలిసి కరపత్రాలతో డిమాండ్ చేశారు. మండల టిఆర్ఎస్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, కృష్ణంరాజు చిన్న అగ్రహారం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలను తక్షణమే నియమించాలి

### జీకేవీధి మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గుంట బుజ్జిబాబు




గూడెంకొత్తవీధి, జూన్ 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ 11 మండలాలలో గల ఆశ్రమ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో ఆశ్రమ పాఠశాలలలో ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లను తక్షణమే నియమించాలని టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు ప్రభుత్వాన్ని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆశ్రమ పాఠశాలలో తగిన వైద్య సదుపాయం లేక విద్యార్థిని విద్యార్థులు పదుల సంఖ్యలో మరణించడం జరిగిందని ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు మరణాల వలన వారి, తల్లిదండ్రులకు కడుపుకోతలే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ విద్య సంవత్సరంలోనైనా ముందుచూపుగా ఆశ్రమ పాఠశాలలలో వైద్య సిబ్బందిని నియమించి గిరిజన ఆశ్రమ పాఠశాలలో తగిన వైద్య సదుపాయం అందేలాగా చొరవ చూపాలని ఆయన పేర్కొన్నారు.

## మండలంలో పలు పాఠశాలలలో ప్రహరీ గోడ నిర్మాణాలపై నిర్లక్ష్యం తగదు

### సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లపై చర్యలు చేపట్టి త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి : గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు



గూడెంకొత్తవీధి, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలో పలు పాఠశాలలలో ప్రహరీ గోడల నిర్మాణం అసంపూర్తిగా ఉందని నిర్మాణాలపై నిర్లక్ష్యం అధికారుల తప్పిదమేనని గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జిబాబు ఆరోపించారు. పాఠశాలల ప్రహరి గోడల నిర్మాణం చేపట్టి సంవత్సరం అయినప్పటికీ అధికారుల చొరవ లేకపోవడంతో కాంట్రాక్టుల నిర్లక్ష్యంతో నేటికీ కార్యరూపం దాల్చలేదని మండిపడ్డారు. ఈ విషయమై పలుమార్లు మండల జనరల్ బాడీ సమావేశంలో అధికారులకు ప్రశ్నించినప్పటికీ నిమ్మకు నిరెత్తనట్లు, అనేక కారణాల పేరుతో పట్టించుకోకపోవడం వల్లే నేటిదాకా నిర్మాణాలు అసంపూర్తిగానే మిగిలిపోయాయని ప్రహరీ లేకపోవడంతో అడవి జంతువులు, విషసర్పాలు ప్రవేశించి విద్యార్థులు ప్రమాదాలకు గురికావడానికి అవకాశముందని విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యత అంటూ ప్రశ్నించారు. సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టులపై చర్యలు చేపట్టి నిర్మాణ పనులు చేపట్టకపోతే 15న విద్యార్థుల తల్లిదండ్రులతో జీకేవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## ఘాట్‌రోడ్డు మోదమ్మకి ఇత్తడి, వెండి ఆభరణాలు బహుకరణ

మాడుగుల, జూన్ 13, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఘాట్ రోడ్డు జంక్షన్‌లో గల శ్రీ మొదకొండమ్మ వారి పాదముల ఆలయంలో అమ్మవారి పాదములకు ఇత్తడితో తయారు చేయబడిన పాదములు ఇత్తడి ఆశనం, ఆలయ వ్యవస్థాపకులు కరణం నుకునాయుడు వారి కుటుంబసభ్యులు మంగళవారం సమర్పించారు. అలాగే అమ్మవారికి వెండి ఆభరణాలు అడ్డూరి వెంకటరావు వెంకటలక్ష్మి దంపతుల సహాయంతో చెవి బుట్టలు, ముక్కుపుడక, నామం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దాతలను అభినందించారు. ఇంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు పాదాల వద్ద జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధిలు, దాతలు కరణం లింగరాజు, కొండలరావు, అడ్డూరి వెంకటరావు, వస్తువు తయారుచేసిన కోసూరి వెంకటరావుకి, ఎస్ నాగేశ్వరావుని సత్కరించారు. కోట్ని సత్తిబాబు, పుట్టా బలరాం, పేచీట్టి కొండలరావు పి నాని, కోట్ని శ్రీను, పుట్టా వెంకటరావు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం



మాడుగుల, జూన్13, ప్రభాతవార్త

మాడుగుల నియోజవర్గ పరిధిలో గల కే కోటపాడు మండలంలోని మేడిచర్ల ఎ.భీమవరం గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఉపముఖ్య మంత్రి ముత్యాలనాయుడు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అనురాధ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం

## సమీక్ష సమావేశాలు నిర్వహించాలి : సిపిఐ డిమాండ్



కూనవరం, జూన్ 13, ప్రభాతవార్త

రానున్న గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా అధికారులు వరద సమీక్ష సమావేశాలను నిర్వహించాలని, గత ఏడాది ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. కూనవరంలో మంగళవారం రోజున జరిగిన పార్టీ సమావేశంలో జిల్లా పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ దొర, డివిజన్ పార్టీ కార్యదర్శి మండా దుర్గాప్రసాద్, మండల కార్యదర్శి గుజ్జా మోహనరావులు మాట్లాడారు. గత ఏడాది వరద బీభత్సంతో విలీన మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. వచ్చేనెల నుండి వరదలు వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ, వరదలను ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం ముందస్తుగా రాజకీయ పార్టీలతోనూ ప్రజాప్రతినిధులతోనూ సమావేశాలను నిర్వహించేవారని కానీ ఈ ఏడాది ఇంతవరకు ఇటువంటి వరద సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేయలేదన్నారు. వరదలకు ముందుగా నిత్యవసర వస్తువులు ఎత్తైన ప్రాంతాలలో నిల్వ చేయాలన్నారు. అలాగే కోతులగుట్ట నుండి ఏడు రాళ్లపల్లి వరకు రహదారి నిర్మించాలని డిమాండ్ చేశారు. పునరావాస కేంద్రలకు భాదితులకు సౌకర్యాలను మెరుగుపరచాలని ముఖ్యంగా త్రాగు నీరు నిత్యవసర వస్తువులు పంపిణికి సిద్ధంగా వుండాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు లంబు శ్రీనివాసరావు చింతూరు మండల అధ్యక్షులు ఎస్కె రంజాన్ వి.ఆర్.పురం నాయకులు కామేశ్వరరావు ఎటపాక మండల నాయకులు నాగరాజు ఎడ్ల.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి యాత్రను జనసైనికులు సమిష్టిగా జయప్రదం చేయండి

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ సంపూరు గంగులయ్య



నర్సీపట్నం, జూన్13, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ నెల 14 నుంచి చేపట్టనున్న వారాహి యాత్రను జనసైనికులందరూ సమిష్టిగా కృషి చేసి జయప్రదం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సీపట్నం వారాహి సమన్వయకర్త బొలిశెట్టి సత్యనారాయణ, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ పూరు గంగులయ్య పిలుపునిచ్చారు. మంగళవారం జనసేన మండలాధ్యక్షులు ఊడి చక్రవర్తి అధ్యక్షతన మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో వారాహి యాత్రపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ 14న అన్నవరం నుంచి మొదలయ్యే పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను, బహిరంగ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ యాత్రలో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం నుంచి జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు సంఘీభావం తెలపాలన్నారు. వారాహి యాత్ర ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు సంక్షేమం పేరుతో సంక్షోభం వైపు అడుగులేస్తున్న ప్రభుత్వ విధానాలను పవన్ కళ్యాణ్ ప్రజలకు వివరిస్తారన్నారు. అరకు పార్లమెంట్ ఇన్చార్డ్ పంపూరు గంగులయ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేపడుతున్న వారాహి యాత్ర ప్రత్యర్థులపై దండయాత్ర, ప్రజాసమస్యలపై పోరాటయాత్ర, జనసైనికులకు ఉత్సాహయాత్ర అన్నారు. జనసైనికులందరూ ఐక్యతతో ముందుడి. నడిపించాలన్నారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్డ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ వారాహి యాత్రను నియోజకవర్గంలోని జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు అందరూ కలిసి విజయంతం చేయాలన్నారు. జనసేన నాయకులు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల స్టంట్ కోసం అన్నా క్యాంటీన్ ప్రారంభం : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్

నర్సీపట్నం, జూన్13, ప్రభాతవార్త

ఈ నాలుగు సంవత్సరాలు గుర్తుకు రాని పేదలు మరో సంవత్సరంలో ఎన్నికలు స్తుండటంతో అన్న క్యాంటీన్లు అంటూ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కొత్త డ్రామాకు తెర తీశారని నర్భీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. రాష్ట్రంలో దుర్మార్గులు, శాడిస్టులు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు, అయ్యన్నపాత్రుడు అన్నారు. అనాడు 2014 మేనిఫెస్టోలో రూపాయికే టిఫెన్, ఐదు రూపాయలకే భోజనం పెడతామని చెప్పారని, దీంతో పేద ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే 2014లో అన్నా క్యాంటీన్లు పెట్టలేదన్నారు. 2019 ఎన్నికలకు ఆరు నెలల ముందు అన్నా క్యాంటీన్లు పెట్టి పేద ప్రజలను మోసం చేశారన్నారు. మళ్లీ ఇప్పుడు మరో ఏడాదిలో వస్తున్నాయని అయ్యన్న రెండు రూపాయలకే భోజనం అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నాలుగు సంవత్సరాల్లో ఎందుకు అన్నా క్యాంటీన్ సెట్టలేదని, ఇది కేవలం ఎన్నికల స్టంట్ అని విమర్శించారు. అయ్యన్న చంద్రబాబులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా జగన్మోహన్రెడ్డి మరో 30 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు.

## ప్రతి ఒక్కరు గుండెల్లో జగనన్నకి చోటుంది

### గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగనన్న ప్రతి ఒక్కరి గుండెల్లో చోటు సంపాదించారని దానికి ఆనవాళ్లు పథకాలు వారి ఖాతాలో తోడు ఉంటే అనుకున్నది సాధించగలుగుతామని దానికోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామని, జగనన్న ఆశీస్సులు నిత్యం ఉంటే అభివృద్ధితో పచ్చగా ఉంటాదని పేద బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా బలపడతారని, నిత్యము వారి జీవితాల్లో సంతోషం చూడగలుగుతామని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. ప్రతిష్టాత్మంగా జరుగుతున్న గడపగడప కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పెద్ద బోది గల్లం గ్రామంలో ఆయన పర్యటించారు. ముందుగా గ్రామానికి పర్యటనకు వచ్చిన ఆయనకు సర్పంచ్ మదీనా బేగం, ఎంపీటీసీ గొర్ల దుర్గ, గొర్ల నాగప్పల రాజు, గొర్ల విజయలక్ష్మి, గొర్ల గోవిందు, యానాదుల శ్రీను, ముస్లిం పెద్దలతోపాటు వైకాపా పార్టీ నాయకులు ముస్లిం నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందజేసిన పథకాలు ఎంతవరకు అందాయి. ఇంకా అందాల్సిన పథకాలపై వారితో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సకాలంలో అన్ని అందజేస్తున్నారని, ఇటువంటి పథకాలు ఎన్నడూ చూడలేదని ప్రజలు చెబుతుంటే సంతోషించడంతోపాటు వృద్ధులతో కొంతసేపు గడి పారు. ఇదిలా ఉండగా విద్యుత్ సమస్య అధికంగా ఉంటుందని, త్రాగునీరుకు ఇబ్బంది పడుతున్నామని ఇలా పలు విషయాలను దృష్టికి తీసుకురావడంతో పాటు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే ఎట్టి పరిస్థితుల్లో అర్హతుండి పథకం అందలేదని మాట రాకూడదని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవో పిఆర్‌డి వెంకటనారాయణ, తహశీల్దార్ అంబేద్కర్, ఏఈ నాగభూషణం, ఏపీవో ఈశ్వరరావు ల తోపాటు మండల అధికారులు అందరికీ సూచించారు. త్రాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశిం చారు. గడపగడప ద్వారా వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సకాలంలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సొరకాసుల గోవిందు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురా లు జనపరెడ్డి శేషారత్నం, సీనియర్ పార్టీ నాయకులు సీరం నరసింహమూర్తి, ఎర్రుపల్లి ముసలయ్య, ఎండి సుభాని, అల్లాడ కొండబాబు, తల్లా భార్గవ్, వెదుళ్ళ వెంకటరమణ, పెదపూడి శంకర్రావు, రమణ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జీవీకే కిట్లు పంపిణీ



నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మంగా విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు అందజేసిన జీవీకే బోధన కిట్లను సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని దేవవరం ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల లోవ పలు ఉపాధ్యాయులు దేవర నరసింహమూర్తి, డిఆర్ కే శాస్త్రి, లచ్చుబాబు తదితరులు ఉన్నారు.

## స్వయంభు హుండీ ఆదాయం 2.48 లక్షలు



చోడవరం, జూన్ 13, ప్రభాతవార్త

దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా, చోడవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గల శ్రీ స్వామి వారి 2 హుండీలను మంగళవారం లెక్కించారు. దేవదాయ ధర్మదాయ శాఖ, అనకా పల్లి తనిఖీదారు పర్యవేక్షణలో ధర్మకర్తల మండలి సమక్షమున దేవస్థాన అర్చకులు శ్రీ హరి సేవా సభ్యులచే తెరచి లెక్కించగా ఈ ఏడాది మార్చి 24 నుంచి జూన్ 13వ తేదీ వరకు 81 రోజులకు గాను 2,48,816 రూపాయల ఆదాయం చేకూరింది. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి ఎస్విబి సత్య నారాయణమూర్తి, ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలపై సమీక్ష



పీఎం పాలెం, జూన్ 13, ప్రభాతవార్త

13న డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయ సమావేశ మందిరంలో మాతృ మరణాలపై సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో శ్రీకాంత్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో జరిగిన 1 మాతృ మరణంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఏ.ఎన్.ఎంలతో చర్చించి, గర్భిణీగా నమోదు అయినప్పటి నుండి ప్రసవించే వరకు, ప్రసవానంతర సేవలు సక్రమంగా సేవలు అందేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు తెలియచేస్తారు. ఈ సమీక్షలో డా.ఎన్.జీవనరాణి, డి.వెంకటలక్ష్మి, డా.ఉషా ప్రసాద్, డా.శ్యామల, డా.సువర్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ మెడిసిన్ డా.శ్రీలక్ష్మి, డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, డా.ఎస్ఐబి నాయుడు, మెడికల్ ఆఫీసర్, బి.జ్యోతి, డి.పి.హెచ్.ఎన్.ఒ, వి.త్రినాధ రావు, జిల్లా మేనేజర్, 108 సేవలు, సంబంధిత ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులపై రవాణాశాఖ అధికారుల ప్రత్యేక తనిఖీలు

మాధవధార, జూన్ 13, ప్రభాతవార్త



మద్దిలపాలెం, బోయపాలెం, ఎన్ఏడి గాజువాక, షీలానగర్, బీచ్ రోడ్డు చావులమదుం జంక్షన్ తదితర ప్రాంతాలలో 65 పైగా స్కూలు బస్సులను తనిఖీ చేయడం జరిగింది. అందులో 4 బస్సులకు సంబంధించి ఫిట్నెస్ కేసులు రాయడం జరిగింది. ఒక బస్సు సీజ్ చేశామని ఈ తనిఖీలు ఈనెల 30వ తారీకు వరకు కూడా కొనసాగుతాయి. ఏ బస్సు అయినా సరే ఫిట్నెస్ లేకుండా తిరుగుతున్నట్లైతే ఆ బస్సులపై, యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో మోటర్ వాహన తనిఖీ అధికారులు బుచ్చిరాజు, గణేష్ రెడ్డి బాలాజీ రావు, హరిప్రసాద్, మన్మోహన్, శ్రీనివాస్ యాదవ్, పి.శిరీష, సత్యం నాయుడు, సృజన, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కంచరపాలెం రైతుబజార్ వద్ద ఆక్రమణలు తొలగింపు

మాధవధార, జూన్ 13, ప్రభాతవార్త



కంచరపాలెం బిఆర్టిఎస్ సర్వీస్ రోడ్డులో ఉన్న రైతు బజార్ వద్ద ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం రైతు బజార్ వద్ద ఉన్న ఫుట్పాత్ విక్రేతలు, తోపుడు బల్లలు, హాకర్లను జీవీఎంసీ, సెక్రటేరియట్ సిబ్బందితో కలిసి కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు, ఎస్ఐ పాపారావు, సిబ్బంది రోడ్డుపై ట్రాఫిక్కి అడ్డంగా ఉన్న తోపుడు బళ్లను, హాకర్స్ని క్లియర్ చేసి ట్రాఫిక్కి ఎటువంటి అంతరాయం లేకుండా చేయడమైనదని తెలిపారు.

## ప్రారంభమైన మరిడిమాంబ కొలువు

మాడుగుల, జూన్ 13, ప్రభాతవార్త



మాడుగులలో వేంచేసియున్న గ్రామదేవత శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా మంగళవారం అమ్మవారి కొలువు ప్రారంభించారు. ఈ నెల 17న అమ్మవారి జాతర నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది మూలకొండ అమ్మవారి జాతర అనంతరం అదే కమిటీ వారు మరిడిమాంబ అమ్మవారి జాతర కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దానిలో భాగంగానే మంగళవారం ఉదయం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘటాలను ఊరేగింపుగా తీసుకువచ్చి గవర వీధిలో ఏర్పాటుచేసిన శతకం పట్టవద్ద కొలువుంచారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి కమిటీ అధ్యక్షుడు వి.అప్పలరాజు, సభ్యులు ఎస్.శ్రీనివాసరావు ఇతర సభ్యులు ఘటాలు ఊరేగింపుగా తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఇరు ఆలయ కమిటీ సభ్యులు బీరాక్ పైడయ్య నాయుడు, పొలిమేద చిన్నారావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## బాధితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం...

నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆ వ్యక్తి కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ తోడుగా నిలిచింది. ఈ మేరకు సోమవారం ఆ సంస్థకు సంబంధించిన సభ్యులు మండలంలోని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. సీతంపాలెం గ్రామానికి చెందిన కోటి బోయిన శ్రీను కుటుంబానికి లక్ష 61 వేల రూపాయలు భార్యకు సోమవారం సాయంత్రం అందజేశారు.

## ఉపాధి పనుల్లో పరుగులు పెట్టించిన కొండచిలువ...

### అప్రమత్తమైన కూలీలు...



నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం సమీపంలో సోమవారం ఉదయం ఉపాధి పనులు చేస్తున్న కూలీలపైకి పిడుగులు పొడవు గలిగిన కొండచిలువ దూసుకు రావడంతో కూలీలు పరుగులు పెట్టారు. ఈ విషయాన్ని గమనించిన కూలీలు సాక్షాత్తూ దాన్ని కొట్టి చంపేశారు. ఈ విషయం తెలుసుకున్న ఏపీవో ఈశ్వర్రావు కూలీలు ఉదయంకాల సమయంలోనే పనులకు వెళ్ళేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## అభివృద్ధి పనులు పరిశీలన...అంగన్వాడీ కేంద్రాల తనిఖీ...

నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



మండలంలోని పెద్దిరెడ్డిగల్లు బంగారమ్మ పేట సచివాలయ పరిధిలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను ఎండిఓ దెందుకూరి సీతారామ రాజు, ఈవో పీఆర్డీ వెంకటనారాయణలు పరిశీలించారు. మంగళవారం వారు సైరిక్గా సంపద కేంద్రాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఇది ఇలా ఉండగా పెద్ద దొడ్డి గల్లులోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారుల పౌష్టికాహారం పైన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధానంగా రక్తహీనత కలిగిన వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సకాలంలో మందులు తీసుకునే విధంగా కృషి చేయాలని సూచించారు ఆయనతోపాటు ఐసిడిఎస్ పిఓ, సూపర్వైజర్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## సద్దిగడ్డ గ్రామంలో పాఠశాల కావాలంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి

పాడేరు, జూన్13,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం సద్దిగడ్డ గ్రామంలో పాఠశాల కావాలంటూ పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి విజ్ఞప్తి చేయుటకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు సర్పంచ్ లంకెల చిట్టమ్మతో కలిసి మంగళవారం పాడేరు వచ్చారు. పాడేరుకు 10కి.మీ.దూరంలో ఉన్న తమ గ్రామా నికి రహదారి సక్రమంగా లేక రెండు కొండలు ఎక్కి తమ 40 మంది పిల్లలు సంగోడి వెళ్లవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మామ మాకు స్కూల్ కావాలి, జగన్ మామ రోడ్డు కావాలి, జగన్ మామ అంగన్వాడీ కావాలి అంటూ ప్లెకార్డులు పట్టుకుని ఐటిడిఏ వద్ద అభ్యర్థిస్తున్నారు. స్కూలు లేకపోవడంతో చదువులు మానేస్తున్నారని పై చదువు వెళ్లేటప్పుడు ప్రాథమిక పునాది లేకపోవడంతో చదువులు అవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల లేనట్లయితే కనీసం బీటీ రోడ్డు నిర్మించి అంగన్వాడీ భవనం వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మినుములు సర్పంచ్ లంకెల చిట్టమ్మ మాట్లాడుతూ బాలలకు విద్య ప్రాథమిక హక్కు అని పాడేరు ఐటిడిఏ కు దగ్గరలో ఉన్న గ్రామానికి పాఠశాల మరియు పరిస్థితి ఏమిటి సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల, రహదారి అంగన్వాడి భవనం నిర్మించాలని ఆదివాసీ ఉద్యమ పోరాట సమితి జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్ చేశారు.



11వ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ పరిపాలన భాగంలో తొమ్మిది సంవత్సరాల సుపరి పాలన కేంద్ర ప్రభుత్వ పథకాలపై కేంద్ర హోంశాఖ మినిస్టర్ అమిత్ షా కేంద్ర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మధురవాడ నుంచి భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు తాతపూడి ప్రదీప్ కుమార్ అమిత్ షాకి స్వాగతం పలికారు. (పీఎం పాలెం, ప్రభాతవార్త)

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరలా తెదేపా అధికారంలోకి రావాలి

### : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు




ఎస్.రాయవరం, జూన్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న, ముందు తరాలకు భవిష్యత్తు కావాలన్నా మరలా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని అడ్డురోడ్డులో జరిగిన తెలుగుదేశం పార్టీ పాయకరావు పేట నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాయ మాటలతో, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి తన సైకో పాలనతో రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిన వ్యక్తి వై.ఎస్ జగన్మోహనరెడ్డి అని, అధికారంలోకి వచ్చాక రైతులను వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన ఈ ముఖ్యమంత్రి వ్యవసాయానికి కరెంటు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నాడని, ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేస్తానని చెప్పి ఆరోగ్యశ్రీ పథకానికి తూట్లు పొడిచి, సుమారు మూడువేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి పేదవాడి ఆరోగ్యాన్ని నడివీధిలో వదిలిన హీనుడు ఈ చేతగాని ముఖ్యమంత్రి అని ఆయన అన్నారు. లక్షా ఎనభై వేల రూపాయలు ఇస్తూ పక్కా ఇళ్ళు మంజూరు చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న వైకాపా ప్రభుత్వం అందులో కేంద్రం నుండి వస్తున్న నిధుల గురించి ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. ఆఖరికి ఇసుకను, మట్టిని కూడా పేదవారికి అందకుండా చేసి వాటిని అమ్ముకుంటూ తమ జేబులు నింపుకుంటున్నారని, అధికారంలోకి వచ్చాక మద్యపాన నిషేధం అమలు చేస్తామని అబద్ధపు మాటలతో రాష్ట్ర మహిళలను ఏమార్చి అధికారంలోకి వచ్చిన ఈ సైకో అధిక ధరలకు మధ్యాన్ని విక్రయిస్తూ వేల కోట్ల రూపాయలను తన ఖజానాకు తరలించుకుంటున్నాడని, బ్రాందీషాపులపై 9.5% వడ్డీతో సుమారు ఎనిమిది వేల ఐదు వందల కోట్ల రూపాయలను అప్పు తెచ్చిన ఘనత ఈ వైకాపా ప్రభుత్వానిదని, ఇప్పటికైనా వారికి చిత్తశుద్ధి ఉంటే మద్యం అమ్మకాలపై వస్తున్న ఆదాయం లెక్కలను బహిరంగ పరచాలని సవాల్ విసిరారు. అధికారం లోకి వస్తే పోలవరం ప్రాజెక్టు కట్టి చూపిస్తానని చెప్పిన ఈ దొంగ ముఖ్యమంత్రి అధికారం లోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో కనీసం ఒక శాతం పనులు కూడా పూర్తి చేయలేదని, తెదేపా అధికారంలో ఉండగా చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులను సుమారు 75% పూర్తి చేశారని, ఇప్పుడు ఉన్న మంత్రులకు కాఫర్ డ్యామ్ అంటే తెలియదని, ఏద్దేవా చేశారు. రాష్ట్రానికి సంబందించి 2019 వరకు సుమారు రెండు లక్షల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో పది లక్షల కోట్లకు అప్పులు చేసిందని, వైకాపా అరాచకాలపై ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేయడం తప్ప వీరికి మరేది చేతగావడం లేదని, వైకాపా వాళ్ళ దృష్టిలో అభివృద్ధి అంటే పాత భవనాలకు రంగులు వేయడం, లేదా ఉన్న భవనాలను కూల్చడం మాత్రమేనని ఆయన ఏద్దేవా చేశారు. రాష్ట్రంలోని ప్రతీ తల్లికి చెల్లికి మీ బిడ్డగా మీ సోదరుడిగా ఉంటానన్న జగన్ ముందు తన తల్లికి, చెల్లికి న్యాయం చేయాలని సూచించారు. రాష్ట్రంలో మొదటిసారిగా రైతుల రుణ మాఫీ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు అని ఆ తర్వాత మరలా చంద్రబాబు చేశాడని, ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా రుణాలు, అభయహస్తం వంటి పలు పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదని, ఇటీవల జరిగిన మహానాడులో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో చూసి వైకాపా శ్రేణుల్లో అప్పుడే వణుకు పుట్టిందని, ప్రపంచ దేశాల్లో ఆంధ్రప్రదేశ్ పేరు మారుమోగేలా చేసి, విజన్ ఉన్న నాయకుడిగా పేరుగాంచిన వ్యక్తి చంద్రబాబు అని ఆయన కొనియాడారు. ఇప్పటికైనా ప్రజలందరూ వాస్తవాలు గ్రహించి మరలా తెదేపా అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను గుర్తించాలని, మరో ఏడు నెలల్లో ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతీ ఒక్కరు కష్టపడి పనిచేసి తెదేపా అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రసంగించిన మాజీ ఎమ్మెల్యే, పోలిటిబ్యూరో సభ్యురాలు అనిత మాట్లాడుతూ స్థానిక వైకాపా ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చినప్పటినుండి దోచుకోవడం, దాచుకోవడం అనేవిధంగా వ్యవహరిస్తున్నారని, అభివృద్ధి చేయడమంటే ఉన్నది అమ్ముకోవడమే అనే చందంగా ఉన్నారని ఆమె మండిపడ్డారు. రాష్ట్రంలో అలానే, పాయకరావుపేట నియోజకవర్గంలో అప్పటి తెదేపా ప్రభుత్వంలో వేసిన రోడ్లు తప్ప మరలా ఇప్పటివరకు ఒక గుంతను కూడా పూడ్చలేకపోయారని నియోజకవర్గంలో సుమారు 12500 ఇళ్లను మంజూరు చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిదని, మహానాడులో ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోపై అవాకులు చెవాకులు పేలుతున్నారని, చంద్రబాబు చేసిన హామీలు నెరవేర్చడానికి నిధులు ఎక్కడివని ప్రశ్నిస్తున్నారని, సంపద సృష్టించడం, అభివృద్ధి చేయడం అనేది చంద్రబాబు విజన్ అని, జగన్మోహన్ రెడ్డికి తెలిసిందల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేయడం, రాష్ట్రాన్ని, ప్రజలని నట్టేట ముంచిన ఘనుడు ఈ జగన్మోహన్ రెడ్డి అని ఆమె అన్నారు. 2024లో ఎన్నికల వేల పోలింగ్ తేదీ శుక్రవారం వస్తే తన ఓటు తను వేసుకోలేని అవినీతిపరుడు ఈ ముఖ్యమంత్రి అని, అధికారం కోసం సొంత బాబాయినే హత్య చేయించిన ఘనుడు ఈ దుష్ట ముఖ్యమంత్రి అని ఆమె దుయ్యబట్టారు. ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వర్రావు, పార్టీ జిల్లా కార్యదర్శి లాలం కాశీనాయుడు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మాజీ ఎంపిపి వినోద్ రాజు, నాలుగు మండలాల తెదేపా మండల అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొప్పిశెట్టి వెంకటేష్, పెదిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు రమా కుమారి, గుర్రం రామకృష్ణ, కర్రి చందు, నల్లపరాజు వెంకట్రాజు, పెదిరెడ్డి శ్రీను, కొప్పిశెట్టి కొండబాబు, బుజ్జి, కోన అప్పలరాజు, పల్లెల బుజ్జి, అల్లు నరసింహమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## విద్యాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట : ఎమ్.ఎల్.ఏ. గొల్ల బాబూరావు



నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

నాడు, నేడు ద్వారా పాఠశాలలో మౌళిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు పాఠశాలలు ప్రారంభంరోజున జె.వి.కె.కిట్లను పంపిణీ చేసి చిన్నారులలో ప్రమాణాలను పెంచి విద్యాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్థానిక శాసన సభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. మంగళవారం పెదబోదుగల్లం హైస్కూల్లో నియోజకవర్గ స్థాయిలో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ మండలవిద్యాశాఖాధికారి డి.వి.డి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలనుండి వచ్చిన విద్యార్థులకు ఎమ్.ఎల్.ఏ.బాబూరావు చేతులమీదుగా నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాలకు సంబంధించి జె.వి.కె. కిట్లు పంపిణీ కార్యక్రమం పెద్ద బోదిగల్లో పాఠశాలలో ప్రారంభించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రాగిజావ పంపిణీ చేపట్టారు. ఈ సంవత్సరం ఉపాధ్యాయులు అంతా శ్రమించి మంచి ఫలితాలు తీసుకుని రావాలని ప్రభుత్వ ఆశయం నెరవేర్చడంలో భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. స్థానిక మండలవిద్యాశాఖాధికారి డి.వి.డి.ప్రసాద్, రాయవరం మండలవిద్యాశాఖాధికారి ఎ.ఎన్.ఎస్. ఏ.ఎన్.మూర్తి, రాష్ట్ర పట్టణ నైపుణ్యాభివృద్ధి సంస్థ డైరక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ ,మండల ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సింహాచల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, గొర్ల దుర్గ, గొర్ల గోవిందు గొర్ల విజయలక్ష్మి, నాగప్పల రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సురకాసుల గోవిందు, వైకాపా సీనియర్ నాయకులు శ్రీర మ్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.అరుణ్ కుమార్తో పాటు స్థానిక హెచ్.ఎమ్ చోడిశెట్టి సత్యనారాయణ, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, కుమారి, ఫల్గుణరావు, చిన్నారావు, కె.రమేష్ బాబు, సీ.ఆర్.పి.గంగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల భీష్ముడు గాడు ఇకలేరు



భీమునిపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రిల్ మాస్టర్గా ఉద్యోగం చేసి గత 30సం.ల క్రితం పదవి విరమణ చేసిన గాడు నరసింహం (94) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం తుది శ్వాస విడిచారనీ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుం బానికి మనోధైర్యం ప్రసాదించాలని వైఎస్ఆర్సిపి మూడవ వార్డు ఇంచార్జ్ మైలపల్లి షణ్ముఖరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన క్రీడల్లో భీష్ముడిగా పేరుపొందిన వ్యక్తి అని చెప్పారు. ఈయన దగ్గర చదువు కున్న వారిలో చాలామంది ఉన్నత పదవులు పొందినవారనీ అన్నారు. గొప్ప క్రమశిక్షణ గల వ్యక్తిని, మంచి ఆరోగ్యంతో ఇప్పటివరకు జీవించి మృతి చెందడం బాధాకరమని తెలిపారు. ఈయన శిష్యులు ఆయన చనిపోయారని తెలిసి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారన్నారు. భీమునిపట్నంలో ఇప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఇప్పుడులేరని ఆవేదన వ్యక్తం చేశారు.

## రక్తదానం.. సాటి మనిషికి జీవం

### ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా రక్తదానం చేద్దాం- మానవత్వాన్ని చాటుకుందాం -మన్య పుత్ర యువజన సంఘం అధ్యక్షుడు మడపల సోమేష్ కుమార్

గూడెంకొత్తవీధి, జూన్ 13, ప్రభాతవార్త



ప్రపంచ రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని సాటి మనిషికి సహాయపడాలనే మానవత్వంతో మరో మనిషికి జీవితం ఇవ్వాలని ఆలోచనతో రక్తదానం చేయడానికి అందరూ సంసిద్ధమై ముందుకు రావాలని మన్యపుత్ర యువజన సంఘ అధ్యక్షుడు, రింతాడ ఉపసర్పంచ్ మడపల సోమేశ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ దేహంలో తయారయ్యే రక్తానికి నేటివరకు ప్రత్యామ్నాయం లేదని అత్యవసరంగా రక్తం అవసరమైన సందర్భాలలో మరొకరు ముందుకొచ్చి పెద్దమనసుతో రక్తదానం చేస్తే మరో మనషికి జీవం పోసేంత గొప్ప వారవుతామని అన్నారు. రక్తదానం చేయడం అంటే మరొకరికి జీవితాన్ని ఇవ్వడమేనని ప్రాణాన్ని పోసేందుకు రక్తదాతగా నువ్వు మారితే రక్త బంధుగా నిండు ప్రాణాన్ని నిలబెడతావని ఆగిపోతున్న శ్వాసకి రక్తంతో ఊపిరి పోసి మరొక కుటుంబానికి జీవం పోసి కుటుంబం ఆనందంగా గడపటానికి సహాయపడతావని ఆయనన్నారు. నిర్జీవమవుతున్న మనిషికి జీవాన్ని, జీవితాన్ని ఇచ్చే గొప్పదానం రక్తదానం మాత్రమే కనుక రక్తదానం చేద్దాం మానవత్వాన్ని చాటుదామంటూ యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేయటం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. రక్తదానం చేయటం వలన పాత రక్తం పోయి, కొత్త రక్తం వచ్చి క్యాన్సర్ను రాకుండా నివారిస్తుందని అధిక రక్తపోటుని నియంత్రించి గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందని గత ఆరు సంవత్సరాల నుండి 12సార్లు రక్తదానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే బాబురావును సత్కరించిన ఉపాధ్యాయులు

నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త




నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాలకు చెందిన హైస్కూల్ ఎలిమెంటరీ ప్రైమరీ స్కూల్లకు సంబం ధించిన ఉపాధ్యాయులు ఎంఈఓ డివిడి ప్రసాద్, వివిఎస్ఎన్ మూర్తిల ఆధ్వర్యంలో పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావును మంగళవారం ఘనంగా సత్కరించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో నూతనంగా బదిలీలపై వచ్చిన ఉపాధ్యాయులు మండలంలోని పెద్ద బోదిగళ్ళంలో కలిసి పరిచయ కార్యక్రమంలో నిర్వహించిన అనంతరం ఆయనను సత్కరించారు మండలానికి మంచి పేరు తీసుకురావాలని నక్కపల్లి మండలం రాష్ట్రంలోనే విద్యారంగంలో ముందంజలో ఉందని మాట రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామ కృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పన్నుపోటుతో వెన్ను విరుస్తున్న జగన్ సర్కార్ : వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



భీమునిపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

పన్నుపోటుతో రాష్ట్రంలోని ప్రజల వెన్ను విరిగేలా జగన్ సర్కార్ పరిపాలన కొనసాగుతోందని త్వరలోనే దీనికి చరమగీతం పాడే సమయం ఆసన్న మైందని ఆనందపురం మండలం వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. రాష్ట్రంలో పన్నుల బాదులతో ప్రజలు సతమతమవుతున్నా రని ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలు జగన్ సర్కార్ హయాంలో ఎనిమిది సార్లు పెంచి విద్యుత్ వినియోగదారులకు చార్జీల మాత మోహిస్తున్నారని అన్నారు. పథకాల పేరుతో లక్షల మందికి లబ్ధి కల్పిస్తున్న అని చెప్పి కోట్ల మందికి వద్ద పన్ను రూపంలో డబ్బు గుంజుకుంటున్నారని తెలిపారు. పథకాల పేరిట రాష్ట్రంలో కొంతమంది లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్క కుటుంబానికి సుమారుగా 800 నుండి 1000 రూపాయలు చెల్లించి రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభా నుండి విద్యుత్ బిల్లులు, మద్యం ధరలు, ఇంటి పన్ను, ఇసుక, సిమ్మెంటు రేట్లు, బస్సు చార్జీలు వీటితోపాటు రిజిస్ట్రేషన్ చార్జీలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, ఫైబర్ నెట్ ధరలు ఆఖరికి ఉప్పు పప్పు వంటి నిత్యం వినియోగించే సామగ్రితో పాటు అన్నిటిపై పన్నుల భారం పెంచి జగన్ సర్కార్ ప్రజల నడ్డి విరుస్తోందని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా చెత్త పై పన్ను, మురుగుదొడ్డిపై పన్ను ఓటి స్ అనే కొత్త పన్నులు సృష్టించిన ఘనత జగన్ సర్కారుదే అని ఆయన విమర్శించారు. పాఠశాలలో తెరిచిన వెంటనే విద్యాదీవెన, అమ్మ ఒడి, వసతి దీవెన చెల్లిస్తామని చెప్పి ఆ మాటకు తిలోదకాలు ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో చిన్నారుల చదువులు మానేస్తున్నారని జాతీయ సగటుకంటే రాష్ట్రంలోనే ఎక్కువ డ్రాపౌంట్స్ ఉన్నాయని, విద్యావ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం బ్రస్టుపట్టిస్తోందని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ విమర్శించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్ సర్కార్కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మళ్లీ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం తథ్యం అని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు.

## త్రాగునీటి సరఫరా సమయంలో మార్పు

భీమునిపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

తగరపులవలస వెంకటేశ్వర మెట్టపై ఉన్న 1800 కె.ఎల్. రిజర్వాయర్ రిపేర్ కావడంతో రిపేర్ పూర్తయినంత వరకు త్రాగునీటి సరఫరాలో సమయం మార్చుతున్నట్లు భీమిలి జోనల్ కమిషనర్ బి. రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తగరపువలస ఏరియాలో గతంలో ఉదయం 5:30 నుంచి 10.30 సరఫరా అయ్యేదని, ఇప్పుడు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8గం.ల వరకు, భీమిలికి సంబంధించిన అనుబంధ ప్రాంతాల్లో గతంలో ఉదయం 5 గం.ల నుంచి 7:30వరకు ఇవ్వగా, ఇప్పుడు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మార్పునకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## మంత్రి అమర్నాథ్ అధ్యక్షతన అల్లూరి జిల్లా అసైన్మెంట్ కమిటీ సమావేశం

### 1671 మంది నిరుపేదలకు 2565.81 ఎకరాల భూమి పంపిణీకి ఆమోదం

పాడేరు,జూన్13, ప్రభాతవార్త



జిల్లాలో నిరుపేదలకు భూముల పంపిణీ సంబంధించిన అసైన్మెంట్ కమిటీసమావేశం కమిటీ చైర్మన్, జిల్లా ఇన్ చార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అధ్యక్షతన మంగళవారం విశాఖపట్నం సర్క్యూట్ హౌస్లో జూమ్ మీటింగ్ ద్వారా మంత్రి అమర్నాథ్ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమై ఈ అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో పాడేరు, అరకు, రంపచోడవరం ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చెట్టిపాల్గుణ, ఎన్.ధనలక్ష్మి, ఎమ్మెల్సీలు, కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాసు, పాడేరు, రంపచోడవరం ఐటిడిఎల ప్రాజెక్టు అధికారులు వి.అభిషేక్, సూరజ్ గనొరె, సబ్ కలెక్టర్ శుభం బన్సాల్ తదితరులు పాల్గొన్నారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 550 మంది లబ్ధిదారులకు 777.45 ఎకరాల భూమిని పంపిణీ చేయడానికి సమావేశం ఆమోదం తెలిపింది. అదేవిధంగా పాడేరు నియోజకవర్గం సంబంధించి 561 మంది లబ్ధిదారులకు 499.53 ఎకరాల భూ పంపిణీకి రంగం సిద్ధం చేసింది. రంపచోడవరం నియోజకవర్గంలో 560 మంది లబ్ధిదారులకు 1288.83 ఎకరాల భూమిని పంపిణీ చేయాలని సమావేశం నిర్ణయించింది. మొత్తం మీద జిల్లాలో 1671 మంది లబ్ధిదారులకు 2565.81 ఎకరాల భూమిని పంపిణీ చేయడానికి సమావేశం ఆమోదం తెలిపింది. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తమ తమ నియోజక వర్గాలలో అర్హత కలిగిన వారు ఇంకా మిగిలి ఉన్నారని వారికి కూడా తగిన న్యాయం చేయాలని మంత్రి అమర్నాథ్ను కోరగా మంత్రివర్యులు స్పందిస్తూ అటువంటి వారిని గుర్తించి రెండవ జాబితాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ భూముల కు సంబంధించిన పత్రాలు లబ్ధిదారులకు అందజేయనున్నామని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

## మెగా రక్త శిబిరానికి.... దాతలు ముందుకు రావాలి


### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపు

పాడేరు, జూన్13, ప్రభాతవార్త

స్థానిక జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు సుమిత్ కుమార్ ఆదేశాలు మేరకు, దినోత్సవం పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం బినిర్వహించడం జరుగుతుంది. ఈ రక్తదాన శిబిరానికి దాతలందరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నేడు మెగా రక్తదాన శిబిరం రెడ్క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం పాడేరు, రాష్ట్ర ప్రాణదాత సేవ పురస్కార్ అవార్డు గ్రహీత గణేష్ కొమ్మోజు సహకారంతో వేసవి కాలం రక్తనిధి కేంద్రాలలో రక్తకొరత ఉందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కృష్ణారావు తెలిపిన మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ రక్తదాన శిబిరాని ఇచ్చిన ఆదేశాల మేరకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అల్లూరి జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ స్థాపించి ఇప్పటికే సంవత్సరం నాలుగు నెలలు విశేష సేవలు అందిస్తుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇప్పటివరకు 826 యూనిట్లు రక్తాన్ని సేకరించి జిల్లా వ్యాప్తంగా చింతూరు, రంపచోడవరం, చింతపల్లి, అరకులోయ తదితర ప్రాంతీయ ఆసుపత్రిలలో సరఫరా చేయడం, పంపిణీ చేయడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వీల్చైర్, పేదలకు వస్త్రాలు, హైజినిక్ కిట్స్, తదితర సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. జిల్లా ఆస్పత్రిలో తల సేమియా సెంటర్, రక్త శుద్ధి రక్త నిల్వాలు జిల్లా కలెక్టర్ చొరవతో నడపబడుతుంది. నిరంతరం బ్లడ్ బ్యాంక్లో సిబ్బంది సేవలందిస్తున్నారు. నేడు రెడ్క్రాస్ బ్లడ్బ్యాంకు సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9గం.నుండి మధ్యాహ్నం 3గం.వరకు నిర్వహించబడుతుందని ప్రజలందరు, యువకులు, రక్తదాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ అధికారులు, రక్తం దానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమనికి సంప్రదించుటకు రెడ్ క్రాస్ ప్రతినిధులు లోహితాస్, రాజబాబు, జయలక్ష్మి, సూర్యారావు, గౌరీ శంకర్లను ం918297374754, ం916303499360, ం918332964373, 9441334001 సంప్రదించగలరు.

## విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తోన్న వైఎస్సార్సీపి

చోడవరం,జూన్ 13, ప్రభాతవార్త



విద్యా వ్యవస్థ బలోపేతానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మంగళవారం చోడవరం నియోజక వర్గ పరిధిలో గల రోలుగుంట మండలం కుసర్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సమూల మార్పులను తీసుకొచ్చి విద్యా వ్యవస్థను బలోపేతం చేసింది వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనన్న విషయాన్ని తమ బలంగా చెప్పగలుగుతున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన దగ్గర నుంచి పుస్తకాలు, యూనిఫార్మ్ తదితర అన్ని విషయాల లోనూ కార్పొరేట్ బడులకు ధీటుగా సర్కారు బడులను తయారు చేస్తున్నామని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు. విద్యా వ్యవస్థ బాగుండాలన్న ఉద్దేశంతోనే బడ్జెట్లో అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి కూడా నెగ్గుకు రావాలన్న దృఢ సంకల్పంతో ఇంగ్లీష్ మాధ్యమాన్ని తీసుకురావడం జరిగిందని దానికి అనుబంధంగా బైజ్యూస్తో ఒప్పందం కూడా చేసుకొని ప్రపంచ స్థాయిలో ఎక్కడైనా పోటీపడే విధంగా సర్కార్ బడులను తీర్చిదిద్దిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని అన్నారు. విద్యా వ్యవస్థ మార్పు అనేది కింద స్థాయి నుంచే తీసుకొచ్చేందుకు ఈ ప్రభుత్వం కృషి చేసిందని అందులో భాగంగానే అంగన్వాడీల దగ్గరనుంచి విద్యా విప్లవానికి నాంది పలికిందని తెలిపారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వయంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలకు ఆసక్తిగా ఉండే విధంగా ప్రతిరోజు వారికి ఇవ్వాల్సినటువంటి ఆహారం మెనూ విభిన్నంగా పెట్టారని వాటి ద్వారా మానసిక శారీరక ఆరోగ్యంతో పాటు ఐక్యూ లెవెల్ పెరిగే విధంగా ఆహారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎంపీపీ వై.శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు ఎం.అప్పలనాయుడు సూపర్ జడ్పిటిసి పోతల శ్రీనివాస్ సంబంధిత అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సచివాలయాలలో రిజిస్ట్రేషన్లకు ఏర్పాట్లు




**పార్వతీపురం, జూన్ 13 ప్రభాతవార్త :**
సచివాలయంలో రిజిస్ట్రేషన్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తహాశీల్దార్లను ఆదేశించారు. మంగళ వారం మండల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు అభివృద్ధి పథకాలను సమీక్షచేస్తూ మొదటి విడతలో రీసర్వే పూర్తయిన 95 గ్రామాలు మరియు రెండవ విడతలో ఆర్.ఒ.ఆర్. పూర్తయిన 62 గ్రామాలలో జూన్ 25 వ తేదీ తరువాత రిజిస్ట్రేషన్లు చేయుటకు ఏర్పాట్లు పూర్తిచేయాలని తహాశీల్దార్లను ఆదేశించారు. గృహనిర్మాణానికి సంబంధించి పభుత్వం అధిక ప్రాధాన్యం యిస్తున్నదని, పట్టణ గృహ నిర్మాణాలతో పాటు, గ్రామీణ గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టరు తెలిపారు. ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టని గృహాల పనులను వెంటనే మొదలు పెట్టించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, పనులను పర్యవేక్షించాలని తెలిపారు. లేఅవుట్లలో అధికారులు కోరిన అన్ని మౌళిక సదుపాయాలను కల్పించడం జరిగిందని, కాబట్టి గృహ నిర్మాణ పనులలో అలసత్వం ప్రదర్శించకుండా పనులు పూర్తిచేయాలన్నారు. ఉపాధి హామీ పనులు లక్ష్యం మేరకు కూలీలకు ఉపాధి చూపించాలని, గ్రామాల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకొని పనులు చూపించాలని తెలిపారు. అమృత్ సరోవర్ పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. ఉద్యానవల తోటల పెంపకానికి యిచ్చిన లక్ష్యం మేరకు వర్క్ ఆర్డర్లు శాంక్షన్ తీసుకోవాలన్నారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని, 24 కోట్లరూపాయల పెండింగు బిల్లుల చెల్లింపులు చేయడం జరిగిందని, పెండింగు బిల్లులు ఉంటే వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజకుమార్ ఇతర అదికారులు పాల్గొన్నారు.

# దాడిని ఖండించిన కోళ్ల లలిత కుమారి



**జామి, జూన్ 13 (ప్రభాత వార్త ) :**
మండలంలోని చింతాడ గ్రామంలోని సోమవారం రాత్రి 10 గంటల సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, టీడీపీ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అయినటువంటి ద్వారపూడి బాలాజీ పైన, తన సోదరుడు ద్వారపూడి వేంకటరమణలతో గ్రామంలో ఉన్న రామాలయం వద్ద నువ్వుల పంట విషయంపై గ్రామ సర్పంచ్, వైసీపీ నాయకులు వాగ్వాదానికి దిగడంతో తాను (ద్వారపూడి బాలాజీ) అడ్డుకున్నానని, ఈ సమయంలో తనపైన కూడా దాడి చేశారని, వారి నుండి తప్పించుకుని ఇంటికి వచ్చేసినప్పటికీ వదలకుండా వారి అనుచరులతో తనను తీవ్రంగా కొట్టి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి, నాతో పాటుగా, మా కుటుంబ సభ్యులు మహిళలు మీద దాడి చేసి, విచక్షణారహితంగా ద్రుర్భాషలాడారని భాదితులు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి కోళ్ల లలితకుమారి వెంటనే స్పందించి భాదితుల చరవాణి ద్వారా అందిన వివరాలు జామి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎస్ఐకి అందించడం జరిగింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు గ్రామాలోని భాదితులు ఇంటికి వచ్చి సేకరించి వెళ్లడం జరిగింది. మంగళవారం ఉదయం చింతాడ గ్రామానికి నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ కోళ్ల లలితకుమారి వెళ్లి బాధితులైన ద్వారపూడి బాలాజీ, ద్వారపూడి వెంకటరమణ, వారి కుటుంబ సభ్యులను దాడి జరిగిన సంఘటనపైన కుణ్ణంగా అడిగి తెలుసుకుని, దాడి జరిగిన ప్రదేశాలను, ధ్వంసం చేసిన వాటిని పరిశీలించినంతరం ద్వారపూడి బాలాజీ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. మీకు న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జామి మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి వర్రి రమణ, క్లస్టర్ ఇంచార్జ్ రామయ్యపాలెం మాజీ సర్పంచ్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, లాయర్ అప్పారావు, కొత్తలి శ్రీను, గొర్లె శ్రీను, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ



**మెంటాడ, జూన్ 13 ప్రభాతవార్త :**
మండలంలో ఉన్న కొండ లింగాలవలస గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో బాధిత కుటుంబాలను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పొట్టా శేఖర్ పరామర్శించారు. మంగళవారం జనసేన పార్టీ నాయకులతో కలిసి గ్రామానికి వెళ్లి గ్రామంలో అగ్నిప్రమాద బాధిత ఐదు కుటుంబాల వారితో మాట్లాడారు. ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి, కట్టు బట్టలతో మిగిలిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు అగ్ని ప్రమాదం జరిగి 24 గంటలు గడిచినప్పటికీ తక్షణ సాయం అందించకపోవడం చాలా దారుణమైన విషయమన్నారు. బాధిత గిరిజన కుటుంబాలను అధికారులు పరామర్శించి తక్షణ సాయాన్ని అందివాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అగ్ని ప్రమాద బాధితులకు ఎలాంటి సాయం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా పేద గిరిజనులకు జరిగిన నష్టాన్ని గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, ఆయిలు, బంగాళదుంపలు, పప్పు దినుసులు, తమ వంతు సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తమలపాటి చిన్నమనాయుడు, ఎర్రర్పు సూర్యనారాయణ, నీలావతి గౌరీ శంకర్, మజ్జి హరికృష్ణ, మోసూరు రాఘవాచారి, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వి.క్రిష్ణాపురం ఫీల్డ్ అసిస్టెంట్పై విచారణ



**దత్తిరాజేరు, జూన్ 13, ప్రభాతవార్త :**
మండలంలోని వి.కృష్ణాపురం ఫీల్డ్ అసిస్టెంట్ యాగాటి లక్ష్మిపై ఏపీడి జనార్దన్ రావు మంగళవారం విచారణ జరిపారు. ఇటీవల గ్రామానికిచెందిన రాయి గౌరి జిల్లా కలెక్టర్కు జగనన్నకు చెబుదాం స్పందనలో ఫిర్యాదు చేశారు. విశాఖలో నివాస ముంటున్న వారు ఒకేకుటుంబానికి చెందినవారి పేర్లు మీద మస్తర్లు వేసుకుని డబ్బులు డ్రా చేసి ప్రభుత్వ ధనానికి దుర్వినియోగం పరిచేలా మోసం చేస్తూ డబ్బులు డ్రాజేసి అక్రమాలకు పాల్పడి నట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు ఈ మేరకు మంగళవారం. అధికారులు గ్రామానికి.వచ్చి ఎంక్వైరీ చేసి లబ్ధిదారిపై విచారణ జరిపి వారు చెప్పునవన్నీ రాసుకోని పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. అందులో ఏమైనా తప్పులు రుజువైనట్లయితే వారిపై తగు చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకటప్ప నాయుడు టెక్నికల్ అసిస్టెంట్ శేఖర్ ఉప సర్పంచ్ తిరుపతిరావు పాల్గొన్నారు.

# మన జిల్లాలో విద్యుత్ కోతలు లేవు

## – జిల్లా పర్యవేక్షక ఇంజనీరు



**బొబ్బిలి, జూన్ 13 ప్రభాతవార్త :**
మన ఉమ్మడి జిల్లాలకు విద్యుత్ కోతలు ఎక్కడలేవని ఉమ్మడి జిల్లాల విద్యుత్శాఖ ఎపి డిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ మువ్వల లక్ష్మణరావు వెల్లడించారు. మంగళవారం స్థానిక డిఇ కార్యాలయంకు మొదటిసారి పరివేక్షణకు విచ్చేసిన సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో నాణ్యమైన విద్యుత్ అందించే విదంగా ఉమ్మడి జిల్లాలలో అందించే విదంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఆర్డిఎస్ఎస్ స్కీమ్ కింద కొత్త సబ్స్టేషన్లకు స్తున్నమన్నారు.ఒకటి బలిజిపేట మండలం అరసాడ,సాలూరు మండలం ఒకటి మంజూరి అయ్యాయన్నారు. స్మార్ట్ మీటర్లు ఉమ్మడి జిల్లాలో 42863 మంజూరి చేసామన్నారు. బొబ్బిలిలో 1368 మీటర్లు అందజేసామ న్నారు. విజయనగరం జిల్లాలో 27170, మన్యం జిల్లాలో 8451 అందజేసామన్నారు. స్మార్ట్మీటర్లుతో ప్రజలు అపో పడవద్దు ప్రభుత్వం విద్యుత్ అడిట్ , జవాబుదారి తనంకోసంమేన్నారు. విద్యుత్ సమస్యలుపై ఎక్కడ ఏవిద మైన సమస్యవచ్చిన తక్షణమే స్పందించడానికి సర్యలు తీసుకొంటున్నా మన్నారు. దానికి తగ్గనిదులు మావద్ద ఉన్నాయని అన్నారు.జిల్లాలో 907 జగనన్న లేఅవుట్లు ఉన్నాయి విద్యుత్ 486కు విద్యుత్ అందజేసామన్నారు. 27 పూర్తి చేయవలసి ఉందన్నారు. జగనన్న కాలనీలకు 32560 సర్వీసులు అందజేసామన్నారు. సిబ్బంది కొరత లేదన్నారు. ఉన్నా దానిని సర్దుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డివిజనల్ ఇంజనీరు పూడి హరి, ఎడిలు ఎం బాను,శ్రీనివాస్ డివిజనల్ ఎఇలు సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# నూతన బస్షెల్టర్ ప్రారంబించిన ఎమ్మెల్యే, ఎంపీ



**రామభద్రపురం, జూన్ 13 ప్రభాతవార్త :**
రామభద్రపురం మండల జాతీయ రహదారి జన్నివలస గ్రామం వద్ద ఎంపీ లాడ్స్ నిధులు సుమారు మూడు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, జిల్లా పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ హాజరై నూతన బస్ షెల్టర్ను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# రెస్కో అవినీతిపై చర్యలకు బిజెవైఎం డిమాండ్



**గరివిడి, జూన్ 13 ప్రభాతవార్త :**
చీపురుపల్లి ఆర్ఈసిఎస్లో జరిగిన అవినీతిపై తక్షణ దర్యాప్తు చేపట్టి, ఎండి పి.రమేష్ని సస్పెండ్ చేయాలని బిజెవైఎం జిల్లా ప్రదాన కార్యదర్శి మన్నెపురి శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. బి.జె.వై.ఎం జిల్లా అద్యక్షులు కాళ్ల నారాయణరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరిదిదుర్గా ప్రసాద్ లతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెస్కో అవినీతి, అక్రమాలపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అసలు రెస్కో ఎపిడిసిఎల్లో విలీనం అయ్యిందా, అయితే రెస్కో కార్యాలయాలు పేర్లు ఎందుకు కొనసాగుతున్నాయి. ఎండి హయాంలో అక్రమ నియామకాలు జరిగిన ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆయన ప్రశ్నించారు. సాక్షాత్తూ ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ రెస్కోలో అవినీతి జరిగిందని ఆక్షేపించినా చీపురుపల్లికి ప్రాతినిథ్యం వహించే రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. చీపురుపలి ఆర్ఇసిఎస్లో జరిగిన అవినీతిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నామని, ఎం.పి.ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా కాలభైరవ స్వామి పండగ



**కొత్తవలస, జూన్ 13 ప్రభాతవార్త :**
మండలంలో చింతలపాలెం గ్రామంలో సర్పంచ్ మకేన సీతారాం పాత్రుడు (నవీన్) ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల పాలెం గ్రామ ప్రజలకు పేరు పేరున భైరవ స్వామీ శుభాకాంక్షలు తెలిపారు, సుమారగా ఈ పండుగ 18 సవత్సరాలకు ఒకసారి వస్తున్న కాళ భైరవ స్వామీ పండగ చేయడం జరుగుతుంద న్నారు. ఈ దపా తను సర్పంచ్ అయిన కాలంలో రావడం జరిగిందనీ, అది తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు, ఈ పండగ మాత్రం గ్రామ పెద్దలు, యువకులు, నాయకత్వంలో, కులమతాలకు, పార్టీలకు అతీతంగా గ్రామస్తులు అందరు చుట్టాల పండగ చేసుకోవడం జరుగుతుందన్నారు. విజయనగరం సంస్థానా ధీసులు, పూసపాటి అశోక్గజపతిరాజు మంగళవారం జరిగిన కాలభైరవ స్వామీ పండగలో పల్గోవడం జరిగిందనీ తెలిపారు, తమ కుటుంబ సభ్యులు, పెద్దలు, ముఖ్యమైన రాజకీయ ప్రముఖలు, రాత్రి బోజనాలు రావడం జరుగతుందని తెలిపారు, అదేవిధంగా తమ కుటుంబికులు, అమెరికాలో ఉంటున్న డాక్టర్ వినయ్ (అణ్ కాల్జిస్ట్) అయన సోనియా గాంధీకి కూడా వైద్యం చేశారు. ఆయన బుధవారం చింతలపాలెం రావడం జరుగుతుందనీ ఆయనకు తమ కుటుంబీకులందరూ స్వాగతం పలుకుతారని సర్పంచ్ నవీన్ తెలిపారు.

# అంగన్వాడీలు యాప్లో అప్లోడ్ చేయాలి



**గంట్యాడ, జూన్ 13 ప్రభాతవార్త :**
గంట్యాడలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న వివిధ మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలతో ప్రాజెక్ట్ స్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్పిఒ ఉమా భారతి మాట్లాడుతూ నిధులు నిర్వర్తించడంలో ఆ లక్ష్యం చూపే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్వాడీ కార్యకర్తలు అన్ని రకాల ఆప్లోడ్లో వివరాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి అప్డేట్గా ఉండాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను నిర్ణీత వేళలలో తెరచి ఉంచాలని ఆమె సూచించారు. సమావేశంలో పలు విషయాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్ల సముదాయంలో మౌలిక సదుపాయాలు

## – ఇన్ఛార్జ్ కమిషనర్ ప్రసాదరావు



**విజయనగరం కార్పొరేషన్, జూన్13 (ప్రభాత వార్త) :**
టిడ్కో ఇళ్ల సముదాయంలో మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అంద జేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ ఇన్ఛార్జ్ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావుకు తెలిపారు. ఈమేరకు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నగర పాలక సంస్థ హౌసింగ్ కమిటీ, హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడంలో నెలకొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి సత్వరంగా చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు రుణ సదుపాయం అందే విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని నేరుగా బ్యాంకర్లతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రసాద రావు మాట్లాడుతూ నగరంలో సారిపల్లి, సోనియానగర్ ప్రాంతాలలో టిడ్కో ఇల్లు రూపుదిద్దుకున్నా యన్నారు. సారిపల్లెలో 157, సోనియా నగర్లో 147 ఇల్లుకు సంబంధించి వివిధ రకాల కారణాలతో లబ్ధిదారులకు అందజేయడంలో ఆలస్యం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రుణ సదుపాయం అందక, కొంతమంది అందుబాటులో లేకపోవడం వల్ల ఇళ్లను అందించడంలో జాప్యం జరుగుతుంద న్నారు. హౌసింగ్ కమిటీ సభ్యుడు గాదం మురళి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం కారణంగా టిడ్కో ఇళ్ల మంజూరులో తీవ్ర జాప్యం ఏర్పడిందన్నారు. సంపూర్ణ మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు ఇళ్లను అందజేసే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మరో సభ్యుడు ఎస్వివి రాజేష్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచనల మేరకు నివాసయోగ్యమైన ఆవాసాలుగా తయారు చేసి అందించేందుకు సిద్ధమవుతున్నామన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణ దాతలకు ధన్యవాదాలు



**నెల్లిమర్ల, జూన్ 13 ప్రభాతవార్త :**
మండలంలోని పూతికపేట గ్రామంలో నిర్మిస్తున్న సింహాద్రి అప్పన్న ఆలయం, రామాలయం నిర్మాణాల కోసం టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ అయిన కర్రోతు బంగార్రాజు 60 వేల రూపాయిలు, అలాగే డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు 35 వేల రూపాయిలు ఆర్థిక సాయం చేశారని టిడిపి గ్రామ కమిటి అధ్యక్షుడు మద్దు సూర్యనారాయణ చెప్పారు. నెల్లిమర్లలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. వారిద్దరికి తమ గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సూర్యనారాయణ వివరించారు. కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు ఎడ్ల లక్ష్మి, కోరాడ రామారవు, ఆలయ కమిటి ప్రతి నిధులు శీల రాములప్పుడు, శీల పైడిరాజు, శీల రమణ పాల్గొన్నట్లు సూర్య నారాయణ తెలిపారు.

# కోట సత్తెమ్మ తల్లిని దర్శించుకున్న గురాన అయ్యలు దంపతులు



**విజయనగరం, జూన్13 (ప్రభాత వార్త) :**
కోట సత్తెమ్మ తల్లి వార్షిక మహోత్స వాలలో భాగంగా రామారాయుడు రోడ్డులో వేంచేసి ఉన్న కోట సత్తెమ్మ తల్లిని గురాన అయ్యలు దంపతులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ అమ్మవారిని కొలువు దీర్చారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయ వేదపండితులు, కోట సత్తెమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో వేద మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారి దర్శనం భాగ్యాన్ని కల్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం వేదాశీర్వచనాన్ని అందజేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
బుధవారం, 14 జూన్ 2023

## ఎన్నికల మేనిఫెస్టో

# భగవద్గీత.. ఖురాన్.. బైబిల్తో సమానం

## – టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి



**రామభద్రపురం, జూన్ 13 (ప్రభాత వార్త) :**
ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మేనిఫెస్టో రూపంలో విడుదల చేస్తారని, అటువంటి మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి మత గ్రంధాలతో సమానంగా భావించి అందులో పొందుపరిచిన ప్రతీ అంశాన్ని నూటికి నూరు శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్ ఒక్కరేనని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్, వైకాపా రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిధిలోని కొట్టక్కి జంక్షన్ వద్ద జాతీయ రహదారి 26 నుండి జన్నివలస నేరళ్ళవలస రహదారిని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన ఈ నాలుగు సంవత్సరాల్లో సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అందించి పేదరికాన్ని పారద్రోలడానికి కృషి చేసారని కొనియాడారు. విద్య, వైద్య రంగాల్లో వినూత్న మార్పులు తీసుకురావడం ద్వారా నాణ్యమైన విద్య, ఇంటింటికీ వైద్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిదేనని తెలిపారు. అభివృద్ధి కోణంలో కూడా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తూ 2024 ఎన్నికల్లో 175కు 175 సీట్లు సాధించి తీరుతామని తెలిపారు. స్థానిక పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన సాగుతుందని, చంద్రబాబు సంక్షేమ పథకాలను విమర్శించి ఇప్పుడు మళ్లీ తాను అనేక పథకాలు ఇస్తాననడం జనం నమ్మే స్థితిలో లేరన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వంగానే కాక అభివృద్ధిలో ఉపాధి హామీ పథకం నిధులతో రహదారుల నిర్మాణం, సాగునీరు అందించే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఇంటింటికి కొళాయి ద్వారా మంచినీటిని అందిస్తూ, రుణ సదుపాయం చేయూత పథకం ద్వారా మహిళా సాధికారత కోసం కూడా కృషి చేస్తుందని చెప్పారు. ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని జన్నివలస నేరళ్ళవలస రహదారిని తితిదే ఛైర్మన్ ప్రారంభించడం మన అదృష్టమన్నారు. ఈ నాలుగేళ్ళలో సుమారు 87 కోట్ల రూపాయలు ఖర్చు చేసి రహదారులు, సాగు తాగు నీటిసరఫరా చేసామన్నారు. సుమారు 3లక్షల పార్లమెంటు సభ్యుని నిధులతో నిర్మించిన బస్షెల్టర్ను ఎం.పిచంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సమావేశంలో స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ రాయలు, బుడా ఛైర్మన్ ఇంటి పార్వతి, జిల్లా వైకాపా మహిళా నాయకురాలు అప్పికొండ నిర్మల,మూడు మండలాల ఎంపిపిలు,జడ్పీటీసీలు, జెసియస్ కన్వీనర్లు, స్థానిక సర్పంచ్ సారంగదొర, ఎంపిటిసి బెవర సునీత, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాసరావు,మండల అధికారులు,మండల వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐ అప్పలనాయుడు, స్థానిక ఎస్ఐ బి.సురేంద్రనాయుడు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# కన్నుల పండువగా కోట సత్తెమ్మతల్లి తెప్పోత్సవం



**విజయనగరం, జూన్ 13 ప్రభాతవార్త :**
పట్టణంలో వేంచేసి యున్న కోట సత్తెమ్మ తల్లి అమ్మవారి పండుగ సందర్భంగా స్థానిక పెద్ద చెరువుల మంగళవారం సాయంత్రం తెప్పోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగిన శ్రీ కోటసత్తెమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవాలు మంగళవారం నిర్వహించిన తెప్పోత్సవంతో ఘనంగా ముగిశాయి. అందంగా అలంకరించిన పడవలో అమ్మవారి ఉత్సవమూర్తులను ఉంచి మేళతాళాలతో పెద్ద చెరువులో ఘనంగా నిర్వహించిన తెప్పోత్సవం తిలకించేందుకు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. తెప్పోత్సవం నిర్వహించిన అనంతరం అమ్మవారి ఉత్సవ మూర్తులను పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. బాణాసంచా, మంగళ వాయిద్యాలు, విచిత్ర వేషధారణలతో ఘనంగా అమ్మవారి కోవెల నుంచి బయలుదేరిన ఈ తిరువీధి గంటస్తంభం, కన్యకా పరమేశ్వరి కోవెల జంక్షన్, స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ కూడలి మీదుగా రామానాయుడు రోడ్డు గుండా తిరిగి అమ్మవారి ఆలయానికి చేరుకోవడంతో అమ్మవారి పండగ మహోత్సవాలు ముగిశాయని ధర్మకర్త ఒబ్బిలి శెట్టి రాంజీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్ మద్దాల భాస్కరరావు, ప్రతినిధులు పేర్ల సీతారామయ్య శెట్టి, ఒబ్బిలి శెట్టి ఏడుకొండలుతో పాటు స్థానికులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# పులి సంచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అటవీశాఖాధికారులు సూచన



**మక్కువ, జూన్ 13 (ప్రభాతవార్త):**
మక్కువ మండలంలోని పెద్దపులి సంచారంపై మక్కువ సెక్షన్ అధికారి కె.నారాయణ రావు ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. పెద్దపులి మండలంలో సంచారం చేస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రి వేళలో ఎక్కువగా తిరగరాదని ఆయన సూచించారు. పులిపైన ఎటువంటి దాడులు చేయరాదని, దాడి చేసిన వారు చట్టరీత్యా శిక్షింపబడతారని ఆయన అన్నారు. మక్కువ మండల పరిధిలోని మునక్కాయవలస, కాశీపట్నం మరియు పాయకపాడు గ్రామాల్లో పులి సంచారం పై మంగళవారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో బీటు అధికారులు, సహాయ బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మెగా క్రికెట్ టోర్నమెంట్

## – ప్రథమ విజేతగా కొండవీది జట్టు, ద్వితీయ స్థానంలో కొండవాడ
## – విజేతలకు నగదు ప్రోత్సహకాలు అందజేసిన ఎంపీపీ



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 13 ప్రభాతవార్త :**
గుమ్మలక్ష్మీపురంలోని గత నెల రోజులుగా కొండవీది క్రికెట్ మైదానంలో గ్రామ సర్పంచ్ బి.గౌరీ శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ విజేతగా కొండవీది జట్టు కైవసం చేసుకోగా ద్వితీయ స్థానంలో కొండవాడ జట్టు నిలిచింది. ఈ ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎంపీపీ కె.దీనమయ్య ప్రథమ ద్వితీయ విజేతలకు నగదు ప్రోత్సాహకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏజెన్సీలోని ప్రతిభగల క్రీడాకారులను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో అవసరమని అన్నారు. అనంతరం గుమ్మలక్ష్మీపురం గ్రామ సర్పంచ్ బి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూఈ మెగా టోర్నీలో గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాలకు చెందిన సుమారు 60 టెట్లు పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ ఎన్ శేఖర్, మండల సచివాలయాల కన్వీనర్ జి.గిరిబాబు, మాజీ గ్రామ సర్పంచ్ పాలక ప్రామానంద్, డిసిఐసి ఇన్చార్జ్ పట్నాయకుల నాగమణి గ్రామ వార్డు నెంబర్లు మెంబర్లు, క్రీడా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన క్రీడాకారులకు క్రీడా అభిమానులకు గ్రామ సర్పంచ్ భోజన సౌకర్యాన్ని కల్పించారు.

# వారాహి యాత్ర విజయవంతం కావాలని పూజలు





**విజయనగరం, జూన్13 (ప్రభాత వార్త) :**
జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఈనెల 14 నుంచి చేపట్టనున్న వారాహి యాత్ర విజయవంతం కావాలని కోరుతూ విజయనగరం జిల్లా జనసేన నేత గురాన అయ్యలు మంగళ వారం పైడిమాంబ దేవాలయంలో పవన్‌కల్యాణ్ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు చేసిన తర్వాత 108 కొబ్బరికాయలు కొట్టారు. పుండ్రోతు రవీంద్ర, పిడుగు సతీష్, ఎంటి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మాతా గాయత్రీ, గంట్లన పుష్ప, దంతులూరి రామచంద్ర రాజు, వంక నరసింగరావు, త్యాడ రామకృష్ణారావు, ఏర్నాగుల చక్రవర్తి, లోపింటి కళ్యాణ్, మండల శ్రీను, పవన్ కుమార్, బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వారాహి యాత్రను విజయవంతానికి కృషి చేయాలి : ఒబ్బిన



**శృంగవరపుకోట, జూన్ 13 ప్రభాతవార్త :**
జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఈ నెల 14 నుంచి చేపడుతున్న వారాహి యాత్రను విజయవంతం చేసేం దుకు పార్టీలో ఉన్న ప్రతి ఒక్క జన సైనికుడు కృషి చేయాలని ఎస్.కోట నియోజక వర్గ జనసేనపార్టీ సీనియర్ నాయకులు, పబ్లిసిటీ కమిటీ జాయింట్ కన్వీనర్ ఒబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్వహిస్తున్న వారాహియాత్రలో అప్పుడే వైసిపి ప్రభుత్వానికి ముచ్చెమటలు మొదలయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి చరమగీతంపాడే సమయం అసన్నమైందన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని గాలి కొదిలేసిందని సంక్షేమం ముసుగులో ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ అధికారాన్ని అడ్డుపెట్టుకుని కులాలు, మతాలుగా, ప్రాంతాలుగా, వర్గాలుగా విడదీస్తూ రాష్ట్రంలో ప్రజలు మధ్య చిచ్చు రేపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే రాజధాని పేరుతో సిఎం జగన్ రాష్ట్రాన్ని మూడుముక్కలుగా చేసి మూడుముక్కలాట ఆడుతున్నారని ఆయన విమర్శించారు. దనార్జనే ధ్యేయంగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే ఒక్క జనసేనపార్టీతోనే సాధ్యమన్నారు. అందువల్ల రాష్ట్రంలో జనసేనపార్టీని అధికారం లోకి తీసుకొచ్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అదేవిధంగా అధినేత పవన్‌కల్యాన్ నిర్వహిస్తున్న వారాహి యాత్రను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలో ఉన్న జనసైనికులు, వీర మహిళలు, నాయకులు శ్రేణులు తరలి రావాలని నియోజకవర్గ జనసేనపార్టీ సీనియర్ నాయకులు, పబ్లిసిటీ కమిటీ జాయింట్ కన్వీనర్ ఒబ్బిన సత్యనారాయణ పిలుపునిచ్చారు.

### తోటపల్లి టెంపుల్స్ డెవలప్‌మెంట్
# సేవా ట్రస్ట్ ప్రత్యేక సమావేశం



**గరుగుబిల్లి, జూన్ 13 ప్రభాతవార్త :**
తోటపల్లి టెంపుల్స్ డెవలప్ మెంట్ సేవా ట్రస్ట్ ప్రత్యేక సమావేశం మంగళవారం ఉదయం 8 గంటలకు తోటపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ ప్రసాద్ పాల్గొన్నారు. రామాలయానికి పూజారులు లేక పోవడం, ప్రసాదం తయారు చేయడానికి వంట స్వామి లేకపోవడం, మున్నగు సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రతీ రోజు వేద పండితులు ద్వారా వేద పారాయణం చేయడానికి తగు ఏర్పాట్లు చేస్తానని ఈ సందర్భంగా ఎండోమెంట్ ఆఫీసర్ చెప్పారు. ప్రసార రథం ఏర్పాటు, ఫండ్ రైజింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు నిర్ణయించారు.

### రాజాంలో పలు దుకాణాల్లో పని చేస్తున్న
# బాల కార్మికులను గుర్తించిన అధికారులు



**రాజాం, జూన్13 (ప్రభాత వార్త) :**
పట్నంలో పలు దుకాణాల్లో పని చేస్తున్న బాల కార్మికులను గుర్తించి, వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుమారుగా 18 సంవత్సరాల లోపు ఉన్న బాల కార్మికులను ఎటువంటి పనులకు తీసుకోకూడదని దుకాణ యజమానులకు తాకీదులు ఇవ్వడం జరిగింది.స్థానిక పోలిపల్లి పైడితల్లమ్మ అమ్మవారి గుడి దగ్గర ఒక మటన్ దుకాణంలో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించిన అధికారులు, ఆ దుకాణ యజమానికి, మరియు ఆ పిల్లవానికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజాం అదనపు కార్మిక శాఖ అధికారి కొండల రావు, బెజ్జపురం యూత్ క్లబ్ అవగాహన అధికారి ఝాన్సీ, జూనియర్ సహాయకులు శ్రీనివాస రావు, స్థానిక ఏఎస్ఐ, సన్యాసినాయుడు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### నాడు -నేడు నిధులు నోచుకోని
# కొండంపేట ప్రాథమిక పాఠశాల



**రాజాం, మే 13, ప్రభాతవార్త :**
రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొండంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడం చేత నాడు-నేడు నిధులు మంజూరు చేయలేదు. ఏళ్ల తరబడి ఉన్న స్కూలు శిథిల వ్యవస్థలో చేరినప్పటికీ విద్యార్థులు అదే పాఠశాలలో చదువులు కొనసాగిస్తున్నారు. ఈ పాఠశాలకు నాడు-నేడు నిధులు సమకూర్చి అభివృద్ధి చేస్తే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలకు వెళ్లకుండా అడ్డుకోట్టు వేయవచ్చునని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆయా పాఠశాలకు నాడు నేడు నిధులు మంజూరు చేయవలసిందిగా గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**శృంగవరపుకోట, జూన్ 13 ప్రభాతవార్త :**
శృంగవరపుకోట గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో బుధవారం ఉదయం 9 గంటలకు ప్రపంచ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా స్నేహ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు స్నేహ అధ్యక్షులు ఏఎస్ వెంకట్రావు, కార్యదర్శి మంథా సుబ్బారావులు తెలియజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఏ బ్లడ్ బ్యాంకులో కూడా రక్త నిలువలు తగ్గిపోయాయని ఇప్పుడు రక్తం అవసరం ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరు రక్తా దానం చేసి ప్రాణదాతలుగా నిలవాల్సిన సమయం ఆసన్నమైనదని అందరూ వచ్చి రక్తా దానం చేసి ఇంకొకరి ప్రాణాలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.రాము, కె.గోవిందరావు పాల్గొన్నారు.

# అతిసార సోకకుండా జాగ్రత్తలు పాటించాలి



**పార్వతీపురం రూరల్, జూన్ 13 ప్రభాతవార్త :**
అతిసార సోకకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథ రావు అన్నారు. అతిసార నియంత్రణ పక్షోత్సవాలు (ఐడిసిఎఫ్)లో భాగంగా చర్చివీధి పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు పాల్గొన్నారు. వైద్య సిబ్బంది, పిల్లలు, వారి తల్లులుతో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సులో డా.జగన్నాథరావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో డయేరియా(అతిసారం) లక్షణాలు గుర్తిస్తే వెంటనే వారికి ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రలు నిర్దేశించిన మోతాదులో ఇవ్వాలన్నారు. ప్రతి విరేచనం తర్వాత ఓఆర్ఎస్ ద్రావణం, 14 రోజుల వరకు జింక్ మాత్రలు పాలలో లేదా నీటిలో కలిపి ఇవ్వాలని సూచించారు. డయేరియా వల్ల పిల్లల్లో నీటి శాతం కోల్పోవడం వలన డీ హైడ్రేషన్‌కు గురవుతారని వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రలు ఇచ్చి చికిత్స అంద జేయాలన్నారు. అతిసార రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు అవసరమన్నారు. పిల్లలకి భోజనం తినిపించే ముందు, వంట చేసే ముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవలని, బిడ్డ మల, మూత్ర విసర్జనలు తీసేసిన తర్వాత సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలని ఆయన చెప్పారు. అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్, జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాల న్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ పిల్లలకు ఓఆర్ఎస్ అందజేసిన వివరాలు, డయేరియా లక్షణాలను గుర్తించిన పిల్లల వివరాలు నివేదికగా ప్రతి రోజు వైద్య సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయానికి సమర్పించాలన్నారు. ఈ నెల 17వ తారీఖు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్ కుమార్, సూపర్ వైజర్లు పుష్ప, జయగౌడ్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దోపిడీ రాజ్యం కొనసాగుతోంది

### – మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్



**రాజాం, మే 13, ప్రభాతవార్త :**
పాలకొల్లు నియోజకవర్గం చించినాడు గ్రామంలో లంక భూముల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దళితులు, బలహీన వర్గాల అఖిలపక్ష, ప్రజాసంఘాల సంఘీభావ సభ కార్యక్రమంలో మాజీ మంత్రి, రాజాం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ కొండ్రు మురళీమోహన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లంక భూముల్లో ఇసుక అక్రమ తవ్వకాలు ఆపాలని, దళితుల మరియు బీసీల, పేద వాళ్ల భూములకు రక్షణ కల్పించాలని, అక్రమ తవ్వకాలుకు పాల్పడుతున్న అధికార పార్టీ నేతలకు కొమ్ము కాస్తూ వస్తున్న అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులు, పేదలకు కేటాయించకుండా నిర్వీర్యం చేసిన వైఎస్ఆర్ పార్టీ నేతలకు, వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని, ఈ సందర్భంగా తెలిపారు. దళిత కుటుంబాల్లో ఇద్దరూ పిల్లలు ఉంటే అందులో ఒక్కరికి మాత్రమే అమ్మఒడి కేటాయించడం విడ్డూరంగా ఉందంటూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, దళిత సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



### – ప్రిన్సిపాల్ డాక్టర్ కేశవరావు

**శృంగవరపుకోట, జూన్ 13 ప్రభాతవార్త :**
ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ స్కిల్ హబ్ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు మంగళవారం శిక్షణ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల పర్మిట్‌లను రెన్యువల్ చేసుకోవాలి



**పార్వతీపురం, జూన్ 13 ప్రభాతవార్త :**
స్కూల్ బస్సుల పర్మిట్‌లను రెన్యువల్ చేసుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి సి.మల్లిఖార్జున రెడ్డి తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. జిల్లాలో వివిధ స్కూల్ లకు సంబం ధించి 82 బస్సులు ఉన్నాయన్నారు. వాటిలో 35 బస్సులు రవాణా శాఖ అనుమతులు పొందాల్సి ఉందని పేర్కొన్నారు. పార్వతీపురం ఎం.వి.ఐ పరిధిలో 22, పాలకొండ ఎం.వి.ఐ పరిధిలో 5, సాలూరు ఎం.వి.ఐ పరిధిలో 8 వెరసి 35 స్కూల్ బస్సులకు విద్యాసంస్థల యాజమాన్యం రోడ్ టాక్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

# నాడు-నేడుతో సర్కారు బడులు బలోపేతం

### – జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వీరఘట్టం, జూన్ 13 ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల చదువుకు పెద్దపీట వేస్తూ నాడు-నేడు ద్వారా సర్కారు బడులను కార్పోరేట్ పాఠశాలలుగా మార్చుతూ అన్ని మౌళిక వసతులు కల్పించారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మంగళవారం మండలంలోని వండువ హైస్కూల్‌లో జగనన్న విద్యాకానుక కిట్లును పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. పిల్లల చదువు తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదని అమ్మఒడి ద్వారా రూ.15వేలు అందజేస్తూ, పాఠవాల ప్రారంభం రోజే జగనన్న విద్యాకానుకల పేరిట పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగ్, బూట్లు తదితర 8 రకాల వస్తువులను విద్యార్థులకు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు వసతి దీవెన, విద్యా దీవెన పథకాలు నేనున్నాంటూ ప్రతి ఇంటికి పెద్దదిక్కుగా సీఎం జగన్ నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలి



**వేపాడ,జూన్ 13 ప్రభాతవార్త :**
వేపాడ మండలం వావిలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఎంపీడీవో బిఎన్ఆర్‌కె పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం వావిలపాడు గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ జరిపారు. హైస్కూల్‌లో జరుగుతున్న నాడు నేడు పనులను పరశీలించి. పనిని వేగవంతం చేయమని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ప్రస్తుతం జరుగుచున్న వై.యస్.ఆర్.భీమా పై వాలంటీర్లందరికి సూచనలు జారీ చేసారు. అన్ని శాఖల సచివాలయం సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి ప్రభుత్వ పథకాలపై చర్చించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమంగా అందే విధంగా సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఎంపీపీ చేతుల మీదుగా విద్యా కానుక పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం జూన్ 13 ప్రభాతవార్త :**
స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీపీ కె. దినమయ్య చేతుల మీదుగా విద్యార్థులకు జగనన్న విద్యా కానుకను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.గౌరీ శంకర్రావు, భద్రగిరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కాన్, ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బిడ్డిక బీముడు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు సంతృప్తి

### – డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి



**విజయనగరం కార్పొరేషన్, జూన్13 (ప్రభాత వార్త) :**
ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి తెలిపారు. ప్రజా స్పందన, వివిధ సమస్యలను తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. మంగళవారం సాయంత్రం స్థానిక 26వ డివిజన్ కోరాడవీధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ఆరా తీశారు. అలాగే స్థానిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్ మాట్లాడుతూ గడపగడపకు వెళుతుంటే ప్రజల్లో మంచి స్పందన వస్తోందని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృతంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుతున్నాయన్నారు. జోనల్ ఇన్‌ఛార్జ్ గుజ్జల నారాయణరావు మాట్లాడుతూ నగరంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పట్ల ప్రజాస్పందన అనూహ్యంగా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు, వైసీపీ నాయకులు యవర్ణ కుమారస్వామి, పూసల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రీస్కూల్‌కు పంపించాలి : సిడిపిఓ



**తెర్లాం, జూన్ 13 ప్రభాతవార్త :**
మండలం జన్నివలస గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రాల్లో ఫోర్ డెవలప్మెంట్ కార్నర్స్ ఏర్పాటు చేసి తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను అంగన్వాడీ కేంద్రానికి ఆహ్వానించి, అంగన్వాడీ ద్వారా ప్రీస్కూల్ కార్యక్రమాలు చేసారు. పిల్లలను ప్రతీ రోజు ప్రీస్కూల్‌కు పంపించాలని సూచించారు. ఇందులో పిల్లల సమగ్రాభివృద్ధికి ఎలా ఉపయేగపడుతుందో తెలియజేశారు. డిపార్టుమెంట్ సరఫరా చేసిన ప్రీస్కూల్ కిట్ మెటీరియల్ గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడీపిఓ రాజ్యలక్ష్మి హాజరై పలు సూచనలు చేశారు.

# ప్రయాణికులకు నాణ్యమైన సేవలందించాలి

### ఆర్టీసీ ఆదాయాన్ని పెంచాలి : ఏపీఎస్ఆర్‌టీసీ జోనల్ చైర్మన్



**విజయనగరం, జూన్ 13 (ప్రభాత వార్త) :**
మంగళవారం స్థానిక నెల్లిమర్ల మండలం, కొండవెలగాడ గ్రామంలో జోన్-1లో మెకానికల్ ఇంజనీర్‌గా పని చేసి జిల్లా ప్రజా రవాణాధికారిగా సి.హెచ్.అప్పలనారాయణ బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించే ముందు ఏపీఎస్ఆర్‌టీసీ జోనల్ చైర్మన్ గదల బంగారమ్మను వారి స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా జోనల్ చైర్మన్ గదల బంగారమ్మ ప్రజా రవాణాధికారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించి ప్రజలకు భారం లేకుండా ఆర్టీసీ ఆదాయంను పెంచి వృద్ధిలోకి తీసుకుని రావాలన్నారు. సిబ్బంది సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై వరి విత్తనాలు పంపిణీ



**గంట్యాడ, జూన్ 13 ప్రభాతవార్త :**
గంట్యాడ మండలం నీలావతి గ్రామంలో మంగళవారం రైతులకు రాయితీ వరి విత్తనాలను జెడ్పిటిసి వ్రరి నరసింహమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న వరి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్యామ్ కుమార్ గ్రామపంచాయతీ సర్పంచ్, వైసీపీ నాయకులు లక్ష్మీపతి, తోపాటు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాటక రంగ దర్శకుడు డి.వి.సత్యనారాయణ మృతి

### – పలువురి సంతాపం



**నెల్లిమర్ల, జూన్ 13 ప్రభాతవార్త :**
ప్రముఖ నటుడు, నాటక రంగ దర్శకుడు ,పలు అవార్డుల గ్రహీత నెల్లిమర్లకు చెందిన డివి సత్యనారాయణ (87) సోమవారం రాత్రి మృతి చెందారు. వృద్ధాప్య సమస్యలతో పాటు వడదెబ్బ కారణంగా ఆయన ఆకస్మికంగా మరణించినట్లు ఆయన కుమారుడు డి.వి.మురళీమోహన్ విలేకర్లకు తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖలో ఇఓపిఆర్‌డిగా పనిచేసి ఆయన పదవీ విరమణ చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా ఆయన సాంఘిక నాటక రంగస్థల నటుడుగా, దర్శకుడుగా పనిచేసి నెల్లిమర్ల ప్రాంతంలో కళా రంగానికి వన్నె తెచ్చారు. నెల్లిమర్లలో విజయభారతి ఆర్ట్స్ అకాడమీ అనే సంస్థను ఏర్పాటు చేసి ఆ బ్యానర్ పై ఎన్నో నాటికలను ప్రదర్శించారు. సత్యనారాయణ నటుడుగానే కాకుండా దర్శకుడుగా ఎన్నో అవార్డులను సాధించారు. ప్రధానంగా ఆయన దర్శకత్వంలో 'మద్యంలో మానవుడు', 'సమాజం చావనివ్వదు', ధర్మం శరణం గచ్ఛామి', 'పట్నంలో ఒక రాత్రి' నాటికలు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల్లో జరిగిన నాటక పోటీల్లో బహుమతులు సాధించాయి. డివి సత్యనారాయణ మృతి పట్ల కళాకారులు, స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. డివి సత్యనారాయణ సతీమణి, చిన్న కుమారుడు గతంలోనే మరణించారు. పెద్ద కుమారుడు మురళీమోహన్ విజయవాడలోని ఎపి సచివాలయంలో ఉన్నతోద్యోగం చేస్తున్నారు. కొద్ది కాలంగా ఆయన వద్దనే సత్యనారాయణ ఉంటూ ఇటీవలే నెల్లిమర్లలోని స్వగృహానికి వచ్చారు.మురళీమోహన్ ఆద్వర్యంలో మంగళవారం నెల్లిమర్లలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి.

**ప్రముఖుల నివాళులు :**
సత్యనారాయణ మృతదేహాన్ని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములునాయుడు, నెల్లిమర్ల నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు,అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడర్ మావూరి శంకరరావు, సీనియర్ నటుడు జరజాపుపేటకు చెందిన నేషనల్ ఆర్ట్స్ సమాజ్ ప్రతినిధి, ప్రజా నాట్యమండలి సభ్యుడు అయిన తాలాడ సన్నిబాబు,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, నగరపంచాయితీ వైస్ చైర్మన్ కారుకొండ వెంకటకృష్ణారావు, టిడిపి నాయకుడు లెంక అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ బయిరెడ్డి నాగేశ్వరరావు,రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. స్థానికులు, కళాకారులు పెద్ద సంఖ్యలో వచ్చి సత్యనారాయణ మృతదేహం వద్ద నివాళులు అర్పించారు.

# రాయితీపై విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి



**గుర్ల, జూన్ 13 ప్రభాతవార్త :**
ప్రభుత్వం అందిస్తున్న శతశాతం రాయితీపై అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు కోరారు.మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు 100 శాతం రాయితీపై పచ్చిరొట్టె విత్తనాలు, నవధాన్యాలు విత్తనాలు, కంది విత్తనాలు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు, మండల వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు ముద్దాడ కేశవరావు, వైస్ ఎంపిపి తిరుపతిరావు, ప్రసాద్, వ్యవసాయ అధికారి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జి-20 యోగా కార్యక్రమం



విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జి-20 జనభగీవరీ యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఎస్ శోభారాణి పాల్గొని విద్యార్థులకు యోగా విశిష్టతను గురించి వివరించారు. కాలేజీ పిజికల్ డైరెక్టర్ డా. ఆర్ కిరణ్మయి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ స్కిల్ కో-ఆర్డినేటర్ డా. ఏ హైమావతి, ఏపిఎస్ఎస్డిసి కో-ఆర్డినేటర్ కె ప్రశాంతి ట్రైనర్ బి సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లోని హిమాట్ ఆంకాలజీ వార్డులో సేవలు శ్లాఘనీయం



విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

గత ఫిబ్రవరి నెలలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని, విశాఖ జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున ల చొరవతో మెడిక్ ఆంకాలజీ విభాగంలో కొత్తగా హిమాట్ ఆంకాలజీ, పిడియాట్రిక్ ఆంకాలజీ వార్డులు ప్రారంభించబడం అందరికీ విదితమే తద్వారా బ్లడ్ కేన్సర్ మరియు చిన్న పిల్లల కేన్సర్లకు చక్కటి వైద్యం అందించే అవకాశం కల్పించారు. రాజమండ్రికి చెందిన యువకుడు తీవ్రమైన బ్లడ్ కేన్సర్ తో బాధ పడుతూ కేజీహెచ్‌కి వచ్చాడు. అతనికి వెంటనే మెడికల్ ఆంకాలజీ విభాగంలోని హిమట్ ఆంకాలజీ వార్డులో చేర్చుకొని సకాలంలో ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందించగా నెల రోజుల్లో చక్కటి మార్పు కనిపించి అతని జబ్బు పూర్తిగా బలహీనపడి రోగి చక్కగా కొల్కొని ఆనందంగా ఉన్నాడని కేజీహెచ్ సూపరిండెంట్ డా. పి.శివానంద్ తెలిపారు.మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డా. కె శిల్ప హర్షం వ్యక్తం చేశారు. ముందు ముందు క్యాన్సర్ సేవలు ఇంకా విస్తరింపచేస్తామని ఆమె పేర్కొన్నారు.కాగా మెడికల్ ఆంకాలజీ విభాగంలో నూతన లామినార్ ఎయిర్ ఫ్లో యంత్రాన్ని కూడా సూపరింటెండెంట్ డా. పి శివానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు మెరుగైన సేవలందిస్తున్న నర్సులను హాస్పిటల్ సిబ్బందిని ఆయన ప్రసంగించారు. ఆరోగ్యశ్రీ ద్వారా మరిన్ని సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా. పద్మజ, ఆర్ఎంఓ డా.అరుణాదేవి స్టాఫ్ నర్సులు ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని విమర్శించే హక్కు మీకు లేదు

### బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ



అగనంపూడి, జూన్ 13, ప్రభాతవార్త

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే హక్కు లేదని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణానంద శర్మ అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న ప్రత్యేక హోదా ఇవ్వనందుకు సిగ్గుపడాలా? పార్లమెంట్ సాక్షిగా అప్పటి ప్రతిపక్షంలో ఇప్పటి అధికార బిజెపి పార్టీ ఐదు సంవత్సరాలు కాదు 10 సంవత్సరాల ప్రత్యేక హోదా ఉండాలి అని ఆ విధంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలని మోసం చేసినందుకు సిగ్గుపడాలా? విశాఖ రైల్వే జోన్ ఇస్తానని ఇవ్వనందుకు సిగ్గుపడాలా? రాష్ట్ర విభజన హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం పరిష్కరించకుండా ఉన్నందున సిగ్గుపడాలా? విశాఖ స్టీలు ప్లాంట్ ను అమ్మేస్తున్నందున సిగ్గుపడాలా? విభజన హామీప్రకారం వెనుకబడిన జిల్లాలకు ఇస్తామన్న ఆర్థిక ప్యాకేజ్ మోడా ప్రభుత్వం మీ ప్రభుత్వం ఇవ్వనందుకు సిగ్గుపడాలా? జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమలు చేస్తున్నందుకు సిగ్గుపడాలా? జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తున్నందుకు సిగ్గుపడాలా? అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందుతున్నందుకు సిగ్గుపడాలా? విద్యని వైద్యాన్ని ఉచితంగా ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ ఆసుప త్రులను అభివృద్ధి చేసి ప్రజలకు చేరువ చేస్తున్నందుకు సిగ్గుపడాలా అని ఎదురి ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఖర్చు చేసు_న్నందుకు సిగ్గుపడాలా? దేనికి సిగ్గుపడాలి అమిత్ షా, సిగ్గుపడాల్సిందే కేంద్ర ప్రభుత్వం ఈ బిజెపి పార్టీ ఈ రాష్ట్ర ప్రజలు జగన్మోహన్‌రెడ్డి పరిపాలన మీద ఆయన చేస్తున్న అభివృద్ధి సంక్షేమ మీద ఇచ్చిన మాట నిలబెడతాడు అనే నమ్మకంతో ఉండి నమ్మకం అంటే జగన్ భవిష్యత్తు జగన్‌తోనే అని 24లో మళ్లీ తిరిగి ఆధికారం ఇవ్వడానికి సిద్ధంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఉన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అందుకే నమ్మకం అంటే జగన్ భవిష్యత్తు జగన్‌తోనే అని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ అన్నారు.

## వైసీపీ హయాంలో బొజ్జన్న కొండ అభివృద్ధి జరగలేదు

### -టీడీపీ హయాంలో బొజ్జన్న కొండకు 7కోట్ల మంజూరు
### -ఎంపీ సత్యవతి, మంత్రి గుడివాడకు సెల్ఫి ఛాలెంజ్
### -మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ



అనకాపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

ఎంపీ భీసెట్టి సత్యవతి వైఫల్యం వల్లే బొజ్జన్న కొండ అభివృద్ధి జరగలేదని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 7కోట్లు మంజూరు అయ్యిందని కానీ ఎంపీ భీశెట్టి సత్యవతి వైఫల్యం వల్లే ఒక్క పని కూడా జరగలేదని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణ ఆరోపించారు. ప్రతి రెండు నెలలకు ప్రెస్ మీట్ పెట్టడం ఎంపీ సత్యవతికి అలవాటుగా మారిందే అభివృద్ధి ఎక్కడా కనిపించలేదని విమర్శించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ పబ్లిసిటి తప్పా అభివృద్ధి అంటే తెలియదు అని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో బొజ్జన్న కొండ అభివృద్ధికి 7 కోట్ల రూపాయలు మంజురు చేశామని తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం బొజ్జన్న కొండ అభివృద్ధి గాలికి వదిలేసిందనీ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం నిర్మించిన వాటికి తమ రంగులు వేసుకోవడం తప్పా జగన్ రెడ్డి చేసిన అభివృద్ధి ని చూపించాలని సవాల్ విసిరారు మంగళవారం అనకాపల్లి మండలం శంకరం గ్రామంలోని బొజ్జన్న కొండ అభివృద్ధిపై ఎంపీ సత్యవతికి మంత్రి గుడివాడ అమర్నాథ్ లకు ఆయన సెల్ఫి ఛాలెంజ్ విశిరారు. రైతుల కోసమే నారా చంద్రబాబు నాయుడు తుమ్మపాల నుంచి బొజ్జన్న కొండ రోడ్డును నిర్మించామని అన్నారు. తమకు రాజకీయాలు కన్నా అనకాపల్లి ప్రాంతం అభివృద్ధి ముఖ్యం అని అన్నారు. బొజ్జన్న కొండ అభివృద్ధి చేయడంలో ఎంపీ సత్యవతికి లేదని, మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి అభివృద్ధి లేదని విమర్శించారు.టీడీపీ అధికారంలోకి రాగానే బొజ్జన్న కొండను అభివృద్ధి చేస్తామని అన్నారు.

## ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యులకు ఉచిత ఆరోగ్య ప్యాకేజి



జగదాంబ, జూన్ 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమసంఘం వారికి ఉచిత ఆరోగ్య తనిఖీ ప్యాకేజిని మెడికవర్ హాస్పిటల్స్ లో విడుదల చేసిందని మెడికవర్ వైస్‌ప్రెసిడెంట్ అడ్మిన్ పద్మజ తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ప్యాకేజిలో సిబిఐఇ, ఇసయుఇ, లిపిడ్‌ప్రొఫైల్, ఎల్ఎఫ్‌టి, బ్లడ్‌యూరియా, క్రియాటినైన్,ఇసిజి, ఇఎస్ఆర్, పాపాస్మీయర్ (స్త్రీలకు), జనరల్ పిజిషియన్, కార్డియాలజీ, డైటీషియన్ కల్సల్టేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. మెడికవర్ వైస్‌ప్రెసిడెంట్ అడ్మిన్ పద్మజ తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యులు పొందాలని కోరారు. సెంటర్‌హెడ్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఈ సదుపాయం మూడు నెలల వ్యవధిలోపు వినియోగిం చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రెసిడెంట్ జె.జోషి, ఆకుల శ్రీనివాసరావు విశాఖ జిల్లాప్రెసిడెంట్, అను ఇన్‌చార్జి గాజువాక, బాలశంకర్ అడ్వయిజర్, మెంబర్స్ భాస్కర్, మౌళి, మెడికవర్ హాస్పిటల్స్ మార్కెటింగ్ హెడ్ శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంవిపీలో 16 నుంచి కాంటెక్ ఎక్స్‌పో

### బీఏఐ అఖిల భారత సభ్యుడు రామకోటయ్య




విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ సెంటర్ ఆధ్వర్యంలో కాంటెక్ ఎక్స్‌పో జరుగుతుందని సంస్థ జాతీయ మాజీ వైస్ ఛైర్మన్ సిహెచ్ రామ కోటయ్య వెల్లడించారు సిరిపురంలో గల సంస్థ కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. విశాఖలో బిల్డర్స్ టర్నోవర్ రూ. 7వేల కోట్లు మేరకు వుందని తెలిపారు. బాయ్ విశాఖ సెంటర్ 1978లో స్థాపించబడింది. నిర్మాణ పరిశ్రమ భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందింది అన్నారు. బాయ్‌కి దేశం అంతటా 180కేంద్రాలలో 30వేల కంటే ఎక్కువ మంది సభ్యులను కలిగి ఉందన్నారు. బాయ్ కాంటెక్ ఎక్స్‌పో 2023 ఈనెల 16, 17, 18 తేదీల్లో ఎంవిపీ కాలనీ గాదిరాజు ప్యాలెస్ లో నిర్వహిస్తున్నామని అన్నారు. విశాఖలో ఉన్న క్లయింట్‌లతో ఇతరులతో విజయవంతమైన వ్యాపార సంబంధాలను బలోపేతం చేయడానికి అవకాశం కల్పించడం కోసం ఈ ఎక్స్‌పో అద్భుతమైన ప్రదర్శనను అందిస్తుంది అని అన్నారు. ఈ ఎక్స్‌పో కి 18న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, 16న పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అలాగే పార్లమెంటు సభ్యుడు ఎంవివి సత్యనారాయణ, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు 16న ఉదయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ఎక్స్‌పో నిర్మాణ కాంట్రాక్టర్లు బిల్డర్స్ ఆర్కిటెక్ట్‌లు పోర్టు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ వంటి కేంద్ర సంస్థలు విద్యా సంస్థలు ఇంజినీర్లు, ఇతర ప్రభుత్వ శాఖల ప్రతినిధులు, వస్తారని తెలిపారు. ఈ సమావేశంలో బీఏ ఐ చైర్మన్ కె వెంకటేశ్వర్లు మాజీ చైర్మన్ కె.కుమార్‌రాజా వైస్ చైర్మన్ ఎ కాశివిశ్వేశ్వరరావు మాజీ చైర్మన్ రవిరాజు, గౌరవ కార్యదర్శి ఎం ఎన్ మూర్తి కోశాధికారి జీవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ అండ్ కో చిత్ర యూనిట్ సందడి



విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

తాను హీరోగా నటించిన రెండవ చిత్రం నారాయణ అండ్ కోను ప్రేక్షకులు తప్పకుండా ఆదరించాలని చిత్ర హీరో విశాఖ వాసి సుధాకర్ కోరారు. నారాయణ అండ్ కో చిత్రం ఈనెల 30వ తేదీన ధియేటర్లో ప్రేక్షకులకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ నగరంలో మంగళవారం ఒక హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ చిత్రానికి తాను సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నామన్నారు. ప్రతి పేక్షకుడు కుటుంబ సమేతంగా చూడదగ వినోదాత్మక చిత్రం ఇది అన్నారు. ఇది తనకు మంచి బ్రేక్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో తనతో పాటు సీనియర్ నటులు ఆలీరాజా సప్తగిరి వంటి కమెడియన్‌లు కూడా నటించారన్నారు. సీనియర్ నటి ఆమని మాట్లాడుతూ తాను తొలి సినిమా జంబలకిడి పంభ తర్వాత అంతటి హాస్య భరితమైన చిత్రం అన్నారు. చిత్రనటుడు దేవి ప్రసాద్ మాట్లాడుతూ హీరోకు తండ్రీగా తాను నటించమన్నారు. తన పాత్రను ఎంతో హాస్య భరితంగా చిత్రీకరించారన్నారు. తొలి సినిమా అయినా దర్శకుడు చిన్న ఎంతో అద్భుతంగా చిత్రీకరించారు అన్నారు. చిత్ర దర్శకుడు పాపిశెట్టి చిన్న మాట్లాడుతూ సినిమా ఎంతో వినోదాత్మకంగా ఉంటుంది అన్నారు. ఎటువంటి క్రైమ్ సంబంధంలేని ఒక కుటుంబం అనుకోని సంఘటనలో ఒక క్రైమ్ చేయాల్సి వస్తుందని ఆ కుటుంబం మొత్తం క్రైమ్ చేయడం ఆ తర్వాత జరిగే పరిణామాలు అంతే హాస్యపరితంగా ఉంటుందని అన్నారు. ఈ చిత్రంకు తాను దర్శకత్వంతో పాటు హీరో సుధాకర్‌తో కలిసి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నామన్నారు. దాన వీర శూర కర్ణచిత్ర సెట్‌లో తీసిన దర్బార్ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. హీరోయిన్ పూజాకిరణ్, యామిని (విశాఖ) మాట్లాడుతూ నారాయణ అండ్ కో చిత్రంను తప్పకుండా ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో యువ నటుడు జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది సంవత్సరాల మోడీ పాలన

### ఆజాదీక అమృత్ మహోత్సవ్ సందర్భంగా రాజసౌధం జాతికి అంకితం చేసిన ప్రధాని
### బిజేపీ వైద్య విభాగం కన్వీనర్ రుపాకుల రవికుమార్



విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

మయుని ప్రతిరూపమైన బిమల్ పటేల్ రూపశిల్పి ఆధ్వర్యంలో 16 ఎకరాల విస్తీర్ణం త్రికోణ ఆకారం జాతీయ పక్షి నెమలి ఆకారంలో లోక్‌సభ భవనము నాలుగు అంతస్తులు కొద్ది రోజుల వ్యవధిలోనే ఢిల్లీలోని కొత్త పార్లమెంట్ భవనం పైసా అవినీతి లేకుండా నిర్మాణం చేసిన రాజసౌదం అని ఆధునిక వసతులతో కూడిన ప్రధాని రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి కార్యాలయములు 92 మంది మంత్రులకు విశ్రాంతి గదులు 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణము పాత పార్లమెంటు భవనంలో లోక్‌సభ సభ్యులు 250 రాజ్యసభ సభ్యులు కూర్చునే అవకాశం కలదు నూతన భవనంలో 888 లోక్‌సభ సభ్యులు, 384 రాజ్యసభ సభ్యులు కూర్చునే అవకాశం కలదు ప్రధాన ద్వారములకు జ్ఞానశక్తి కర్మలుగా నామకరణం చేశారు. భారతదేశంను స్వతంత్ర దేశముగా ప్రకటిస్తూ లార్డ్ మౌంట్ బాటమ్ అధికార మార్పిడికి చిహ్నముగా తమిళుల సంస్కృతికి చిహ్నమైన ఐదు అడుగుల సింగోలు రాజదండమును గంగాజలముతో పునీతము చేసి తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రుకి అందజేశారు. నూతన రాజుసౌదంలో లోక్‌సభ స్పీకర్ పక్కనే సింగోలును తిరువడుతురై నుంచి వచ్చిన వేద పండితుల ఆశీస్సులతో ప్రతిష్టించి యజ్ఞయాగాదులు అన్యమత ప్రార్థనలు జరిపించి అన్యమత ప్రార్థనలు జరిపించి జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ సంకల్పయోధుడుగా భారతదేశానిన తీర్చిదిద్దుతున్న నేత గా ప్రజలందరూ సంగటితముగా మద్దతు ఇచ్చి, దేశ రక్షణను దృష్టిలో ఉంచుకొని రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి ఏపీలో అత్యధిక పార్లమెంట్ స్థానములలో గెలిపించి దేశ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సహకరిద్దాము

## కృష్ణా ప్రభుత్వ కళాశాలలో పూర్వ విద్యార్థి ప్రతిభా పురస్కారాలు ఇవ్వాలని దానికి సంబంధిత పత్రం అందజేత



విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

స్థానిక డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర ఉపన్యాసకులుగా పనిచేసిన బి బి పార్వతీశం కళాశాలలో బిఎ, బిఎస్సీ, (మాథ్స్, సైన్స్) బీకాంలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం బిబి పార్వతీశం తాతయ్య, వి చినబాబు, అమ్మమ్మ ఆదేమ్మ పేరు మీదుగా నాలుగు ప్రతిభా పురష్కారాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని దానికి సంబంధించిన పత్రాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర ఐ విజయబాబుకు అందించారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఉన్నతికి కృషి చేస్తున్న బిబి పార్వతీశంను కళాశాలను ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా కళాశాల అభ్యున్నతికి తగు సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పి జయ కళాశాల స్టాప్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డా.సిహెచ్ విష్ణుమూర్తి, డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు, డా. సిహెచ్‌యస్ అనురాధ, డా. జి శ్రీనివాసప్రసాద్, తదితరులు పాల్గొని ఆయనను అభినందించారు.

## ఎస్సీ, బిసి కాలనీల్లో జరుగుతున్న దౌర్జన్యాలు ఆపాలి



జగదాంబ, జూన్ 13, ప్రభాతవార్త

స్థానిక 94వ వార్డు ఎస్సీ, బిసి కాలనీలో జరుగుతున్న దందాలు, దౌర్జన్యాలను ఆపాలని భారత్ సమాజ్ డెవలప్‌పార్టీ పెందుర్తి సమన్వయకర్త కొప్పుల జగదీష్ పేర్కొన్నారు. అంతేకాకుండా తనను చంపుతానని బెదిరించిన వేపగుంట 484 సచివాలయం కన్వీనర్ కొటాన రామకృష్ణపై అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ మేమే అంతా అని అంటున్న రామకృష్ణపై తగుచర్యలు తీసుకోవాలని కొప్పల జగదీష్ డిమాండ్ చేశారు. తనకు స్థానిక నాయకుల బలం ఉందని రెచ్చిపోతున్నాడని ఆరోపించారు. ఇప్పటికి నన్ను పలుసార్లు ఘోరంగా బెదిరించాడని ఆరోపించారు. తనకు ఆయనకు మధ్య వారి ఇంటి స్థలంపై ప్రశ్నించానని ఎస్సీవాడివైనా నన్ను చేసేదేమి లేదంటు పెద్దల బలం నాకు ఉంది, నువ్వుచేసేదేమి లేదంటు బెదిరిస్తున్నాడని, ఇటువంటి ఆగడాలను చూసి కాలనీ వాసులు కూడా భయపడుతున్నారని, నాకు ఏమి జరిగినా రామకృష్ణదే బాధ్యత వహించాలని అన్నారు. ఈ సమావేశంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి పాలనకు బ్రహ్మరథం పడుతున్న జనం

### - గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి పాలనకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక 83వ వార్డులో భీముని గుమ్మం రెల్లి వీధి, మల్లవీది తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ పథకాలను మంత్రి అమర్నాథ్ లబ్ధిదారులకు అందజేశారు. వివిధ ప్రాంతాలలోని విద్యుత్ స్తంబాలను పునరుద్ధరించాలని డ్రైనేజీ సౌకర్యం కల్పించాలన్న స్థానిక సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాని అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలన్ని కలిసి జగన్ ప్రభుత్వంపై కుట్రలు పన్నుతున్నా జన బలం తనకుందన్న మొక్కవోని ధైర్యంతో జగన్మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని చెప్పారు అవినీతిరహిత పాలన అందిస్తున్న తమ ప్రభుత్వానికి జనం బ్రహ్మరథం పడుతుంటే సహించలేని ప్రతిపక్షలు అర్థం పర్థం లేని విమర్శలకు పాల్పడుతున్నాయని వారు ఎన్ని కుయుక్తులు పన్నినా జనం తమ వైసీపీ వైపే వున్నారని అన్నారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు నిరంతరాయంగా అందుతున్నాయి అంటే ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ పేదల పట్ల జగన్మోహన్‌రెడ్డికి ఉన్న మమకారమే కారణమని ఆయన అన్నారు. అనకాపల్లి నియోజకవర్గం అభివృద్ధికి తాను ఏమి అడిగిన కాదనకుండా ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారని చెప్పారు. నిబద్ధత కలిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని వైసీపీ ప్రభుత్వం తిరిగే అధికారంలోకి వస్తే మనరాష్ట్రం ప్రపంచపటంలో ప్రముఖంగా నిలుస్తుందన్నారు. ఆలోచనలపరులైన అనకాపల్లి ప్రజలు ఇప్పటికే వాస్తవాలను గ్రహించి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలబడాలని నిశ్చయించుకున్నారని తెలిపారు.

## మహిమాన్వితం శ్రీపైడితల్లి అమ్మవారు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన గంట్ల



విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

అప్పన్న సోదరి, అడవివరం పరిసర 14 గ్రామాల ప్రజల ఇలవేల్పు శ్రీ పైడి తల్లి అమ్మవారి పండుగ మహోత్సహం మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునే అమ్మవారిని సుప్రభాత సేవతో మేలోకలిపి ఆరాధన గావించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి అనుపు మహోత్సవం ఘనంగా జరిపించారు. శ్రీ పైడి తల్లి, బంగారమ్మ అమ్మవార్లను దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, ఆలయ అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం తరుపున డిప్యూటీ కమిషనర్ పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ అధికారులు గ్రామ పెద్దలు తదితరులంతా ఉత్సవంలో పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## అగనంపూడిలో అతి త్వరలో రైతు బజారు ప్రారంభిస్తాం

### విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కృష్ణ



అగనంపూడి, జూన్ 13, ప్రభాతవార్త

ఏడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో అగనంపూడి అఖిల పక్షల నాయకులు గోపాలపట్నంలో ఉన్న మార్కెట్ కారా ర్యలయంలో విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బి ఎస్ కృష్ణ (అల్పాకృష్ణ)ని కలిసి జీవీఎంసీ 79, 85వ వార్డుల అనుసంధానంగా అగనంపూడి 22 గ్రామాలలో సుమారు 35వేల జనాభా కలిగి ఉన్నారని రైతు బజార్ లేక చాలా ఇబ్బంది గురువతున్నారని కూరగాయలు కొనుక్కొవడానికి గాజువాక ఉక్కునగరం వెళ్ళుచున్నారు. అగనంపూడి ప్రజలకు సౌకర్యంగా రైతు బజారుఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గాజావాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఇచ్చిన లేఖను బిఎస్ కృష్ణ సానుకూలంగా స్పందించారు. తక్షణమే కమిటీని వేసి స్థలం సర్వే చేసి అతి త్వరలోనే అగనంపూడిలో రైతు బజారు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. విశాఖ నగర వైసీపీ కార్యదర్శి ఈరోతి గణేష్ అగనంపూడి సీరియర్ నాయకులు కొలిపాక అప్పారావు, జనసేన పార్టీ నాయకులు బుదిరెడ్డి అప్పారావు, టిడిపి నాయకులు ఎలమంచిలి అప్పారావు, అగనంపూడి ఉక్కు నిర్వాసితులు నాయకులు ఎలమంచిలి పెద్ద అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాల సమస్య లేని వార్డుగా తీర్చిదిద్దడమే ముఖ్యోద్దేశ్యం



జగదాంబ, జూన్ 13, ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ జివిఎంసి పరిధిలో గల 48వ వార్డులో మంగళవారం వార్డు అంతటా ఉన్న విద్యుత దీపాల కొరతపై ఆ వార్డు కార్పొరేటర్,బిజెపి ఫ్లోర్‌లీడర్ గంకల కవిత అప్పారావు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులతో కలిసి వార్డులో గల ఇందిరానగర్- 1,2,3,4,5, జవహర్‌లాల్‌నగర్ అల్లూరి సీతారామరాజ్‌కాలనీ, మహాత్మాగాంధీనగర్, జైభారత్‌నగర్, శ్రీనివాస్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి వార్డు అంతా వీధి దీపాలు లేని 30 విద్యుత్ స్తంభాలు గుర్తించి ఎలక్ట్రికల్ అధికారులకు విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేయమని వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ గుడ్‌మార్నింగ్ గంకల కార్యక్రమంలో వార్డు అంతటా వీధి దీపాలులేని విద్యుత్ స్తంబాలు ఉన్నాయని వాటికి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేటర్ తీసుకున్న నిర్ణయంపై వార్డుప్రజలు అభినందనలు తెలిపారు.







# అంగన్వాడీ కేంద్రాలలో గుడ్లు టెండర్లు దోపిడీ అరికట్టండి

**50గ్రాములు కోడిగుడ్లు ఇవ్వవలసి ఉన్నప్పటికీ 35గ్రాముల కోడిగుడ్లతో సరిపెడుతున్న అంగన్వాడీ టెండర్లు -కొంతమంది అంగన్వాడీ టీచర్లు 50గ్రాముల గుడ్లు మాత్రమే మాకు ఇవ్వాలని అడిగితే మేం పెట్టిన గుడ్లు కాదు కోడి పెట్టిన గుడ్లు అని బలవంతంగా దించి వెళ్ళిపోతున్న గుడ్ల టెండర్లు -గిరిజన సమాఖ్య అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ**

పాడేరు, జూన్ 13, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా గర్భిణులు బాలింతలకు పౌష్టికాహారం అందించటం కోసం అంగన్వాడీ గుడ్లు టెండర్లు ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని టెండర్ నియమ నిబంధన లు ప్రకారం ఒక కోడిగుడ్డు 50 గ్రాములు ఉండాలి కానీ కోడి గుడ్డు బరువు ఎవరు చూస్తారు.. చూస్తారులే అనే పద్ధతిలో టెండర్లు వ్యవహరిస్తు 35 గ్రాముల చిన్న కోడిగుడ్లు అంగన్వాడీ కేంద్రాలలో సరఫరా చేస్తు అడ్డగోలుగా వ్యవహరిస్తున్న అంగన్వాడీ టెండర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అల్లూరి జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాధాకృష్ణ మాట్లాడుతూ అల్లూరి ఏజెన్సీ ప్రాంతమైన పెదబయలు, ముంచంగిపుట్టు, హుకుంపేట, డుంబ్రిగూడ, అరకు, అనంతగిరి, జిమాడుగుల, చింతపల్లి జికె వీధి, మండలాల మారుమూల ప్రాంతాలకు మాకు ఎవరు అడుగుతారు అనే పద్ధతిలో గుడ్లు టెండర్లు దారులు ఉన్నారు. అంగన్వాడీ టీచర్లు ఇంత చిన్న కోడిగుడ్లు వద్దు మాకు 50గ్రాముల పెద్ద సైజు కావాలని అడిగితే మేం పెట్టిన గుడ్డు కాదు.. ఇది కోడి పెట్టిన గుడ్డు అని బలవంతంగా అంగన్వాడీ కేంద్రాలలో దించి వెళ్ళిపోతున్న అంగన్వాడీ టెండర్లు దారులున్నారు. ఒక అట్టకు కోడిగుడ్లు బరువు 1600గ్రాముల ఉండవలసి ఉన్నప్పటికీ 1300 గ్రాముల 1200 గ్రాముల ఉండే విధంగా ఎవరికి తెలియకుండా చాపకింద నీరుల గిరిజనులకు గర్భిణులకు బాలింతలకు అందించవల సినటువంటి పౌష్టికాహారంలో అంగన్వాడీ టెండర్లు దోపిడీ చేస్తున్నారని రాధాకృష్ణ ఆరోపించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో సరఫరా చేస్తున్న గుడ్లు 50 గ్రాముల కంటే తక్కువ గుడ్లతో పాటు, కుళ్ళిన పాత స్టాకు గుడ్లు కూడా సప్లై చేస్తూ చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. అంగన్వాడీ కోడిగుడ్లు స్టాక్ ఉండే చోట అంగన్వాడీ పిడి తూనికలు పరిశీలించి గుడ్లు సరఫరా చేస్తుంటారన్నారు. అంగన్వాడీ పిఓ తూనికలు పరిశీలించేది కొన్ని మాత్రమే ఉంటుందని. అంగన్వాడీ పిఓ స్టాక్ పాయింట్ నుండి తిరిగి వెళ్లిపోయిన మరుక్షణం అంగన్వాడీ కేంద్రాలలో గుడ్లు సప్లై చేసే టైంలో టెండర్లు దారులు చిన్న గుడ్లు సప్లై చేస్తున్న పరిస్థితి ఉందని ఆయన ఆరోపించారు. అయితే హెడ్ క్వార్టర్లు మాత్రమే మినిమం 50 గ్రాముల తగ్గకుండా కోడిగుడ్లు సప్లై చేసి మారుమూల ప్రాంతాలకు పంపిణీ చేయవలసినటువంటి గుడ్లలో చిన్న సైజు గుడ్లు సరఫరా చేసి తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. ఈ విషయంపై ఎవరికి కని పించదు ఎవరు అడగరు అనే పద్ధతిలో అంగన్వాడీ గుడ్లు టెండర్లు వ్యవహరించడం జరుగుతుంద న్నారు. గర్భిణీలకు పసిపిల్లలకు అందించవలసిన పౌష్టికాహారంలో దోపిడీ చేస్తున్న పెదబయలు, ముంచంగిపుట్టు, హుకుంపేట, డుంబ్రిగూడ, అరకు, అనంతగిరి, జి.మాడుగుల, చింతపల్లి, జికె వీధి, టెండర్ల యజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో సరుకులు సరఫరా టెండర్ల విషయమై, ఏం జరుగుతుందో ఏంటో గాని కొద్ది మంది టెండర్లు చేజిక్కించుకొని గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా తీసుకొని గిరిజన ప్రాంతంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి పరిస్థితి ఉందని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు బాలింతలకు అందించవలసిన పౌష్టి కాహారం ఈ క్రింది పద్ధతిలో ఉండవలసినప్పటికీ, గర్భిణులు, బాలింతలకు నెలకు 25 కోడిగుడ్లు 5 లీటర్లు పాలు మూడు కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, 1/2 కేజీ నూనె, రెండు కేజీలు గోధుమపిండి, కేజీ ఖర్జూరం, ఒక ప్యాకెట్ చెక్కిలు, ఆఫ్ కేజీ పిండి, ఆఫ్ కేజీ బెల్లం, చెక్కిల్లు, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు 30 కోడిగుడ్లు, 6 లీటర్ల పాలు, బాలామృతం రెండున్నర కేజీలు, ప్రీ స్కూల్ పిల్లలకు రోజు కోడిగుడ్డు, 75 గ్రాముల బియ్యం, 15 గ్రాముల పప్పు, ఐదు గ్రాముల నూనె, 200 గ్రాముల పాలు, అందించవలసి ఉండగా కానీ గిరిజన ప్రాంతంలో ఎక్కడ పూర్తిస్థాయిలో అమల య్యే పరిస్థితి లేదని దీనికి అధికారం నిర్లక్ష్యమా లేదా టెండర్ల ఇష్టారాజ్యమా అన్నది ఉన్నత అధికారులు దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని కూడ రాధాకృష్ణ కోరారు.

# నాలుగేళ్లలో సంక్షేమ విప్లవం

**గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి**

పాడేరు, జూన్13,ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో సంక్షేమ విప్లవం తీసుకొచ్చారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం వంజరి -2 గ్రామ సచివాలయం పరిధిలోని మద్దిమానేరు, వెన్నెల కోట, కిసగరు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవా రం నిర్వహించారు. ఈ సందర్భంగా 130 గడపలను సందర్శించి ప్రజా సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రతి గడపను తిరుగుతూ ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వ అందజేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హత ఉండి ఇప్పటికీ సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే స్థానిక గ్రామ సచివాలయంలో సంప్రదించి సంక్షేమ పథకాలు ఎలా పొందాల్సి దానిపై కూడా వివరించారు. ఆయా గ్రామాల ప్రజలు వంతెనలు లేక పడుతున్న ఇబ్బందులను భాగ్యలక్ష్మి స్వయంగా పరిశీలించారు. తాత్కాలికంగా ఏర్పాట్లు చేసుకున్న కర్రల వంతెనపై నడిచి సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జగనన్న దయవల్లే గిరిజనులు ఎదుర్కొంటోన్న కష్టాలను తెలుసుకోగలుగుతున్నానని భాగ్యలక్ష్మి అన్నారు. తాను వాస్తవంగా ఎన్నికల సమయంలో కూడా ఇలా గ్రామ గ్రామాన, గడప గడపకూ తిరిగలేదని చెప్పారు. ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఇలా తిరిగి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం అనేది ఆంధ్రప్రదేశ్ లోనే సాధ్యమైందన్నారు. ప్రతి కులా ప్రామాణికంగా తీసుకొని పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేయడం తమ ప్రభుత్వంలోనే సాధ్యమైందని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు. మధ్యవర్తులు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులు ఖాతాలకు జమవుతుండడం చారిత్రాత్మకమని తెలిపారు. గిరిజన ప్రాంతంలో తాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించిన గ్రామాలలో మౌళిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు శాయశక్తులు ప్రయత్నిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్ర రవీనా, ఎంపీటీసీ వంతల మధు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుర్ల మత్స్య కొండం నాయుడు, గెమ్మెలి సచివాలయం కన్వీనర్ బి.బాలయ్య పడాల్, మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, సచివాలయం కన్వీనర్ మత్స్యకొండం, సొలభం ఎంపిటీసీ కూడ సన్యాసిరావు, జి.మాడుగుల సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణ్, నాయకులు సుమర్ల సన్యాసిరావు, వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం

యలమంచిలి, జూన్ 13, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో భాగంగా యలమంచిలి మండలం ఏటి కొప్పాక మేజర్ పంచాయితీలో బండిమంబ గుడి ప్రాంగణం నం దు యలమంచిలి జడ్పీటీసీ సంధ్యారాణి రాము చేతులు మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి మాట్లా డుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని మొక్కలు నాటడం వల్ల పర్యావరణం కలుషితం కాకుండా మేలు జరుగుతుందని స్వచ్ఛ మైన ఆక్సిజన్ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కర్రి రవి, సర్పంచ్ బజంత్రీలు లక్ష్మి, హైస్కూల్ చైర్మన్ దేవరపల్లి రమణ, ఎంపీపీ స్కూల్ చైర్మన్ మళ్లేటి ప్రసాద్, కన్వీనర్ రమణ బాబు, మాజీ స్కూల్ చైర్మన్ అంబూరి నాగేశ్వరరావు, పంచాయితీ సెక్రెటరీ సత్యనారాయణ, పంచాయితీ సెక్రెటరీ, గ్రామ వాలంటీర్లు, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫారం ఫీజులకు బాక్సులు ఏర్పాటు చేయరూ..

యలమంచిలి, జూన్ 13, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో విద్యుత్‌శాఖకు సంబంధించిన కరెంట్ ఫోల్ ట్రాన్స్‌ఫారం ఫీజులకు ఎటువంటి బాక్సు లేకపోవడంతో చిన్నపిల్లలు కాని ఎవ్వరైనా తెలిసి తెలియక అవి పట్టుకుంటే ప్రమాదం జరిగే అవ కాశాలు ఎక్కువగా ఉన్నాయి. కనీసం విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినప్పుడు ఫీజు బాక్సులు ఏర్పా టు చేయాలని కాని అక్కడ అలా వదిలేయడంతో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫారం చుట్టూ మొక్కలు కూడా వాటిపై వేలాడుతూ కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా మండలంలోని పులపర్తి గ్రామంలో విద్యుత్ మీటర్లు ఫీజు బాక్స్ చేయాలని పలువురు కోరుతున్నారు.

# లెప్రసీ వ్యాధిపై అవగాహనలు కల్పించాలి

**-రాష్ట్ర లెప్రసీ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ జాస్సిన్**

హుకుంపేట, జూన్ 13, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల్లో లెప్రసీ వ్యాధిపై అవగాహనలు కల్పించాలని లెప్రసీ రాష్ట్ర ఏడిషినల్ డైరెక్టర్ డా.జాస్సిన్ పేర్కొన్నారు. స్థానిక ఆసుపత్రిని సందర్శించి రికార్డులు, ఓపి పరిశీలించారు. ప్రతి గ్రామంలో లెప్రసీ కేసులు వచ్చే చేసే వైద్య పరీక్షలపై వైద్య సిబ్బందికి అవగాహనా పరిచారు. గర్భిణీల వివరాలు, జననీ సురక్షయోజన పథకం ఎంత మందికి అందించారు. అన్న విషయాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన గర్భిణులు, రోగులతో మాట్లాడి వైద్య సేవలు, గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో ఈ నెల 26వ తేదీ నుంచి వైద్య సిబ్బంది లెప్రసీ కేసులు గుర్తించాలని వ్యాధిపై అవగాహనలు కల్పించాలని కోరారు. గతంలో లెప్రసీ వ్యాధి ప్రాణాంతక వ్యాధిగా ప్రజలు చూసే వారని నేడు అటువంటి వ్యాధులు లేవని వాటిని గుర్తించి ఫలితే వైద్య సిబ్బంది మునిసిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ డాక్టర్ జమాల్బాషా, లెప్రసీ జిల్లా ఇన్‌ఛార్జ్ డా.విశ్వేశ్వరనాయుడు, స్థానిక వైద్యాధికారిని సుమన, పీహెచ్‌సి వైద్య సిబ్బంది చిట్టిబాబు, గుండన్న తదితరులు పాల్గొన్నారు.

# యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మళ్లీ నాక్-ఏ గ్రేడ్.....

యలమంచిలి, జూన్ 13, ప్రభాతవార్త



స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మరోసారి నాక్ ఎ గ్రేడ్ గుర్తింపును ఇచ్చింది. విశ్వవిద్యాల యాలు, కళాశాలల్లో నాక్ గుర్తింపు అన్నది అత్యంత ప్రతిష్టా కరంగా భావిస్తారు. దీనిలో ఏ గ్రేడ్ గుర్తింపు అత్యున్నతం. జాతీయస్థాయిలో కళాశాలల విద్యా ప్రమాణాలను గుర్తింపు, మదింపు చేసే సంస్థను అంటారు. వీరు వివిధ అంశాలలో నిష్ణాతులైన ఆచార్యులను నాక్ పీర్ టీమ్ కమిటీగా ఏర్పరిచి ఆయా కళాశాలలకు గుర్తింపు ఇచ్చేందుకు పంపుతారు. ఈ గుర్తింపు ఆధారంగా కళాశాలల మౌలిక వసతులకు నిధులు మంజూరు చేస్తారు. యల మంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఈసారి బీహార్‌లోని పూర్నియ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.రాజ్‌నాథ్ యాదవ ఛైర్మెన్‌గా, జమ్ము, బెంగుళూర్ విశ్వవిద్యాలయాలకు చెందిన ఆచార్యులు డా.విజయ్ దేవ్‌సింగ్, కిట్టప్ప వైద్యనాథన్ సభ్యులుగా కల కమిటీవారు మే 24,25 తేదీలలో సందర్శించింది. సదరు కమిటీ నాక్ ప్రమాణాల పరంగా వివిధ కొలమానాలను ఆధారంగా చేసుకొని కళాశాలను ఆమూలాగ్రం పరిశీలించింది. వాటి ఆధారంగా తన నివేదికను నాక్‌కు సమర్పించింది. ఆ నివేదిక ఆధారంగా నాక్ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మరోసారి నాక్ అత్యున్నతమైన ఎ గ్రేడ్‌ను ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ చెప్పారు. కళాశాలకు గతంలో 2015లో కూడా నాక్ ఎ గ్రేడ్ గుర్తింపు (3.03/4 సిజిపిఎ)ను ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం డిగ్రీ కళా శాలల్లో అయిదు కళాశాలలకు మాత్రమే ఎ గ్రేడ్ గుర్తింపు వచ్చిందని అందులో ఈ కళాశాల ఒకటని, అంతేకాకుండా రెండోసారి కూడా ఎ గ్రేడ్ (3.13/4 సిజిపిఎ) గుర్తింపు పొందిన ఏకైక కళాశాల గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అని ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖర్ పేర్కొన్నారు. కళాశాలకు ఈ గుర్తింపు రావడంలో ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనలో సహకరించిన యలమంచిలి శాసన సభ్యులు యువి రమణమూర్తి రాజు, విశాఖ డెయిరీ ఛైర్మెన్ ఆడారి ఆనంద్ కుమార్, మున్సిపల్ ఛైర్ పర్సన్ పి.రమాకుమారి కళాశాల పూర్వ విద్యార్థులు బంగారు శెట్టి, జానకిరాం వంటివారు ఉన్నారని వారందరికీ కృతజ్ఞతలు, ధన్యవాదాలు అని ప్రిన్సిపాల్ అన్నారు. కళాశాలకు అందరూ బదిలీపై వచ్చిన అధ్యాపకులే అయినా తమ సొంత డబ్బును వెచ్చించి గత 18నెలలుగా అధ్యాపకులు తీవ్రంగా శ్రమిం చడం వలనే ఈ గ్రేడ్ వచ్చిందని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాప కులు యలమంచిలి శాసన సభ్యులు యువి రమణమూర్తి రాజును కలిసి నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు తెలపగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందిస్తూ కళాశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# యలమంచిలి మున్సిపాలిటీ కమిషనర్‌గా కె.వీరయ్య

యలమంచిలి, జూన్ 13, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ కమిషనర్ (ఎఫ్ఎసి)గా కె.వీరయ్యను నియమిస్తూ అధికారుల ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ తోట కృష్ణవేణి పిఠాపురం బదిలీపై వెళ్లగా కథ కొద్ది రోజుల నుంచి యలమంచిలి మున్సిపల్ కమి షనర్‌గా ఎవరిని నియమించలేదు. సోమవారం సాయంత్రం యలమంచిలి నూతన కమిషనర్‌గా కె.వీరయ్య (ఎఫ్ఎసి)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని యల మంచిలి మున్సిపల్ అధికారులు తెలియజేశారు త్వరలోనే బాధ్యతలు చేపడతానని కె.వీరయ్య తెలియజేశారు. ప్రస్తుతం వీరయ్య యలమంచిలి మున్సిపల్ డిఈగా విధులు నిర్వహిస్తున్నారు.

# పెద్దపల్లి వేమాంబిక అమ్మవారికి వెండి కిరీటం ఆభరణాలు బహూకరణ

యలమంచిలి, జూన్ 13, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పెద్దపల్లిలో వేమాంబికా అమ్మవారికి యలమంచిలికి చెందిన వ్యాపారి వద్దకు నాగు అమ్మవారికి సుమారు రెండున్నర కిలోల వెండి కిరీటంతో పాటు వెండి ఆభరణాలు బహుకరించారు. మంగళ వారం ఆలయంలో ఆలయ కమిటీ ప్రతినిధులు స్థానిక నేతలు గ్రామ స్తుల సమక్షంలో వెండి ఆభరణాలను భక్తపునాగు ఆలయ పూజారికి అందజేశారు. సాంప్రదాయ బద్దంగా దాత నాగుకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వెండి కిరీటంతో పాటు ఆభరణాలను తన తండ్రి జ్ఞాపకార్థం బద్దపు నాగు ఈ వెండి ఆభరణాలను అందజేశారు. అమ్మవారి ఆలయానికి వెండి ఆభరణాలు అందజేయడం పట్ల దాత నాగును గ్రామస్తులంతా అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అచ్యుతరావు, మాజీ ఎంపీపీ బోద్దపు ఎర్రయ్య దొర, దాసరి కుమార్, బోద్ధపు శీను, రమణ, బలరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

హుకుంపేట, జూన్ 13, ప్రభాతవార్త



వసతి గృహాల్లో నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రజనీ హెచ్చరించారు. మండల కేంద్రంలో గల గిరిజన సం క్షేమ శాఖ బాలుర వసతి గృహాంని, జూనియర్ కళా శాల బాలికల వసతి గృహాన్ని మంగళవారం తనిఖీ చేశారు. వసతి గృహల పరిశుభ్రత విద్యార్థులకు మెనూ అమలు తదితర అంశాలపై ఆమె పరిశీలిం చారు. ఈసందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వసతి గృహాల నిర్వహణలో ఎటువంటి జాప్యం ప్రదర్శించరాదని అలాగే విద్యార్థులు అందిస్తున్న మెనూ తప్పక పాటించాలని ఆమె కోరారు. అలాగే రాబోయే ఎపిడిమిక్ సీజన్ దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ఆరోగ్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె అన్నారు. విద్యార్థులకు ఏ చిన్న పాటి అస్వస్థత చేసిన సత్వరమే వైద్యులను సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. అదేవిధంగా వసర గృహాలలో వేడి నీటిని విద్యార్థులకు అందించాలని ఆమె తెలిపారు. వసతి గృహాల నిర్వహ ణలో జాప్యం ప్రదర్శించిన విద్యార్థుల ఆరోగ్యాలపై అశ్రద్ధలు చేసిన ఉపేక్షించేదీ లేదని ఆమె హెచ్చరించారు.

# ఆలయాల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కృషి : జెడ్పిటిసి

హుకుంపేట, జూన్ 13, ప్రభాతవార్త




వైసిపి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని జడ్పిటిసి సభ్యులు రేగం మత్స్య లింగం తెలిపారు. మంగళవారం అండీబపంచాయతీ అడప రాయి బంగారు బుడీభీమవరం పంచాయతీ రామ చంద్రపురం రంగశీల పంచాయతీ గ్రామాలలో సంద ర్శించి ఆయా గ్రామాలలో దేవాలయ ఏర్పాట్లకు స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయలేనంతగా వైసిపి ప్రభుత్వం గ్రామాలలో ఆలయలఅభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. గ్రామాలలో ఆలయాలు నిర్మాణము కోసం 10 లక్షల చొప్పున నిధులు విడుదల చేసిందని వాటి నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్నామని మాతోపాటు ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్ సైదులు కూడా ఏ ప్రాంతాల్లో ఆలయాలు నిర్మాణం కావాలో పూర్తిస్థాయిలో ప్రణాళిక కోసం ప్రభుత్వం పంపిందని ఆయన అన్నారు. పైన తెలిపిన గ్రామాల లో ఆలయ నిర్మాణం పూర్తిస్థాయి జరిగేటట్టు సత్వర చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయాలు నిర్మాణం పూర్తయిన వెంటనే ఆలయాలు ఖాతాల్లోకి నిధులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం అందిస్తున్న నిధులేకాక ఆయా గ్రామస్తులు సహకారం కూడా అందిం చినట్లయితే సత్వరమే నిర్మాణాలు పూర్తి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గమ్మెలి అప్పారావు, కొర్ర మొద్దు, చంటి వెంకట్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అదనంగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి

**మండల వైస్ ఎంపీపీ.పి.సత్యనారాయణ డిమాండ్**


ముంచంగిపుట్టు, జూన్ 13, ప్రభాతవార్త



మండలంలో 23 పంచాయితీలు 14 గ్రామ సచివాలయల్లో 375 గ్రామంలో ఉన్న గిరిజనులకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుట నిమిత్తం ఆధార్ తప్పనిసరి కావటంతో ఆధార్ కేంద్రాల్లో తక్కువ వుండటం వలన గిరిజనులు ఉదయంనుండి సాయంత్రం వరకు ఎదురు చూస్తూ పనులు పూర్తి కాక పోవటంతో గిరిజనులు తీవ్రంగా ఇబ్బందులకు గురి అవుతున్నారని తీక్షణంగా ఎంపీడీఓ గారు స్పందించి మరో 5 ఆధార్ కేంద్రాలు అదనంగా ఏర్పాటు చేయాలని ఎంపీడీఓకి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రంలో గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం.ఎం.శ్రీను వైస్ ఎంపీపీ సత్యనారాయణ పాల్గొన్నారు.

# కుసర్లపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం

చోడవరం, జూన్ 13, ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంగళవారం ఉద యం చోడవరం నియోజకవర్గ పరిధిలోగల గో ల్కొండ మండలం కుసర్లపూడి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో మరల వాటిని పొందాలన్నా మరిన్ని సంక్షేమాలు అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారదు లుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రచ్చబండలో స్కూల్ ఇది వైసీపీ ప్రభుత్వ పరిస్థితి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**పాల్గొన్న సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి**

ముంచంగిపుట్టు, జూన్ 13, ప్రభాతవార్త



మండలం దారెల పంచాయితీలో పెద్ద పేట కోడాపుట్ విద్యార్థులకు స్థానిక సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకోవడానికి సరైన బిల్డింగ్స్ లేకపోవడం చాలా దురదృష్టకర మని బిల్డింగ్స్ లేని స్కూల్స్ అధికారులకు ప్రభుత్వానికి కనిపించటం లేదని రీఓపెనింగ్ రోజే స్కూల్ బేగులు పుస్తకాలు ఇస్తామని అంటున్నప్పటికీ స్కూల్ బ్యాగులు ఇంకా ఎవరికి ఇవ్వలేదని ఏది ఏమైనా విద్య ప్రమాణాలు మెరుగుపడా లంటే స్కూల్ బిల్డింగ్స్ కట్టి తీరాలని జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నాడు నేడు ద్వారా వచ్చిన స్కూల్ బిల్డింగ్స్‌లను నిధులు ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పాండురంగ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంజినీరింగ్ అసిస్టెంట్ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీకూలీల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

ముంచంగిపుట్టు, జూన్ 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, మారుమూల రంగబయలు పంచాయితీ కోసంపుట్ గ్రామంలో, జాతీయ ఉపాధి హామీ కూలీలతో సిఐటియు మండల కార్యదర్శి, కే.శంకర్రావు, ఉపాధి హామీకూలీల సమస్యలపై అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు చాలామందికి యువతి యువకులకు జాబ్ కార్డులో పేర్లు నమోదు కాకపోవడం సకాలంలో పనులు లేకపోవడం వల్లన్న వలస కూలికి భీమవరం అమలాపురం వెళ్ళిపోతున్నారని, వీటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి, కే.శంకర్రావు, మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలి, హరులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు మంజూరు చేయాలని, సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, ఒకే పూట పని చేయించాలి, పాత పద్ధతిలో పనులు అమలు చేయాలని పని ప్రదేశంలో ప్రాణహాని జరిగిన, బీమా సౌకర్యం కల్పించాలని, కార్మికుల హక్కులను కాపాడుకోవాలని, భవిష్యత్తులో కార్మికులు ఉద్యమం చేయాలని చెప్పి ఈ కార్యక్రమానికి, పి.సుబ్బారావు పి సావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధితుని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా

ముంచంగిపుట్టు, జూన్ 13, ప్రభాతవార్త



దారెల పంచాయితీ కొడపుట్టు గ్రామ నివాసి కోడా సింహాద్రి అనే అతను గత నెల పొట్టకూటి కోసం విజయవాడ కంపెనీ పనులకు వెళ్లి అతని ఆరోగ్యం బాగోలేక 12మేన చనిపోయాడు. అతనికి వైఎస్ఆర్ బీమా ద్వారా ఒక లక్ష రూపాయలు బీమా వచ్చింది. అందులో రూ.10 వేలు తక్షణ ఆర్థిక సాయం స్థానిక వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ పాంగి మల్లికార్జున్ చేతుల మీదుగా బాధిత కోడా సిమాద్రి తల్లి కోడా దేవమ్మకు రూ.10వేలు అందించారు. మిగతా రూ.90వేల నామిని అయిన తల్లి కోడా దేవమ్మ అకౌంట్‌కు మిగిలిన డబ్బులు పడుతుందని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్‌పర్ అసిస్టెంట్ గణపతి వలెంటర్ ఆనంద్ హనుమంతు దామోదరం పాల్గొన్నారు.

# రూ.10లక్షలు విలువగల 200కేజీల గంజాయి పట్టివేత

**ఇద్దరు అరెస్టు -5 గురు పరారీ, రెండు కార్లు, స్కూటీ, మొబైల్, రూ.2వేలు స్వాధీనం చేసుకొన్న అన్నవరం పోలీసులు**


చింతపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



చింతపల్లి మండలం లోతుగడ్డ బ్రిడ్జి వద్ద పట్టుకొన్న గంజాయి వివరాలు విలేఖరుల సమావేశంలో చింతపల్లి సిఐ వెల్లడిం చారు. అన్నవరం పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్ఐ రమణ తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేయుచుండగా రాళ్లగడ్డ వైపు నుండి లోతుగడ్డ బ్రిడ్జి వైపు ముందుగా ఒక స్కూటీపై ఇద్దరు వచ్చి పోలీస్ పార్టీని చూసి బండిని వేగంగా వెనక్కి తిప్పబోయి అదుపుతప్పి కిందపడి పారిపోయారు. పోలీసులు అనుమానంతో వాహనాన్ని తనిఖీ చేయుచుండగా అదే సమయంలో ఒక హోండా అమేజ్ కారు దాని వెనక మహేంద్ర ఎక్స్‌యువి 500 కారు వచ్చి 50 మీటర్ల దూరంలో ఆగి పోలీస్ పార్టీని చూసి కార్లలో నుండి వ్యక్తులు పారిపోవు చుండగా పోలీసులు పరిగెత్తి కార్ల వద్దకు వెళ్లి హోండా అమేజ్ కారు నుండి గోపిల్లి నవీన్ అనే వ్యక్తిని ఎక్స్యువి 500 కారు నుండి రుత్తల బోడకొండ అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించగా తాము కార్లలో గంజాయి రవాణా చేస్తున్నట్లు, ఒక్కొక్క కారులో 100 కేజీలు గంజాయి ఉన్నట్లు నేరం అంగీకరించి హోండా అమేజ్ కారు నుండి ఇద్దరు వ్యక్తులు ఎక్స్‌యువి 500 ఒక వ్యక్తి తమ కార్లకు పైలట్గా చేసిన ఇద్దరు వ్యక్తులు పరారైపోగా తాము ఇద్దరం దొరికిపోయినట్లుగా ఒప్పుకున్నారు. పోలీసులు వారి వద్ద నుండి 200 కేజీలు గంజాయిని రెండు కార్లను ఒక టీవీఎస్ స్కూటీని ఒక కీప్యాడ్ మొబైల్‌ను రూ.2వేలు నగదును సీజ్ చేసామని సిఐ రమేష్ తెలిపారు. ఈ కేసులో పరార్ అయిపోయిన మిగతా ఐదుగురు ముద్దాయిల కోసం గాలింపు చేయడం జరుగుతున్నదని వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. వీరు కారులను తమ సొంత అవసరాల కోసం అని చెప్పి నర్సీపట్నంలోని వ్యక్తుల వద్ద నుండి అద్దెకు తెచ్చుకున్నారని, అరెస్ట్ అయిన ఇద్దరు వ్యక్తుల పైన గతంలో గంజాయి కేసులు ఉన్నాయన్నారు. అవి ప్రస్తుతం వివిధ పోలీస్ స్టేషన్లో విచారణలో ఉన్నయాని ఆయన తెలిపారు. ఈ కేసులో గంజాయి ముద్దాయిలు ఒరిస్సాకు చెందిన దగుడుపల్లి గ్రామంకు చెందిన సత్యబాబు అనే వ్యక్తి నుండి సేకరించి వేరే రాష్ట్రానికి చెందిన వ్యక్తులకు అమ్మడానికి రవాణా చేయుచున్నారన్నారు. ఏఎస్ఆర్ జిల్లా నందు ఎస్పీ గంజాయి రవాణాపై దృష్టి పెట్టి ఉన్నారు. కాబట్టి గిరిజనలు ఎవరు కూడా గంజాయి రవాణాలో గాని గంజాయి వ్యాపారంలో గాని చేరి కేసులతో ఇబ్బంది పడరాదని ఆయన హెచ్చరించారు. ఈ కేసులో విశేషమైన ప్రతిభ కనబరిచిన ఎస్సై రమణను, ఎడిసన్ ఎస్పీ చింతపల్లి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ మూర్తి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం, మన్యప్రాంత అభివృద్ధి లక్ష్యం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి బాలరాజు


చింతపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారం, మన్య ప్రాంత అభివృద్దే లక్ష్యంగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వైకాపా నేత పసుపులేటి బాల రాజు అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముందుగా పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ నిత్యం ప్రజా సమ స్యలు మన్య ప్రాంతం అభివృద్ధిపై ఆలోచన చేసే తనను ఈ ప్రాంత ప్రజానీకం రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా గెలిపించారన్నారు. అందులో ఒక పర్యాయం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసే అవకాశం దక్కిందన్నారు. ఆ సమయంలో మన్య ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మారుమూలగిరి గ్రామాలకు సైతం రహదారులు కనీస మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. నేడు వైకాపా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. జిల్లాల విభజనలో గిరిజన ప్రాంతాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు. అభివృద్ధిలో ఇదొక నాంది అని కొనియాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మన్య ప్రాంతానికి పాడేరు కేంద్రంగా వైద్య కళాశాలతో పాటు, చింతపల్లి కేంద్రంగా వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం వాటి నిర్మాణ పనులు శరవేగంగా జరగడం ఈ ప్రాం తానికి ఎంతో ఉపయోగకరమన్నారు. రాజకీయంగా తన ఎదుగుదలలో మన్యప్రాంత ప్రజానీకంతో పాటు పాత్రికేయుల పాత్ర ఎంతో దోహదపడిందన్నారు. అందరి సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామిని కావడం తన అదృష్టం అన్నారు. శాశ్వతంగా ఈ ప్రాంత అభివృద్ధికి కావలసిన నిర్దిష్టమైన, సామూహికంగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నెలకొల్పు కోవలసిన అవసరం ఎంతైనా ఉం దన్నారు. వైకాపా ప్రభుత్వంలో సకల సావదుపాయాలు సమకూర్తున్నాయని రాబోవు సార్వత్రిక ఎన్నిక లలో వైకాపా అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపి నాయక శారద, బెన్నవరం సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ, చింతపల్లి ఉపసర్పంచ్ షేక్ నూరు బాబు పంచాయతీ వార్డు సభ్యురాలు ఈశ్వరమ్మ (బుజ్జి), బాలరాజు సతీమణి రాధమ్మ, కుమారుడు భరత్ దంపతులు, సోదరుడు వినాయకరావు దంపతులు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో నింజాస్ క్రీడాకారులకు నాలుగు పతకాలు

నర్సీపట్నం, జూన్13, ప్రభాతవార్త



విజయవాడ లయోలా కళాశాలలో ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు ఏపి బాక్సింగ్తో అసోసియేషన్ వారు నిర్వహిం చిన జూనియర్ బాలుర, బాలికల బాక్సింగ్ పోటీలలో నర్సీపట్నం నిం జాస్ అకాడమీ క్రీడాకారులు నాలుగు పతకాలు సాధించారు. ఈ పోటీలకు నర్సీపట్నం నుండి ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలు హాజరయ్యారు. కె.జాహ్నవి (52-54 కేజీల విభాగం), బి.రాజేశ్వరి (54-56 కేజీల విభాగం)లో రజత పతకం సాధించారు. ఆర్. లిఖిత (44-46 కేజీల విభాగం), ఎస్.శశిధర్ (54 కేజీల విభాగం)లో కాంస్య పతకం సాధించారు. వీరిని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాంకర్గా గణేష్ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖేలో ఇండియా బాక్సింగ్ సెంటర్ కూడా నర్సీపట్నం రావడం చాలా అభినందనీయమన్నారు. అది వస్తే ఇంకా మన నర్సీపట్నం బాక్సర్స్ ఇంటర్నేషనల్లో కూడా మంచి గుర్తింపు తీసుకువస్తారని తెలిపారు. అనకాపల్లి జిల్లా టీమ్ కోచ్గా బి.కృష్ణారావు బాక్సర్లను తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా నింజాస్ అకాడమీ డైరెక్టర్ పారుపల్లి శ్రీనివాస్, సీనియర్ కోచ్ యర్రా శేఖర్, బాక్సింగ్ కోచ్‌లు సన్యాసిరావు, మాజీ ఆర్మీ బాక్సింగ్ కోచ్, పూషూ కోచ్ ప్రియాంక క్రీడాకారులను అభినందించారు.

# బిజెపి, షిండేశివసేన మధ్య పోస్టర్ల వార్

## పొత్తుకు చిచ్చుపెట్టిన సర్వే గణాంకాలు

**ముంబయి, జూన్ 13:** మహారాష్ట్రలో ఇపుడు పోస్టర్ల వార్ నడుస్తోంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే శివసేన ఇపుడు ఈ వివాదంలో కేంద్ర బిందువుగా నిలిచింది. సేనా బిజెపి పొత్తులకు బీటలు వారేందుకు ఈ పోస్టర్లు ఆజ్యంపోస్తున్నాయి. మోడీ ఇన్ రాష్ట్ర, షిండే ఇన్ మహారాష్ట్ర నినాదంతో వెలిసిన పోస్టర్లు ఇపుడు రాష్ట్రంలో బిజెపి షిండేవర్గం శివసేనమధ్య చిచ్చురేపుతున్నాయి. అంతకుముందు ఇదే నినాదాన్ని బిజెపి కేడర్ ప్రచారంలోనికి తెచ్చింది. ఢిల్లీమే నరేంద్ర ఔర్ రాజ్యమే దేవేంద్ర అన్న నినాదాన్ని ప్రచారంచేసింది.



ఇపుడు అదే తరహాలో షిండే ఇన్ మహారాష్ట్ర, మోడీ ఇన్ రాష్ట్ర నినాదాన్ని షిండే వర్గం ప్రచారానికి శ్రీకారంచుట్టింది. దీనితో ఇపుడు రెండుపార్టీల మధ్య రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అగాథం మరింతపెరిగే ప్రమాదం ఉందని తెలుస్తోంది. అంతకాకుండా ఈప్రకటనలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తన డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కంటే ఎక్కువ పరపతి పొందుతున్నట్లు వర్ణించారు. ఒక ప్రవేట్ ఛానెల్, మరో ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో షిండేకే ఎక్కువ ప్రజాదరణ ఉన్నట్లు ఆ వర్గం చెప్పుకుంటున్నది. సర్వేప్రకారంచూస్తే మహారాష్ట్రలో 26.1శాతం మంది ఏక్‌నాథ్‌షిండేను తదుపరి ముఖ్యమంత్రిగా భావిస్తుంటే 23.2 శాతం మంది దేవేంద్ర ఫడ్నవిస్‌కు మద్దతిస్తున్నట్లు తేలిందని ఈ పోస్టర్లలో ఉటంకించారు. అంతే కాకుండా ఇదే ప్రకటనలో బిజెపని 30.2శాతం ప్రజలమద్దతు పొందుతుంటే షిండే వర్గం శివసేనకు 16.2శాతం మద్దతు లభిస్తోందని, ఈ రెండుపార్టీలు సంయుక్తంగా 46శాతం ప్రజాదరణను పొందుతున్నట్లు వెల్లడించింది. ప్రధానిమోడీ, సిఎం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలే కారణమని ఆ పోస్టర్లలోప్రచారంచేసారు. ఈ ప్రకటనపోస్టర్లపై ఉద్ధవ్‌థాకరే వర్గం సంజయ్‌రౌత్ మండిపడ్డారు. బాలాసాహెబ్ థాకరే పేరును సైతం ప్రస్తావించ కుండా కోట్లరూపాయలు ప్రచారానికి ఖర్చుచేసారని షిండేవర్గంపై మండి పడ్డారు. షిండే వర్గం ప్రధానిమోడీ, అమిత్‌షాలకు భయపడుతున్నదని, అందువల్లనే శివసేన వ్యవస్థాపకులు బాలాసాహెబ్ థాకరేను పూర్తిగా విస్మరించారన్నారు. ఎన్‌సిపి నేత క్లైడ్‌క్యాస్ట్రో మాట్లాడుతూ ఎవరైతే రాష్ట్రమే నరేంద్ర, రాజ్యమే దేవేంద్ర అని అన్నారో ఇపుడు ఏక్‌నాథ్‌షిండేను ముఖ్యమంత్రిగా అంగీకరించారని, ఫడ్నవిస్‌కంటే షిండేవైపే మొగ్గుచూపించారని, ఇది ఎంతో విషాదకరమైన రోజు అని ఎద్దేవాచేసారు. షిండే వర్గం ప్రతినిధి దీపక్ కేసార్కర్ మాట్లాడుతూ ఎలాంటి అపోహాలకు తావులేదని, డిప్యూటిసికి ఫడ్నవిస్‌తో ఈరోజువ చ్చిన అడ్వర్టయిజ్‌మెంట్‌పై మాట్లాడామని, ముఖ్యమంత్రి, ఆయన డిప్యూటి ఇద్దరూ కలిసి సమిష్టిగా ప్రభుత్వ సుపరిపాలనకు పనిచేస్తున్నారని కేసార్కర్ అన్నారు. ఇదిలా ఉంటే సిఎం, డిప్యూటీ సిఎంలు ఏకాంతంగా భేటీ అయినట్లు తెలుస్తోంది. బిజెపి షిండేసేనలో ఉన్న విభేదాలపై ప్రస్తావించి ఈ యాడ్‌ను కూడా చర్చించినట్లు సమాచారం. బిజెపి బాస్‌ల అంగీకారంతోనే ఈ ప్రకటన విడుదలయిందని చెపుతున్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేపై జరుగుతున్న ప్రతికూల ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు బిజెపి షిండేసేన వర్గాలు సంయుక్తంగా మరింతగా ప్రజాదరణ పొందేందుకు ఈ వ్యూహంఅనుసరిస్తున్నట్లు తేలింది. అలాగే పనితీరు సక్రమంగాలేని షిండేశిబిరం మంత్రుల తొలగింపు అంశం కూడా సమావేశంలోప్రస్తావించారు. ప్రతిపక్షాలు మన ఐక్యతమధ్య చిచ్చుపెట్టేందుకు కృషిచేస్తుననదని రెండు పార్టీలమధ్య మరింత సమన్వయంతో ముందుకువెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. బిజెపని ఎమ్మెల్సీ ప్రవీణ్ దారేకర్ మాట్లాడుతూ షిండేనను ప్రశంసిస్తు వెలిసిన పోస్టర్లపై మాకేలాంటి అభ్యంతరాలు లేవని అన్నారు. అయితే ఫడ్నవిస్‌కు ఉన్న ప్రజాదరణ షిండేకంటే తక్కువగా ఉందని చెప్పడం మంచిది కాదని అన్నారు. మనం సంయుక్తంగా మన బలం ప్రతిపక్షానికి చూపించాలని, మనలో మనకి కాదని అన్నారు. శివసేన ఎంపి గజాన కిరిటికర్ 40 మంది షిండే శిబిరం ఎమ్మెల్యేలే బిజెపిని మహారాష్ట్రలో మళ్లీ అధికారంలోకి తెచ్చారనిచేసిన వ్యాఖ్యలను వ్యతిరేకించారు. ఒక్కచేతితో చప్పట్లు కొట్టలేరని, బిజెపి షిండేసేన సమిష్టిగా కలిస్తేనే ప్రభుత్వం ఏర్పాటుచేయగలిగాయని గుర్తుచేసారు.

# ద్వారకా నగరం వైపు దూసుకొస్తోన్న

# పెను తుఫాన్



**అహ్మదాబాద్, జూన్ 13:** అరేబియా సముద్రంలో ఏర్పడిన పెను తుఫాన్ బిపర్‌జాయ్ మరింత ఉగ్రరూపాన్ని దాల్చింది. గుజరాత్ తీరం వైపు దూసుకొస్తోన్న ఈ తుఫాన్ అంతకంతకూ బలపడుతోంది. తుఫాన్ ధాటికి గుజరాత్ గజగజ వణికిపోతోంది. అటు పాకిస్థాన్ తీరంపైనా ఈ తుఫాన్ ప్రభావం పడింది. బుధవారం జఖావ్ పోర్ట్ వద్ద తీరాన్ని దాటుతుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం తెల్లవారు జామున 5.30 గంటల సమయానికి పోర్బందర్‌కు నైరుతి దిశగా 300 కిలోమీటర్లు, దేవభూమి ద్వారక నగరానికి 290, జఖావ్ పోర్ట్‌కు 340, నలియా తీరానికి 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. గంటకు ఏడు కిలోమీటర్ల వేగంతో గుజరాత్ తీరంవైపు కదులుతోంది. బుధవారం మధ్యాహ్నం తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. జఖావ్ పోర్ట్ వద్ద తీరాన్ని తాకుతుందని తెలిపింది. దీని ప్రభావంతో గుజరాత్ తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తోన్నాయి. సౌరాష్ట్ర, కచ్ జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ద్వారక, నలియాల్లో అర్థరాత్రి నుంచి ఓ మోస్తరు వర్షం పడిందని, తుఫాన్ తీరానికి సమీపిస్తోన్న కొద్దీ తీవ్రత పెరుగు తుదని అహ్మదాబాద్‌లోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. మత్స్యకారులెవరూ సముద్రంలోకి వెళ్లకూడదని సూచించింది. సౌరాష్ట్ర, కచ్ జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరేంజ్ అలర్ట్‌ను జారీచేసింది. ఈ నేపథ్యంలో గుజరాత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలను మోహరింపచేసింది. మత్స్యకార గ్రామాలను ఖాళీ చేయించింది. తుఫాన్ ప్రభావానికి గురయ్యే పట్టణాల్లో చర్యలను తీసుకుంది. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించింది. ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసింది. తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ప్రకృతి వైప రీత్యాల నిర్వహణ విభాగం అధికారులను వర్ష తీవ్రతను అడిగి తెలుసుకున్నారు.

## అమెరికా పర్యటనలో ప్రధాని మోడీకి బైడెన్ ప్రత్యేక విందు ఏర్పాట్లు!

**వాషింగ్టన్, జూన్13:** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 21 నుంచి 24 వరకు అమెరికాలో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అగ్రరాజ్య అధ్యక్షుడు జో బైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్‌లు జూన్22న వైట్‌హౌస్‌లో మోడీకి అధికార విందు ఇవ్వనున్నారు. అయితే అంతకుముందు రోజే బైడెన్ కుటుంబం ప్రధాని మోడీతో ప్రత్యేక విందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. జూన్ 22న వైట్‌హౌస్ సౌత్ లాన్‌లో మోడీకి ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. అంతకు ముందు రోజు రాత్రి మోడీ తో బైడెన్, ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశం చాలా ప్రత్యేకం. ఇద్దరు నేతల మధ్య స్నేహపూర్వక భాగస్వామ్యానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది అని తెలిపారు. త్వరలో వైట్‌హౌస్ వర్గాలు అధికారికంగా వివరాలు వెల్లడించే అవకాశం ఉందని చెప్పారు.



## ఒక్కో ఉద్యోగానికి ఒక్కో రేటు కార్డు పెట్టి అమ్ముకున్నారు

## మమత, లాలూపై మోడీ ఘాటు వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూన్13:** కాంగ్రెస్ నేతృత్వం లోని యుపిఎ ప్రభుత్వంలో రైల్వేశాఖ మంత్రులుగా పనిచేసిన బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఉద్యోగాలకు డబ్బులు తీసుకుని, ఒక్కో రేటు కట్టి అమ్ముకున్నారని మోడీ ఆరోపించారు. కానీ తమ ప్రభుత్వం యువత భవిష్యత్తును కాపాడేందుకు కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. రోజ్‌గార్ మేళాలో భాగంగా ఉద్యోగాలు సాధించిన 70 వేల మందికి నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ ఒక రాష్ట్రంలో ఉద్యోగాల కోసం డబ్బులు తీసుకున్న కుంభకోణం గురించి మన మీడియాలో కథనాలను చూశాం. మరో రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో భారీ కుంభకోణం జరిగినట్లు దర్యాప్తులో తేలింది. ఇది దేశంలోని యువతకు చాలా ఆందోళన కలిగించే విషయం అని ప్రధాని వ్యాఖ్యానించారు. మీకు ప్రభుత్వ ఉద్యోగం కావాలంటే అక్కడ ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి ఓ రేటు చూపే కార్డు ఉంటుంది. ఈ కార్డుల ద్వారా పేదలను దోచుకున్నారు. ఒక్కో పోస్టుకు ఒక్కో రేటు నిర్ణయించారు. స్వీపర్ ఉద్యోగానికి ఒక రేటు. డ్రైవర్ ఉద్యోగానికి ఇంకో రేటు. మీకు నర్సు, క్లర్క్ లేదా టీచర్ ఉద్యోగం కావాలంటే మరో రేటు ఉంటుంది. ప్రతి పోస్ట్ కోసం రేటు కార్డ్ ఆ రాష్ట్రంలో నడుస్తుంది. స్వార్థ రాజకీయ పార్టీలు ఉద్యోగాల కోసం రేటు కార్డులను నిర్ణయిస్తున్నాయి అని పరోక్షంగా దీదీ, లాలూలపై మోడీ విరుచకుపడ్డారు. పశ్చిమబెంగాల్‌లో మున్సి పాలిటీలు, కార్పొరేషన్లలో డబ్బులకు ఉద్యోగాలిచ్చే రాకెట్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బయటపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రధాని ప్రస్తావించారు. బీహార్‌లో రైల్వే ఉద్యోగం కోసం భూములు లంచంగా తీసుకున్న కుంభకోణం గురించి కూడా ప్రధాని చెప్పుకొచ్చారు. ఇటీవల మరో కేసు బయటకు వచ్చింది. ఓ రైల్వే మంత్రి ఉద్యోగం ఇప్పిస్తానంటూ పేద రైతుల భూమిని లాగేసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించడానికి భూములు తీసుకున్న కేసుపై సిబిఐ దర్యాప్తు కూడా సాగుతోంది అని మోడీ చెప్పారు. ఇక్కడ రెండు విషయాలు స్పష్టంగా ఉన్నాయి. బంధుప్రీతి పార్టీలు, వారసత్వ రాజకీయాలు చేసే పార్టీలు, ఉపాధి పేరుతో దేశంలోని యువతను దోచుకుంటున్నాయి. మరోవైపు యువత భవిష్యత్తు, కలలను సాకారం చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది అని అన్నారు.

## తల్లిని హత్య చేసి.. సూట్ కేసులో కుక్కి, పోలీస్ స్టేషన్‌కు..

**బెంగళూరు, జూన్ 13:** సమాజంలో అరాచకాలు, హత్యలు పెరిగిపోతున్నాయి. మానవత్వం మరచి క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. రక్తసంబంధాలను కూడా విస్మరించి దారుణాలకు తెగపడుతున్నారు. క్షణికావేశంలో నిండు జీవితాలను బలి తీసుకుంటున్నారు. తాజాగా కర్ణాటక రాజధాని బెంగళూరులో ఇలాంటి ఘోరమే వెలుగుచూసింది. 39 యేళ్ల ఓ మహిళ నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లినే అతి కిరాతకంగా హత్య చేసింది. అంతేకాకుండా తల్లి మృతదేహాన్ని సూట్‌కేసులో కుక్కింది. తర్వాత సూట్‌కేసును బెంగళూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయింది. మైకో లేఅవుట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. నిందితురాలిని ఫిజియోథెరపిస్ట్ సేనాలి సేన్‌గా గుర్తించారు. ఆమె తన భర్తతో కలిసి పశ్చిమ బెంగాల్‌లో నివసిస్తోంది. కొంతకాలంగా తన తల్లి బీవాతో కలిసి బిలేకహళ్లిలోని ఎంఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లో ఉంటోంది. తల్లీకూతుళ్లకు తరచూ గొడవలు అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య సోమవారం మరోసారి వాగ్వాదం జరిగింది. కోపంతో తల్లికి ఎక్కువ మోతాదులో నిద్రమాత్రలు ఇచ్చింది. దీంతో బీవా అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో టవల్‌తో గొంతు నులిమి హత్య చేసింది. మృతదేహాన్ని ట్రాలీ బ్యాగ్‌లో కుక్కి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లింది. ఇంట్లో తగాదాల కారణంగా తల్లిని తానే హతమార్చినట్లు పోలీసుల ఎదుట లొంగిపోయింది. పోలీసులు నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. సోనాలీ భర్త టెక్కీ, ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఘటన జరిగినప్పుడు అతను ఆఫీస్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ హత్యవిషయాన్ని పోలీసులు అతనికి తెలుపగా, షాక్ అయ్యాడు. తన తల్లే తనను చంపేయమని కోరిందట..ఎఅమ్మ తన భర్త వద్దకు వెళ్తానన్నది. అక్కడి ఆయనతో ప్రశాంతంగా ఉంటానని చెప్పింది. తనను చంపమని ఆమె కోరింది. అందుకే మొదట నిద్రమాత్రలు ఇచ్చాను. ఆ తర్వాత మూర్ఛ రావడంతో మెత్తతో ఊపిరిఆడకుండా చేసి అమ్మను చంపేశా' అని చెప్పుకొచ్చింది. ఇది విని పోలీసులు నిర్ఘాంతపోయారు.



## ప్రపంచదేశాల్లో వైరస్ కేసులు 69.03 కోట్లు

**జెనీవా, జూన్ 13:** ప్రపంచదేశాల్లోకరోనా మళ్లీ పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 69.03 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.90 లక్షలమందిచనిపోయారు. మరో 37,562 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.64 లక్షల మందిచనిపోయారు. మరో 5626 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24. 55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.18 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 16.35 లక్షల మందిచనిపోయారు. మరో 6007 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రిక వరీలు 12.28 కోట్లకుపైగా ఉన్నాయి. వీరు కాకుండారో 2.389 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.78 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 15.47 లక్షల మందిచనిపోయారు. మరో 15,178 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.56 లక్షల మంది చని పోయారు. మరో 10.104 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.47 కోట్లకు పైగా ఉంటే మరో 9,30,203 మంది పరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,782 మంది చనిపోయారు.

**68.90 లక్షలకు చేరిన మరణాలు**



## జెలెన్‌స్కీ సొంత నగరంపై క్షిపణులతో విరుచుకుపడ్డ రష్యా!

**కీవ్, జూన్ 13:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సొంత నగరం క్రైవీ రిహ్‌పై రష్యా సోమవారం అర్థరాత్రి క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఓ ఐదంతస్తుల అపార్ట్‌మెంట్ భవనం సహా పలు ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుపోయి ఉండొచ్చని ఆ నగర మేయర్ ఆందోళన వ్యస్తం చేశారు. దీనికి సంబంధించి చిత్రాలను డెనిప్రోపెట్రోవ్స్క గవర్నర్ షెర్హీలిసాక్ టెలిగ్రామ్‌లో పోస్టు చేశారు. ఇప్పటి వరకు ముగ్గురు చనిపోగా, దాదాపు 25 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. ఇక దాడిలో దెబ్బతిన్న ఐదంతస్తుల భవనం ఇప్పటికీ మంటల్లోనే చిక్కుకుని ఉందన్నారు. మరోవైపు కీవ్‌పై కూడా రష్యా దాడులను కొనసాగించింది. కానీ ఆ నగరానికి రక్షణగా ఉన్న ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు పలు క్షిపణులను కూల్చివేశాయని కీవ్ ప్రాంత మిలిటరీ రీజియన్ ప్రతినిధులు వెల్లడించారు. మరోవైపు ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు నగరాల్లో సోమవారం మొత్తం గగనతల రక్షణ వ్యవస్థ సైరన్ మోగుతూనే ఉంది. మరోవైపు ఖర్కీవ్‌పై డ్రోన్ దాడులు జరిగినట్లు మేయర్ వెల్లడించారు. ప్రధానంగా పౌర నివాసాలపై రష్యా డ్రోన్లు దాడులు చేసినట్లు తెలిపారు. క్రైవ్‌స్కీ జిల్లాలో ఓ కంపెనీ, సాల్టివిస్కీ జిల్లాలో ఓ గిడ్డంగి దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. క్రైవీ రిహ్‌పై రష్యా దాడులు చేయడాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. రష్యా హంతకులు, సామాజన్య ప్రజలు, వారు నివసించే భవనాలు, పట్టణాలపై యుద్ధం ప్రకటించారు అన్నారు.

రష్యా దాడిలో మృతి చెందిన వారికి సంతాపం, ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనకు కారణమైన క్షిపణులను ప్రయోగించిన వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## టాటాస్టీల్‌ప్లాంట్‌లో గ్యాస్ లీక్ 19 మందికి అస్వస్థత

**భువనేశ్వర్;జూన్ 13:** ఒడిశాలోని టాటాస్టీల్‌ప్లాంట్‌లో గ్యాస్ లీక్ అయి 19 మంది అస్వస్థతకు లోనయ్యారు. టాటస్టాల్ మేరామండలి వర్క్స ప్రాంతంలో బిఎఫ్‌పిపి2 పవర్‌ప్లాంట్‌నుంచి ఒక్కసారిగా వాయువు ఎగజిమ్మింది. దీనితో ప్లాంట్‌లోపనిచేస్తున్న 19 మంది తీవ్ర అస్వస్థతకు లోనయినట్లు అధికారులు తెలిపారు. ఒడిశాలోని ఢెంకనాల్ ప్లాంట్‌లో ఈ సంఘటన జరిగిందని టిసిఎస్ ఒక ప్రకటనకూడా విడుదలచేసింది. మొత్తం పవర్‌ప్లాంట్‌ఆవరణలోనికి ఎవ్వరికీ ప్రవేశించేందుకు అనుమతించకుండా అత్యవసర పనులను ప్రారంబించినట్లుకంపెనీ ప్రకటించింది. ఈ సంఘటన మధ్యాహ్నం ఒంటిగంటప్రాంతంలో జరిగింది. ఆసమయంలో ప్లాంట్‌లోపనిచేస్తున్న అతికొద్దిమందిని కూడా ఆక్యుపేషనల్ హెల్త్‌సెంటర్‌కు తరలించామని, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కంపెనీ అంబులెన్స్‌లోనే వారిని చికిత్సా కేంద్రానికి తరలించామని టిసిఎస్ వెల్లడించింది. బాధిత కుటుంబసభ్యులను సంప్రదించామని, వారికి తగినంత సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయంతోపనిచేస్తున్నామని, అంతర్గతంగా కంపెనీ తరపున సంఘటనపై విచారణకు ఆదేశించినట్లు కంపెనీ ప్రకటించింది.

## జరిమానా తగ్గించేందుకు 12 లక్షల లంచం డిమాండ్

## ఇపిఎఫ్ఒ ఉద్యోగిని వలవేసి పట్టుకున్న సిబిఐ అధికారులు

**న్యూఢిల్లీ,జూన్ 13:** కార్మికశాఖపరిధిలోని ఇపిఎప్ఒ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి 12 లక్షల లంచం తీసుకుంటుండగా సిబిఐ అధికారులు పట్టుకుని అరెస్టుచేసారు. ఆసుపత్రిమేనేజర్‌పై విధించిన పెనాల్టీమొత్తం సరిచేసేందుకుగాను ఇపిఎఫ్ఒ అధికారి 12 లక్షల లంచం డిమాండ్‌చేసినట్లు తేలింది. ఇపిఎప్ఒతూర్పు ప్రాంతీయ కార్యాలయంలోపనిచేస్తున్న రిషిరాజ్ ఈ స్కెచ్‌వేసుకున్నాడు. అయితే సమాచారం సిబిఐకి తెలియడంతో మాటువేసి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. దేశరాజధాని లోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఈమేరకు సిబిఐకి ఫిర్యాదు చేయడంతో ఈ దాడులు నిర్వహించారు. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని రిషిరాజ్ తనిఖీలుచేసారు. ఆసుపత్రి రికార్డుల నిర్వహణలో అనేక లోపాలునానయని, పలితంగా ఆసుపత్రిపై 15 కోట్ల జరిమానా కూడా విధించే స్రపమాదం ఉందని చెప్పాడని సిబిఐ ప్రతినిధి వెల్లడించారు. జరిమానాను గణనీయంగా తగ్గించేందుకుగాను రాజ్ జరిమానా మొత్తంలో 20శాతం తనకు లంచం ఇవ్వాలని డిమాండ్‌చేసాడని, ఆ తర్వాత ఈ మొత్తం కాస్తా 12 లక్షలకు అంగీకరించాడని అధికారులు తెలిపారు. 12 లక్షలను తీసుకుంటుండగా సిబిఐ అధికారులు స్వయంగా దాడిచేసి పట్టుకున్నారు. అలాగే నిందితుడి నివాసాల్లోకూడా దాడులు నిర్వహించారు. సమాచారంకోసం లోతుగా దర్యాప్తుచేస్తున్నట్లు సిబిఐ ప్రతినిధి వివరించారు.




## ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మంత్రివర్గం నుంచి వైదొలగిన సంతోష్‌సుమన్

**పాట్నా, జూన్ 13:** బీహార్‌లో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మంత్రివర్గం నుంచి సంతోష్‌సుమన్ మంగళవారం వెలదొలగారు. ఈ నెల 23న పాట్నాలో ప్రతిపక్షాల సమావేశం నిర్వహించనున్న తరుణంలో మాజీ ముఖ్యమంత్రి జితన్‌రామ్ మాంజీ కుమారుడు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి సంతోష్‌సుమన్ తన పదవికి రాజీనామా చేయడం ముఖ్యమంత్రికి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టే కనిపిస్తున్నది. జనతాదళ్ (యు) సీనియర్ నేత, ఆర్థికమంత్రి విజయ్‌కుమార్‌చౌదరితో సమావేశమైన వెంటనే మంత్రి సంతోష్‌సుమన్ రాజీనామా చేశారు. ప్రతిపక్షాలతో సమావేశం జరగాల్సి న ఉన్న కీలకమైన తరుణంలో నితీశ్ మంత్రివర్గం నుంచి వైదొలగడానికి కారణమేమిటన్న ప్రశ్నకు.. తమపై ఎంతో ఒత్తిడి ఉందని, పైగా తమ పార్టీని జెడి(యు)లో విలీనం చేయాలని పదేపదే అడుగుతున్నారని, అయితే దీనికి తమ పార్టీ నాయకత్వం అంగీకరించే స్థితిలో లేదన్నారు. అయితే తమ పార్టీ ఉనికికే ప్రమాదం కలుగుతున్న దశలో తమ పార్టీ జెడి(యు)లో విలీనం చేయడం కన్నా మంత్రివర్గం నుంచి తప్పుకోవడమే మంచిదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తాము పార్టీ ఏర్పాటు చేయడానికి చాలా కష్టపడ్డామని, ఆ దృష్ట్యా తమ పార్టీని విలీనం చేసే ఎటువంటి అవకాశం లేదన్నారు. హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) హెచ్ఎఎం(ఎస్) మహాగట్‌బంధన్‌తోనే కొనసాగుతామని, కూటమి నుంచి ఇంకా బయటకు రాలేదని సంతోష్‌సుమన్ స్పష్టం చేశారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీకి 5 లోక్‌సభ సీట్లు ఇవ్వాలని హెచ్ఎఎం(ఎస్) అధినేత జితిన్‌రామ్ మాంజీ డిమాండ్ చేశారు. అంతేగాకుండా పాట్నాలో ఈ నెల 23న జరగనున్న ప్రతిపక్షాల సమావేశానికి తమకు ఆహ్వానం అందకపోవడంపై కూడా మాంజీ తీవ్రంగా అసంతృప్తి చెందారు. ప్రస్తుతం.. బీహార్ రాష్ట్ర అసెంబ్లీలో మాంజీకి చెందిన హెచ్ఎఎం(ఎస్) పార్టీకి నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ ఉన్నారు. గత సంవత్స రం బిజెపితో నితీశ్‌కుమార్ పొత్తు విచ్ఛిన్నం కావడంతో మహాగట్‌బంధన్‌కు మాంజీ బేషరతుగా మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. బిజెపి నుంచి చాలా పెద్ద ఆఫర్ ఉన్న హెచ్ఎఎం(ఎస్) అధినేత మాంజీ రాజకీయ ఎత్తుగడ వేశారని, అందులో భాగంగా తన కుమారుడితో రాజీనామా చేయించే సాహసం చేశారు. అలాగే రెండు నెలల క్రితం ఏప్రిల్‌లో .. ఢిల్లీలో బిజెపి అగ్రనేత కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షాను తన కుమారుడు సంతోష్‌కుమార్‌తో కలిసి వెళ్లి మాంజీ కలిశారు. ఇదిలా ఉండగా.. పార్టీ హోపర్‌గా పేరున్న మాంజీ ఓ ముఖ్యమైన దళిత ప్రముఖుడు కూడా. ముఖ్యమంత్రి అభ్యర్థిగా చాలామంది వివాదాస్పదులున్న తరుణంలో తమ కుమారుడు సంతోష్‌సుమన్ వివాదరహితుడని ఇటీవలే ఆయన వ్యాఖ్యానించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ వారసుడిగా ఆర్‌జెడి నేత, డిప్యూటీ సిఎం తేజశ్వీప్రసాద్‌యాదవ్ తెరపైకి వస్తున్న తరుణంలో మాంజీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అయితే ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి సంతోష్‌సుమన్ రాజీనామాపై మరో మంత్రి లేసిసింగ్ మాట్లాడుతూ ఈ అంశం ప్రభుత వ్వంపై ఎటువంటి ప్రభావం చూపబోదని అన్నారు. అలాగే ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఇటువంటి నాయకులు వస్తుంటారు.. పోతుంటారు అంటూనే సుమన్ రాజీనామా వల్ల ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమి లేదన్నారు. ఇదిలా ఉండగా.. బిజెపి అధికార ప్రతినిధి నిఖిల్‌ఆనంద్ సంతోష్‌సుమన్ రాజీనామా గురించి స్పందిస్తూ.. జితన్‌రామ్ పరిణతి ఉన్న, అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడని, ఆయనను ఎవరూ నిర్దేశించలేరన్నారు. ఇటీవలే మాంజీ దళితుల సంక్షేమం అంశాన్ని లేవనెత్తారని, అయితే దళితులకు సంబంధించిన ఎటువంటి కార్యక్రమాన్ని నితీశ్‌కుమార్ ప్రభుత వ్వం అమలు చేయలేదన్నారు. ఎంతసేపు ముఖ్యమంత్రి నితీశ్.. మాంజీని, అతనికున్న బ్రాండ్ ఇమేజ్‌ను వాడుకున్నారే తప్ప ఆయన లేవనెత్తిన డిమాండ్లపై దృష్టి కేంద్రీకరించలేదన్నారు. భవిష్యత్‌లో మాంజీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో ఆయనకే తెలుసునని బిజెపి అధికార ప్రతినిధి నిఖిల్‌ఆనంద్ అన్నారు.



## పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై ఆయిల్ ట్యాంకర్ బోల్తా

**ముంబయి, జూన్13:** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ముంబై, పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై వెళుతున్న ఓ ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడింది. లోనావాలా సమీపంలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ట్యాంకర్ బోల్తా పడటంతో మంటలు చెలరేగాయి. ట్యాంకర్ నుంచి ఆయిల్ లీకై చుట్టుపక్కలకు వ్యాపించడంతోఅక్కడా మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా మంటలు, పొగ అలుముకున్నాయి. ఈ దుర్ఘటనలో నలుగురు వ్యక్తులు చనిపోయారు. మరికొంత మందికి గాయాలయ్యాయి. గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మంటలు బ్రిడ్జి కిందకు కూడా వ్యాపించడంతో పరిస్థితి మరింత తీవ్రతరమైంది. భారీగా ఎగిసి పడుతున్న మంటలు చాలా దూరం కనిపించాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ముంబై , పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై వెళుతున్న అయిల్ ట్యాంకర్ లోనావాలా వద్ద ప్రమాదానికి గురైంది. ఫైఓవర్ బ్రిడ్జ్‌పై ఉన్న ఓ బండరాయిని ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరి కొంతమందికి గాయాలయ్యాయి. ట్యాంకర్ బోల్తా పడిన సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేసే ప్రయత్నాలు చేపట్టారు. ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడటంతో ముంబై, పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై ట్రాఫిక్ స్తంభించింది. ముంబయి నుంచి పుణెకు, పుణె నుంచి ముంబైకి వెళ్లే వాహనాలు జాతీయ రహదారిపై ఎక్కడిక్కడ నిలిచిపోయాయి.



## ఒక్కరోజులో కరోనా కేసులు 79 దేశంలో మొత్తం కరోనా బాధితులు4,49,92,960

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 79 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,960కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,58,820మంది కోలుకోగా 2248 మంది దేశం లోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,892 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,539కి చేరగా, 80,20,838మంది వరకు కోలుకున్నారు.

# 'మనుచరిత్ర' పెద్ద విజయం సాధిస్తుంది: విశ్వక్‌సేన్

యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా నూతన దర్శకుడు భరత్ పెరగాని దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మనుచరిత్ర' విడుదలకు సిద్ధమవుతోంది.. ప్రొద్దుటూర్ టాకీస్ బ్యానర్‌లో ఎన్.శ్రీనివాసరెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో మేఘా ఆకాష్, ప్రియా వడ్లమాని,ప్రగతి శ్రీవాత్సవ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసినిమా ట్రైలర్‌ను హీరో విశ్వక్‌సేన్ లాంచ్ చేశారు.. ట్రైలర్‌ను బట్టి చూస్తే మను చరిత్ర ఒక ఇంఎటన్స్ ప్రేమకథగా తెలుస్తోంది.. ఇందులో శివ ఒక ఇంటెన్స్ పాత్రను పోషిస్తున్నారు. తన పాత్రలో ఆయన అద్భుతంగా నటించారు.. చాలా వైవిధ్యాన్ని ప్రదర్శించారు.. ఈసందర్భంగా హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, రాజ్‌కందుకూరిగారికి శివ ఎంతో తానూ అంతే అన్నారు.. నా మొదటి సినిమా విడుదల కాకముందు నన్ను ఎంతో ప్రోత్సహించారన్నారు.. నన్ను బలంగా నమ్మారని అన్నారు. శివ సినిమా హిట్ అయితే నా సినిమా హిట్ అయినంత ఆనందపడతానని అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు.



ప్రామిసింగ్‌గా ఉందన్నారు. కచ్చితంగా ఈచిత్రం మంచి అనుభూతిని ఇచ్చి పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. జూన్23న అందరూథియేటర్లలో సినిమాను చూడాలని అన్నారు. శివ కందుకూరి మాట్లాడుతూ, ప్రతి నటుడికి ఒక బకెట్ లిస్టు ఉందని, రా సెట్టింగ్ ఫైట్‌చేఊయాలని అన్నారు. డ్యాన్స్‌చేయాలని అన్నారు. ఇవన్నీ నాకు మనుచరిత్ర కంప్లీట్ చేసిందన్నారు. విశ్వక్ ఈట్రైలర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. టీం అంతా కష్టపడ్డామని తెలిపారు.. కచ్చితంగా మంచి సినిమాను ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేఘా ఆకాష్, రాజ్ కందుకూరి, భరత్, తదితరులు మాట్లాడారు. మనుచరిత్ర చిత్రం జూన్ 23న శ్రీ విజయ ఫిల్మ్స్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని మేకర్స్‌తెలిపారు.

# రెండేళ్లలో పాన్‌వరల్డ్ సినిమాలు, హాలీవుడ్ ప్రాజెక్టులు

**అనతికాలంలోనే తెలుగు సినీపరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ.. టీజీ విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈసంస్థ వరుస ఘనవిజయాలతో దూసుకుపోతోంది. పవన్‌కల్యాణ్, ప్రభాస్ వంటి అగ్ర హీరోలతో భారీ చిత్రాలను నిర్మిస్తోంది.. ప్రస్తుతం పదికి పైగా నిర్మాణ దశలో ఉన్నాయి.అలాగే ప్రతిష్టాత్మక చిత్రం 'ఆదిపురుష్'ను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.. జూన్ 16న ఈచిత్రం విడుదల అవుతున్న సందర్భంగా తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆదిపురుష్ మూవీతోపాటు ఆయన బ్యానర్‌లో రూపొందుతున్న సినిమాల గురించి టీజీ విశ్వప్రసాద్ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.**



**'ఆదిపురుష్' తెలుగు హక్కులు తీసుకోవటానికి కారణం?**

ఆదిపురుష్ పై భారీ అంచనాలున్నాయి.. ట్రైలర్ విజువల్‌గా ఉంది. ఇది కచ్చితంగా బాక్సాఫీసు వద్ద సంచలనాలు సృష్టి స్తుందని మేం భావించాం.. మార్కెట్ లెక్కలు వేసుకుని మంచి ధరకు ఈ సినిమా తెలుగు రైట్స్‌ను తీసుకున్నాం.. భవిష్యత్‌లోనూ టిసిరీస్ నిర్మించే సినిమాలతో అవగాహన ఉంటుంది. స్పిరిట్ ని కూడ తెలుగులో మేమే విడుదలచేస్తున్నాం.

**'ఆదిపురుష్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ప్రభాస్ మిమ్మల్ని కుటుంబసభ్యుడు లాంటివారని అన్నారు.. ఎలా అన్పించింది?**

ఆయన అందరితో మంచిగా ఉంటారు. ఆయనతో అంత మంచి అనుబంధం ఏర్పడటం మా అదృష్టం

**నిర్మాతగా మీ ప్రయాణం ఎలా ఉంది?**

నేను గతంలోనూ చెప్పాను.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌ను ఒక ఫ్యాక్టరీ మోడల్‌లోనే స్టార్ట్‌చేశాం.. అదృష్టం కొద్దీ మాకు విజయాల శాతం ఎక్కువగానే ఉంది. కానీ ఈసినిమా అనేది ఒక ప్రయాణం.. ఇందులో విజయాలు ఉంటాయి.. పరాజయాలు ఉంటాయి... అవన్నీ ఆలోచించే ఈ రంగంలోకి అడుగుపెట్టాం.. పరాజయం ఎదురైనా అది మళ్లీ పునరావృతం కాకుండా మరింత కృషి చేస్తాం.. పరాజయాల నుంచి కొత్త విషయాలు నేర్చుకుని ముందుకు వెళ్లాలి.

**వేగంగా వంద సినిమాలు నిర్మించటం మీలక్ష్యమని గతంలో చెప్పారు... ఆ లక్ష్యం సినిమాల నాణ్యతపై ప్రభావం చూపుతుందా?**

వేగంగా వంద సినిమాలు నిర్మించాలనేది ఇటీవల పెట్టుకున్న లక్ష్యం. త్వరలోనే మా బ్యానర్‌లో 25 సినిమాలు పూర్త వుతాయి.. మా మొదటి 25 సినిమాల కోసం మేం కాస్త ఎక్కువ సమయం తీసుకున్నాం. కానీ తదుపరి 25 సిఇమలాను వేగంగా ఏడాదిన్నరలో పూర్తిచేసి, 50 సినిమాల మార్క్‌ను అందుకుంటాం... ఇప్పటికే నాలుగైదు దాదాపు సినిమాలు పూర్తయ్యాయి. మరో 15 దాకా నిర్మాణ దశలో ఉన్నాయి. ఎక్కువ సినిమాలు తీయటం వల్ల క్రియేటివిటీ పరంగా ఎటువంటి ఇబ్బందులు ఇన్ని సినిమాలు చేయటం వల్ల, విడుదల సమయంలో మాత్రం చాలెంజ్‌లు ఎదురవుతాయి.. మాది ఒక ఫ్యాక్టరీ. మాకు టీం ఉంది.. ఎప్పటికపుడు కొత్త విషయాలు నేర్చుకుంటూ చేసిన తప్పులకు మళ్లీ చేయకుండా మంచి సినిమాలను అందించటానికి నిరంతరం కృషిచేస్తూనే ఉంటాం.

**మీరు సొంతంగా నిర్మించిన దానికంటే, ఇతర బ్యానర్లు భాగస్వామ్యంతోనే ఎక్కువ విజయాలు అందుకున్నట్టున్నారు?**

పరాజయాలకు భాగస్వామ్యానికి సంబంధం లేదు. మేం ఇతర నిర్మాణ సంస్థలతో కలిసి చేసిన వాటిలో పరాజయంపాలైనవి ఉన్నాయి.. అలాగే మేం సోలోగా నిర్మించిన వాటిలోనూ పరాజయం చెందినవి ఉన్నాయి. భాగస్వామ్యంతో చేసినా ఎక్కువ శాతం మా ప్రమేయం ఉంటుంది. కాబట్టి జయాపజయాల్లోనూ మా బాధ్యత ఉంటుంది.

**ఇతర భాషల్లో తెలుగు సినిమాకు ఉన్న డిమాండ్, ఓటిటి రైట్స్ కారణంగా సినిమాలకు ఆదాయం పెరిగింది అంటే ఏకీభవిస్తారా?**

దాని వల్లే మేం వంద సినిమాలు చేయబోతున్నాం.. కేవలం థియేట్రికల్ బిజినెస్ మీద ఆధారపడితే అది సాధ్యం కాదు.. ఓటిటి బిజినెస్ కూడ ఇపుడు చాలా కీలకం... అందుకే వచ్చే ఏడాదిన్నరలోనే 25 సినిమాలు చేస్తామని చెప్పగలుగుతున్నాం.

# ఆడియెన్స్‌కు థాంక్స్: మనోజ్ బాజ్‌పాయి


ఉత్తరాదితో పాటు దక్షిణాదిన కూడ విలక్షణమైన పాత్రలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న నటుడు మనోజ్ బాజ్‌పాయి ప్రధానపాత్రలో నటించిన వెబ్ ఒరిజినల్ మూవీ 'సిర్ఫ్ ఏక్ బందా కాఫీ హై' ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్‌తో పాటు భన్సాలి స్టూడియోస్ బ్యానర్స్‌పై కమలేష్ భన్సాలి, విశాల్ గుర్నాని, ఆసిఫ్ షేక్ ఈచిత్రాన్ని నిర్మించారు.. అపూర్వ సింగ్ కర్కి దర్శకత్వం వహించారు. హిందీలో బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన ఈచిత్రం యూనిక్ కాన్సెప్ట్‌తో రూపొందటంతో దీన్ని జూన్7న తెలుగు, తమిళంలో రిలీజ్ చేశారు.. అమేజింగ్ స్పందన వచ్చింది. ఈసందర్భంగా తాజాగా మీడియాతో యూనిట్ మాట్లాడింది. ఈసందర్భంగా నటుడు మనోజ్ బాజ్‌పాయి మాట్లాడారు.. ఈచిత్రం ఇంత పెద్దసక్సెస్ అవుతుందని మేం ఎవ్వరం ఊహించలేదన్నారు.. అయి తే ఓ మంచి సినిమాను చేయాలని మేం భావించామని అన్నారు. అందు లో భాగంగా అందరం ఎంతో కష్టపడి సినిమాను చేయటం జరిగిందన్నారు. అలాగే ఆ దేవుడు దయ కూడ తోడు కావటంతో ఓ మంచి సినిమాను అందించామని భావిస్తున్నామని తెలిపారు. ఈచిత్రానికి ఆడియెన్స్ నుంచి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. కొందరైతే రెండు మూడు సార్లు చూస్తున్నారని అన్నారు. ముఖ్యంగా



క్లైమాక్స్‌ను రిపీట్‌గా చూస్తున్నారని తెలిపారు. దర్శకుడు అపూర్వ సింగ్ కర్కి, అయితే క్లైమాక్స్ కోసం మూడు నాలుగు కెమెరాలు పెట్టారని అన్నారు. సింగిల్ టేక్‌లో ఏడు పేజీలున్న మోనోలాగ్‌ను కంప్లీట్ చేయాలని నాతో అన్నారని అన్నారు. అందుకోసం నాకు రెండు రోజుల సమయం కూడ ఇచ్చారని తెలిపారు. ఆయన చెప్పినట్టుగానే నేను వాటిని నేర్చుకుని రెండు రోజులపాటు బాగా ప్రాక్టీసు చేసి చేశానని అన్నారు. ఇపుడు చూస్తుంటే వస్తున్న స్పందన చూసి ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రంలో తాను చేసిన లాయర్ పాత్ర కామన్ మ్యాన్‌కు దగ్గరగా ఉంటుందన్నారు. అందుకనే ఆపాత్ర అందరికీ కనెక్ట్ అవుతోందన్నారు. ఎన్నో కష్టాలున్నప్పటికీ దాన్ని చిరునవ్వుతో ఎదుర్కొనే సాధారణ మధ్యతరగతి ప్రజలందరికీ ఈ పాత్ర ఓ ఉదాహరణ అన్నారు. సోలంకి పాత్ర అందరికీ కనెక్ట్ అవుతోందన్నారు. అందుకనే మంచి అప్రీషియేషన్స్ వస్తున్నాయని తెలిపారు. మనచుట్టూ జరుగుతున్న పలు నిజ సంఘటనలను ఆధారంగా తీసుకుని ఈచిత్రకథను తయారుచేయటం జరిగిందన్నారు. ప్రధానంగా ఈసినిమా అంతా 16ఏళ్ల అమ్మాయి చుట్టూ తిరుగుతుందని అన్నారు. ఆమె తన జీవితంలో ఎదుర్కొనన ఇబ్బందిరకరమైన పరిస్థితులను చూపించామని తెలిపారు. ఈచిత్రాన్ని లాయర్స్‌కు, న్యాయవ్యవస్థకు అందించిన నివాళిగా భావిస్తున్నామని తెలిపారు. సోలంకి పాత్రలో నటించటానికి చాలా హోం వర్క్ చేసినట్టు తెలిపారు. హిందీలో ఇది ఓ హిస్టరీ క్రియేట్ చేసిందన్నారు.

# సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్‌గా 7:11 పిఎం

సాహస్, దీపికా నటించిన సైన్స్‌ఫిక్షన్ యాక్షన్‌థ్రిల్లర్ 7:11 పిఎం.. ఫస్ట్‌లుక్, ఫస్ట్ సింగిల్ తర్వాత టీజర్‌తో అందరిలో క్యూరియాసిటీని పెంచింది. చైతు మాబాల ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆర్కస్ ఫిల్మ్స్ పతాకంపై నరేన్ యనమదల, మాధురి రావిపాటి, వాణి కన్నెగంటి నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమవు తోంది.. ఈసినిమా విడుదల తేదీని నిర్మాతలు ప్రకటించారు. మైత్రి ద్వారా జూన్ 30న విడుదల కానుంది. ప్రముఖ ప్రొడక్షన్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ దీనికి సపోర్ట్ ఇవ్వటంతో ఈచిత్రం భారీగా విడుదల కానుంది.



# 'హిడింబ' గీతం

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో అశ్విన్ బాబు హీరోగా అనీల్ కన్నె గంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్న చ్రిరం హిడింబ... ఏకె ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర సమర్పి స్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈచిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈచిత్రం నుంచి మెమోరీస్ మెమోరీస్ అనే పాటను విడుదల చేశారు. ఈచిత్రానికి బి.రాజశేఖర్ సినిమా టోగ్రఫీ అందిస్తున్నారు. అశ్విన్‌బాబు, నందితా శ్వేత, శ్రీనివాస్‌రెడ్డి, సాహితి అవంచ, సంజయ్ స్వరూప్ తదితరులు నటిస్తున్నారు.



# 'జవాన్'పై పెరుగుతున్న అంచనాలు

## సెప్టెంబర్ 7న అందరం కలుద్దాం: షారూక్ ఖాన్

బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్‌కు అంతర్జాతీయం ఉన్న అభిమానుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. ఈ ఏడాది పఠాన్ మూవీతో ఈ ఏడాదిపాన్ ఇండియా రేంజ్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సాధించి హిస్టరీ క్రియేట్ చేశారాయన.. అంత పెద్దస్టార్ అయినప్పటికీ సోషల్‌మీడియా ద్వారా ఆయనెపుడూ తన అభిమానులతో చాలా సన్నిహితంగా ఉంటారు.. ప్రతి నెలా ఎఎస్‌కె ఎస్‌ఆర్‌కె అనే పేరుతో ఆయనఫ్యాన్స్‌తో మాట్లాడుతుంటారు. వాళ్ల అడిగే ప్రశ్నకు ఆయన చమత్కారంగా సమాధానం చెబుతుంటారు.. ఈనేపథ్యంలో జూన్‌లో ఆయన మరోసారి సెషల్‌లో పాల్గొన్నారు.. ఈసాయంత్రం మీ ప్లానింగ్ ఏంటి? అని ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు షారూక్ సమాధానం ఇస్తూ. అట్లీతో కలిసి 'జవాన్' సినిమానుచూడాలనుకుంటున్నాను అన్నారు... ప్రస్తుతం మీరు డంకీ. జవాన్ సినిమాలు చేస్తున్నారు. వీటిలో మీకు ఛాలెంజింగ్‌గా అన్పించిన సినిమా ఏది? అని అడిగితే.. జవాన్ అని అందుకు కారణం... అందులో యాక్షన్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటమే అన్నారు. 'జవాన్' నుంచి ఓ ఫొటోను అయినా చూపించాలని ఓ అభిమాని రిక్వెస్ట్ చేయగా.. తప్పకుండా సెప్టెంబర్ 7న కలుద్దాం.. అని సమాధానం ఇచ్చారు.. 'జవాన్'లో విలన్‌గా నటించిన విజయ్ సేతుపతితో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ గురించి ఓ అభిమాని అడిగినపుడు ..విజయ్ సేతుపతి అద్భుతమైన నటుడు. నేనెంతో అభిమానించే నటుడు.. 'జవాన్'లో అతనితో నటించటం ఓ కూల్ ఎక్స్‌పీరియన్స్..' అంటూ షారూక్ బదులిచ్చారు.



# 'రాజుగారి కోడి పులావ్' నుంచి సాంగ్

ఎఎంఎఫ్, కోన సినిమా బ్యానర్లపై అనిల్ మోదుగ, శివ కోన సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం 'రాజుగారి కోడిపులావ్'.. కుటుంబ కథా విచిత్రం' అనేది ఉపశీర్షిక.. ఈ సినిమాకు శివ కోన దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి విడుదలైన సునో సునామి... ఫస్ట్ సింగిల్ ప్రోమో ఆకట్టుకోగా, తాజాగా మంగళవారం ఫుల్‌సాంగ్‌ను విడుదల చేశారు. క్యాచీ పదాల తో శ్రోతల్ని విపరీతంగా ఆకట్టుకుంటోంది.. లవ్, రొమాంటిక్ సాంగ్‌గా తెరకెక్కుతున్న ఈపాటకు మల్లిక్ వల్లభ చరణాలు అందించారు.. ప్రవీణ్ మని సంగీత సారధ్యంలోప్రముఖ గాయకులు ఎన్సీ కారుణ్య, వైశాలి శ్రీప్రతాప్ ఆలపించారు. ఈ పాట ప్రస్తుతం సోషల్‌మీడియాలో విజయ వంతంగా దూసుకుపోతోంది.. రాజుగారి కోడిపులావ్ చిత్రం నుంచి గతంలో విడుదల చేసిన వీడియో మూవీ లవర్స్‌ను అందరినీ ఆకట్టుకుంది.. నిర్మాతగా, దర్శకుడిగా బాధ్యతలు వహిస్తూనే శివ కోన ఈచిత్రంలో డ్యాని పాత్రలో నటించారు. ఈటివి ప్రభాకర్ కీలకపాత్రలో నటిస్తున్నారు. వీరితోపాటు నేహాదేశ్‌పాండే, కునాల్ కౌశల్, ప్రాచీ కెథర్, రమ్య దేవష్, అభిలాష్ బండారి తదితరులు నటిస్తున్నారు. రీ యూనియర్ బ్యాచ్‌గా కలిసిన కొంతమంది స్నేహితులు సరదాగా గడపటానికి ఒక అడవి ప్రాంతానికి వెళ్లి అక్కడ ఎదురైన విపత్కర పరిస్థితుల నుంచి తమ ప్రాణాలను కాపాడుకోవటానికి చేసిన సాహసమే ఈచిత్ర కథ అని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే ఈసినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పాడ్డాయి.



# 'బూట్‌కట్ బాలరాజు' నుంచి సాంగ్



'బిగ్‌బాస్' ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో ఎండీ పాషా నిర్మిస్తున్న చిత్రం 'బూట్‌కట్ బాలరాజు'.. మేఘలేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రాన్ని ఎండీ పాషా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజా గా ఈచిత్ర ంనుంచి 'తాగుదాం.. తాగి ఊగు దాం' అనే పాటను సంచ లన దర్శకుడు రామ్ గోపాల్‌వర్మ విడుదల చేశారు.. ధమాకా కంపో జర్ భీమ్స్ సిసిరోలియో ఈపాటను తనదైన స్టయిల్‌లో మాస్ నెంబర్ గా కంపోజ్‌చేశారు. రాహు ల్ సిప్లిగంజ్, సాయి మాధవ్ మాస్ ఎనర్జీతో పాడిన ఈపాటకు అఫ్రోజ్ ఆలీ క్యాచీ లిరిక్స్ అందిం చారు. ఈపాటలో సోహెల్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకుంటున్నాయి. డిఒపి శ్యామ్‌కెనాయుడు కెమెరా మెన్‌గా పనిచేస్తున్నారు.

# 'మాయాపేటిక' నుంచి లిరికల్ సాంగ్



సాయొనారా. ఇన్నాళ్ల కలలకు సాయొనారా.. అంటూ పాయల్ రాజ్‌పుత్ తన ఫ్రెండ్స్‌తో చిల్ అవుతోంది.. అసలామె అలా ఎందుకు చేసిం దో తెలియాలంటే మాయా పేటిక సినిమా చూడా ల్సిందే అంటున్నారు మేకర్స్.. విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, సిమ్రత్ కౌర్, రజత్ రాఘవ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం మాయా పేటిక. రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ట్ ఆర్డినరీ ఎంటర్ టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్ చంద్రారెడ్డి, తారకనాద్ బొమ్మిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈచిత్రాన్ని జూన్ 30న విడుదల చేస్తున్నారు.. సినిమా ప్రమోషన్స్ వేగంగా జరుగుతు న్నాయి.. తాజాగా సాయొనారా..అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. నిర్మాతలు మాట్లా డుతూ, జూన్ 30న మాయా పేటిక విడుదల కానుందని తెలిపారు. ఇదొక డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీ అన్నారు. ఓ సెల్ ఫోన్ ఆధారంగా చేసిన మూవీ అన్నారు. అదేంటో తెలుసు కోవాలంటే మాయాపేటిక మూవీ చూడాల్సిందే అన్నారు.

# పోస్ట్‌ప్రొడక్షన్‌లో 'ఎవోల్'



సూర్య శ్రీనివాస్, శివ బొద్దురాజు, జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ జంటగా నటిస్తున్న చిత్రం ఎవోల్.. రామ్‌యోగి వెలగపూడి దర్శక,నిర్మాతగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. తేడా బ్యాచ్ సినిమా సమర్పణలో నక్షత్ర ఫిల్మ్ ల్యాబ్స్ పతాకంపై రూపొం దుతున్న ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉంది.. దర్శక,నిర్మాత రామ్‌యోగి మాట్లాడారు.. ఇద్దరు స్నేహితుల మధ్య అండర్‌స్టాండింగ్ , నేపథ్యంలో సాగే కథ అన్నారు. డిఫరెంట్ జానర్ అంశాలు వాణిజ్య విలువలతో క్రైమ్‌థ్రిల్లర్‌గా రూపొందుతోందని తెలిపారు. ఆద్యంతం ఉత్కంఠగా సాగుతుందన్నారు. త్వరలో సెన్సార్‌కు వెళ్లనుందని తెలిపారు.

# 'మంగళవారం' షూటింగ్ కంప్లీట్



అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'మంగళవారం'. ఆర్‌ఎక్స్ 100 వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత అజయ్ భూపతి దర్శకత్వంలో వస్తున్న చిత్రమిది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రూపొందుతోంది. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డి గునుపాటి , సురేష్ వర్మ.ఎం నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది.. నిర్మాత మాట్లా డుతూ, కంటెంట్, క్వాలిటీ పరంగా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్న చిత్రమనానరు. జూన్ 12తో షూటింగ్ కంప్లీట్ చేశా మన్నారు. సినిమా పూర్తి చేయటానికి మొత్తం 99 రోజులు పట్టిందన్నారు. అందులో కేవలం 48 రోజులు పగటి పూట షూట్ చేశామని తెలిపారు. 51 రోజులు రాత్రి వేళల్లో చిత్రీకరిం చినట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఇండియన్‌స్క్రీన్‌పై రానటువంటి కంటెంట్‌తో అజయ్ భూపతి అద్భుతమైన సినిమా అందిస్తున్నారని తెలిపారు. టీజర్, ట్రైలర్, విడుదల తేదీ వివరాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అజయ్‌భూపతి తదితరులు మాట్లాడారు.

# హాలీవుడ్ స్టార్ హీరో కన్నుమూత

హాలీవుడ్ ప్రముఖస్టార్ హీరో ట్రీట్ విలియమ్స్(71) రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. ఆయన రోడ్డుప్రమాదంలో మృతిచెందినట్టు ది హాలీవుడ్ రిపోర్టర్ పేర్కొంది.. విలియమ్స్ కొలరాడో లో బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పి ఓ కార్డును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడగా, హుటిహుటిన ఆసుపత్రికి తరలించారు. వైద్యం అందిస్తుండగానే ఆయన కన్నుమూశారని పేర్కొన్నారు. 120 సినిమాల్లో పైగా ఆయన టించారు. 1975లో డెడ్లీ హీరోతో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 1979లో విడుదలైన 1941 మూవీ ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈచిత్రానికి స్టీవెన్ స్పీల్బర్గ్ దర్శకత్వం వహించారు.. అప్పటి



నుంచి వెనక్కితిరిగి చూసుకోలేదు.. 120 సినిమాలు వెబ్‌సిరీస్‌లు, టివి షోల్లో ట్రీట్ విలియమ్స్ నటించారు. ప్రస్తుతం ఓ వెబ్‌సిరీస్ చేస్తుండగా, హఠా త్తుగా రోడ్డుప్రమాదంలో కన్నుమూశారు.. కాగా 'హెయిర్ ' సినిమాతో విలియ్స్ 'గోల్డెన్ గ్లోబ్' అవార్డును అందుకున్నారు.. చివరిగా ఆయన 2021లో '12 మైటీ అర్ఫన్స్'లో నటించారు. ఇది ఆ ఏడాది సూపర్‌హిట్‌గా నిలిచింది. విలియమ్స్ మృతి విషయాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



ఇచ్ఛాపురం, జూన్ 13, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 3వ వార్డు అమీన్‌సాహెబ్‌పేటలో సీసీరోడ్డు నిర్మాణపనులకు ఎమ్మెల్యేబెందాళం అశోక్ భూమిపూజ చేశారు. 5లక్షల రూపాయల ఎంపీ నిధులతో చేపట్టనున్న పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు ఆశి లీలారాణి, కాళ్ల దిలీప్‌యాదవ్,పత్రి తవిటయ్య, కొండ శంకర్‌రెడ్డి, సాలిన ఢిల్లీ, రెయ్యి జానకిరావు, నందికి జాని,కొర్రాయి ధర్మరాజు, గాలి పాపారావు, బచ్చు శంకర్, పాల్గొన్నారు.

## తాగునీటి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి



ఇచ్ఛాపురం, జూన్ 13, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో 58కోట్ల రూపాయలతో చేపడుతున్న ఎఐబి తాగునీటి ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలని పబ్లిక్ హెల్త్ ఎస్‌సి కె.రాజారావు చెప్పారు. ఆయన ఊటబావుల పనులను పరిశీలించారు. రోడ్డు మొత్తానికి 30 అడుగుల లోతులో 3 ఊటబావుల నిర్మాణం పనులు చేపడుతున్నట్లు చెప్పారు. 15 రోజుల్లో పనులు పూర్తిచేయాలని చెప్పారు. రత్తకన్న, బెల్లుపడ, పురుషోత్తపురంలో రిజర్వాయర్ నిర్మించి రెండు కిలోమీటర్ల వరకు పైపులైన్ వేయాలని చెప్పారు. ఉప్పునీటిని పరీక్ష చేయాలని చెప్పారు. ఈ పర్యటనలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్, ఈఈ సుగుణాకరరావు, క్వాలిటీ కంట్రోల్ ఈఈ కామేశ్వరరావు, డీఈ సుధాకర్, ఏఈలు పృధ్వీ, కామేష్,కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ



ఇచ్ఛాపురం, జూన్ 13, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ నర్తు రామారావు మృతుల కుటుంబాలను పరామర్శించారు. రత్తకన్న 18వ వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్ తండ్రి చిడిపోతు జోగయ్య ఇటీవల మృతి చెందారు. ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 23వ వార్డు మాజీ కౌన్సిలర్ బాసి పార్వతీశం నానమ్మ బాసి దాలమ్మ మృతి చెందారు. ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్కలోకేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి ఆర్థిక వితరణ



ఇచ్ఛాపురం, జూన్ 13, ప్రభాతవార్త

ఒడిశా నౌగాంకు చెందిన రవీంద్రపాడి రోడ్డు ప్రమాదానికి గురై తన కాలికి తీవ్ర గాయమైంది. విషయం తెలుసుకున్న బెల్లుపడ యూత్ వెల్ఫేర్‌అసోసియేషన్ సభ్యులు 7వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు.

## స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్‌లు తప్పనిసరి

ఇచ్ఛాపురం, జూన్ 13, ప్రభాతవార్త

ప్రైవేట్ స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని ఎంవిఐ టి.దుర్గాప్రసాద్‌రెడ్డి చెప్పారు. 5 మండలాల పరిధిలో 25 ప్రైవేట్ స్కూల్ బస్సులు ఉన్నాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుభవం ఉన్న డ్రైవర్లను మాత్రమే వినియోగించాలని, ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్‌నెస్ తప్పనిసరి చెప్పారు. నిబంధనలు పాటించని యెడల సీజ్ చేస్తామని తెలిపారు.

## డిగ్రీ కళాశాల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ఇచ్ఛాపురం, జూన్ 13, ప్రభాతవార్త

రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ, బికాం, బిఎస్సీడిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ రాబిన్‌కుమార్‌పాడి చెప్పారు. ఈ నెల 19 నుంచి 24 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## లబ్బరైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ



కొత్తూరు, జూన్ 13, ప్రభాతవార్త

కొత్తూరు మండలం లబ్బ రైతు భరోసా కేంద్రం వద్ద గ్రామ వ్యవసాయ సహాయకులు సుధాకర్ మరియు లబ్బ సర్పంచ్ సవర లోధి ఆధ్వర్యంలో ఆదివాసి రైతులకు 90శాతం సబ్సిడీ ద్వారా విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ మాట్లాడుతూ రైతులు విత్తనాలు వేసుకునే ముందు తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. వరి విత్తనాలు వేసుకునే ముందు భీజామృతంతో విత్తనశుద్ధి లేదా సుడోమోనాస్ ద్వారా విత్తనాలకు బాగా పట్టించిన తర్వాత విత్తనాలు వేసుకోవాలని రైతులకు ఆయన సూచనలు అందించారు. విత్తనశుద్ధి చేయడం వలన వచ్చే లాభాలను రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా వీడమీలు బారిన పడకుండా ఉండేందుకు మరియు దిగుబడి పొందుటకు ఈ విత్తనశుద్ధి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే విత్తనాల మొలక శాతం పెంచేందుకు ఎంతో ఉపయోగపడుతుందని రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుధాకర్, సర్పంచ్ సవర లోధి, మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, రైతులు ఎస్.మొఖలింగం, రాములు, ఆఫీసు సీతారాం, జమ్మయ్య,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకి పేదరికం అడ్డంకాదు

బూర్జ, జూన్ 13, ప్రభాతవార్త

ప్రస్తుత రోజుల్లో చదువుకి పేదరికం అడ్డు లేదని ఏపీపీఓ సర్పంచ్ కొరికాన వెంకట శివసాయి సీతారామరాజు అన్నారు. మంగళవారం కెకె రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించిన జగనన్న విద్యాకానుక కిట్లును విద్యార్థులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వపు రోజుల్లో చదువుకోవడానికి నిరుపేద ప్రజలు తీవ్ర ఇబ్బందులను గురయ్యేవారని కనీసం ఒక పలక కూడా కొనలేని పరిస్థితి నెలకొనేదని ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫాంలు, షూలు, బెల్టు, మధ్యాహ్న భోజనం వంటి అనేక పథకాలను అందించడంతో నిరుపేదలు కూడా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా చదువుకోవడానికి అవకాశం కలిగించిందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని ఇష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలతి, రామోజీ, గోపి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇసుక క్వారీని మూసివేసిన తహశీల్దార్ చక్రవర్తి



కొత్తూరు, జూన్ 13, ప్రభాతవార్త

కొత్తూరు మండలం వంశధార నదిలో గత కొంత కాలంగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా త్రవ్వకాలు జరుపుతున్న విషయాన్ని తెలుసుకున్న నూతన తహశీల్దార్ ఎం.చక్రవర్తి ఇసుక క్వారీని మూసివేశారు. ఇటీవల పత్రికల్లో అక్రమ త్రవ్వకాలపై పలుమార్లు వార్తలు రావడంతో మంగళవారం క్వారీ ప్రదేశాన్ని ఆయన సందర్శించి తనిఖీ చేశారు. త్రవ్వకాలకు సంబంధించి ఎటువంటి పత్రాలు లేవని, ఒక చిన్న పేపర్‌కూడా వారి వద్ద లేదని తహశీల్దార్ అన్నారు. అనుమతులు లేకుండా నదీ గర్భంలో లోడ్ చేసిన లారీలను ఇసుక ఖాళీ చేసి ఇసుక ఖాళీ చేయడానికి అంగీకరించకపోవడంతో లారీలు సీజ్ చేస్తామని హెచ్చరించడంతో ఖాళీ లారీలు త్రిప్పి పంపించి వేశామని ఆయన విలేకర్లతో అన్నారు. లోడ్ చేసిన లారీలు వెంటనే అన్‌లోడ్ చేయించినట్లు తెలిపారు. ఈ విషయమై భూగర్భ గనుల శాఖ జిల్లా అధికారికి తెలియజేసినా ఎటువంటి సమాధానం చెప్పలేదని ఆయన అన్నారు. సీజ్ చేసిన సమాచారం జిల్లా కలెక్టర్‌కు, సబ్‌కలెక్టర్‌కు తెలియజేశామని తహశీల్దార్ వెల్లడించారు.

## జగనన్న విద్యాకానుక పంపిణీ



మందస, జూన్ 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే జగనన్న విద్యాకానుక నాలుగో విడత కార్యక్రమం మందస మండలం సిరిపురం ఉన్నత పాఠశాలలో నందు ఘనంగా నిర్వహించారు. విద్యావ్యవస్థలో గల లోపాలను సవరిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా ముఖ్యమంత్రి చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. ప్రభుత్వ బడులను పటిష్ఠం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఎల్లప్పుడు ప్రజలందరూ గుర్తించుకుంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగిరి తారకేశ్వరరావు హితవు పలికారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష సూర్యారావు, దళ్లి జానకిరావు ఉత్తీర్ణులను హాజరయ్యారు,ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శివప్రసాద్ మహంతితో పాటు ఉపాధ్యాయులు సోమనాథ్, సింహాచలపతి, ఢిల్లీరావు, నారాయణరావు, బాబూరావు, తనూజ, చౌదరి, మోహనరావు, రమణారావు, దువ్వ వైకుంఠరావు, హరితారాణి, శశి, ఈశ్వరరావు, జగన్నాథం, మురళీమోహన్, వేణుగోపాల్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఇండెల్ మనీ కార్యకలాపాల విస్తరణ మూడో పబ్లిక్ ఇష్యూ ప్రారంభం

సరుబుజ్జిలి, జూన్ 13, ప్రభాతవార్త

ఇండెల్ కార్పొరేషన్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ ఇండెల్ మనీ తన జాతీయ విస్తరణ ప్రణాళికలో భాగంగా పశ్చిమ, మధ్య భారతదేశంలో తన ఉనికిని బలోపేతం చేయనుందని ఇండెల్ మనీ ఈడీ సీఈఓ ఉమేష్ మోహనన్ తెలిపారు. ఇండెల్ మనీ ప్రస్తుతం మహారాష్ట్ర, ఒడిశా, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి, కేరళ తదితర ఎనిమిది రాష్ట్రాల్లో 250 పైగా శాఖల ద్వారా తన కార్యకలాపాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

## పలాస సంబరాల్లో ఘర్షణ... నలుగురికి గాయాలు

పలాస, జూన్ 13, ప్రభాతవార్త

పలాస కాపువీధిలో అమ్మవారి సంబరాల వేడుకల్లో ఇరువర్గాల మధ్య ఘర్షణ వెలగింది. ద్విచక్ర వాహనాలు తగులుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. కత్తులతో దాడి చేయడంతో నలుగురికి గాయాలయ్యాయి. కత్తిపోటుతో పేగు బయటకు వచ్చి దుబ్బ కిషోర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో దేవేంద్ర రావు, మణి, పాణి, ప్రవీణ్‌కుమార్‌లు చికిత్స పొందుతున్నారు. కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నౌపడలో వైభవంగా శ్రీలక్ష్మీగణపతి వార్షికోత్సవం



సంతబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామం టెక్కలి వీధుల్లో వెలసిన శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో 5వ వార్షికోత్సవం మంగళవారం వైభంగా జరిగింది. ఈ సందర్భంగా వేకువజాము నుంచే లక్ష్మి గణపతికి పంచామృత, ఫలోదక, నారికేళ, మహాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రధాన అర్చకులు, శ్రీలక్ష్మీ గణపతి పీఠాధిపతి, విధాత నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో సహస్ర పుష్పార్చన, మండల పూజలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ బూరాడ విశ్వశ్వ గురునాథ శర్మ ఆధ్వర్యంలో చెన్నూరు దుర్గారావు బాబ్జీ లక్ష్మీ దంపతులు పూజా కార్యక్రమాలు, గణపతి, రుద్ర,మృత్యుంజయ మహా హోమాలు నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు విశేషంగా పాల్గొని,స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం లక్ష్మీ గణపతి, లలిత, రుద్ర సాముహిక పారాయణలు నిర్వహించారు.

## జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ



నందిగాం, జూన్ 13, ప్రభాతవార్త

నందిగాం మండలం శివరాంపురం పంచాయతీ కోటిపల్లి ఎంపీపీఎస్ స్కూల్‌లో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. హరిదాసుపురం జెడ్పీహెచ్ స్కూల్‌లో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేయడం జరిగింది.

## విద్యార్థులకు ఆణిముత్యాలు చెక్కుల అందజేత



నరసన్నపేట, జూన్ 13, ప్రభాతవార్త

నరసన్నపేట మండలం ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి చేతుల మీదుగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన ఆణిముత్యాలు పారితోషికాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదటి మూడు స్థానాలు సాధించిన బి.సుధాకర్, వై.హారిక, సిహెచ్.జ్యోత్స్నలకు నగదు పురస్కారాలతో పాటు అన్ని తరగతుల విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హర్షవర్ధన్ శర్మ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ నిర్ణయం ఒక చారిత్రాత్మకం

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, జూన్ 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకానికి ఆపన్నహస్తం అందించి, ప్రతి ఒక్కరి ముఖాల్లో చిరునవ్వులు చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అంతిమ ఉద్దేశమని శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత వైసీపీ సర్కార్‌కే దక్కిందన్నారు. రెండున్నర దశాబ్దాలు కాలం పైబడి, రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో సుదీర్ఘ కాలంపాటు సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను, వారి సేవలను క్రమబద్ధీకరించడం ద్వారా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల క్రమబద్ధీకరణ ఒక చారిత్రాత్మక ఘట్టంగా సభాపతి అభివర్ణించారు. గత ప్రభుత్వాలు ఎన్నికల ముందు తమ సర్వీసులను క్రమబద్ధీకరిస్తామంటూ మేనిఫెస్టోలో పెట్టేవన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కేయన్నారు. శాస్త్రీయబద్ధంగా సేవల క్రమబద్ధీకరణ అధ్యయనం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని, ఐఏఎస్ అధికారుల కమిటీని నియమించారన్నారు. వీరు ఇచ్చిన ఇచ్చిన నివేదిక ఆధారంగా తమ సర్వీసుల క్రమబద్ధీకరణకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు స్నేహహస్తం అందించే సర్కార్ ఏదైనా ఉంది అంటే అది వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. సభాపతిని కలిసిన వారిలో జెకె.రవిబాబు, కూన బాలకృష్ణ, ఎల్ఎన్‌స్వామి, దుగ్గివలస రాంప్రసాద్, దుర్గారావు,కరణం నర్సింగరావు, పక్కి ముద్దుబాబు, మొదలవలస వెంకటరమణ, సాధు చంద్రరావు, దవల నారాయణరావు, అలుగోలు సురేష్, ఎం.వి.రమణమూర్తి, కూన అమ్మినాయుడు, ముకుందరావు, డి.సాయి ప్రసాద్, పూజారి మన్మధరావు, సీర గోవిందరావు, కె.వి. రమణమూర్తి, బి.మురళి, ఎ.సత్యన్నారాయణ తదితరులు ఉన్నారు.

## బెహరా మనోవికాస కేంద్రంలో అల్పాహారం వితరణ

ఆముదాలవలస, జూన్ 13, ప్రభాతవార్త

జిల్ ఫౌండేషన్ ప్రతినిధి సాయి తల్లి జాడ శ్రీదేవి జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక బెహరా మనోవికాస కేంద్రంలోని చిన్నారులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీపీఆర్ఓ బాలమాన్ సింగ్ పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి జాడ శ్రీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారులకు అల్పాహారాన్ని ఆయన చేతుల మీదుగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి జ్ఞాపకార్థం కుమారుడు సాయి, కుటుంబ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రసంశనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో శ్రీదేవి కుటుంబ సభ్యులు జాడ చంద్రశేఖర్, మనీషా, అవినాష్, జిల్ పౌండేషన్ ప్రతినిధి సత్యసాయి, పొడుగు చరణ్, రౌతు సుప్రజ, శివప్రసాద్ ఉమాశంకర్ తదితరులు ఉన్నారు.

## రుగడలో బోర్ వేయించిన ఎంపీపీ మేనక



హిరమండలం, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలోని ఎగువ రుగడ గ్రామంలో మంగళవారం ఎంపీపీ తూలుగు మేనక, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతిరావు మాస్టర్‌లు బోర్‌ను వేయించినట్లు విలేకర్లకు తెలియజేశారు. ఎంపీపీ ప్రతినిధి, ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతిరావు మాస్టార్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు ద్వారా తెలుసుకుని వెను వెంటనే మండల పరిషత్ నిధులతో బోర్ వేయించడం జరిగిందని ఈసందర్భంగా తెలియజేశారు. ఏ కష్టం వచ్చినా నాకు మీరు తెలియజేయండని, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎంపీపీ అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంట ఎంపీటీసీ తట్ల శంకరరావు, కొమనాపల్లి సర్పంచ్ పల్లి గోవిందరావు, చెంచుల రామకృష్ణ, గొల్లంగి మోహనరావు, సందక నాగరాజు, పంచాయతీ సెక్రటరీ హరిశంకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎగువ రుగడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేస్తూ...

హిరమండలం, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలోని అవలింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమం స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని అవలింగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా 2023-24 విద్యాసంవత్సరానికి గాను పాతపట్నం నియోజకవర్గ పరిధిలో 390 పాఠశాలలకు సంబంధించి 23,536 విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లును అందజేస్తున్నామని తెలిపారు. అవలింగి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు 30కిట్లు, జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు 220 కిట్లును అందజేయడం జరిగిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## నూతన తహశీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం



మెళియాపుట్టి, జూన్ 13, ప్రభాతవార్త

నూతన తహశీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి, కలెక్టర్ శ్రీకేష్ లఠ్కార్ పాల్గొని ప్రసంగించారు. నూతన తహశీల్దార్ కార్యాలయం ప్రజలకు చేరువై ఇక్కడ పని చేసే అధికారులు మంచి పేరు సంపాదించుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ అన్నారు. రానున్న కాలంలో మరిన్ని నూతన తహశీల్దార్ కార్యాలయాలు ప్రారంభించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తుందని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి తెలిపారు. అధికారులు మరింత బాధ్యతాయుతంగా పని చేయడానికి నూతన తహశీల్దార్ కార్యాలయం ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవీన్, సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యులు గూడ ఎండయ్య, ఎంపీడీఓ చంద్రకుమారి, ఎంఈఓ దేవేంద్రరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పల్లి యోగి,పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అలికాన మాధవరావు, రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ ప్రతినిధి సుభాష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## వారాహి చిత్ర విజయవంతం చేయాలి

మెళియాపుట్టి, జూన్ 13, ప్రభాతవార్త

బుధవారం నుంచి ప్రారంభమయ్యే వారాహి యాత్ర విజయవంతం జరగాలని పాతపట్నం నియోజకవర్గంలోని మెళియాపుట్టి మండలంలో జలకలింగుపురం గ్రామంలో అభయాంజనేయస్వామి వారి ఆలయం ముందు జనసేన నాయకులు దుక్క బాలరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం పలు విధాలుగా వారాహి యాత్రని అడ్డుకునేందుకు ఈ ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి చట్టాలను వెలుగులోకి తీసుకు వచ్చి సెక్షన్ 30 అమలులో ఉందని కొత్తగా ఆంక్షలు విధిస్తున్నారు. నిన్న జనసేన పార్టీ కార్యాలయం మంగళగిరిలో పవన్‌కళ్యాణ్ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని లోకకళ్యాణం కోసం గణపతి హోమం విజయవంతంగా పూర్తి చేశారు. రేపటి నుంచి అన్నవరంలోని శ్రీసత్యదేవుని వద్ద ప్రత్యేకపూజలు ప్రారంభమై ఉభయగోదావరి జిల్లాలో అన్ని నియోజకవర్గాలు కూడా విజయవంతంగా పూర్తి చేయాలని శ్రీఆంజనేయస్వామిని ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కురమాన పాపారావు, యువజనసంఘం నాయకులు మజ్జి సతీష్‌కుమార్, రానా జనార్ధనరావు, నడిమింటి ప్రకాశరావు, నడిమింటి పార్వతి, పోలాకి దిలీప్‌కుమార్, మజ్జి మనోజ్‌కుమార్, సవర రాజు, కొల్లి తులసి వరప్రసాద్, నాగభూషణరావు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## గుండు కొట్టి ఇంటికి సాగనంపుతాం

కోటబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త

వచ్చే శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి నాయీబ్రాహ్మణులంతా గుండు కొట్టి ఇంటికి సాగనంపుతామని నాయీబ్రాహ్మణ టీడీపీ రాష్ట్ర సాధికారిక కన్వీనర్ వైద్యం శాంతారావు అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన నాయీబ్రాహ్మణుల సాధికారిక సమితి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినప్పటికి నాయిబ్రాహ్మణులకు చేసింది ఏమీ లేదని ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని కనీసం నాయీబ్రాహ్మణులకు ఓ ఎమ్మెల్సీ పదవీ ఇస్తామని చెప్పి ఇచ్చిన హామీని తుంగలో తొక్కారన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నాయీ బ్రాహ్మణులకు 130 కోట్ల సబ్సిడీ రుణాలు ఇచ్చిందని 90శాతం ఉచితంతో ఆదరణ పథకంతో కులవృత్తులకు ప్రోత్సహించిందన్నారు. ఈ ప్రభుత్వంలో కంటితుడుపుగా బార్బర్ షాపుల వారికి 10వేల రూపాయలు ఇస్తున్నట్లు గొప్పలు చెబుతూ రాష్ట్రంలో రెండు లక్షల బార్బర్ షాపులు ఉండగా కేవలం 25వేల మందికి అందజేస్తున్నారన్నారు. వేలాది మంది నాయిబ్రాహ్మణ కులానికి చెందిన విద్యార్థులకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలో ఏడు ప్రధాన ఆలయాల్లో సంగీత కళాశాలను అప్పటి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంజూరు చేసి వాటికి ఇప్పటికీ అమలు చేయలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. శ్రీకాకుళం జిల్లాలో తమ కులానికి చెందిన డాక్టర్ అరవింద్ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో కలిసి తిరుగుతూ కులానికి ఏదో వెలగబెట్టనున్నట్లు గొప్పలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ గుంటిపల్లి నాగేశ్వరరావు, మన్యంజిల్లా కన్వీనర్ కుప్పిలి వెంకటరావు, రాష్ట్రసభ్యులు మల్లేశ్వరరావు, టెక్కలి నియోజకవర్గం కన్వీనర్ పట్నాన భాస్కరరావు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిధులు వృధా

కోటబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు ఇచ్చిన మామిడి, మునగ మొక్కలు ఒకటైనా బ్రతికాయా అని ఏపీఓ అరుణ్‌కుమార్‌కు చిన్నసాన ఎంపీటీసీ నంబాళ్ల రాజశేఖర్ నిలదీశారు. ప్రభుత్వ నిధులు వృధా తప్పా రైతులకు ఎలాంటి లాభం చేకూరలేదన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రోణంకి ఉమ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మేఘవరం ప్రధాన కాలువ నుంచి హరిశ్చంద్రపురం పంచాయతీ పంట పొలాలకు నీరుఅందించే ఆరు పిల్ల కాలువల పనులు చేపట్టాలని గత కొన్ని సంవత్సరాలుగా చేసిన చెరువు పనులు చేస్తున్నారే తప్పా కనీసం ఏ చెరువు లోతు చేయడం లేదని ఎంపీటీసీ ప్రతినిధి బగాది దివాకర్ ఏపీఓకు ప్రశ్నించారు. కొత్తపేట పంచాయతీలో అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం,పారిశుధ్యం, తాగునీటి ట్యాంక్ మరమ్మతులకు గురైందని పైపులైన్ కూడా పాడైపోయాయని ఆ గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చారని మండల ఉపాధ్యక్షురాలు దుక్క రోజారాణి అధికారులకు నిలదీశారు. సంబంధిత అధికారులు సమస్యలన్నీ పరిష్కరించాలని ఆమె కోరారు. ప్రజాప్రతినిధులైన సర్పంచ్, ఎంపీటీసీలకు కలుపుకుని అంగన్వాడీకేంద్రాలు తనిఖీలు నిర్వహించాలని వచ్చే మండల సమావేశంలో తనిఖీలు చేసిన కేంద్రాల స్థితిగతులను సమావేశంలో తెలపాలని ఐసిడిఎస్ పీఓకు జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు కోరారు. విశ్వనాధపురంలో 2019లో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం ఇంతవరకు అందుబాటులోకి రాలేదని,పాఠశాలలో ఒక మూల పిల్లలు కూర్చోవల్సి వస్తుందని సర్పంచ్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, తహశీల్దార్, జి.ఈశ్వరమ్మ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్.రాజేశ్వరమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కావ్యశ్రీ, క్లస్టర్ జెఇ హరిప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## విద్యాభివృద్ధికే కృషి

కోటబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి పెద్దఎత్తున కృషి జరుగుతుందని మండలంలోని కురుడు ఎంపీటీసీ చుక్క లోకనాథం అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నతపాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆలస్యం జరగకుండా విద్యార్థులకు కిట్లును అందజేయడం సంతోషకరమన్నారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కృషితో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## లింగాలవలసలో వైఎస్సార్ బీమా

జలుమూరు, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలోని లింగాలవలస గ్రామంలో వైఎస్సార్ పశుబీమా పథకం గురించి అవగాహన కార్యక్రమం డాక్టర్ వి.జయరాజ్ మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జలుమూరు పశువైద్యాధికారి దీప్తికుమారి ఆధ్వర్యంలో జరిపారు. జెడి డాక్టర్ వి.జయరాజ్ మాట్లాడుతూ ఈ పథకం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, సన్నకారు రైతులు పశుపోషణపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంగ్రా పాడి పశువులు, గొర్రెలు, మేకలు పెంపకం ద్వారా జీవనోపాధి రైతులు పొందుతున్నారని తెలిపారు. అటువంటి పశువులు, గొర్రెలు, మేకలు ప్రమాదవశాత్తు మరణిస్తే పశుపోషకులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ పశుబీమా పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. 2022 డిసెంబర్ 12లోపల చనిపోయిన పశువులు యొక్క రైతుల ఖాతాకు డబ్బులు జమ చేయబడునని తెలిపారు. వైఎస్సార్ పశునష్టపరిహార పథకం ద్వారా సంకరజాతి ఆవు చనిపోతే 30వేలు, నాటు ఆవు రూ.15వేలు ఈవిధంగా 10 కోట్ల 65లక్షల నిధులను అందించడం జరిగిందన్నారు. అయితే జిల్లాకు జూన్ 2023 లోగా రైతుల కాతాలకు నేరుగా జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడి లోకనాథం, వైద్యాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సంస్కరణలు వినియోగించుకోవాలి : రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం, జూన్ 13, ప్రభాతవార్త

రూ.70లక్షల అంచనా వ్యయంతో సమావేశ మందిరం నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు శంకుస్థాపన చేయగా మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ పాల్గొన్నారు. స్థానిక దండివీధిలో జిల్లా సహకార బ్యాంకు రెండో ఫ్లోర్‌ను రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కరణలు వినియోగించుకోవాలని కోరారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికీ బ్యాంక్ అకౌంట్లు ఉన్నాయని, బ్యాంకింగ్ రంగాన్ని మారుమూల ప్రాంతాలకు సైతం విస్తరింపజేస్తూ ప్రభుత్వమే రుణ సదుపాయం కల్పిస్తుందని చెప్పారు. సహకార రంగంలో నడుస్తున్న ఈ బ్యాంకును ప్రయోజనకరంగా దిద్ది, ఇక్కడ పెట్టుబడి పెట్టే సభ్యులు నష్టపోకుండా చూడాలన్నారు. అదే విధంగా సంస్థ నష్టపోకుండా చూడడం కూడా మీ బాధ్యత అని బ్యాంకర్‌ను ఉద్దేశించి అన్నారు. 1994లో తన హయాంలో ప్రతి మండలంలో బ్యాంక్ పెట్టామని, అది కోట్ల విజయభాస్కర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయం అని గుర్తు చేశారు. సంస్కరణల కారణంగానే బ్యాంకింగ్ రంగం మరింత నిలదొక్కుకుంటుందని, ఈ బ్యాంకు సేవలను సామాన్యులకు మరింత చేరువ చేయాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు.

## ప్రతీ గడపకి త్రాగునీరు : స్పీకర్ తమ్మినేని

బూర్జ, జూన్ 13, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రతి గడపకు త్రాగునీరు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బూర్జ మండలం వావం పంచాయతీ పరిధిలోని వువ్వపేట గ్రామంలో సుమారు 45 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి మంగళవారం స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన సుధీర్ఘ పాదయాత్రలో మహిళలు పడుతున్న కష్టాలను చూసి గ్రామాల్లో నీటి కొరత లేకుండా ప్రతి గడపకు త్రాగునీరు అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు, టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు, మండల వైఎస్సార్ పార్టీ కార్యదర్శి ఐ.వెంకటరావు, స్థానిక సర్పంచ్‌లు గొలివి మంజుల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జింగ్ ఆసియాకప్‌లో భారత్ మహిళాజట్టు టాప్

## 34 పరుగులకే హాంకాంగ్ జట్టును ఓడించిన ఉమన్ ఇండియా



**మాంగ్‌కాక్(హాంకాంగ్):** మహిళల టి20 ఎమర్జింగ్ ఆసియాకప్‌లో ఇండియా ఏజట్టు అద్భుతప్రదర్శన చూపించింది. మాంగ్‌కాక్ వేదికగా హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ప్రత్యర్థిని 34 పరుగులకే ఆలౌట్‌చేసారు భారత అమ్మాయిలు. 88 బంతులు మిగిలి ఉండగానే విజయం అందుకున్నారు. ఈ విజయంతో భారత్ ఎ ఖాతాలో రెండు పాయింట్లుచేరాయి. మిషన్‌రోడ్‌గ్రౌండ్ వేదికగా జరిగిన ఈమ్యాచ్‌లో హాంకాంగ్‌పై టాస్ గెలిచిన ఇండియా ఎకెప్టెన్ శ్వేతా షెరావత్ బౌలింగ్ ఎంచుకుంది. భారత బౌలర్లు సత్తా చాటడంతో హాంకాంగ్‌ను 14 ఓవర్లలో 34 పరుగులకే ఆలౌట్ అయింది. బౌలర్ శ్రేయాంక పాటిల్‌మూడు ఓవర్లలో రెండుపరుగులుమాత్రమే ఇచ్చి ఐదు వికెట్లుతీసింది. మన్నత్ కశ్యప్, పార్శ్వి చోప్రా, తలో రెండు వికెట్లు తీయగా టిటాస్ సంధూ ఒక వికెట్‌తీసింది. స్వల్పలక్ష్యఛేదనలో ఇండియా ఏజట్టు కెప్టెన్ స్వేతా షెరావత్ వికెట్ నష్టపోయింది. రెండో ఓవర్లో శ్వేత ఔట్‌కాగా ఆమెస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన తెలుగమ్మాయి గొంగడి త్రిష మరో ఓపెనర్ యూఛెత్రీతో కలిసి జట్టుకు విజయం సాధించిపెట్టింది. వుమన్స్ టి20 ఎమర్జింగ్ ఆసియాకప్ నిర్వహిస్తుండటం ఇదే తొలిసారి. ఎనిమిది జట్లు ఈటోర్నీలో పాల్గొంటుండగా రెండుగ్రూపులుగా విడదీశారు. అసోసియేట్ దేశాలయిన హాంకాంగ్, యుఎఇ, మలేసియా, నేపాల్‌జట్లతో తలపడేందుకు వన్డే హోదా ఉన్న భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లు తమ ఏజట్లను ఈటోర్నీకి పంపించాయి. భారత్ ఏజట్టుతోపాటు పాకిసాథన్, నేపాల్, హాంకాంగ్‌జట్లు ఏగ్రూపులో ఉన్నాయి. శ్వేతా షెరావత్ అండర్ 19 మహిళ టి20 ప్రపంచకప్‌లో వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించిందిజ. మంచి ప్లేయర్ అయిన శ్వేత డబ్ల్యుపిఎల్ 2023లో యూపివార్యిర్స్ తరపున ఆడింది. చకనీ అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోయింది. కర్ణాటకకు చెందిన శ్రేయాంక పాటిల్ డబ్ల్యుపిఎల్‌లో ఆర్సీబీ తరపున ఆడింది. డబ్ల్యుపిఎల్‌లో బ్యాటింగ్‌లోమెరుపులు మెరిపించిన 20 ఏళ్ల శ్రేయాంక గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లుతీసింది.



## ఫుట్‌బాల్‌గ్రౌండ్‌లో సునీల్‌ఛేత్రి స్పెషల్ కామెడీ!

**వనౌతు:** టీమిండియా ఫుట్‌బాల్‌జట్టుకెప్టెన్ సునీల్ ఛెత్రీ తండ్రి కాబోతున్నాడు. ఈ అంశాన్ని తానేస్వయంగా వనౌతులో మ్యాచ్ సందర్భంగా ఆతడు తన సైగలతో అద్భుత రీతిలో వెల్లడించాడు. వనౌతు జట్టుతో మ్యాచ్‌లో 81వ నిమిషంలో ఛెత్రీ గోల్‌చేయగా భారత్ 1:0తేడాతో గెలిచింది. దీనితో ఇంటర్‌కాంటినెంటల్ కప్ 2023లో భారత్ ఫైనల్‌చేరింది. 135వఅంతర్జాతీయ మ్యాచ్‌లో ఛెత్రీచేసిన గోల్ ఆతడికి స్పెషల్‌అని చెప్పాలి. గోల్‌చేయగానే సంబరాలుచేసుకున్న ఛెత్రీ బంతిని తన షర్ట్‌లోపల పెట్టుకుని స్టేడియంలో ఉనన తన భార్య సోనమ్‌వైపుచూసి చేతులు చాపాడు. దీనితో తనభార్య గర్భవతి అని చెప్పకనే చెప్పాడు. ఛెత్రీ చేష్టలకు ఆతనిభార్య చప్పట్లతో అభినందించింది. సరిగ్గా 18 ఏళ్లక్రితం ఇదేరోజు ఛెత్రీ పాకిస్థాన్‌తో తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. నాభార్య తనుప్రెగ్నెంట్ అని ఇలా చెప్పాలనుకుంది. తనకోసం మా బిడ్డకోసం తండ్రికాబోతున్నానని ప్రకటించడానికి ఆనందాన్ని అందరితోపంచుకోడానికి నాకు ఇదే మంచి వేదిక అనిపించింది అందుకే ఇలాచేసా అని చెత్రీ చిరునవ్వులు చిందించాడు.

## బీజింగ్ ఎయిర్‌పోర్టులో మెస్సీకి ఇన్‌సల్ట్!

**బీజింగ్:** అర్జెంటీనా ఫుట్‌బాల్‌స్టార్ లియోనల్ మెస్సీకి చైనాలో చేదు అనుభవం ఎదురయింది. పాస్‌పోర్టు పరంగాజరిగిన చిన్న పొరపాటుకారణంగా బీజింగ్ ఎయిర్‌పోర్టులో పోలీసులు మెస్సీని అడ్డుకోవడం ఆందోళన కలిగించింది. బీజింగ్ వేదికగా ఆస్ట్రేలియాతో అర్జెంటీనా అంతర్జాతీయ ఫ్రెండ్లీమ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కోసం జూన్ 10న మెస్సీ చైనాలోని బీజింగ్ ఎయిర్‌పోర్టులో దిగాడు. పాస్‌పోర్టు చెక్‌చేసిన పోలీసులు మెస్సీని అడ్డుకున్నారు. మెస్సీకి చైనా వీసాలేదని ఆప్లైకూడా చేయలేదని వివరించారు. తనదగ్గరునన స్పానిష్ అర్జెంటీనా పాస్‌పోర్టును అందచేసిన మెస్సీ తైవాన్‌లాగే చైనాలో కూడా తనకు ఫ్రీ ఎంట్రీఉంటుందని భావించినట్లుతెలిపాడు. కానీ చైనాలోకి రావాలంటే వీసా ఉండాల్సిందేనని వెంటనే దరఖాస్తుచేయాలని, తైవాన్‌రూల్‌వర్తించదని పోలీసులుతెలిపారు. అయితే అధికారులు చొరవతీసుకుని అప్పటికప్పుడు అత్యవసరవీసాకింద అందించి సమస్యను పరిష్కరించారు. పోలీసులకు మెస్సీ కృతజ్ఞతలు తెలిపి అక్కడినుంచి కదిలాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

## టీమిండియాకు నెలరోజులు హ్యాపీడేస్!



**న్యూఢిల్లీ:** తీరికలేని షెడ్యూలుతో బిజీబిజీగా గడిపిన టీమిండియా ఆటగాళ్లకు బిసిసిఐ నెలరోజులపాటు శెలవులు ఇచ్చింది. డబ్ల్యుటిసి ఫైనల్ ఓటమినుంచి తేరుకునేందుకు భారత్‌క్రికెట్‌కు సుదీర్ఘ విరామం ఇచ్చింది. మధ్యలో ఆఫ్ఘనిస్థాన్‌తో వన్డేసిరీస్ ఆడాల్సి ఉన్నా వాయిదా వేసింది. వెస్టిండీస్‌పర్యటనతోనే భారత ఆటగాళ్లు మళ్లీ మైదానంలోకి వస్తారు. ఈపర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూలును బిసిసిఐ ప్రకటించింది. జులై 12నుంచి ఆగస్టు 13వరకూ ఈపర్యటన ఉంది. ముందుగా రెండు టెస్ట్‌సిరీస్‌లు 12-16 తేదీల్లో డొమినిక్ వేదికగా తొలిటెస్ట్ జులై 20-24మధ్య ట్రినిడాడ్‌వేదికగా రెండోటెస్ట్ జరుగుతుంది. ఇక మూడు వన్డేలసిరీస్ జులై 27న ప్రారంభం అయి ఆగస్టు 13న ముగుస్తాయి. తొలివన్డే 27, రెండోవన్డే 29, మూడో వన్డే ఆగస్టు 1న జరుగుతుంది. ఐదు టి20ల సిరీస్ ఆగస్టు నాలుగు, ఆరు, ఎనిమిది, 12, పదమూడు తేదీల్లో నిర్వహిస్తారు. వన్డే, టెస్ట్‌సిరీస్ రోహిత్‌శర్మ కెప్టెన్సీలో ఆడుతుంటే టి20 సిరీస్‌ను హార్దిక్‌పాండ్యా కెప్టెన్సీలో యంగ్ టీమ్ ఆడుతుంది. ఇక నెలరోజుల విరామాన్ని భారత ఆటగాళ్లు ఆస్వాదించనున్నారు. తమ కుటుంబసభ్యులతోకలిసి వెకేషన్స్‌కు విదేశాలకు వెళుతున్నారు. కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు విరాట్‌కోహ్లీ ఇతర ఆటగాళ్లు కుటుంబంతో గడిపేందుకు సిద్ధం అవుతున్నారు.

## స్కూల్‌మేట్‌ను పెళ్లాడుతున్న తుషార్‌పాండే



**ముంబయి:** చెన్నై సూపర్‌కింగ్స్ బౌలర్ తుషార్‌దేశ్‌పాండే తన బాల్యస్నేహితురాలు సభా గడ్డమ్వార్‌ను పెళ్లాడుతున్నాడు. ముంబయిలో ఇటీవలే వారి నిశ్చితార్థం జరిగింది. నా స్కూల్‌క్రష్‌నుంచి ఫియాన్సీగా తనకు ప్రమోషన్‌వచ్చింది అని తనకు ఎంగేజ్‌మెంట్ అయిన అంశాన్ని పాండే సోషల్‌మీడియాలో వెల్లడించాడు. నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలను కూడా షేర్‌చేసాడు. ఇటీవలే ఇంటివాడయిన రుతురాజ్‌గైక్వాడ్ దీనిపై స్పందిస్తూ వెల్‌కమ్ టుది క్లబ్ అంటూ తన సహచరుడు తుషార్‌కు స్వాగతం పలికాడు. తుషార్ ముంబయిజట్టులోని సహచరులైన సూర్యకుమార్‌యాదవ్, సిమ్రాన్‌జిత్‌సింగ్ కాబోయే జంటలకు అభినందనలు తెలిపారు. ముంబయి తరపున ఐపిఎల్‌లో సిఎస్కేతరపున తుషార్‌తో కలిసి ఆడుతున్న శివమ్‌దూబె ఎంగేజ్‌మెంట్‌కు హాజరయ్యాడు. గతసీజన్‌లో సిస్కేతరపున రెండుమ్యాచ్‌లు మాత్రమే ఆడిన దేశ్‌పాండే 2023 ఐపిఎల్ సీజన్‌లో ఆకట్టుకునే ప్రదర్శనచేసాడు. ఈ సీజన్ ఆరంభంలో ఎక్కువ పరుగులు ఇచ్చుకున్నప్పటికీ తర్వాత తనను తాను మెరుగుపరుచుకున్నాడు. మొత్తం 21 వికెట్లు తీసాడు. ఈ ఈసీజన్‌లో చెన్నై తరపున ఎక్కువవికెట్లు తసీఇంది తుషార్‌దేశ్‌పాండేనేకావడం విశేషం. తుషార్, దీపక్‌చాహర్, మథీష పతిరణతోకూడిన చెన్నై సూపర్‌కింగ్స్ బౌలింగ్ విభాగం ధోనీసేన ఐదో టైటిల్‌సాధించడంలో కీలకపాత్రపోషించింది.

## చెన్నై ఫ్యాన్స్ కోసం గైక్వాడ్ కపుల్ ఇన్‌స్టాపోస్ట్!



**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ క్రికెటర్ యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ పదిరోజుల కిందటే వివాహ బంధంలోకి ప్రవేశించాడు. ఐపిఎల్ 2023సీజన్ విజేతగా నిలిచిన సిఎస్‌కే జట్టులో కీలకంగా వ్యవహరించిన రుతురాజ్ ఈనెల 3న తన ప్రేయసి ఉత్కర్ష పవార్‌ను పెళ్లిచేసకున్నాడు. ఈక్రమంలో సిఎస్కే అభిమానులకోసం రుతురాజ్ దంపతులు తీసుకున్న నిర్ణయంపై సోషల్‌మీడియాలోప్రశంసలు వచ్చాయి. ఉత్కర్షం నా జీవితంలోకి అడుగుపెట్టింది. మళ్లీ కొత్తజీవితంప్రారంభం అయింది. నాలైఫ్‌లో ఇదే అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఈక్రమంలో ఉత్కర్ష ఓ నిర్ణయం తీసుకుంది. నా జీవితంలో కీలకంగా మారిన చెన్నైనగరం. సిఎస్కే అభిమానులకోసం మహారాష్ట్ర సాంప్రదాయంలో జరిగిన వేడుకలను చెన్నై ప్రజలకు దక్షిణాది సంస్కృతికి అంకితంచేయాలనినిర్ణయించుకుంది. నిజంగానే ఇది ఎంతోప్రత్యేకం. ఐలవ్‌యు ఉత్కర్ష అని శుభకార్యానికి సంబంధించిన ఫోటోలతోపాటు క్యాప్షన్‌జోడించి తన ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. రుతురాజ్‌షేర్‌చేసిన పోస్టుకు స్వల్పవ్యవధిలోనే 13 లక్షలకుపైగా లైక్స్ వచ్చాయి. ఉత్కర్ష పవార్‌కూడా మహారాష్ట్ర తరపున క్రికెట్ ఆడింది. అయితే ఉన్నత చదువులకోసం క్రికెట్‌కు విరామంతీసుకుంది. ఇక రుతురాజ్ గైక్వాడ్ నిలకడగా ఆడుతూ చెన్నై విజయాల్లో కీలకపాత్రపోషించాడు. ఈ సీజన్లఓ 16 మ్యాచ్‌ల్లో 590 పరుగులుచేసాడు. ఇందులో నాలుగు అర్థశతకాలున్నాయి. గుజరాత్‌పై తొలి లీగ్‌మ్యాచ్‌లోనే 92 పరుగులుచేసి చెలరేగాడు.

# వాణిజ్యం

## రూ.లక్షకు పెరిగిన ఎంఆర్ఎఫ్ షేరు

**ముంబై, జూన్ 13:** భారత్‌స్టాక్‌మార్కెట్ చరిత్రలో ఎంఆర్ఎఫ్ ఓ అరుదైన రికార్డును నమోదు చేసింది. ఎంఆర్ఎఫ్ షేరు ధర లక్ష రూపాయలను మంగళవారం తాకింది. బిఎస్ఇలో 1,00,300ను తాకిన ఈ షేరు ప్రస్తుతం రూ.99999వద్ద ట్రేడవుతోంది. ఈ షేరు యేడాది కనిష్ట ధర రూ.65,900లుగా ఉంది. ఒక్క షేరు రూ.లక్షలకు చేరిన మరో ఘనత భారత్ స్టాక్ మార్కెట్ చరిత్రలో లేదు. నిజానికి ఈ యేడాది మే నెలలోనే ఎంఆర్ఎఫ్ షేరు ధర రూ.లక్షకు సమీపానికి చేరుకుంది. రూ.లక్షను నమోదుచేస్తుందని అంతా అనుకున్నారు. కానీ అక్కడ లాభాల స్వీకరణ ఎదురు కావడంతో అమ్మకాల ఒత్తిడికి షేరు ధర పడిపోయింది. ఎంఆర్ఎఫ్ తర్వాత మన దేశంలో అధిక ధర వద్ద ట్రేడయ్యే మరో షేరు హనీవెల్ ఆటోమేషన్. ఇది ప్రస్తుతం రూ.41,152 వద్ద ట్రేడవుతోంది. అలాగే పేజ్ ఇండస్ట్రీస్, శ్రీ సిమెంట్, 3ఎం ఇండియా, అబాట్‌ఇండియా, నెస్లేఇండియా, బాష్ షేర్ల ధరలు కూడా అధిక స్థాయిలోనే ఉన్నాయి. ఎంఆర్ఎఫ్ జారీ మూలధనం చాలా చిన్నది. మొత్తం ప్రమోటర్లు, ప్రజల వద్దనున్న షేర్లు 42,41,143. వీటిలో 30,60,312 షేర్లు పబ్లిక్ షేర్‌హోల్డర్ల చేతిలో ఉన్నాయి. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల వాటా రూ.12.73 శాతం. 11,80,831 షేర్లు ప్రమోటర్ల అధీనంలో ఉన్నాయి. ఎంఆర్ఎఫ్ టైర్ల పరిశ్రమలో దిగ్గజ కంపెనీ కావడం, భారీ అమ్మకాలు, లాభాలతో షేరు వారి ఆర్జన అధికంగా ఉంది. అందుకే



షేరు ధర రూ.లక్షకు చేరుకుంది. సాధారణంగా షేరు ధర తక్కువలో ఉంటే చిన్న ఇన్వెస్టర్లు కూడా కొనుగోలుకు ముందుకు వస్తారు. దాంతో ట్రేడింగ్ పరిమాణం పెరుగుతోంది. ఫ్లోటింగ్ లిక్విడిటీ మెరుగ్గా ఉంటుంది. అందుకే చాలా కంపెనీలు షేరు ధర పెరిగే క్రమంలో ముఖ విలువను విభజిస్తుంటాయి. బోనస్ ప్రకటిస్తుంటాయి. దాంతో షేరు ధర తగ్గుతుంటుంది. కానీ ఎంఆర్ఎఫ్ అలాంటివి ఎప్పుడూ చేయలేదు. అందుకే షేరు ధర కొండెక్కిందని చెప్పుకోవాలి. అంత ధర ఉన్నా ఒక్కో షేరు పిఇ 55గానే ఉండడం విశేషం. 2022-23కిగానూ కంపెనీ మే 3న రూ.169 తుది డివిడెండ్‌ను ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.3 చొప్పున రెండు సార్లు మధ్యంతర డివిడెండ్‌ను ఇచ్చింది. మొత్తంగా మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.175 డివిడెండ్‌ను ఇన్వెస్టర్లకు అందచేసింది. మార్చితోముగిసిన త్రైమాసికంలో కంపెనీలాభం దాదాపు రెండింతలు పెరిగి రూ.410.7 కోట్లుగా నమోదైంది. ఆదాయం 10.1 శాతం పెరిగి రూ.5,725.4 కోట్లకు చేరింది. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ఎంఆర్ఎఫ్ మొత్తం 42,41,143 షేర్లను జారీచేసింది.

## 40% పెరిగిన విమాన ఛార్జీలు..




**న్యూఢిల్లీ, జూన్ 13:** విమానయానం ఎంతో పురోగతి సాధిస్తున్నప్పటికీ కొన్ని బిజీ రూట్లలో ప్రయాణించాలంటే మాత్రం టిక్కెట్ ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. ముఖ్యంగా దేశీయ ప్రయాణం మరింత ఖరీదు వ్యవహారంగా మారింది. ఈ క్రమంలో ఢిల్లీ నుంచి ముంబై ప్రయాణించాలంటే ఒక రోజు ముందు టిక్కెట్ బుక్ చేసుకున్నా, సుమారు రూ.14వేలు అవుతోంది. ఇది ప్రపంచంలో అతి బిజీ నగరాల మధ్య టిక్కెట్ ధరల్లో రెండో అత్యధికం కావడం విశేషం. వివిధ దేశాల్లో దేశీయ విమాన టిక్కెట్లకు సంబంధించి ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ ఆసియా-పసిఫిక్ ఓ అధ్యయనం జరిపింది. ఇందులో విమాన టిక్కెట్ ధరలు భారత్‌లోనే అత్యధికంగా 41శాతం పెరిగినట్లు తేలింది. తర్వాతి స్థానాల్లో యుఎఇ 34శాతం, సింగపూర్ 30శాతం, ఆస్ట్రేలియా 23శాతంగా ఉన్నాయి. భారత్‌తో సహా ఇండో నేషియా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, జపాన్‌లోనూ ఈ యేడాది త్రైమాసికంలో ఇదే విధమైన ధరలు ఉన్నట్లు తాజా నివేదిక పేర్కొంది. అత్యంత బిజీగా ఉండే రూట్లైన సావో పాలో-రి యోడి జనీరో మధ్య అత్యధికంగా రూ.26,800, లండన్-ఈడెన్‌బర్గ్‌కు రూ.6,800, లాస్‌ఏంజెల్స్-లాస్ వెగాస్ మధ్య ప్రయాణ టిక్కెట్ ధర రూ.5,500మాత్రమేనని తాజా నివేదిక వెల్లడించింది. కానీ ఢిల్లీ-ముంబై మధ్య ప్రయాణ టిక్కెట్ ధర మాత్రం రూ.14వేలుగా ఉంటోందని, ఇది అత్యంత ఖరీదైన వాటిల్లో ఒకటని పేర్కొంది. ఇలా విమాన టిక్కెట్ ధరలు భారీగా పెరగడానికి ఇంధన ధరలు, ద్రవ్యోల్బణమే కారణమని నివేదికలో పేర్కొంది. కొంతకాలంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఈ రంగానికి అధిక టిక్కెట్ ధరలు ముప్పుగా మారాయని తాజా నివేదిక అభిప్రాయపడింది. అయితే ఇలా గణనీయంగా పెరుగుతోన్న విమాన టిక్కెట్ ధరలపై ఇటీవల భారత పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా స్పందించారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జూన్ 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో లాభాలతో ప్రారంభమై రోజంతా అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 418 పాయింట్లు పెరిగి 63,143.16 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 114.65 పాయింట్లు పెరిగి 18,716.15 పాయింట్ల వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, టైటాన్, ఐటిసి, రిలయన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సి ఎల్ టెక్, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.43 వద్ద నిలిచింది.

## టిసిఎస్ మహిళా ఉద్యోగుల మూకుమ్మడి రాజీనామా



**ముంబై, జూన్ 13:** దేశంలో పేర్కొందిన ఐటి సంస్థల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తాజాగా ఓ కొత్త సమస్యను ఎదుర్కొంటోంది. సంస్థలోని మహిళా ఉద్యోగులు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తుండడం ఉన్నతస్థాయిలోని అధికారులను కలవరపెడుతోంది. గతంలో రాజీనామా చేసి వెళ్లిపోయే మహిళా ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండేదని, తాజాగా ఈ సంఖ్య పెరిగిపోయిందని టిసిఎస్ వర్గాలు వెల్లడించాయి. మిగతా కారనాలు కూడా ఉన్నప్పటికీ ప్రధాన కారణం మాత్రం వర్క్ ఫ్రం హోం ఎత్తేయాలన్న నిర్ణయమేనని ఉద్యోగులు అంటున్నారు. కరోనా కాలంలో అమలు చేసిన వర్క్ ఫ్రం హోం సౌకర్యంతో కాస్త వెసులుబాటు దొరుకుతోందని, మళ్లీ ఆఫీసులకు రమ్మనడంతో ఆ వెసులుబాటును వదులుకోలేక రాజీనామాలకు సిద్ధపడుతున్నారని చెబుతున్నారు. పురుషులతో పాటు మహిళలకూ సమానంగా అవకాశాలు ఉంటాయని, వివక్ష ఉండదని టిసిఎస్ సంస్థపై ఉద్యోగుల అభిప్రాయం. టిసిఎస్‌లో మొత్తంగా ఆరు లక్షల పైచిలుకు ఉద్యోగులు ఉండగా, అందులో 35శాతం మంది మహిళలే. అంతేకాకుండా టాప్ పొజిషన్లలోనూ మహిళలకు కంపెనీ తగిన ప్రాధాన్యం కల్పిస్తోంది. నాలుగింట మూడొంతుల మంది మహిళలు ఉన్నతస్థానాల్లో ఉన్నారు. కరోనా ముందు వరకు సంస్థలోని మహిళా ఉద్యోగులు రాజీనామా చేసేందుకు ఇష్టపడేవారు కాదని, ఇటీవల మాత్రం ఒకరిని మరొకరు అన్నట్లుగా రాజీనామాలు చేస్తున్నారని కంపెనీ హెచ్‌ఆర్ విభాగానికి చెందిన ఉద్యోగులు చెబుతున్నారు. కరోనా లాక్‌డౌన్ తర్వాత ఐటి కంపెనీలు చాలా వరకు తమ ఉద్యోగులను ఇంటి నుంచే పనిచేయాల్సిందిగా కోరాయి. ఆ మేరకు ఉద్యోగులు ఏర్పాట్లు చేసుకునేందుకు సాంకేతిక, ఆర్థిక సహకారం అందించాయి. ఈ వెసులుబాటుతో ట్రాఫిక్ కష్టాలకు, హడావుడి జీవితానికి స్వస్తి పలికిన ఉద్యోగులు, ఇదే తమకు కంఫర్ట్‌గా ఉందని చెప్పారు. ఇకపై ఆఫీసుకు వెళ్లే ఆలోచనే రానీయబోమని దాదాపు 25 శాతం మంది ఉద్యోగులు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. కరోనా సెకండ్ వేవ్ ముగిసి పోయాక కంపెనీలు ఒక్కొక్కటిగా వర్క్ ఫ్రం హోం విధానాన్ని ఎత్తేయడం ప్రారంభించాయి. ఈ నిర్ణయంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత మొదలైంది. ఆఫీసుకు వచ్చేది లేదని, అవసరమైతే ఉద్యోగమే వదులుకుంటామని తేల్చి చెప్పారు. అన్నట్లుగానే ఉద్యోగం మానేసి వర్క్ ఫ్రం హోం సదుపాయం ఉన్న కంపెనీలకు మారిపోతున్నారు. తాజాగా ఈ సెగ టిసిఎస్‌కు కూడా తగిలింది.

## జీ గ్రూప్ ఆ ఇద్దరిపై సెబి నిషేధం..



**ముంబై, జూన్ 13:** కంపెనీల విలీనానికి సంబంధించిన విషయంలో మార్కెట్ రెగ్యులేటర్ సెబి కీలక నిర్ణయం తీసుకుంది. జీ యాజమాన్యం ఎస్సెల్ గ్రూప్ చీఫ్ సుభాష్ చంద్ర, జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒ పునీత్ గోయెంకాపై సెబి నిషేధం విధించింది. సెబి తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు వీరిద్దరూ జీకి సంబంధించిన ఏదైనా లిస్టెడ్ కంపెనీలు లేదా దాని అనుబంధ సంస్థలలో డైరెక్టర్ లేదా మరే ఇతర కీలకమైన మేనేజీరియల్ పదవులు కలిగివ ఉండరాదని మార్కెట్ రెగ్యులేటర్ ప్రకటించింది. వీరిద్దరూ నిధులను స్వాహా చేసేందుకు తమ అధికార హోదాను దుర్వినియోగం చేసినట్లు కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి ఆరోపించింది. ప్రస్తుతం జీలో ప్రమోటర్ కుటుంబానికి కేవలం 3.99శాతం వాటా మాత్రమే ఉంది. అయినప్పటికీ జీ వ్యాపార వ్యవహారాలకు సుభాష్ చంద్ర, పునీత్ గోయెంకాలు నాయకత్వం వహిస్తున్నారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నప్పుడు సదరు వ్యక్తులను ఏదైనా లిస్టెడ్ కంపెనీ లేదా దాని అనుబంధ సంస్థలలో డైరెక్టర్ లేదా కెఎంపిగా కొనసాగడం ఆ కంపెనీల ప్రయోజనాలకు, ముఖ్యంగా ఇన్వెస్టర్లకు హాని కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ క్రమంలో మధ్యంతర ఉత్తర్వులు జారీచేయాల్సి వచ్చినట్లు సెబి పూర్తికాలసభ్యుడు అశ్వనీ భాటియా చెప్పారు. జీ సంస్థ ఆస్తులను, ఇతర ఎస్సెల్ గ్రూప్ లిస్టెడ్ ఎంటిటీలను తమ ఆధీనంలోని అసోసియేట్ సంస్థల ప్రయోజనాల కోసం తండ్రి కొడుకులు విరివిగా వినియోగించినట్లు సెబి ఆరోపిస్తోంది. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగు తోంది. ఈ క్రమంలో ఏప్రిల్‌లో కంపెనీ నుంచి నిధులను స్వాహా చేసినందుకు, ఇతర నిబంధనలను ఉల్లంఘించినందుకు ఎస్‌జిఆర్ఎల్, దాని మాజీ చైర్మన్ అమిత్ గోయెంకా, ప్రమోటర్ జయనీర్ ఇన్‌ఫ్రా పవర్ అండ్ మల్టీవెంచర్స్, మరో ఐదుగురికి వ్యతిరేకంగా సెబి మధ్యంతర ఆర్డర్-కమ్-షో-కాజ్ నోటీసులు జారీచేసింది. ఇదే విషయాన్ని రుణదాతలు ఎన్‌సిఎల్‌టికి తీసుకు వెళ్లారు.

## స్వదేశీ కంపెనీల్లో పెరుగుతున్న ఉపాధి



**న్యూఢిల్లీ, జూన్ 13:** దేశీయంగా పెద్దఎత్తున ఉద్యోగాల తొలగింపులు జరుగుతున్నప్పటికీ ఈ యేడాది జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి నియామకాల సెంటిమెంట్ సానుకూలంగా ఉందని ఓ నివేదిక తెలిపింది. ముఖ్యంగా ఐటి రంగంలోని కంపెనీలు నియామకాలు ఉంట్యాయని ప్రకటిస్తున్నాయి. మ్యాన్‌పవర్‌గ్రూప్ ఎంప్లాయిమెంట్ ఔట్‌లుక్ తాజా నివేదిక ప్రకారం, ఈ యేడాది మూడవ త్రైమాసికంలో భారీ లేఆఫ్స్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యం పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ, నియామకాలు సానుకూలంగా ఉన్నా యి. 3 వేలకుపైగా కంపెనీల నుంచి వివరాలు సేకరించగా 49శాతం సంస్థలు నియామకాలు చేపడతామని స్పష్టం చేశాయి. 13శాతం కంపెనీలు మాత్రమే నియామకాలు చేపట్టే ఉద్దేశం లేదని చెప్పాయి. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే నియామక సెంటిమెంట్ 15శాతం క్షీణించగా, గత త్రైమాసికం కంటే 6శాతం ఎక్కువగా ఉంది. 84శాతం దేశీయ కంపెనీలు పర్యావరణ ఆధారిత నైపుణ్యం ఉన్న ఉద్యోగులను ఎక్కువగా తీసుకుంటునాము. ఐటి, టెక్నాలజీ, టెలికం, కమ్యూనికేషన్స్, మీడియా రంగాల్లోని 47శాతం కంపెనీలు నియామకాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపాయి. వాటిలో 89 శాతం మంది పర్యావరణ ఆధారిత గ్రీన్ జాబ్స్ కోసం నియమించుకుంటున్నాయి. ఆ తర్వాత ఫైనాన్స్ రంగంలో 41శాతం కంపెనీలు, రియల్‌ఎస్టేట్‌లోని 85శాతం సంస్థలు గ్రీన్ జాబ్ హైరింగ్‌పై దృష్టిసారించాయని నివేదిక వివరించింది. వచ్చే త్రైమాసికంలో పండుగ సీజన్ డిమాండ్ కారణంగా కొత్త ఉద్యోగాలు పెరగనున్నాయి. వాటితో పాటు తాత్కాలిక, గిగ్ వర్కర్స్‌కు కూడా గిరాకీ పెరుగుతాయని మ్యాన్ పవర్ గ్రూప్ ఇండియా, మిడిల్ ఈస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ గులాటి పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.